Reffered Journal &
Peer Reviewed Journals

RNI No.
APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Web : www.bhavaveena.com

Vol : 23 Issue No. 08 Monthly August 2026 ISSN No. 2456-4702 Rs. : 15/-



## ద్వివేదుల విశాలాక్షి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(SPECIAL MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **ఆగష్టు - 2026** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 23 - Issue. 08 - August 2026 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**



**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.



**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.



గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**



Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002, Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# ద్వివేదుల విశాలాక్షి

(జననం : ఆగస్టు 15, 1929 - మరణం : నవంబర్ 2014 జూన్ 7)

ప్రముఖ తెలుగు సాహితీవేత్త మరియు కథా, నవలా రచయిత్రి. విజయనగరంలో 1929, ఆగస్టు జన్మించింది. భర్త డి.ఎన్. రావు కుమార్తె ఛాయ. ద్వివేదుల విశాలాక్షి తెలుగుతోపాటు ఇంగ్లీష్, హిందీ భాషల్లో పరిజ్ఞానం కలిగిన రచయిత్రి. విశాలాక్షి అనేక కథలు, కవితలు, వ్యాసాలు, రేడియో నాటికలు రచించారు. విశాలాక్షి 13 నవలలు, 3 కథా సంపుటాలను రచించింది. తెలుగుతోపాటు ఇంగ్లీష్, హిందీ భాషల్లో పరిజ్ఞానం కలిగిన విశాలాక్షి అనేక కథలు, కవితలు, వ్యాసాలు, రేడియో నాటికలు రచించింది. అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, మలేషియా, సింగపూర్ దేశాల్లో పర్యటించి తన సాహిత్య వాణి వినిపించింది. 1960వ దశకంలో ఆమె రచించిన "వారధి" నవల రెండు కుటుంబాల కథగా వెండితెరకెక్కింది. 1974లో విడుదలైన వస్తాడే మా బావ చిత్రానికి మాటలు రాసి సినీరంగంతోనూ అనుబంధాన్ని కొనసాగించింది. నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా వారు ఆమె 'వారధి' నవలను 1973లో పలు భారతీయ భాషలలోకి అనువదించి ప్రచురించారు. ఈమె రచనలపై ఆంధ్ర, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో పలువురు విద్యార్థులు ఆమె రచనలపై పరిశోధనలు జరిపి ఎం.ఫిల్, పీ.హెచ్‌డీలు పొందారు. విశాలాక్షి 13 నవలలు, 3 కథా సంపుటాలను అందించారు. వాటిలో కొన్ని -

వైకుంఠపాళి (నవల) -1965, వారధి (నవల), మారిన విలువలు (నవల) -1966, గ్రహణం విడిచింది (నవల) -1967, గోమతి (నవల), ఎక్కవలసిన రైలు (నవల), హరివిల్లు (నవల), జారుడుమెట్లు (నవల), ఎంత దూరమీ పయనం (నవల)-1995, కలకానిది (నవల), కొవ్వొత్తి (నవల), పరిహారం (నవల), రేపటి వెలుగు (నవల), భావబంధం (కథాసంపుటి), విశాలాక్షి కథలు (కథాసంపుటి), మలేషియా నాడు-నేడు (వ్యాససంపుటి).

కథలు, నవలలకే పరిమితం కాకుండాహారేడియోల్లోహౌనాటికలను అందించిన ఆమె 'ఆకాశవాణి' శ్రోతలకు చిరపరిచయమే. ఆమె కనేక పురస్కారాలు, బహుమతులు దక్కాయి.

ఆంధ్రప్రభ దీపావళి నవలల పోటీలో వైకుంఠపాళి నవలకు మొదటి బహుమతి -1965

గృహలక్ష్మి స్వర్ణకంకణం - 1966

అడవి బాపిరాజు అవార్డు - 1997

తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ పట్టా - 1998

రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు -1999

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జ్యేష్ఠ సాహితీ అవార్డు

ఢిల్లీ తెలుగు అకాడమీ సాహిత్య పురస్కారం

భర్త డి.ఎన్.రావు పిల్లలు ఛాయ. విశాలాక్షి నవంబరు 7, 2014 శుక్రవారం మధ్యాహ్నం విశాఖపట్టణంలో తన 85వ యేట మరణించింది.

తెలుగు సాహిత్యానికి విశాలాక్షి చేసిన సేవ చిరస్మరణీయమైనది. తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం ఆమె పేరు ఉంటుంది అని చెప్పటం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


1. అర్ధశతాబ్దపు స్త్రీవాద సాహిత్యం - అవలోకనం - డా॥. బాశెట్టి లత 9
2. ఒక ధిక్కార స్వరం - ధూర్జటి - డా॥. ఎన్. నిశ్చల 18
3. వర్తమాన తెలుగు కవిత్వం - వన సంరక్షణ - డా॥. వి. శంకరయ్య 23
4. తెలంగాణ అస్తిత్వ గొంతుక : అన్నవరం దేవేందర్ గౌడ్ కవిత్వంలో మాండలికం - డా॥. ఎన్. అంబర్‌సింగ్ 30
5. మౌనాన్ని మేల్కొలిపిన కవి "దాదాఖలందర్" - డా॥. ఎ.ఎ. నాగేంద్ర 35
6. గిరిజనుల జీవనాధారము వేట సమగ్ర విశ్లేషణ - డా॥. భూక్యా వీరన్న 41
7. తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన ఆధునిక వైతాళికులు - డా॥. ఎస్. రవి ప్రసాద్ 45
8. ఆనందరావు పట్నాయక్ కథలలో సామాజక సమస్యలు - విశ్లేషణ - డా॥. తోట రామకృష్ణ 51
9. తెలంగాణ సాహిత్యంలో బాలకార్మిక కథలు - విశ్లేషణ - డా॥. ఇలాసాగర్ ప్రభాకర్ 57
10. తెలంగాణ కథా సాహిత్యంలో సంస్కృతి, మానవతా వాద కథలు - డా॥. వెంకట్ బాలగోని 63
11. బి.ఎస్.రాములు కథల్లో సామాజిక, తాత్త్విక ధోరణులు - డా॥. జ్యోతి అనుగుల 68
12. 'కొండ కబుర్లు' కథల్లో గిరిజన అస్తిత్వ పోరాటం - డా॥. ఎం. మంజుశ్రీ 73
13. శేషప్ప త్రిశతి పూర్వ కవుల ప్రభావం - డా॥. గోలి శ్రీలత 82
14. తెలుగు సాహిత్యంలో పర్యావరణ విపత్తు చిత్రణ - మోటూరి హిమబిందు 88
15. గిరిజనుల జీవనాధారము వ్యవసాయ పంటలు సమగ్ర విశ్లేషణ - నునావత్ నాగలక్ష్మి 100
16. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు" - శ్రీశ్రీ ఖడ్గసృష్టి - ఒక పరిశీలన - మాచిరాజు దుర్గ 105
17. ప్రసార మాధ్యమాల ప్రభావంతో తెలుగు భాషలో వచ్చిన మార్పులు - చల్లాపురం సిందూజ 108
18. ఆహ్వాన పత్రిక - కథా సమీక్ష - గుండు సరిత 115
19. 'నేమాని భైరవకవి' హరివంశము ఉత్తరభాగము పీఠిక - విశ్లేషణ - కప్పల అజయ్ 118

| | | |
|---|---|---|
| 20. తెలంగాణలో బాలగేయ సాహిత్యం సమగ్ర పరిశీలన (2011-2020) | - శేఖి సతీష్ | 122 |
| 21. అనంతపురం జిల్లా దశాబ్ది కథలు - వ్యవసాయ చిత్రణ | - మఠం బసవరాజు | 129 |
| 22. వీణారెడ్డి కథలు మానవీయ విలువలు | - మలిపెద్ది రాజు | 135 |
| 23. తెలంగాణ గజళ్ళల్లో ప్రణయం | - టి. అనిల్ కుమార్<br>- డా॥. ఎస్. రఘు | 140 |
| 24. ఆంధ్ర మహాభారతం శాంతిపర్వంలోని ఆశ్రమ ధర్మాలు - ఆధునిక సమన్వయం | - బి. చంద్రబాబు | 149 |
| 25. మహిళను గెలిపించే ఆత్మకథ - ఐనా నేను ఓడిపోలేదు | - ఆర్. భవాని | 156 |
| 26. పాటిబండ్ల ఆనందరావు జీవితం - రచనలు | - ఓ. హేమలత | 161 |
| 27. Artificial Intelligence in the Analysis of Inter-Language and Inter - Dialect Variation | - Dr. M. Prasad Naik | 164 |

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# అర్ధశతాబ్దపు స్త్రీవాద సాహిత్యం - అవలోకనం



**డా॥. బాశెట్టి లత**
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్-500046, చరవాణి : 96663 41858,
ఇ-మెయిల్ : bashettylatha24@uohyd.ac.in

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**ఉపోద్ఘాతం :**

మానవ సమాజ వికాసంలో స్త్రీ పాత్ర అనివార్యమైనది. అయినప్పటికీ చారిత్రకంగా స్త్రీ అనేక రకాల వివక్షలకు, అసమానతలకు గురైంది. విద్య, ఆస్తి, ఉపాధి, నిర్ణయాధికారం, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలలో పురుషాధిక్య వ్యవస్థ ఆమెను అణచివేసింది. ఈ నేపథ్యంలో స్త్రీ హక్కులను పరిరక్షించేందుకు, సమానత్వాన్ని స్థాపించేందుకు ప్రపంచవ్యాప్తంగా స్త్రీవాద ఉద్యమం రూపుదిద్దుకుంది.

1975 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించడం స్త్రీ ఉద్యమ చరిత్రలో ఒక మలుపు. అనంతరం వచ్చిన ఐదు దశాబ్దాలలో ప్రపంచవ్యాప్తంగా స్త్రీ చైతన్యం విస్తరించడమే కాకుండా, భారతదేశంలోనూ, తెలుగుసాహిత్యంలోనూ స్త్రీవాదం ఒక శక్తివంతమైన సాహిత్య, సామాజిక ఉద్యమంగా రూపుదిద్దుకుంది.

## 1. స్త్రీవాదం - భావన :

"స్త్రీవాదం" అనే పదం లాటిన్ భాషలోని అనే పదం నుండి ఉద్భవించింది. ఇది స్త్రీకి సమాన హక్కులు, సమాన అవకాశాలు, స్వేచ్ఛ, గౌరవం కల్పించాలనే సిద్ధాంతాన్ని సూచిస్తుంది. స్త్రీవాదం ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రతిపాదిస్తుంది. అవి -

### 1.1 లింగ వివక్ష నిర్మూలన :

లింగ వివక్ష నిర్మూలన స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి. లింగం ఆధారంగా స్త్రీ, పురుషులను అసమానంగా చూడడం, అవకాశాలు, హక్కులు, వనరుల పంపిణీలో వివక్ష చూపడం లింగ వివక్షగా పరిగణించబడుతుంది. విద్య, ఉపాధి, వేతనాలు, ఆస్తి హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, కుటుంబ నిర్ణయాధికారం

వంటి అనేక రంగాలలో స్త్రీలు చారిత్రకంగా వివక్షకు గురయ్యారు. ఈ అసమానతలను తొలగించి, స్త్రీ - పురుషులకు సమాన అవకాశాలు, సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించడమే స్త్రీవాదం యొక్క మూల లక్ష్యం. గత అర్ధశతాబ్దంలో విద్యా విస్తరణ, మహిళా సాధికారత కార్యక్రమాలు, చట్టపరమైన సంస్కరణలు, ఉద్యోగ ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టాలు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు వంటి చర్యల ద్వారా లింగ వివక్షను తగ్గించే దిశగా గణనీయమైన పురోగతి సాధించబడింది. అయినప్పటికీ, వేతన అసమానత, గృహహింస, వరకట్న వేధింపులు, ఉద్యోగ వివక్ష, సామాజిక మూసధోరణులు వంటి సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందువల్ల లింగ వివక్ష నిర్మూలనకు చట్టాల అమలుతో పాటు విద్య, సామాజిక చైతన్యం, కుటుంబ విలువలలో మార్పు, లింగ సమానత్వంపై అవగాహన వంటి అంశాలు సమన్వయంగా పనిచేయడం అవసరం. నిజమైన సమానత్వం సాధించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధిని సాధించగలదు.

**1.2 సమాన విద్యా అవకాశాలు :**

సమాన విద్యా అవకాశాలు స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. లింగభేదం లేకుండా ప్రతి బాలికకు నాణ్యమైన విద్యను అందించడం, ఉన్నత విద్య, వృత్తి విద్య, సాంకేతిక విద్య వంటి అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. విద్య ద్వారా స్త్రీలు ఆర్థిక స్వావలంబన, ఆత్మవిశ్వాసం, నిర్ణయాధికారం మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకుంటారు. గత అర్ధశతాబ్దంలో ప్రభుత్వ విధానాలు, మహిళా విద్యా ప్రోత్సాహక పథకాలు, అక్షరాస్యత కార్యక్రమాల ఫలితంగా మహిళల విద్యాభ్యాసం గణనీయంగా పెరిగింది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు, పేదరికం, బాల్యవివాహాలు, సామాజిక మూఢనమ్మకాలు వంటి కారణాల వల్ల విద్యలో ఇంకా అసమానతలు కనిపిస్తున్నాయి. అందువల్ల ప్రతి బాలికకు సమాన, నాణ్యమైన, సురక్షితమైన విద్యను అందించడం సమాన సమాజ నిర్మాణానికి అత్యంత అవసరం.

**1.3 ఆర్థిక స్వావలంబన :**

ఆర్థిక స్వావలంబన స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి. స్త్రీ తన జీవనోపాధిని స్వయంగా సంపాదించుకొని, తన ఆదాయం, ఆస్తి, ఖర్చులు, పొదుపులు వంటి ఆర్థిక విషయాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఆర్థిక స్వావలంబన అంటారు. విద్య, ఉపాధి, వ్యాపారం, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అవకాశాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. గత అర్ధశతాబ్దంలో స్వయం సహాయక సంఘాలు, మహిళా సాధికారత పథకాలు, సూక్ష్మ రుణాల సౌకర్యాలు, ఉపాధి హామీ కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి. ఆర్థిక స్వావలంబన వల్ల స్త్రీల్లో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా, కుటుంబం మరియు సమాజంలో వారి నిర్ణయాధికారం, గౌరవం, స్వేచ్ఛ కూడా పెరుగుతాయి. అందువల్ల మహిళల సమగ్ర సాధికారతకు ఆర్థిక స్వావలంబన ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది.

**1.4 రాజకీయ భాగస్వామ్యం :**

రాజకీయ భాగస్వామ్యం స్త్రీవాద ఉద్యమం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలు పురుషులతో సమానంగా రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనడం, ఓటు హక్కును వినియోగించడం, ఎన్నికల్లో పోటీ చేయడం, శాసనసభలు, పార్లమెంట్, స్థానిక సంస్థలు వంటి పాలనా వ్యవస్థల్లో ప్రాతినిధ్యం పొందడం రాజకీయ భాగస్వామ్యంగా పరిగణించబడుతుంది. గత అర్ధశతాబ్దంలో మహిళల రాజకీయ చైతన్యం గణనీయంగా పెరిగి, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి నాయకత్వ సామర్థ్యానికి అవకాశాలు విస్తరించాయి. ఇటీవల శాసనసభలు, పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కూడా చర్యలు చేపట్టబడు తున్నాయి. మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం వల్ల ప్రజాస్వామ్యం మరింత సమగ్రంగా, సమానత్వ

దృక్పథంతో అభివృద్ధి చెందుతుంది. అందువల్ల మహిళలకు రాజకీయ అవకాశాలు, నాయకత్వ శిక్షణ, నిర్ణయాధికారంలో సమాన భాగస్వామ్యం కల్పించడం స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రధాన ఆశయంగా నిలిచింది.

**1.5 శారీరక, మానసిక స్వేచ్ఛ :**

శారీరక, మానసిక స్వేచ్ఛ స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రాథమిక సూత్రాలలో ఒకటి. ప్రతి స్త్రీ తన శరీరానికి సంబంధించిన నిర్ణయాలు, ఆరోగ్యం, విద్య, వివాహం, ఉపాధి, జీవనశైలి వంటి విషయాల్లో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే హక్కు కలిగి ఉండాలి. అలాగే భయం, హింస, వివక్ష, సామాజిక ఒత్తిళ్లు లేకుండా తన ఆలోచనలు, భావాలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే అవకాశాన్ని మానసిక స్వేచ్ఛగా భావిస్తారు. గృహహింస, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, బలవంతపు నిర్ణయాలు వంటి అంశాలు ఈ స్వేచ్ఛకు ప్రధాన అవరోధాలుగా నిలుస్తాయి. గత అర్ధశతాబ్దంలో మహిళల హక్కుల పరిరక్షణకు చట్టాలు, అవగాహన కార్యక్రమాలు, మహిళా సాధికారత ఉద్యమాలు ఈ స్వేచ్ఛను బలోపేతం చేశాయి. శారీరక, మానసిక స్వేచ్ఛను పరిరక్షించడం ద్వారా మహిళల ఆత్మగౌరవం, వ్యక్తిత్వ వికాసం, సమాజంలో సమాన హోదా మరింత బలపడతాయి.

**1.6 వ్యక్తిత్వ వికాసం :**

వ్యక్తిత్వ వికాసం స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి. స్త్రీ తన సామర్థ్యాలు, ప్రతిభ, ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలను స్వేచ్ఛగా అభివృద్ధి చేసుకొని, స్వతంత్ర వ్యక్తిగా ఎదగడాన్ని వ్యక్తిత్వ వికాసం అంటారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం, నిర్ణయాధికారం వంటి అంశాలు మహిళల వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదులుగా నిలుస్తాయి. గత అర్ధశతాబ్దంలో మహిళలు విద్య, విజ్ఞానశాస్త్రం, సాహిత్యం, కళలు, వ్యాపారం, రాజకీయాలు, క్రీడలు వంటి అనేక రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ తమ వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. వ్యక్తిత్వ వికాసం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, నాయకత్వ సామర్థ్యం పెరిగి, కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో వారు మరింత సమర్థవంతమైన పాత్రను పోషించగలుగుతున్నారు. అందువల్ల మహిళల సమగ్ర సాధికారతకు వ్యక్తిత్వ వికాసం అత్యంత కీలకమైన అంశంగా పరిగణించబడుతుంది.

**1.7 కుటుంబ వ్యవస్థలో సమాన నిర్ణయాధికారం :**

కుటుంబ వ్యవస్థలో సమాన నిర్ణయాధికారం స్త్రీవాద ఉద్యమం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి. కుటుంబానికి సంబంధించిన విద్య, ఆర్థిక వ్యవహారాలు, ఆస్తి, పిల్లల పెంపకం, ఆరోగ్యం, ఉపాధి, నివాసం వంటి ముఖ్యమైన నిర్ణయాలలో స్త్రీకి పురుషునితో సమానమైన హక్కు, భాగస్వామ్యం ఉండాలనే భావన దీనికి మూలం. సాంప్రదాయ సమాజంలో కుటుంబ నిర్ణయాలు ఎక్కువగా పురుషుల ఆధీనంలో ఉండగా, స్త్రీవాదం కుటుంబాన్ని సమానత్వం, పరస్పర గౌరవం, సహకారం ఆధారంగా నడిచే వ్యవస్థగా చూడాలని ప్రతిపాదించింది. గత అర్ధశతాబ్దంలో మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, చట్టపరమైన హక్కుల విస్తరణ వల్ల కుటుంబ నిర్ణయాలలో వారి పాత్ర గణనీయంగా పెరిగింది. కుటుంబంలో సమాన నిర్ణయాధికారం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, కుటుంబ సామరస్యం, పరస్పర అవగాహన, ప్రజాస్వామ్య విలువలను కూడా బలోపేతం చేస్తుంది. అందువల్ల సమాన నిర్ణయాధికారం స్త్రీ సాధికారతకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ఒక ముఖ్యమైన పునాదిగా పరిగణించబడుతుంది.

**2. ప్రపంచ స్త్రీవాద ఉద్యమ పరిణామం :**

స్త్రీవాద ఉద్యమాన్ని సాధారణంగా నాలుగు దశలుగా విభజించవచ్చు. అవి -

**2.1 మొదటి దశ (1848-1920) :**

**2.1.1 మహిళల ఓటు హక్కు :**

మహిళల ఓటు హక్కు స్త్రీవాద ఉద్యమ చరిత్రలో ఒక గొప్ప విజయంగా పరిగణించబడుతుంది. ప్రజాస్వామ్య

వ్యవస్థలో మహిళలు పురుషులతో సమానంగా ఓటు వేయడం, ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావడం ఈ హక్కు యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా 19వ శతాబ్దం చివరి నుండి 20వ శతాబ్దం ప్రారంభం వరకు మహిళలు ఈ హక్కు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. భారతదేశంలో స్వాతంత్ర్యం అనంతరం అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం (1950) ద్వారా మహిళలకు పురుషులతో సమానంగా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించబడింది. ఈ హక్కు మహిళల రాజకీయ సాధికారతకు, ప్రజాస్వామ్య బలోపేతానికి, సమానత్వ సమాజ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలిచింది.

**2.1.2 విద్యా హక్కు :**

విద్యా హక్కు స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. లింగభేదం లేకుండా ప్రతి మహిళకు, బాలికకు సమానంగా విద్యను అభ్యసించే హక్కు ఉండాలని స్త్రీవాదం ప్రతిపాదిస్తుంది. విద్య వ్యక్తిలో జ్ఞానం, ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచన, ఆర్థిక స్వావలంబన మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. గత అర్ధశతాబ్దంలో ప్రభుత్వ విధానాలు, అక్షరాస్యత కార్యక్రమాలు, బాలికల విద్యా ప్రోత్సాహక పథకాల వల్ల మహిళల విద్యాభ్యాసం గణనీయంగా పెరిగింది. అయినప్పటికీ పేదరికం, సామాజిక మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, గ్రామీణ వెనుకబాటుతనం వంటి కారణాల వల్ల విద్యలో ఇంకా కొన్ని అసమానతలు కొనసాగుతున్నాయి. అందువల్ల ప్రతి బాలికకు నాణ్యమైన, సమానమైన, అందుబాటులో ఉండే విద్యను అందించడం మహిళా సాధికారతకు, సమానత్వ సమాజ నిర్మాణానికి అత్యంత అవసరమైన అంశంగా పరిగణించబడుతుంది.

**2.1.3 ఆస్తి హక్కు :**

ఆస్తి హక్కు స్త్రీవాద ఉద్యమం యొక్క ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి. స్త్రీలకు కుటుంబ ఆస్తులు, వారసత్వ సంపద, భూమి, ఇల్లు మరియు ఇతర ఆస్తులపై పురుషులతో సమానమైన హక్కులు కల్పించాలనే భావన దీనికి ఆధారం. గతంలో అనేక సమాజాలలో మహిళలకు ఆస్తి హక్కులు పరిమితంగా ఉండేవి లేదా పూర్తిగా నిరాకరించబడేవి. స్త్రీవాద ఉద్యమాల ఫలితంగా చట్టపరమైన సంస్కరణలు జరిగి, మహిళలకు వారసత్వం మరియు ఆస్తిపై సమాన హక్కులు గుర్తించబడ్డాయి. భారతదేశంలో హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 ద్వారా కుమార్తెలకు కూడా కుమారులతో సమానంగా పూర్వీకుల ఆస్తిపై హక్కు కల్పించబడింది. ఆస్తి హక్కు మహిళల ఆర్థిక భద్రతను, స్వావలంబనను, సామాజిక గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, వారి సాధికారతకు బలమైన పునాదిగా నిలుస్తుంది.

**2.1.4 చట్టపరమైన సమానత్వం :**

చట్టపరమైన సమానత్వం స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. లింగభేదం లేకుండా ప్రతి వ్యక్తికి చట్టం ముందు సమాన హక్కులు, సమాన రక్షణ, సమాన న్యాయం కల్పించాలనే సూత్రాన్ని ఇది ప్రతిపాదిస్తుంది. గతంలో మహిళలు వివాహం, వారసత్వం, ఆస్తి, ఉపాధి, విడాకులు వంటి అనేక అంశాల్లో చట్టపరమైన వివక్షకు గురయ్యారు. స్త్రీవాద ఉద్యమాల ప్రభావంతో అనేక దేశాల్లో మహిళల హక్కులను పరిరక్షించే చట్టాలు అమలులోకి వచ్చాయి. భారతదేశంలో రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలు, గృహహింస నిరోధక చట్టం, ఉద్యోగ ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (2013), హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 వంటి చట్టాలు మహిళలకు చట్టపరమైన సమానత్వాన్ని బలోపేతం చేశాయి. చట్టపరమైన సమానత్వం మహిళల హక్కులను పరిరక్షించడమే కాకుండా, న్యాయబద్ధమైన, సమానత్వ విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది.

**2.2 రెండవ దశ (1960-1985) :**

**2.2.1 శరీరంపై హక్కు :**

శరీరంపై హక్కు స్త్రీవాద ఉద్యమం యొక్క అత్యంత ముఖ్యమైన సూత్రాలలో ఒకటి. ప్రతి మహిళ తన

శరీరానికి సంబంధించిన విషయాల్లో స్వేచ్ఛగా, ఒత్తిడి లేదా బలవంతం లేకుండా నిర్ణయాలు తీసుకునే హక్కును శరీరంపై హక్కు అంటారు. ఇందులో ఆరోగ్యం, వివాహం, మాతృత్వం, కుటుంబ నియంత్రణ, వైద్య చికిత్స వంటి అంశాల్లో మహిళ అభిప్రాయానికే ప్రాధాన్యం ఉండాలనే భావన ఉంది. శారీరక స్వేచ్ఛ, గౌరవం, భద్రతను పరిరక్షించడం, లైంగిక వేధింపులు, గృహహింస, బలవంతపు వివాహాలు వంటి దురాచారాలను నిరోధించడం ఈ హక్కు యొక్క ప్రధాన లక్ష్యం. స్త్రీ తన శరీరంపై సంపూర్ణ నిర్ణయాధికారాన్ని కలిగి ఉండటమే నిజమైన మహిళా సాధికారతకు, లింగ సమానత్వానికి పునాది అని స్త్రీవాదం ప్రతిపాదిస్తుంది.

**2.2.2 కుటుంబ వ్యవస్థపై విమర్శ :**

కుటుంబ వ్యవస్థపై విమర్శ స్త్రీవాద ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశం. సాంప్రదాయ కుటుంబ వ్యవస్థలో పురుషాధిక్య భావజాలం కారణంగా స్త్రీని గృహపనులు, పిల్లల సంరక్షణ వంటి పాత్రలకే పరిమితం చేసి, నిర్ణయాధికారం, ఆర్థిక స్వాతంత్ర్యం, వ్యక్తిగత స్వేచ్ఛలను నిరాకరించిన విధానాన్ని స్త్రీవాదం ప్రశ్నిస్తుంది. కుటుంబాన్ని అసమాన అధికార సంబంధాల కేంద్రంగా కాకుండా, పరస్పర గౌరవం, సమాన హక్కులు, ఉమ్మడి బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలతో నడిచే వ్యవస్థగా మార్చాలని స్త్రీవాదం ప్రతిపాదిస్తుంది. ఈ విమర్శ కుటుంబ వ్యవస్థను వ్యతిరేకించడం కోసం కాదు; దానిలో ఉన్న లింగ అసమానతలను తొలగించి, స్త్రీ - పురుషులిద్దరికీ సమాన అవకాశాలు, సమాన నిర్ణయాధికారం కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

**2.2.3 ఉద్యోగాలలో సమానత్వం :**

ఉద్యోగాలలో సమానత్వం స్త్రీవాద ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి. లింగభేదం లేకుండా మహిళలకు పురుషులతో సమానంగా ఉద్యోగ అవకాశాలు, సమాన పనికి సమాన వేతనం, పదోన్నతులు, నాయకత్వ స్థానాలు, సురక్షితమైన పని వాతావరణం కల్పించాలనే భావన దీనికి మూలం. గతంలో మహిళలు ఉద్యోగ నియామకం, వేతనాలు, పదోన్నతులు, నిర్ణయాత్మక పదవుల్లో వివక్షకు గురయ్యారు. స్త్రీవాద ఉద్యమాల ప్రభావంతో మహిళల ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు, ఉద్యోగ ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టాలు, ప్రసూతి ప్రయోజనాలు, సమాన వేతన సూత్రాలు వంటి చట్టపరమైన రక్షణలు బలపడ్డాయి. ఉద్యోగాలలో సమానత్వం మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక గౌరవానికి, సమానత్వ సమాజ నిర్మాణానికి కూడా దోహదపడుతుంది.

**2.2.4 లైంగిక వేధింపులపై చైతన్యం :**

లైంగిక వేధింపులపై చైతన్యం స్త్రీవాద ఉద్యమం యొక్క ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి. మహిళలు ఇంటిలో, విద్యాసంస్థల్లో, ఉద్యోగ ప్రదేశాల్లో, ప్రజా స్థలాల్లో ఎదుర్కొనే లైంగిక వేధింపులు, అవమానకర ప్రవర్తన, అధికార దుర్వినియోగం వంటి చర్యలను గుర్తించి, వాటిని నిర్భయంగా వ్యతిరేకించే అవగాహనను పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. గత అర్ధశతాబ్దంలో మహిళా ఉద్యమాలు, చవీమశీ వంటి సామాజిక ఉద్యమాలు, అలాగే చట్టపరమైన రక్షణలు ఈ అంశంపై సమాజంలో విస్తృత చైతన్యాన్ని కల్పించాయి. భారతదేశంలో ఉద్యోగ ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కారం) చట్టం, 2013 అమలులోకి రావడం ఈ దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు. లైంగిక వేధింపులపై చైతన్యం మహిళల గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసాన్ని పరిరక్షించడంతో పాటు, సమానత్వం మరియు న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ దశ ప్రభావమే భారతదేశంలో 1975 తర్వాత స్పష్టంగా కనిపించింది.

**2.3 మూడవ దశ (1990–2010) :**

**2.3.1 భిన్న సంస్కృతుల స్త్రీ అనుభవాలకు ప్రాధాన్యం :**

భిన్న సంస్కృతుల స్త్రీ అనుభవాలకు ప్రాధాన్యం ఇవ్వడం మూడవదశ స్త్రీవాద ముఖ్యలక్షణం. ప్రపంచంలోని

అన్ని మహిళల అనుభవాలు ఒకే విధంగా ఉండవని, వారి జీవితం కులం, వర్గం, మతం, జాతి, భాష, ప్రాంతం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు వంటి అనేక అంశాల ప్రభావంతో భిన్నంగా ఉంటుందని ఈ భావన గుర్తిస్తుంది. అందువల్ల ప్రతి మహిళ యొక్క ప్రత్యేక అనుభవాలు, సమస్యలు, అవసరాలను గౌరవించి, వాటికి అనుగుణంగా పరిష్కారాలను అన్వేషించాల్సిన అవసరాన్ని స్త్రీవాదం ప్రతిపాదిస్తుంది. ఈ దృక్పథం ద్వారా స్త్రీవాద ఉద్యమం మరింత సమగ్రతను, వైవిధ్యాన్ని, సమానత్వాన్ని సంతరించుకొని, అన్ని వర్గాల మహిళల స్వరానికి సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా అభివృద్ధి చెందింది.

**2.3.2 దళిత స్త్రీవాదం :**

దళిత స్త్రీవాదం అనేది దళిత మహిళలు ఎదుర్కొనే ప్రత్యేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, లింగ వివక్షలను కేంద్రంగా చేసుకొని ఆవిర్భవించిన స్త్రీవాద దృక్పథం. దళిత మహిళలు కేవలం స్త్రీలుగా మాత్రమే కాకుండా, దళితులుగా కూడా ద్వంద్వ వివక్షకు గురవుతారని ఈ భావన వివరిస్తుంది. కులవివక్ష, లింగవివక్ష, పేదరికం, విద్యా లోపం, ఆర్థిక దోపిడీ, సామాజిక అణచివేత వంటి అనేక సమస్యలను వారు ఒకేసారి ఎదుర్కొంటారు. అందువల్ల సాధారణ స్త్రీవాదం చర్చించని ఈ ప్రత్యేక సమస్యలకు పరిష్కారం చూపడం, దళిత మహిళల స్వరానికి ప్రాధాన్యం కల్పించడం, సమాన హక్కులు, సామాజిక న్యాయం, గౌరవప్రదమైన జీవితం సాధించడం దళిత స్త్రీవాదం యొక్క ప్రధాన లక్ష్యాలు. ఈ దృక్పథం స్త్రీవాద ఉద్యమాన్ని మరింత సమగ్రంగా, సమానత్వ భావనతో కూడినదిగా తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

**2.3.3 నల్లజాతి స్త్రీవాదం :**

నల్లజాతి స్త్రీవాదం అనేది ఆఫ్రికన్-అమెరికన్ మరియు ఇతర నల్లజాతి మహిళలు ఎదుర్కొనే జాతి వివక్ష, లింగ వివక్ష, వర్గ వివక్ష వంటి బహుముఖ అణచివేతలను విశ్లేషించే స్త్రీవాద దృక్పథం. నల్లజాతి మహిళల అనుభవాలు శ్వేతజాతి మహిళల అనుభవాలకంటే భిన్నంగా ఉంటాయని, అందువల్ల వారి సమస్యలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఈ భావజాలం నొక్కి చెబుతుంది. బానిసత్వం, జాతి వివక్ష, ఆర్థిక దోపిడీ, సామాజిక అసమానతలు నల్లజాతి మహిళల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేశాయని ఇది వివరిస్తుంది. సమాన హక్కులు, సామాజిక న్యాయం, గౌరవప్రదమైన జీవితం, నిర్ణయాధికారం మరియు అన్ని రంగాలలో సమాన అవకాశాలను సాధించడమే నల్లజాతి స్త్రీవాదం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ దృక్పథం స్త్రీవాద ఉద్యమాన్ని మరింత సమగ్రంగా, వైవిధ్యభరితంగా, న్యాయ సమ్మతంగా అభివృద్ధి చేయడంలో విశేష పాత్ర పోషించింది.

**2.4 నాలుగవ దశ (2012–ప్రస్తుతం) :**

**2.4.1 డిజిటల్ స్త్రీవాదం :**

**2.4.1.1 సోషల్ మీడియా ఆధారిత చైతన్యం :**

డిజిటల్ యుగంలో స్త్రీవాద ఉద్యమం సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా కొత్త రూపాన్ని సంతరించుకుంది. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి డిజిటల్ మాధ్యమాలు మహిళల సమస్యలను వేగంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే శక్తివంతమైన వేదికలుగా మారాయి. ముఖ్యంగా చవీమశీ, చుఅఎవంఖజా, చఔ్రఫ్రుమాశీఅవతీ వంటి హ్యాష్‌ట్యాగ్ ఉద్యమాల ద్వారా లైంగిక వేధింపులు, లింగవివక్ష, గృహహింస, కార్యాలయ వేధింపులు వంటి సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత చైతన్యం ఏర్పడింది. సోషల్ మీడియా ద్వారా మహిళలు తమ అనుభవాలను నిర్భయంగా పంచుకోవడం, పరస్పరం సంఘీభావం వ్యక్తం చేయడం, న్యాయం కోసం సామూహికంగా స్వరం వినిపించడం సాధ్యమైంది. అంతేకాకుండా, మహిళల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ఆరోగ్యం, విద్య, ఆర్థిక సాధికారత వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో డిజిటల్ వేదికలు కీలక పాత్ర

పోషిస్తున్నాయి. ఈ విధంగా సోషల్ మీడియా ఆధారిత చైతన్యం ఆధునిక డిజిటల్ స్త్రీవాదానికి బలమైన సాధనంగా నిలిచి, మహిళల స్వరాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేస్తూ సామాజిక మార్పుకు దోహదపడుతోంది.

**2.4.1.2 సైబర్ వేధింపుల వ్యతిరేక పోరాటం :**

డిజిటల్ స్త్రీవాదంలో సైబర్ వేధింపుల వ్యతిరేక పోరాటం ఒక ప్రధాన కార్యాచరణగా రూపుదిద్దుకుంది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికలు, సందేశ సేవల ద్వారా మహిళలపై జరిగే ట్రోలింగ్, అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, నకిలీ ఖాతాల సృష్టి, వ్యక్తిగత చిత్రాల దుర్వినియోగం, డాక్సింగ్ (వ్యక్తిగత సమాచారాన్ని అనుమతి లేకుండా బహిర్గతం చేయడం) వంటి సైబర్ నేరాలకు వ్యతిరేకంగా మహిళలు డిజిటల్ వేదికలపై సంఘటితంగా స్వరం వినిపిస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు, హ్యాష్‌ట్యాగ్ ఉద్యమాలు, ఆన్‌లైన్ ప్రచారాల ద్వారా సురక్షితమైన డిజిటల్ వాతావరణం కోసం డిమాండ్ చేస్తున్నారు. అలాగే సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు, డిజిటల్ భద్రతపై అవగాహన, బాధితులకు న్యాయ సహాయం, మానసిక మద్దతు కల్పించాల్సిన అవసరాన్ని ఈ ఉద్యమం బలంగా నొక్కిచెబుతోంది. ఈ విధంగా డిజిటల్ స్త్రీవాదం మహిళల ఆన్‌లైన్ హక్కులను పరిరక్షిస్తూ, భయరహితమైన, సమానత్వంతో కూడిన డిజిటల్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న సామాజిక ఉద్యమంగా అభివృద్ధి చెందింది.

**3. తెలుగుసాహిత్యంలో అర్ధశతాబ్దపు స్త్రీవాదం :**

తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం ప్రధానంగా 1980 తర్వాత స్పష్టమైన రూపం దాల్చింది. దాని ప్రధాన లక్షణాలు:

- పురుషాధిక్యంపై విమర్శ
- స్త్రీ మనోవేదన చిత్రణ
- శరీర రాజకీయాలు
- వివాహ వ్యవస్థపై ప్రశ్నలు
- కుటుంబ సంబంధాల పునర్మూల్యాంకనం
- వ్యక్తిత్వాన్వేషణ

ఈ దశలో స్త్రీ స్వరం స్వతంత్ర సాహిత్య ధోరణిగా మారింది.

**4. ప్రముఖ తెలుగు స్త్రీవాద రచయిత్రులు :**

తెలుగు స్త్రీవాద సాహిత్య వికాసంలో అనేక రచయిత్రులు విశిష్ట పాత్ర పోషించారు.

**ఓల్గా :** స్త్రీ వ్యక్తిత్వానికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన రచయిత్రి. ఆమె రచనల్లో స్వేచ్ఛ, స్వీయ నిర్ణయం ప్రధానాంశాలు.

**కొండేపూడి నిర్మల :** స్త్రీ జీవితంలోని మానసిక సంఘర్షణలను కవిత్వంలో ప్రతిబింబించారు.

**జయప్రభ :** స్త్రీ శరీర రాజకీయాలను కవిత్వంలో శక్తివంతంగా వ్యక్తీకరించారు.

**కుప్పిలి పద్మ :** సామాజిక వాస్తవాలను స్త్రీ దృక్పథంతో విశ్లేషించారు.

**అబ్బూరి ఛాయాదేవి :** మధ్యతరగతి మహిళ జీవిత సంక్లిష్టతలను కథల ద్వారా ఆవిష్కరించారు.

ఓల్గా, వాసిరెడ్డి సీతాదేవి, పి. సత్యవతి, కాత్యాయనీ విద్మహే మొదలైనవారు స్త్రీవాద విమర్శను, స్త్రీ అస్తిత్వ చైతన్యాన్ని విస్తరించారు.

**5. స్త్రీవాద విమర్శ :**

స్త్రీవాద విమర్శ ప్రధానంగా ఈ అంశాలను పరిశీలిస్తుంది.

- సాహిత్యంలో స్త్రీ ప్రతినిధ్యం

- పురుషాధిక్య భావజాలం
- భాషలోని లింగ వివక్ష
- పురాణాల పునర్వ్యాఖ్యానం
- స్త్రీ పాత్రల పునర్మూల్యాంకనం

ఈ విమర్శ తెలుగు సాహిత్య పరిశోధనలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

**6. అర్ధశతాబ్దపు స్త్రీవాద విజయాలు :**

గత యాభై సంవత్సరాలలో సాధించిన ముఖ్య విజయాలు :

- మహిళా విద్యాభివృద్ధి
- రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుదల
- ఉపాధి అవకాశాల విస్తరణ
- చట్టపరమైన రక్షణ
- మహిళా స్వయం సహాయక సంఘాలు
- మీడియా ద్వారా అవగాహన
- స్త్రీ రచనల విస్తరణ
- లింగ సమానత్వంపై సామాజిక చైతన్యం

**7. సవాళ్లు :**

ఇప్పటికీ కొనసాగుతున్న సమస్యలు:

- గృహహింస
- వరకట్న వేధింపులు
- లైంగిక నేరాలు
- వేతన అసమానత
- ఉద్యోగ వివక్ష
- డిజిటల్ వేధింపులు
- కుల- వర్గ ఆధారిత ద్వంద్వ వివక్ష
- గ్రామీణ మహిళల వెనుకబాటు

**8. సమకాలీన ధోరణులు :**

ప్రస్తుత స్త్రీవాదం కేవలం పురుష వ్యతిరేక ఉద్యమం కాదు. ఇది సమాన అవకాశాల ఉద్యమం నేటి స్త్రీవాదం:

- దళిత స్త్రీవాదం
- ఆదివాసీ స్త్రీవాదం
- మైనారిటీ మహిళల సమస్యలు
- పర్యావరణ స్త్రీవాదం
- డిజిటల్ ఫెమినిజం
- అంతర్జాతీయ స్త్రీ ఐక్యత - వంటి కొత్త దిశలలో అభివృద్ధి చెందుతోంది.

**9. విమర్శనాత్మక విశ్లేషణ :**

అర్ధశతాబ్దపు స్త్రీవాదం అనేక విజయాలను సాధించినప్పటికీ, అది పూర్తిగా లక్ష్యాన్ని చేరుకుందని చెప్పలేం. పట్టణ ప్రాంతాలలో చైతన్యం పెరిగినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో ఇంకా అనేక మూఢనమ్మకాలు, వివక్షలు కొనసాగుతున్నాయి. అంతేకాక, దళిత, ఆదివాసీ, మైనారిటీ మహిళల అనుభవాలను ప్రధాన స్రవంతి స్త్రీవాదం తగినంతగా ప్రతిబింబించలేదనే విమర్శలు ఉన్నాయి. అందువల్ల సమకాలీన స్త్రీవాదం “ఇంటర్‌సెక్షనాలిటీ” (బహుముఖ అసమానతల అవగాహన) వైపు ప్రయాణిస్తోంది.

**10. ఉపసంహారం :**

గత యాభై సంవత్సరాల స్త్రీవాద ఉద్యమం భారతీయ సమాజంలోనూ, తెలుగుసాహిత్యంలోనూ విశిష్టమైన మార్పులకు దారితీసింది. స్త్రీని ఆధారపడే వ్యక్తిగా కాకుండా స్వతంత్ర వ్యక్తిత్వం కలిగిన సామాజిక శక్తిగా గుర్తించే దిశగా సమాజాన్ని నడిపించింది. తెలుగుసాహిత్యంలో స్త్రీ స్వరం బలపడటానికి, కొత్త రచయిత్రుల ఆవిర్భావానికి, స్త్రీవాద విమర్శ అభివృద్ధికి ఈ ఉద్యమం గణనీయమైన తోడ్పాటునిచ్చింది. అయినప్పటికీ సమానత్వ సాధన ఇంకా కొనసాగుతున్న ప్రక్రియ. భవిష్యత్తులో స్త్రీవాదం మరింత సమగ్రత, సమానత్వం, మానవీయ విలువలను ప్రతిష్ఠిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలదని విశ్వసించవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. ఓల్గా (పి. లలిత కుమారి). అతడు-ఆమె-మనం. హైదరాబాద్: అస్మిత ప్రచురణలు, 2005.
2. ఓల్గా (సంపా.). నీలిమేఘాలు (స్త్రీవాద కవిత్వ సంకలనం). హైదరాబాద్: అస్మిత ప్రచురణలు, 1993.
3. ఓల్గా, కాత్యాయనీ విద్మహే (సంపా.). మహిళాజనజీవన సమస్యలు - వ్యాస సంకలనం. హైదరాబాద్: అస్మిత ప్రచురణలు, 2003.
4. కల్పన కన్నభిరాన్, వసంత కన్నభిరాన్. స్త్రీగా రాయడం-సామాజిక సందర్భాలు. హైదరాబాద్: అస్మిత ప్రచురణలు, 1997.
5. కాత్యాయనీ విద్మహే. జెండర్-సాహిత్యం. హైదరాబాద్: స్పృహ సాహితీ సంస్థ, 2005.
6. కాత్యాయనీ విద్మహే (సంపా.). స్త్రీవాద వివాదాలు.హైదరాబాద్:అస్మిత ప్రచురణలు, 2001.
7. కాత్యాయనీ విద్మహే. ఆధునిక తెలుగు సాహిత్యం - స్త్రీవాద భూమిక. హైదరాబాద్: స్పృహ ప్రచురణలు, 2006.
8. గోపి ఎన్. (సం.). ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం, 2011.
9. ఛాయాదేవి, అబ్బూరి. తన మార్గం (కథాసంపుటి). హైదరాబాద్: విశాలాంధ్ర, 2002.
10. జయప్రభ. భావకవిత్వంలో స్త్రీ. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1988.
11. జయప్రభ. యుద్ధోన్ముఖంగా (కవితా సంపుటి). హైదరాబాద్: విశాలాంధ్ర, 1986.
12. నిర్మల, కొండేపూడి. నడిచే గాయాలు. హైదరాబాద్: విశాలాంధ్ర, 1998.
13. వసంత కన్నభిరాన్. కఠోర షడ్జమాలు. హైదరాబాద్: అస్మిత ప్రచురణలు, 1995.
14. శ్యామల, గోగు.(సంపా.). నల్లరేగడి సాల్లు. హైదరాబాద్: అన్వీక్షికి ప్రచురణలు, 2006.
15. సత్యనారాయణ, ఎస్.వి. (సం.). తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ధోరణులు. హైదరాబాద్: విశాలాంధ్ర, 2008.
16. సత్యవతి, పి. ఇల్లలకగానే (కథాసంపుటి). హైదరాబాద్: విశాలాంధ్ర, 2000.
17. సుభద్ర, జూపాక. అయ్యయ్యో దమ్మక్కా. హైదరాబాద్: అన్వీక్షికి ప్రచురణలు, 2012.
18. స్వరూపరాణి, చల్లపల్లి. మంకెన పువ్వు. హైదరాబాద్: దళిత రచయితల సంఘం, 2008.


★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN
2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఒక ధిక్కార స్వరం - ధూర్జటి

డా॥. ఎన్. నిశ్చల
తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ),
విద్యానగర్, హైదరాబాద్, చరవాణి: 7680975761.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**సంక్షిప్త పరిచయం :**

రాజకవి అయిన శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ప్రసిద్ధులు/ ప్రముఖులు. రాజాస్థానంలో ఉండి కూడా స్వాభిమానంతో తన ధిక్కార స్వరాన్ని వినిపించిన ధీశాలి ధూర్జటి. ధూర్జటి రచనలు రెండు. (1) శ్రీకాళహస్తిశ్వర మహాత్మ్యం (2) శ్రీకాళహస్తీశ్వర శతకం. దైవాంకితం చేసినవే. ప్రాచీన కాలంలో కవులు, కవయిత్రులు రాజులను, సామంతరాజులను, దండనాయకులను, మంత్రివర్యులను ఆశ్రయించి, తమ రచనా వ్యాసాంగాన్ని కొనసాగించేవారు. చాలానుంది కవులు, కవయిత్రులు తాము ఆశ్రయం పొందిన రాజులకే తమ రచనలను అంకితం ఇచ్చేవారు. కొద్దిమంది మాత్రం దైవాంకితం చేసినవారున్నారు. తన రచనలను/ కావ్యాలను, ప్రబంధాలను అంకితం ఇచ్చి, రాజులనే కావ్య నాయకులుగా చేసి, మెప్పు / మన్ననలు పొందడం చూసాము. తమ రచనల్లో రాజులను పొగుడుతూ వారి ప్రశంసలు, సత్కారాలు పొందేవారు. కాని దీనికి భిన్నంగా సోమనాథుడు, బమ్మెరపోతన లాంటి ప్రాచీనకవి రాజును ధిక్కరించి కవిత్వాన్ని దైవానికి అంకితం చేసారు.

శ్రీకాళహస్తీశ్వరం శతకంలోని ఎన్నో పద్యాల ద్వారా ధూర్జటి మహాకవి ఎంతటి భక్తుడో, అంతటి ధిక్కారస్వరమున్న వారు అని తెలుస్తుంది. నిజ జీవితంలో తాను ఎదుర్కొన్న అవమానాలను, తిరస్కారాలను, దూషణలను తలుచుకొని, ఆ బాధ నుండి అనేక పద్యాలు వ్రాసారు. శ్రీ కాళహస్తీశ్వర శతకంలో చాలా పద్యాలు రాజులపట్ల నిరసనను, ధిక్కారాన్ని, ఏహ్యతను, పట్టింపులేనితనాన్ని, అసహ్యతను చూపుతాయి. నేరుగా ఎన్నో పద్యాలలో రాజుల నీచ ప్రవృత్తిని, దుండగాలను ఏకరువు పెడతారు. శ్రీకాళహస్తీశ్వర శతకం చదివితే ఎవరికైనా ఆత్మవిశ్వాసంతో, స్వతంత్రంగా జీవించాలనే స్పృహ / అవగాహన కలుగుతుంది. అంతే కాదు రాజులను కీటకాలుగా, అహంకారులుగా, ధన మదం గలవారిగా ధూర్జటి పోలుస్తూ ఎన్నో పద్యాలు చెప్పారు. తన సమకాలీన కవులంతా రాజులను పొగుడుతుంటే, ధూర్జటి మాత్రం ఆ కాలపు రాజుల నీచ స్వభావాన్ని ఎత్తి చూపారు.

16 వ శతాబ్దం నాటి రచన శ్రీకాళహస్తీశ్వర శతకం అయినా, నేటి సమాజం, ప్రజల మనస్తత్వం, అధికారుల వైఖరి ఇప్పటికీ మారకపోవడం గమనిస్తునే ఉన్నాం / చూస్తునే ఉన్నాం. ధూర్జటి తన పద్యాలను దైవపరం చేస్తూనే శివునికి విన్నవించుకున్నట్లుగా చెపుతూనే తన భావాలను, దృక్పథాన్ని ధృఢంగా చెప్పడం విశేషం / అద్భుతం.

శ్రీకాళహస్తీశ్వర శతక పద్యాల ద్వారా ధూర్జటి ఒక రాజు ఎలా ఆదర్శప్రాయంగా ఉండాలో, ఎలా ఉండకూడదో వివరించి చెప్పారు.

**ముఖ్యాంశాలు :**

రాజు, భక్తి తత్పరుడు, శ్రీ కాళహస్తీశ్వర శతకం, ధిక్కారస్వరం, అధికార దర్పం, మనోవేదన, జ్ఞానలక్ష్మి, అవివేకులు, సాత్వికులు, రాజుల మనస్తత్వం, ధనాశాపరుడు, రాజశబ్దం.

అష్టదిగ్గజకవుల్లో సుస్థిరస్థానాన్ని పొందిన కవి ధూర్జటి. ఈయన వ్రాసిన రెండు గ్రంథాల్లో ఎంతటి భక్తితత్పరుడో విశదమవుతుంది. ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర మహత్మ్యం, శ్రీకాళహస్తీశ్వర శతకం అనే రెండు రచనల ద్వారా తనకు శివుడిపై గల భక్తి ప్రపత్తులు ప్రకటించుకున్నారు. ధూర్జటి అన్నా శివుడనే అర్థమే ఉంది. దీన్ని బట్టి ధూర్జటి సార్థకనామధేయుడయ్యారు. ఆ శివధ్యానంలోనే భక్తి విశ్వాసాలుంచారు. తన ఈ రెండు రచనలను కూడా నరాంకితం, రాజాంకితంగాని చేయలేదు. ఈ రెండు రచనలను ఆ లయకారుడికే అంకితం చేశారు.

ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకం ఒక భక్తుడు (సమర్పించే) ప్రకటించే భక్తిభావానికి, ధ్యాన తత్పరతకు పరాకాష్ట. ఈ శతకంలో ధూర్జటి తన అమూల్యమైన జీవితానుభవాలను రంగరించి భావి తరాలవారికి విలువైన కానుకగా అందించారు.

ధూర్జటి ఈ శతకంలో ఎంతటి భక్తిని వ్యక్తపరిచాడో, ఈ రచనాకాలం నాటి రాజులను నిశితపరిశీలనతో వారిని నిరసిస్తూ ఎన్నో పద్యాలను ఈ శతకంలో వ్రాసారు. ఇప్పటి వరకు తెలుగు సాహిత్యంలో రాజుపై సూటిగా, స్పష్టంగా, ఘాటుగా ఏ కవి విమర్శించిన దాఖలాలు మనకు కన్పించవు. రాజుల పరిపాలనా విధానాన్ని, వారి అధికారదర్పాన్ని, అహంకారాన్ని ఎలుగెత్తి చాటిన కవి ధూర్జటి అంటే అతిశయోక్తి కాదు.

అయితే ధూర్జటి కంటె ముందు కవి, సహజపండితుడు అయిన పోతన ఛాయలు కొన్ని ధూర్జటిలో కనిపిస్తాయి. పోతన కూడా కొంతకాలం సర్వజ్ఞ సింగభూపాలుడి ఆస్థానంలో ఉన్నారు. కాని రాజుల మనస్తత్వం సరిపడక రాజుల కొలువులో ఉండనని దృఢనిశ్చయం చేసుకున్నారు. ఆ తర్వాతే తెలుగులోగిళ్ళలో నిత్యపారాయణ గ్రంథమైన శ్రీమదాంధ్ర మహాభాగవత రచన కావించారు. రాజులను నిరసించిన మొదటికవిగా మనకు కన్పిస్తారు.

ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులున్
సొమ్ములు గొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము బాసికాలు చే
సమ్మెట వాటులంబడక సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పెనీ
బమ్మెర పోతరాజొకడు భాగవతం జగద్ధితంబుగన్

ధూర్జటి రాజులను వ్యతిరేకిస్తున్నా చివరికి ఆ పద్యాలలో శివుడిపై (భగవంతుడిపై) అతడికి గల అవ్యాజమైన భక్తి కన్పిస్తూనే ఉంది. రాజుల కొలువులో ఉద్యోగం ఎంతక్లిష్టంగా, జటిలంగా ఉంటుందో ధూర్జటి మనోవేదనకు అద్దంపట్టింది ఈ క్రిందిపద్యం.

రాజుల్మత్తులు వారిసేవ నరకప్రాయంబు వారిచ్చు నం
భోజాక్షీ చతురంతయాన తురగీ భూషాదులాత్మ వ్యథా

బీజంబుల్, తదపేక్షచాలు పరితృప్తింపొందితిన్ జ్ఞానల
క్ష్మీ జాగ్రత్పరిణామిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా!

స్త్రీలు (పరిచారికలు), గుర్రాలు, పల్లకీలు, ఆభరణాలు వంటివి మదాంధులైన రాజులిచ్చే కానుకలు తుచ్ఛమైనవని ధూర్జటి తూలనాడారు. మోక్షమనే జ్ఞానలక్ష్మిని ప్రసాదించు స్వామి అని, రాజులపట్ల, వారిచ్చే బహుమతులపట్ల విరక్తి చెంది వేడుకుంటారు.

ఈ క్రింది పద్యంలో ఐహికసుఖాలకు లోబడి కొందరు పండితులు రాజాశ్రయాలకు ఎలా వెంపర్లాడుతారో సూటిగా తన భావాన్ని ధూర్జటి తెలిపారు.

రాజశ్రేణికిదాసులై సిరుల గోరంజేరగా సౌఖ్యమో
యీ జన్మంబు తరింప జేయగల నిన్నే ప్రొద్దు సేవించు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో తెలియలేరౌ మానవుల్పాపరా
జీజాతాతి మాదాంధ బుద్ధులగుచున్ శ్రీకాళహస్తీశ్వరా!

లౌకిక సుఖాల కోసం పండితులు రాజులవద్ద బానిసలుగా ఉండటం సుఖమా? నీ పాదసేవ చేయడం సుఖమా? అనే విషయం ఈ అవివేకులైన పండితులకు తెలియకున్నది అని నిర్వేదం చెందుతున్నారు కవి.

మరొక పద్యంలో సాత్వికులకు ఆడంబరాలెందుకు? ఆలంబనంగా జీవించవచ్చు గదా అని అభిప్రాయపడతారు

లేవో గానల కందమూల ఫలముల్, లేవో గుహల్తోయముల్
లేవో యేరుల పల్లవాస్తరణముల్ లేవో నదాయాత్మలో
లేవో నీవు విరక్తులన్మను జాలింబొంది, భూపాలురన్
సేవల్సేయగ బోదురేలొకొజనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

అడవులలో దుంపలు, పండ్లు ఆహారంగా లభించవా? నివసించడానికి గుహలు, త్రాగడానికి ఏరులలో నీరు లేవా? భక్తులను కాపాడుటకు వారి మనస్సులలో నీవుండవా? అంటూ జనులు రాజులకు సేవ చేయడానికి సేవకులుగా మారి ఎందుకు వెళతారో అని ఆశ్చర్యం ప్రకటిస్తారు ఈ కవి.

రాజుల మనస్తత్వాన్ని నిశితంగా పరిశీలించి వారి రాక్షసమనస్తత్వాన్ని, నిర్లక్ష్యవైఖరిని నిర్భయంగా వ్యక్తీకరించిన ధీశాలి ధూర్జటి.

రాజన్నంతనె బోవునా కృపయు ధర్మంబాభిజాత్యంబు వి
ద్యాజాతక్షమ సత్యభాషణము విద్వన్మిత్ర సంరక్షయున్
సౌజన్యంబు కృతంబెరుగుటయు విశ్వాసంబుగాకున్న దు
ర్బీజశ్రేష్టులుగా గతంబు కలదే శ్రీకాళహస్తీశ్వరా!

రాజు అనగానే అతనిలో సహజంగా ఉండే దయ, ధర్మం, వంశప్రతిష్ట, చదువువలన కలిగే సంస్కారం, సత్యవాక్కు, పండితులను, మిత్రులను రక్షించుట, మంచితనం, కృతజ్ఞత, నమ్మకం అనే సుగుణాలన్నీ కనిపించవు. రాజులు, నీచులుగా మారడానికి కారణాలు ఏమిటో అని నిశ్చేష్టుడవుతారు కవి.

అలాగే ఈ క్రింది పద్యంలో ధూర్జటి రాజులు దుష్ట స్వభావాన్ని ఎండగడతారు.

రాజర్థాతురుడైనచో నెచట ధర్మంబుండు? నేరీతి నా
నా జాతిక్రియలేర్పడున్? సుఖముమాన్యశ్రేణికెట్లబ్బు రూ

పాజీవాళికి నేది దిక్కు? ధృతి నీ భక్తుల్ భవత్పాద నీ
రేజంబుల్ భజియింతురే తెరగునన్? శ్రీకాళహస్తీశ్వరా!

రాజు ధనాశకలవాడైతే ధర్మమెక్కడ ఉంటుంది? అనేక జాతి ప్రజల వ్యవహారములెట్లు సక్రమంగా జరుగుతాయి? గౌరవింపదగినవారికి సుఖమేవిధంగా కలుగుతుంది? భక్తులు నీ పాదసేవ ఎలా చేయగలుగుతారు? అందుకే రాజు ధనాశపరుడు కాకూడదు? అని కవి తన ఆవేదనను వ్యక్తపరిచారు.

'రాజు' శబ్దం అంటే ధూర్జటి ఏవగించుకున్న మరో సందర్భం కూడా మనకు కన్పిస్తుంది. రాజుల వల్ల ధూర్జటి నిరాదరణకు గురైన సంఘటనలు కూడా జరిగి ఉండవచ్చు అని ఈ క్రింది పద్యం నేపథ్యం ద్వారా మనం ఊహించొచ్చు.

రాజైదుష్కృతి చెందె చందురుడు రారాజైన కుబేరుడు దృ
గ్రాజీవంబునగాంచె దు:ఖము కురుక్ష్మాపాలుడా మాటచే
యాజింగూలె సమస్త రాజబంధువులతో నారాజశబ్ధంబు ఛీ
ఛీ జన్మాంతరమందు నొల్లను జుమీ! శ్రీకాళహస్తీశ్వరా!

'రాజు' అని పిలువబడడం చేత చంద్రుడు కళంకమును పొందాడు. 'రారాజు' అనబడే కుబేరుడు కూడా కంటిరోగంతో పీడించబడ్డాడు. దుర్యోధనుడు ఆ 'రాజ'శబ్ధం గురించే యుద్ధంలో మరణించాడు. ఇన్ని దుఃఖాలకు కారణమైన 'రాజ'శబ్దాన్ని నేను రాబోవు జన్మలలో కూడా 'రాజు' పదవిని ఎప్పుడూ కోరుకోను అని (ఛీత్కారం వెల్లడించారు) దాన్ని అసహ్యించుకున్నారు.

**ముగింపు :**

ఈ శతకంలో మనకు ధూర్జటి వ్యక్తిత్వం, శివుడిపైగల అంచంచల భక్తి, తను చెప్పదలుచుకున్న విషయంపై స్పష్టత, నిజాలను నిర్భయంగా వెల్లడిచేసే ధీరగుణం, భగన్నామస్మరణలో గల దృఢచిత్తం ప్రతిపద్యంలో దర్శనమిస్తూనే ఉంది. ప్రతిపద్యం కూడా ఒక జీవితసత్యం అని తెలుస్తుంది. ఒక భక్తుడి ఆవేదన, ఆర్తి, నివేదన కన్పిస్తున్నాయి.

**ఆధార గ్రంథాలు :**


1) కందాల మకరందాలు (కందపద్యాల శతకం) - డా.ఎన్. ఆర్.వెంకటేశం - దివ్యదీప్తి ప్రచురణలు - హైదరాబాద్- ఏప్రిల్- 1993
2) తెలుగు సాహితీ వ్యాసాలు - మండగొండి నరేష్- ఓరియంట్ ల్గ?మజన్ - హైదరాబాద్ - 1999.
3) దేశభాషలలో తెలుగు పట్టాభిషేకము - తేరాల సత్యనారాయణశర్మ - విజయభారతి ప్రచురణలు - నల్లగొండ- శ్రీరామనవమి - 2002
4) షట్పది - సాహిత్య వ్యాస సంపుటి - డాక్టర్. అప్పజోడు వేంకట సుబ్బయ్య- బసవేశ్వర ప్రచురణలు - ఎమ్మిగనూరు - కర్నూలు జిల్లా - నవంబర్ -2009
5) సాహిత్యామృతం - ఆచార్య ఎస్. గంగప్ప- శశీ ప్రచురణలు - గుంటూరు- 2009
6. విమర్శాదర్శం - డా. ద్వా.నా. శాస్త్రి - కిన్నెర పబ్లికేషన్స్ - హైదరాబాద్- 2011
7) సమగ్ర ఆంధ్ర సాహిత్యం - రెండవసంపుటి - ఆరుద్ర - తెలుగు అకాడమీ-హైదరాబాద్- 2012

8) తెలుగులో క్షేత్రాలు - సాహిత్యం- మాడుగుల నారాయణమూర్తి - పరిశోధకులు - తెలుగువిభాగం - కాకతీయ విశ్వవిద్యాలయం - వరంగల్ - నాలుగవ ప్రపంచ తెలుగు మహా సభల ప్రచురణ (తిరుపతి) - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - రాష్ట్ర సాంస్కృతికశాఖ, సాంస్కృతిక మండలి - తెలుగు అకాడమీ - హైదరాబాద్ - 27, 28, 29- డిసెంబర్- 2012.

9) శతక మంజరి - (విపుల పీఠిక, కవిచరిత్ర, టీకా తాత్పర్య సహితముగా) - (సుమతి, వేమన, భాస్కర, కృష్ణ, దాశరథీ, శ్రీకాళహస్తీశ్వర, గువ్వలచెన్న, కుమారీ, కుమార, నరసింహ, భర్తృహరి నీతిశతకములు) - సంపాదకుడు- ఆనంద శ్రీకంతుడు - విక్టరీ పబ్లిషర్స్ - విజయవాడ - 2013

10) తెలుగు సంప్రదాయ కవిత్వం : సామాజిక నేపథ్యం (క్రీ.శ. 1000 - 1600) - కవి శిరోమణి ఆచార్య రావికంటి వసునందన్ - (పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహకారంతో ముద్రితం) - హైదరాబాద్ - 2013.

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# వర్తమాన తెలుగు కవిత్వం - వన సంరక్షణ



డా॥. వి. శంకరయ్య
అసోసియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎల్లారెడ్డి.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**పరిచయం :**

ప్రకృతి ఒడిలో మనుగడ సాగించే అనేక జీవ జాతులలో మానవుడు ఒక జాతి జీవి. తన సంతతిని వృద్ధి చేసుకున్న సమస్త ప్రకృతిపై ఆధిపత్యం సాగిస్తున్నాడు. ఒకనాడు ప్రశాంత జీవితానికి ఆలవాలమైన అడవులు నేడు మానవుని స్వార్థానికి బలవుతున్నాయి. భూమి మీద పచ్చదనం లేకుంటే జీవజాతులకు మనుగడ ఉండదని తెలిసినా అడవుల విధ్వంసం ఆపడం లేదు. అయితే బుద్ధిజీవులైన కవులు అడవుల ఆవశ్యకతను ఎప్పటికప్పుడు చాటి చెబుతూనే ఉన్నారు. వాటిలో కొన్ని ప్రస్తావించడం ఈ వ్యాసం ఉద్దేశ్యం.

**కీలక పదాలు :**

వనాలు, జీవజాతుల మనుగడ, మానవ జాతి, పర్యావరణం, చెట్లు ప్రాణ దాతలు, కవి దృష్టి, ఆకాంక్ష, పాత, వచన కవిత, బ్యాక్ టు నేచర్ , వ్యక్తీకరణ మొదలగునవి.

**వివరణ :**

మనిషికి, ప్రకృతికి మధ్య సంభాషణ ఆదిమకాలంలోనే ప్రారంభమైంది. ప్రకృతిశక్తులను ఆరాధిస్తూ మన ప్రాచీనులు చేసిన స్తుతులు ఆనాటి కవితాత్మక వ్యక్తీకరణలుగా భావించవచ్చు. సంస్కృతంలో వెలువడ్డ వేద, పురాణ, ఇతిహాస సాహిత్యంలో అడవిని జ్ఞాన ప్రదాయినిగా కీర్తించారు. జ్ఞానం సంపాదించుకోవడానికి అడవిని తగిన స్థలంగా భావించారు. ఆశ్రమ ధర్మాల్లోని వానప్రస్థాశ్రమంలోకి అడుగిడి మానవుడు పచ్చని చెట్ల మధ్య ప్రశాంత జీవితం గడపాలని ప్రబోధించారు. అడవి అందించే జీవన సంగీతం విని పరవశించడం, పూలు నవ్వటం, కొమ్మల మీది పిట్టలు కథలు వినిపించడం, అడవుల్లో నుంచి పొంగిపొర్లి సెలయేళ్లు మనిషితో సల్లపమాడటం వంటి వర్ణనలు ప్రాచీన రచనల్లో కొల్లలుగా చూడవచ్చు. రకరకాల చెట్లు, పూలు, పండ్లు, తీగలు, కొమ్మలు, పరిమళాలు, అడవి కేంద్రంగా వర్ధిల్లే

విభిన్న పశుపక్ష్యాదుల సందడులు, పచ్చదనం పంచె ఆహ్లాదం అన్నీ సున్నిత కవి హృదయాలను కట్టి పడేశాయి. వాటిని కవులు ఎప్పటికప్పుడు కవిత్వమయం చేశారు.

కాలక్రమంలో నాగరికత విస్తరించడం, వ్యాపార అవసరాలకు వనరులను తరలించడం ఫలితంగా అడవుల విధ్వంసం పెరిగింది. దాంతో పచ్చదనం వేగంగా తగ్గిపోవడం మొదలైంది. పెరిగిన సాంకేతికత దానిని తీవ్రతరం చేసింది. అభివృద్ధి పేరిట జరుగుతున్న ప్రకృతి విధ్వంసం, పర్యవసానంగా మానవ సమూహాల జీవితాలు సంక్షోభంలో పడిపోవడం మనం చూస్తున్నదే. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ శక్తులు మైనింగ్ కోసం అడవులు నరకడం, కొండలు తవ్వటం, అడవి ఒడిలోంచి మనిషిని హింసాత్మకంగా తొలగించడం, పాలకులు అందుకు అనుగుణమైన చట్టాలు రూపొందించడం వల్ల ప్రకృతి విధ్వంసం జరిగి జీవావరణ సమతుల్యత దెబ్బతింటున్నది.

ఈ నేపథ్యంలో మొదటి నుంచి ప్రకృతి ప్రేమికులైన కవులు అడవుల వినాశనాన్ని వ్యతిరేకిస్తూ, అందుకు కవిత్వాన్ని ఆయుధంగా ప్రయోగించడం ప్రారంభించారు. ఆ విధ్వంసంలో చితికిపోతున్న పీడితుల గొంతు వినిపిస్తున్నారు. వారికి అండగా నిలబడుతున్నారు. ప్రకృతిని సంరక్షించే బాధ్యత మనిషిదేనని, ప్రకృతికి మనిషికి మధ్య వుండే సజీవ సంబంధం కాపాడుకోవాలని కవులు నినదిస్తున్నారు. ఆ సంకల్పంతో రాస్తున్న వారి కవిత్వంలో చెట్ల మీద, వన సంరక్షణ మీద కవులకున్న మమకారాన్ని తెలుపుతున్నది.

**వర్తమాన కాలంలో కవి దృష్టి :**

వర్తమాన కవి చెట్టును పరోపకారానికి ప్రతీకగా, సమస్త మానవాళికి ప్రాణదాతగా గుర్తించాడు. అందుకే 'చెట్లు లేనిదే బతికే లేదు/ మానవజాతికి మెతుకే లేదు' అనే అవగాహనకు వచ్చాడు. మనిషి ప్రకృతికి వొదిగి ఉండాలి. దానిపై ఆధిపత్యానికి పాకులాడటం వినాశానికి దారి తీస్తుందని తెలుసుకున్నాడు. కవులు బాల్యం గురించి రాసినా, బతుకు పోరు గురించి రాసినా వారి ఎదలో చెట్టు మెదలుతుంది. చెట్టు కేంద్రంగా అల్లుకున్న జీవితం సజీవ జ్ఞాపకమై కదలాడుతుంది. కవి ప్రత్యక్షంగా చెట్లను పెంచండి అని చెప్పకపోవచ్చు. కానీ అందులోని సందేశం, సారాంశం చెట్టు చుట్టూ అల్లుకొని ఉండడం దాదాపు కవులందరిలో గమనించవచ్చు. కవి సామాజిక దృక్పథం ఏదైనా చెట్లు, పూలు, కొమ్మలు, అడవిని ప్రతీకలుగా స్వీకరించి వర్ణించడం కనిపిస్తుంది. అంటే చెట్టు కవి మానవీయ స్పందనలు, భావనలకు మూలం అని అర్థమవుతున్నది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో రాయప్రోలు, దేవులపల్లి, దువ్వూరి, విశ్వనాథ, జాషువా, కరుణశ్రీ, నాయిని సుబ్బారావు వంటి కవులు ప్రకృతి పట్ల ఆరాధనా భావంతో రచనలు చేశారు. తర్వాత వారిలో దాశరథి, కాళోజీ, సి.నారాయణ రెడ్డి, గద్దర్, నందిని సిధారెడ్డి, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, గోరటి వెంకన్న, జయరాజ్, సుద్దాల అశోక్ తేజ, అందెశ్రీ వంటి కవులు చెట్లతో మమేకమై కవిత్వం రచించారు.

ఇస్మాయిల్ 'చెట్టు నా ఆదర్శం' అన్నారు. చిలుకలు వాలిన చెట్టు కోసం పరితపించారు. వరవరరావు తనదైన దృక్పథంతో ప్రతీకాత్మకంగా చెప్పినా అడవి మీద, చెట్ల మీద అనురాగం కురిపించారు. 'పూలదారిలో' అది చూడవచ్చు.

'పూలు పూసే చెట్లను కాపాడుకుందాం/ తీగ సాగే మొక్కల్ని పెంచుదాం
పంటలిచ్చే విత్తనాల్ని పదిలపరచుకుందాం/ పూలదారిలో
విరితావుల విలువల్ని నిలుపుకుందాం' (బీజభూమి)

అని సహజ సిద్ధంగా ఉండే మానవ స్పందనలను కాపాడుకోవాలని కోరుతున్నారు.

డా.యన్. గోపి కవిత్వంలో సున్నితత్వం పాళ్ళు ఎక్కువ. 'చెట్టుతో జత కలిపావా/ పుష్పం రస బాష్పమవుతుంది' (సఫర్, ఆకాశంలో మట్టి) అని ఆయన అంటారు.

'నర నరాన చెట్లు మొలిస్తే బాగుండును/ అణువణువూ ఆకులై/ విస్తరిస్తే బాగుండును...
అడవిలోని పచ్చదనమంతా నాలో ప్రవేశించి/
నన్నొక హరిత సముద్రంగా మారిస్తే బాగుండును' (అడవి వాసన, చుట్ట కుదురు) అంటారు.

తన స్వీయానుభూతిని సామాజిక అనుభూతిగా విస్తృతం చేస్తారు. ఆయనే మరోచోట 'విషాన్ని విరవటానికే చెట్లు పెంచండి/ ముందు మనస్సులో పెంచండి' (శ్వాస హరితం) అని బయటా లోపలా పచ్చదనం నింపాల్సిన ఆవశ్యకతను తెలియజెప్పారు. హృదయంలో పచ్చదనం ఉంటే బయటి పచ్చదనం దానంతట అదే వస్తుంది అనేది ఆయన అభిప్రాయం.

మనిషి తన అవసరాలకు, స్వార్థానికి చెట్టును నరికినా అది మళ్ళీ మొలకెత్తడానికి ప్రయత్నిస్తుంది. తన ప్రాణం తీయాలనుకున్న మనిషికి సైతం ప్రాణవాయువు అందించాలని తపిస్తుంది. అమ్మంగి వేణుగోపాల్ 'మోడులో' --

క్రూరుడు నరికి యెండేసిన కట్టె కూడా/ రహస్యంగా దాచుకుంటుంది చివరి శ్వాస' (మిణుగురు) అంటారు. నరికేసినా చిగురించే చెట్లను మనం ఎన్నో చూస్తాం. దాంట్లో మనిషికీ వర్తించే జీవన సందేశం జోడించారు అమ్మంగి వేణుగోపాల్.

ఇక శివారెడ్డి తన కిటికీ పక్కన ఉన్న చెట్టును కూడా పలకరిస్తారు. పులకరిస్తారు. తన ఆలోచనలతో అన్వయించుకుంటారు. చెట్టుకు ఎన్ని వేల సంవత్సరాల ప్రేమో వ్యామోహమో విరహమో మనిషిపై పూనకం వచ్చినట్టు ఊగి పోతుందని తన్మయత్వం చెందుతారు.

'ప్రతి ఆకూ ఒక కన్ను, ప్రతి పూవూ ఒక నవ్వు
ఆనందమూ నవ్వులూ అలా ఏకధారగా
ధారాపాతంగా కురుస్తాయి. (ఒక కిటికీ- ఒక చెట్టు, వృత్తలేఖిని)

నందిని సిధారెడ్డి ఉద్యమ కవే కాదు, ప్రకృతి ప్రేమికుడు కూడా. ఆయన 'అడవి హరితం'లో 'కడుపెదల ఆకలికి కాయలు పండ్లిస్తది/ నీరసపడు బాటసారి నీడయి ఒడి పడుతది/నాగలి గొడ్డలి కొడవలి నాగరికత ఆటపట్టు' (ఆకుపచ్చని పొద్దుపొడుపు) అని చెట్ల ఆవశ్యకతను తెలుపుతారు. చెట్టుకు నువ్వు రక్ష అయితే చెట్టు నీకు రక్ష అవుతుంది అని హితవు చెబుతారు. అభివృద్ధి, వ్యాపారీకరణ సృష్టించిన విధ్వంసంలో మాయమవుతున్న చెట్టు మీద కూడా కవిత్వం రాశారు. ఆకుల గలగలల్ని నోట్ల రెపరెపలు మాయం చేస్తున్నాయని, నేలంతా ఆకుపచ్చగా పులకరించాల్సిన భూమి మనిషి స్వార్థానికి తల్లడిల్లుతున్నది అంటారు. అయినా-

'మనిషి ధర్మం మారినా/ చెట్టు ధర్మం మారదు/ నగరం తరుముకొస్తున్నా/ పారిపోలేని చెట్లు/ ఒంటికాలి మీద దీనంగా నిలబడే ఉన్నయి' (రెండు మామిండ్లు, ఇక్కడి చెట్లగాలి)

నగరీకరణ పచ్చదనాన్ని ఎట్లా పొట్టన పెట్టుకుంటుందో స్వయంగా అనుభవించిన దుఃఖం రామగిరి శివకుమార శర్మ కవిత్వంలో కనిపిస్తుంది. 'నేలమ్మా!వందనాలమ్మా' లో 'మోటలు గొట్టి/ చెట్ల వేళ్ళకు నీళ్ళు తాగించిన/ తడి నిమిషాలింకా దోసిళ్ళలోనే ఉన్నయ్' (సింగిడి) పట్నం ముంచుకొస్తుంటే మాయమైతున్న పచ్చదనం గురించి రాస్తారు. పట్నం చూపులో పచ్చదనం ఊహలు ఉండవంటారు ఆయన. వనరుల కోసం అడవులు ఖాళీ చేయిస్తున్న పాలకులను ప్రశ్నిస్తూ ఎస్.రఘు 'ఆదిమ ఋణం' తీర్చుకోవాలని హితం పలికారు. 'చీమలు దూరని చిట్టడవిలో/ పాకుతున్న బుల్డోజర్లు/ కాకులు దూరని కారడవిలో/ వాలుతున్న కాంట్రాక్టర్లు చేస్తున్న విధ్వంసాన్ని ప్రశ్నిస్తున్నారు.

రాసిన ప్రతి అక్షరంలోనూ సున్నితత్వం కనబరిచే డా నలిమెల భాస్కర్ 'చెట్లు నన్ను/ కొమ్మలతో ఆహ్వానిస్తాయి/

కరస్పర్శ కన్నా/ తరుస్పర్శే హాయి' అని మురిసిపోతారు. 'చెట్టు తల్లి రమ్మని/ చేతులు చాచింది/ పిల్లలు/ చంకనెక్కరా మరి' (మట్టి ముత్యాలు)అని పిల్లల మురిపాన్ని కూడా లేతగా వర్ణించారు.

పచ్చని చెట్టే తన కవిత్వానికి స్ఫూర్తినిస్తుంది అంటారు నాళేశ్వరం శంకరం.

'పత్రహరితపు కంటి కొలుకుల్లోంచి ఓ అగ్నిపుష్పాన్ని తీసి
మనోకాగితం మీదికి వొదిలేస్తుంది/ నన్ను నేను నిమురుకొని చూడగానే
మా అమ్మ ఒడిలా అగుపడుతుంది' (నీడనిచ్చే చెట్టు, దూదిమేడ)

చెట్టు తనకు ప్రతి ఉదయం జీవితోత్సాహాన్నిస్తుంది అంటారు. అందువల్లనే తానూ అడవి నుంచి చెట్టును తెచ్చుకున్నాను అంటారాయన. వఝల శివకుమార్ చెట్లను పుస్తకాలతో పోల్చారు. 'కదులుతున్న చెట్లు ఈ పుస్తకాలు ' అన్నారు. 'వచ్చెయ్!/ ఇద్దరం రెండు పచ్చిక మైదానాలమై/ ఆకుపచ్చగా మాట్లాడుకుందాం' అని పిలుపునిస్తున్నారు. పుస్తకాలు జ్ఞానం పంచినట్లుగానే చెట్లు కూడా జ్ఞానం అందిస్తాయన్నారు.

శ్రీరామోజు హరగోపాల్ కవితల్లోనూ ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల మీద అనురాగం అమృత బిందువులుగా కురుస్తుంది. ఆయన 'రెండుదోసిళ్ల కాలం' లో చెట్లు అడవుల మీద ఆయనకున్న ప్రేమ అక్షరాల్లోకి అనువాదమైంది.

'చేయి పట్టుకొని తనలోనికి తోలుకుపోతున్నాదామే/ వేన వేల బాహువులతో కౌగిలించుకునే

పచ్చని సొగసు/ చల్లని ప్రేమ! (పచ్చని ప్రేమ) తల్లి ప్రేమతో పోల్చారు హరగోపాల్. 'వెన్నెలల ఏరువాక అడవి/ పాటల పూల పిల్లనగొయ్య అడవి/ కొండవాగుల తంబూరా అడవి/ మట్టి పిట్టల ఆకాశం అడవి' అని తన్మయంతో అమ్మ పాలంత తియ్యగా అడవి అన్నీ ఇస్తుంది అంటారు ఆయన.

ఏనుగు నరసింహారెడ్డి వచనంలోనూ రుబాయిలలోనూ చెట్లు, అడవులను తన భావాలకనుగునంగా వాడుకున్నారు. 'తెలంగాణ రుబాయిలు' లో

చెట్టు పూవు తెంపుకుని సిగన ముడుచుకుంటాము
చెట్టు ఫలం తెంపుకుని కడుపు నింపుకుంటాము
అవి దేవత రూపాలని తెలుసుకోము మనమూ
ప్రకృతిలో సర్వస్వం దోచి వాడుకుంటాము (తెలంగాణ రుబాయిలు)

చెట్లు దైవ స్వరూపాలంటారు. వాటిని కాపాడుకోవాలన్నారు.

యాకూబ్ చెట్ల దుఃఖాన్ని హృద్యంగా చిత్రించారు. మనిషి స్వార్థం, అజ్ఞానం, విపరీత స్వభావం వల్ల చెట్లకు పట్టిన దుస్థితి 'ఆయన 'తీగల చింత'లో చూడవచ్చు.

'ఇంకా నాటని చెట్లు/ విరిగి పడిన చెట్లు/ రోడ్ల వెడల్పులో కూలిపోయిన చెట్లు/ పోగా పోగా అడవుల్లో మిగిలిన చెట్లు/ ఆదరణ లేక అలమటిస్తున్న చెట్లు' (చెట్టు) మనిషి భవిష్యత్తు కోసం కలవర పడుతున్నాయి అంటారు. సిద్ధార్థ 'రక్షించండి ఈ మన్ను పిండాన్ని' అని చెట్లు, పర్యావరణాన్ని రక్షించాలి అని పిలుపునిస్తున్నారు. 'రక్షించండి బాబూ!/ ఈ మన్ను పిండాన్ని/ చెట్లతో పూలతో/నదుల్తో వానల్లోని వనాల్తో/ అనంతానంత అభయ ధర్మాల్తో' (బొమ్మలబాయి) అని చెట్లను కాపాడితేనే భూమి మనుగడ సాగిస్తుంది అంటారు.

మామిడి హరికృష్ణ 'కట్ట మీద రాలచెట్టు' కవితలో 'గా రాల చెట్టు నాకు మొదటి రాగాల గురువు' అని కృతజ్ఞతలు ప్రకటిస్తారు. 'ప్రతి చెట్టూ ఒంటరే-/అయితేంది-/ లోకానికంతటికీ పచ్చని రంగులు అద్దుతూ/ పెట్టని కోటై మనల్ని గెలిపిస్తది' (ఊరికిపోయిన యాళ్ల)

మహాభారత కాలం నాటి ఖాండవవన దహనం నుంచి నేటి బహుళ జాతి కంపెనీల వనరుల తవ్విపోతవరకు విధ్వంసానికి గురవుతున్న అడవులు కవికికి వస్తువులైనాయి.

'మా కళ్ళు మా వేళ్ళతోనే పొడిచినా/మా ఒళ్ళు మా ముక్కలతోనే నరికినా
మంటలమై మమతల వరమై/ మీ ఆకళ్ళనే తీరుస్తుంటాం (తరుగీత - సూరం శ్రీనివాసులు)

అచ్చమైన ప్రకృతికవి జయరాజు 'వానమ్మ వానమ్మ వానమ్మ ఒక్కసారన్న రావమ్మా' అని తెలంగాణ కరువు పరిస్థితిని ఆర్ద్రంగా చిత్రించిన కవి ఆయన ఇప్పుడు ప్రకృతికవిగా తరువును కౌగిలించుకుంటూ మానవ వికాసానికి ప్రకృతిని మించింది లేదంటారు. చెట్లలో పులకరించిపోతూ కవితల అల్లుతాడు. ఆయన పాటలు 'అవని' పేరుతొ పుస్తకంగా వెలువడ్డాయి.

ప్రసిద్ధ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న పల్లె జీవితానికి నిలువెత్తు చిరునామా. ప్రకృతి, పల్లె ఆయన కవిత్వానికి జీవనాడులు. వాటి ఆలంబనగా రూపుదిద్దుకున్న జీవన తాత్వికత ఆయన అక్షరాల్లో కాంతులీనుతుంది. 'ఏకునాదం మోత', 'రేలపూతలు', 'అలసెంద్రవంక' నుంచి ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం పొందిన 'వల్లంకి తాళం' లో అడవులు, అందులోని సౌందర్యం అద్భుతంగా వర్ణించారు.

'వద్ది మద్దెల మీద వల్లంకితాళాలు/ఆటపాటల దరువు కడవి తొలి గురువు'
అందాల తనువెల్ల వంపుకున్న అడవి/అలరించి తలపించె ఆకు పచ్చని కడలి' (వల్లంకి తాళం) అని మురిసిపోతాడు.

జిలుగ కల్లు.. ఇప్ప పూల బట్టి.. ఆది వాసుల మట్టి.. అడవి సిరుల ఉట్టి.. అడవి అందాల అడవి.." ఇలా అద్భుతంగా సాగుతుంది ఈ వల్లంకి తాళం గేయం. అలలు, సెలయేళ్లు, రాళ్లు, కొండలు, గుట్టలు.. అడవితల్లి ఒడిలోని ప్రతి అంశాన్ని తన కవిత్వంలో పొందుపరిచారు. కానుగ నీడ, నల్లతుమ్మ, వంటి 32 గేయాలు వనసంరక్షణ పట్ల ప్రేమను ప్రకటిస్తాయి.

సుద్దాల అశోక్ తేజ 'నేను అడవిని మాట్లాడుతున్నాను' ఓ మానవీయ రచన. అడుగడుడున ముళ్ళ కంప/ అయినా అడివంటేనే పళ్ళ గంప' అడవి మీద, ఆకుపచ్చదనం మీద ఎన్నో గీతాలు రాశారు. 'ఆకులలముల కడలిని మాట్లాడుతున్నా' అని అడవి గొంతుక వినిపించారు.

కోట్ల వెంకటేశ్వర్ రెడ్డికి పచ్చదనం మీద మమకరమేక్కువ. చెట్ల పరోపకార బుద్ధి మనిషికి ఆదర్శం అంటారు.

'చెట్టు చేస్తున్నది /ఒంటికాలి తపస్సు/ స్వార్థానికా/లోక కళ్యానానికే
తరువు చేతిలో /మంత్రదండం/ అది మబ్బుల్ని కరిగించి
కరువుల్ని జయిస్తది' (హరిత స్వప్నం, తొణకని వాక్యం)

అందుకే లేస్తూనే తరువుకు మొక్కాలే అని సూచిస్తారు. మరోచోట 'అడవులను పొట్టన పెట్టుకున్న నాగరికతా! నీ పాదాల కింద/ సమాధులు మొలుస్తున్నయి' అంటారు. చెట్టు లేని చోట మనిషి జాడ ప్రశ్నార్థకమే అంటారు.

'చెట్టు కూల్చిన చేతులకు/ అన్నం తినే అర్హత లేదు' (తరువు లేని చోట) అని కూడా ఆగ్రహిస్తారు. 'మానవ జీవితాలకు ఆయువు/ పోస్తున్నది/ విస్తరించిన ఆకుపచ్చని చెట్టే' (ఆకుపచ్చని చెట్టు) అని అందరూ గ్రహించాలని పిలుపునిస్తారు.

వనపట్ల సుబ్బయ్య 'ఆటకు బొంగరాన్నై/ అక్షరానికి పలుకనై/ పండుకుంటే పలుక మంచాన్నై/ చితికి కాడినై/ ఊరికి ఉపకారినై/ అపకారమేరుగని చెట్టును' (ఉరిపోసుకున్న చెట్టు, కుర్చీ) అని చెట్టు గొంతు వినిపిస్తారు. దేశం

హరిత నిధి కావాలని కోరుతారు. 'చెట్టే/ జాతీయ జండా కర్ర/ చెట్టే కాగితం కలం/ చెట్టే కాలుష్యాన్ని తలనరికే వజ్రాయుధం!' (హరిత నిధి జాతికి గుండె చెట్టు)

తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి హరితహారం పేరుతో బృహత్తర కార్యక్రమం చేపట్టింది. అడవులను 33 శాతం వరకు వృద్ధి చేయడానికి గ్రామ, పట్టణ, స్థాయిల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడానికి పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రతియేటా నిర్వహిస్తున్నది. 2022 వరకు ఏడు విడతల్లో 240 కోట్లకు పైగా మొక్కలు నాటారు.

ఈ పథకం జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడానికి ప్రభుత్వం పాటలు, పద్యాలు, కవితల ద్వారా అవగాహన కల్పించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ హరితహారం పై 'ఆకుపచ్చని పొద్దు పొడుపు' పేరుతో కవితా సంకలనం తెచ్చింది. అందులో 171 కవితలున్నాయి. ఈ కవులకు మొక్కలు, మొక్కలు నిష్ఠతో పెంచే పర్యావరణ ప్రేమికులు స్ఫూర్తినిచ్చారు. వనజీవి రామయ్య, దుశర్ల సత్యనారాయణల స్ఫూర్తిని కొనియాడారు.

అందులో బండారి రాజ్ కుమార్ కవిత 'మొక్కలు నాటుదాం రండి' బహుమతి పొందిన కవిత.

'పచ్చని మొక్కలు నాటుదాం రాగ్రి/ ఒళ్ళంతా ఆకుపచ్చ రంగుల్ని పూసుకుందాం రాగ్రి
మట్టి మనిషి బత్కాలంటే / నా తెలంగాణ పిట్టలు వాలిన చెట్టు కావాల్సిందే!'

(పిట్టలు వాలిన చెట్టు, ఆకుపచ్చని పొద్దుపొడుపు)

అందులోనిదే పి.రామకృష్ణ పద్యం చూడండి. 'గాలి కలుషితమ్ము గగనమ్ము కలుషితం/ ముక్కు పీల్చునట్టి మురికి గాలి' అని సమస్య చెబుతూ 'వనము పెంచవయ్య' అని కోరుతారు. అలాగే నామాల మోహన్ 'వృక్ష రక్ష చేయు రక్ష నీకు' చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి అని వృక్షో రక్షతి రక్షతి రక్షితః సూక్తిని గుర్తు చేస్తారు.

అలాగే బోయినపల్లి సంతోష్ కుమార్ 'గ్రీన్ ఇండియా చాలెంజ్' పేరుతో అందరితో మొక్కలు నాటించె పనులకు శ్రీకారం చుట్టారు. సంస్కృత సాహిత్యంలో చెట్లకు సంబంధించిన వర్ణనలు గ్రంథస్తం చేసి 'వృక్షవేదం' పుస్తకం వెలువరించారు. తెలంగాణ జాగృతి సంకలనం 'కలల దారుల్లో' నూ హరితహారం నేపథ్యంలో వనసంరక్షణ గురించి రాసిన కవితలున్నాయి.

అలాగే తెలంగాణ సాహిత్య అకాడమీ, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాదు తెలుగు విభాగం సంయుక్తంగా జాతీయ పుస్తక ప్రదర్శన 2021 వేదికపై 'ఆకుపచ్చని అక్షరం' పేరుతో యువకవి సమ్మేళనం నిర్వహించారు. ఇందులో కళాశాల విద్యార్థులు, రచయితలు పాల్గొన్నారు. 'అతిథి వోలె ఉండి ఉండి అవని విడిచి వెళ్ళుతాను' అని కాళోజీ చెప్పినట్లు భూమిపై అతిథిగా జన్మనెత్తే మనిషి అడవులు ధ్వంసం చేయడమంటే ప్రకృతి విధ్వంసం మాత్రమే కాదు భావితరాల మనుగడను నాశనం చేయడం అనే సందేశం వినిపించారు.

బ్యాక్ టు నేచర్ కొత్త నినాదం. యాంత్రికత నుంచి బయటపడే ప్రాకృతిక మార్గం. సమస్త జీవులతో పాటు మనిషి కూడా తన పరిమితుల్లో జీవించాలి. భూగోళం మీది పచ్చదనం పాడుజేసే అధికారం మనిషికి లేదు. కాదంటే మానవజాతికి ఆత్మహత్య సదృశమే అవుతుంది. అందుకే స్వార్థం మానుకొని కొండ పాదాల ముందు మోకరిల్లాలి. తరు మూలాల్ని కౌగిలించుకోవాలి. మొక్కలు నాటాలి. అడవులు పెంచాలి. మనిషి ప్రాణాలు నిలవాలంటే ప్రాణవాయువు అందించే చెట్టును బతికించుకోవాలి. అది నినాదంగా కాకుండా పసి మెదళ్ళలో పచ్చదనం వికసించే పాటలుగా మాటలుగా పాదుకోల్పాలి. కవి వాక్కులు, పసి హృదయాల ఆకాంక్షలు నిజం కావాలి!

**ఆధార రచనలు :**


1. బీజభూమి -- వరవర రావు, ఆకాశంలో మట్టి, చుట్ట కుదురు -- డా.ఎన్.గోపి, మిణుగురు -- డా.అమ్మంగి వేణుగోపాల్, వృత్త లేఖిని- శివారెడ్డి, ఇక్కడి చెట్ల గాలి- డా.నందిని సిధారెడ్డి
2. దూదిమెడ -- డా.నాళేశ్వరం శంకరం, ఆకుపచ్చని పొద్దుపొడుపు- తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఊరికిపోయిన యాళ్ల -- మామిడి హరికృష్ణ, మట్టి ముత్యాలు (నానీలు) -- నలిమెల భాస్కర్, కలల సాగు -- వఝుల శివకుమార్, సింగిడి -- రామగిరి శివకుమార శర్మ, రెండు దోసిళ్ళ కాలం -- శ్రీరామోజు హరగోపాల్, తెలంగాణ రుబాయిలు -- ఏనుగు నరసింహా రెడ్డి, వల్లంకి తాళం -- గోరటి వెంకన్న, అవని -- జయరాజ్, తీగల చింత -- యాకూబ్, బొమ్మలబాయి- సిద్ధార్థ, వృక్షవేదం -- బి.సంతోష్ కుమార్, కలల దారుల్లో- తెలంగాణ జాగృతి, నేను అడవిని మాట్లాడుతున్నాను - సుద్దాల అశోక్ తేజ, తొణకని వాక్యం -- కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, కుర్చీ -- వనపట్ల సుబ్బయ్య, తరుగీత -- సూరం శ్రీనివాసులు, ఆదిమ ఋణం- (ప్రసీద) -- డా.ఎస్.రఘు.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ అస్తిత్వ గొంతుక : అన్నవరం దేవేందర్ గౌడ్ కవిత్వంలో మాండలికం



డా॥. ఎన్. అంబర్‌సింగ్
అసోసియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్మూర్.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

## పరిచయం :

తెలంగాణ ఉద్యమం కాలం నుండి నేటి వరకు ఈ నేల భాష కేవలం భావ వ్యక్తీకరణకే కాదు, అస్తిత్వ పోరాటానికి ఆయుధంగా నిలిచింది. ఒకప్పుడు 'యాస' అని హేళన చేయబడ్డ తెలంగాణ మాండలికానికి సాహిత్య గౌరవాన్ని, అలంకార ప్రాయమైన శోభను కల్పించిన కవులలో 'అన్నవరం దేవేందర్' అగ్రగణ్యులు. తన మూలాలను మర్చిపోకుండా, పల్లెటూరి నిసర్గ సుందరమైన భాషతో ఆయన కవిత్వాన్ని సుసంపన్నం చేశాడు.ం :

## అన్నవరం దేవేందర్ సాహిత్య స్థానం :

తెలుగు కవిత్వ రంగంలో అన్నవరం దేవేందర్ స్థానం అత్యంత విశిష్టమైనది. ఆయన కేవలం భాషను వాడిన కవి కాదు; భాషకు కొత్తశ్వాసను ఊదిన కవి. తెలంగాణ మాండలికాన్ని ఒక రాజకీయ నిరసనగా మాత్రమే కాకుండా, ఒక నమ్రతల సమ్మేళనంగా, సౌందర్యాత్మక అలంకారంగా ఆయన మలిచారు. ఆయన చేసిన ఈ పనులు ఆయనను కవిగా నిలబెట్టాయి.

## మట్టి మనస్తత్వాన్ని అక్షరబద్ధం చేయడం :

దేవేందర్ కవిత్వంలో 'కృత్రిమమైన శైలి' కనిపించదు. పల్లెల్లో రోజువారీ మాట్లాడే మాటలకే ఆయన కవితా రూపమిచ్చాడు. 'మంకమ్మ తోట లేబర్ అడ్డా' నుండి 'ఇంటి దీపం' వరకు ఆయన ప్రయాణంలో శ్రమజీవు చెమట వాసన, గ్రామీణ ముచ్చట్లు స్పష్టంగా వినిపిస్తాయి.

## నగర నాగరికతపై పల్లెటూరి నిరసన :

ఆధునిక పోకడలు, పట్నపు తళుకులు గ్రామీణ సంస్కృతిని మింగేస్తున్న తరుణంలో, దేవేందర్ తన యాస

ద్వారా పల్లె ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఆయన మాటల్లో మాండలికం అనేది కేవలం యాస కాదు, అది పల్లె ప్రజల జీనవ దృక్పథం.

**భాష, సంస్కృతి, అస్తిత్వం :**

మానవ సమాజంలో భాష కేవలం సమాచార మార్పిడికి ఉపయోగపడే సాధనం మాత్రమే కాదు; అది ఒక ప్రజల చరిత్ర, సంస్కృతి, సామాజిక మానసికతకు ప్రత్యక్ష ప్రతిరూపం. ఏ నేల ఉనికికైనా, అక్కడి ప్రజల జీవన శైలినైనా నిలబెట్టేది ఆ ప్రాంతపు భాష. తెలంగాణ ఉద్యమకాలం నుండి నేటి వరకు ఈ నేల భాష కేవలం భావ వ్యక్తీకరణకే కాదు, అస్తిత్వ పోరాటానికి అత్యంత శక్తివంతమైన ఆయుధంగా నిలిచింది.

మానవ సమాజంలో భాష యొక్క స్థానాన్ని, ప్రాధాన్యతను ఆధునిక భాషాశాస్త్రం విస్తృతంగా విశ్లేషించింది. భాష అనేది ఒక సమూహం యొక్క సాంస్కృతిక ముద్ర. నోమ్ చోమ్‌స్కీ (Noam Chomsky) ఆధునిక భాషాశాస్త్ర పితామహుడు నోమ్ చోమ్‌స్కీ తన 'Aspects of the Theory of Syntax' (1965)లో మానవుని మాతృభాషకు ఉన్న సహజ జ్ఞానాన్ని (Linguistic Competence) నొక్కి చెప్పారు. అధికారికంగా విధించే కృత్రిమ ప్రామాణిక భాష కంటే, మాతృభాషగా అబ్బే మాండలికంలోనే మనిషి యొక్క సృజనాత్మకత సంపూర్ణంగా వికసిస్తుంది.

ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త ఎడ్వర్డ్ సపీర్ (Edward Sapir) తన "Language : An Introduction to the Study of Speech" (1921) గ్రంథంలో "భాష అనేది కేవలం ఒక సంకేత వ్యవస్థ మాత్రమే కాదు, అది ఒక నిర్దిష్ట సమాజం యొక్క సాంస్కృతిక వాస్తవికతను ప్రతిబింబించే సామాజిక సాధనం" అని పేర్కొన్నారు. అలాగే, ఫెర్డినాండ్ డి సాస్యూర్ (Ferdinand de Saussure) తన "Course in General Linguistics" (1916)లో వివరించినట్లుగా, ప్రతీ భాషలోనూ ప్రామాణిక రూపం (Standard Language), మాండలిక రూపాలు (Dialects) సమాంతరంగా ఉంటాయి. వీటికి సమానమైన భాషాపరమైన విలువ ఉంటుంది. నోవమ్ జోసెఫ్ గ్రైమ్స్ & ఎరిక్ లెన్నెబర్గ్: సామాజిక భాషాశాస్త్రంలో మాండలికం అనేది ఒక నిర్దిష్ట భూభాగపు జీవనాడి అని వీరు పేర్కొన్నారు.

ఈ భాషాశాస్త్ర సూత్రాల వెలుగులో చూస్తే, తెలుగు సాహిత్యంలో ప్రామాణిక భాష (Standard Dialect) పేరిట కోస్తాంధ్ర యాసకు ఎక్కువ ఆమోదం దక్కిన కాలంలో, తెలంగాణ భాష తీవ్ర వివక్షకు గురైంది. అయితే, ప్రజా ఉద్యమాలు మరియు సాహిత్య పునరుజ్జీవనం ద్వారా తెలంగాణ మాండలికం తదనంతర కాలంలో తన అస్తిత్వాన్ని, అధికారిక మరియు సాహిత్య గౌరవాన్ని సాధించుకుంది. ఈ అస్తిత్వ పరిణామ క్రమంలో అన్నవరం దేవేందర్ వంటి కవుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది.

**కవితా శిల్పం, రూపం :**

సాహిత్యంలో 'ఏం చెప్పాం' (వస్తువు) ఎంత ముఖ్యమో 'ఎలా చెప్పాం' (రూపం) కూడా అంతే ముఖ్యం. దేవేందర్ గారి కవిత్వంలో ఈ రెండూ విడదీయలేని విధంగా పెనవేసుకుపోయి ఉంటాయి. కవి తన తీవ్ర మానసిక ఉద్వేగాన్ని శబ్దాల్లోకి అనువదించే క్రమంలో కొత్త పదబంధాలు, ప్రతీకలు పుట్టుకొస్తాయి. తెలంగాణా గ్రామయ పదాలను అలవోకగా అమర్చి తన కవిత్వానికి ఒక ప్రత్యేక శైలిని (Style) అబ్బేలా చేయడం ఆయన ప్రత్యేకత. సాహిత్యంలో శిల్పం అంటే కేవలం టెక్నిక్ మాత్రమే కాదు, అది కవి ప్రదర్శించే రచనా నైపుణ్యం. సామాన్యుడి భాషను అసాధరణమైన కవిత్వంగా మార్చడంలో ఆయన సిద్ధహస్తుడు.

**తెలుగు సాహిత్యంలో తెలంగాణ భాష ప్రాముఖ్యత :**

తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ భాషది సుదీర్ఘమైన, విశిష్టమైన సాంప్రదాయం. పాల్కురికి సోమనాథుని దేశి కవిత్వం నుండి కాళోజీ, దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి వరకు తెలంగాణ భాష పోరాటాలకి, ప్రజాకవిత్వానికి వాహికగా నిలిచింది.

తెలుగు సాహిత్యంలో తెలంగాణ యాసకు ఉన్న ప్రాముఖ్యత క్రింది కోణాల్లో చూడవచ్చు :

1. **ప్రజా సాహితి మూలాలు** : తెలంగాణ యాస ప్రజల శ్రమ జీవనంలో, జానపద గేయాల్లో, పొడుపు కథల్లో నుంచి పుట్టింది. ఇందులో కృత్రిమత్వం ఉండదు; సహజమైన ఆత్మీయత ఉంటుంది.
2. **ప్రతిఘటన సత్తువ** : నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలోనూ, తదనంతర ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోనూ తెలంగాణ యాస ఒక రాజకీయ అక్షరాయుధంగా మారింది.
3. **సాంస్కృతిక ప్రతీక** : పండుగలు (బతుకమ్మ, బోనాలు), వృత్తులు, గ్రామీణ యాసలు అన్నీ తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక ఉనికిని చాటిచెబుతాయి.

**జీవద్భాషగా తెలంగాణ మాండలికం :**

దేవేందర్ కవిత్వంలో తెలంగాణ భాష కేవలం ఒక వాహిక కాదు, అది ఒక సంస్కృతి.

**సజీవ భాష :**

కవి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం వల్ల పల్లెటూరి సజీవ భా ఆయన కవిత్వానికి అంటుకుంది. ఇది కృతజ్ఞతగా చొప్పించిన భాష కాదు, సహజంగా ఉద్భవించిన భాష.

**మాతృభాషపై మమకారం :**

'సొక్కం' అనే కవితలో తన యాసను మనిషికి పొదిగిన ఆభరణంగా, తల్లి భాషగా ఆయన వర్ణించాడు. ప్రామాణిక భాష పేరుతో తెలంగాణ మాండలికాన్ని అణగదొక్కడాన్ని ఆయన నిరసించాడు. "నా మండలికం తల్లివేరు వంటిది" అని ఆయన గట్టిగా వినిపించాడు.

**మాండలిక పదాల ప్రయోగ – విశ్లేషణ :**

అన్నవరం దేవేందర్ కవిత్వంలో వినిపించే ప్రతి పదం ఒక దృశ్యాన్ని ఆవిష్కరిస్తుంది.

**'గురి' కవిత :**

ఈ కవితలో తెలంగాణ అస్తిత్వాన్ని వివరిస్తూ, "వివర్ణమైన వివక్ష పెచ్చులు పెచ్చులుగా ఇచ్చుకపోయి" అని వాడాడు. ఇక్కడ 'పెచ్చులు' అంటే సున్నం ఊడిపోవడం వంటి అర్థంలో వివక్ష అంతరిస్తోందని చెప్పడం విశేషం. 'అసొంటి' (అటువంటి), 'దండి' (గొప్ప / సమృద్ధి), 'జాయిజాది (ఆస్థి), 'కనీలు' (రాతి స్తంభాలు) వంటి పదాలు పక్కా తెలంగాణా తనానికి ప్రతీకలు.

**'శత్రువు' కవిత :**

ఇందులో 'గద్దోలె తన్నుకుపోవడం' అనే జాతీయం ద్వారా దోపిడీని ఎండగట్టారు. 'సార్రి' (చొరబడి) అనే పదం కవితకు నాటుతనాన్ని ఇచ్చింది.

**'బెల్లబువ్వ కవిత :**

పరమానాన్ని 'బెల్లబ్బువ్వ' అని పిలవడం తెలంగాణ సంస్కృతిలో భాగం. శిశువు పారాడడాన్ని 'అంబాడు' అని, సంతోషాన్ని 'సంబురం' అని పిలవడం ద్వారా మాతృభాషలోని తీయదనాన్ని ఒలికించాడు.

**వస్తు వైవిధ్యం మరియు సామాజిక చిత్రణ :**

పల్లె ప్రజల జీవిత చిత్రణే ఆయన కవిత్వ వస్తువు.

**సామాజిక స్పృహ :**

వలస జీవితాల వెతలు, సాగునీటి గోస, కూలీల బతుకులను ఆయన కళ్ళకు కట్టాడు.

**వృత్తుల ఉనికి :**

'లోకం కోసం' కవితలో సమస్త వృత్తుల ఉనికిని చాటుతాడు. ఇందులో తెలంగాణ మాండలిక ప్రయోగం ఉంది.

**ఉదా :** "ఎన్నో ఏండ్లుగా ఎర్రటి కొలిమిల / కొచ్చెగ సరిపిచ్చుకొని పదునెక్కాను... / సన్నగ దుగోడ పట్టంగ... / నా పెయ్యిపెయ్యంత..." (కొచ్చెగ = పదునుగా, సరిపిచ్చుకొని = మొద్దుబాఱిన కత్తి - కొడవలి మొదలగు వానిని పదునుపెట్టు, దుగోడ = కొయ్యను నున్నగా చేయడం, పెయ్యి = శరీరం) అని శ్రమజీవుల గొంతుకయ్యాడు.

**వ్యవసాయ రంగ సమస్యలు :**

'భరోస' అనే కవితలో వ్యవసాయరంగంలో ఉండే సాధక బాధకాలను వర్ణిస్తాడు. రైతుల ఆత్మహత్యలను నిరసిస్తాడు.

**ఉదా :** "ఎవుసం ఎటమటమైతేంది ఎట్లనన్న బతుకరాదా... కలీగం మీద మనుషులందరు ఎవుసమే చేస్తంద్రా? వో ఫసల్ లుక్సనా అయితది... ఎవుసం ఎల్లెల్కల పడచ్చు / మొగులుకు కనికరం లేకపోవచ్చు..." (ఎవుసం = వ్యవసాయం ఎటమటం = కిందా మీదా కావడం, కలీగం = కలియుగం / లోకం, ఫసల్ = కాలము / ఋతువు, లుక్సనా = నష్టం, ఎలెల్కల = వెల్లకిలా, మొగులు = మబ్బు) వంటి పదాలు గ్రామీణ జీవన వేదనను ప్రతిఫలిస్తాయి.

**గృహోపకరణాలు – గ్రామీణ జీవనం :**

'అరుగు' అనే కవితలో ఆయన వాడిన పదాలు తెలంగాణ పల్లె ఇళ్లను కళ్ళముందు నిలుపుతాయి : శాదబాయి (చేదబావి), పిడుస (ఇల్లు అలుకుటకు వాడే గుడ్డ), పడారిగోడ (ప్రహారీగోడ), గల్మ (గుమ్మం) గెడంచి (ధాన్యం బస్తాలు లేదా బట్టలు వేసే బల్ల). ఈ పదాలు కేవలం పదాలు కావు, తెలంగాణ సంస్కృతిలోని భాగస్వాములు.

**కవిత్వ చికిత్స : గాయపడిన గుండెకు అక్షర మర్దన :**

మనసుకు గాయమైనప్పుడు లేదా మానసిక ఒత్తిడికి లోనైనప్పుడు కవిత్వం ఎలా ఒక సేదతీర్చే సాధనంగా మారుతుందో ఆయన తన 'కవిత్వ చికిత్స'లో వివరించాడు.

**మాండలిక ప్రయోగం :**

"గుండె ఎప్పుడైనా వచ్చలు వచ్చలు ఇచ్చుకపోతే...." ఇక్కడ 'పచ్చలు పచ్చలు' (ముక్కలు ముక్కలు) అనే పదం హృదయం ఎంతలా విచ్ఛిన్నమైందో చెప్పడానికి పక్కా గ్రామీణ ప్రతీకను వాడాడు.

**శిల్పం :**

గాయపడిన గుండెపై కవితా పంక్తులతో 'జిందాతిలస్మాత్' పోసి మర్దన చేయమనడం ఒక వినూత్నమైన పోలిక.

**పల్లెటూరి స్మృతి :**

అక్షరాల బావి (బాయి)లో, మోట చిమ్ముల (బావి గిరక కొయ్యలు) మీంచి దూకి ఈత కొట్టడం ద్వారా తాను సేదతీరుతానని చెప్పడం ద్వారా, కవిత్వానికి, తన బాల్యానికి, మట్టికి ఉన్న అవినాభావ సంబంధాన్ని చాటాడు.

**అస్తిత్వ పోరాట సాధనంగా భాష :**

తెలంగాణ అస్తిత్వ పోరాటంలో 'భాష' ఎలా రాజకీయ ఆయుధంగా మారిదో చెప్పడానికి 'ఇడుపు కాయిదం' ఒక గొప్ప ఉదాహరణ. సాధారణంగా భార్యాభర్తలు విడిపోవడాన్ని సూచించే ఈ పదాన్ని, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోవాలనే ఆకాంక్షకు ప్రతీకగా వాడాడు.

**సందర్భోచితం :**

అరవై ఏళ్ళ సుదీర్ఘ నిరీక్షణను 'అరవై ఒద్దులు' (పొద్దులు / రోజులు) అని సంబోధించి, ఆ కాలంలోని ఆలస్యాన్ని ఎండగట్టాడు.

**భాషా విశిష్టత :**

'విడాకులు' అనే సమాసపదం కంటే 'ఇడుపు కాయిదం' అనే తెలంగాణ మాటలో ఒక రకమైన ఆత్మీయత, సామాన్యుడి ఆవేదన ధ్వనిస్తాయి.

**భావవ్యక్తీకరణ :**

తెలంగాణ ప్రజల ఆందోళనను 'బుగులు బుగులు' (గుబులు), ఎదురుచూపును 'ఇమరశ' (విమర్శ / పరామర్శ) వంటి పదాలతో వర్ణించడం ద్వార ఆ ప్రాంతపు సహజసిద్ధమైన శైలిని ప్రతిబింబించారు. 'కుత్కెల ఏదో తట్టుకున్నట్టు ఎక్కిల్లు' అని రాయడం ద్వారా ఆ వేదనను కేవలం మాటల్లో కాకుండా భౌతికమైన స్పందనగా చిత్రించి పాఠకుడిని కదిలించాడు.

**ముగింపు :**

అన్నవరం దేవేందర్ కవిత్వం తెలంగాణ మట్టి వాసనను, పల్లె జీవన సౌందర్యాన్ని ప్రతిక్షణం వెదజల్లుతుంది. నిఘంటువుల్లో దొరకని, కేవలం జనాల నాలుక మీద నానిన యాసను ఆయన తన కవిత్వానికి ఊపిరిగా చేసుకున్నాడు. కేవలం వస్తువులోనే కాకుండా, నిర్మాణంలో కూడా మాండలికాన్ని ఒక అలంకారంగా మార్చుకున్న కవి ఆయన.

భాషా శాస్త్రవేత్తలు చెప్పినట్లుగా భాష అనేది సమాజానికి ఆత్మ వంటిది. తెలంగాణ సమాజపు ఆత్మను, అక్కడి శ్రమజీవుల గుండె చప్పుడును తన మాండలిక కవిత్వం ద్వారా ఆవిష్కరించిన అన్నవరం దేవేందర్, ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో మాండలిక కవిత్వానికి ఒక నిర్దిష్టమైన, శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. భావితరాలకు తెలంగాణ భాషా మాధుర్యాన్ని, సంస్కృతిని అందించే అక్షరనిధి ఆయన కవిత్వం.

**ఆధార గ్రంథాలు :**


1. 'మంకమ్మ తోట లేబర్ అడ్డా' కవితా సంపుటి, అన్నవరం దేవేందర్, 2005.
2. 'పొక్కిలి వాకిళ్ళ పులకరింత' కవితా సంపుటి, అన్నవరం దేవేందర్, 2014.
3. 'ఇంటి దీపం' కవితా సంపుటి, అన్నవరం దేవేందర్, 2016.
4. 'అన్నవరం దేవేందర్ కవిత్వం సామాజిక చలన సూత్రాలు' వ్యాసం, డాక్టర్ సంగి రమేశ్.
5. 'ఔచిత్యం' అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక, 2020.
6. 'తెలంగాణ పల్లె పదాలు గుట్ట అన్నవరం దేవేందర్', వ్యాసం, రవీందర్ విలాసాగరం 'సారంగ' అంతర్జాల తెలుగు సాహిత్య పత్రిక, 2022.
7. Chomsky, Noam, Aspects of the Theory of Syntax, MIT Press, 1965.
8. Sapir, Edward, Language : An Introduction to the Study of Speech, Harcourt, Brace and Company, 1921.
9. Saussure, Ferdinand de. Course in General Linguistics, Philosophical Library, 1916.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# మౌనాన్ని మేల్కొలిపిన కవి "దాదాఖలందర్"



డా॥. ఎ.ఎ. నాగేంద్ర
అకడమిక్ కన్సల్టెంట్, తెలుగు & తులనాత్మక సాహిత్యశాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము.
సెల్ : 94901 88263, 99493 58301, email : draanagendra@gmail.com

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**సంక్షిప్త పరిచయం:**

రాయలసీమను వీడిపోని కరువు గురించి శ్రీ నండూరి రామకృష్ణమాచార్యులు గారు "స్వర్ణోత్సవ రథం" అదే గ్రంథంలో ఒక పద్యంలో తెలియజేశారు.

"క్షామము దాపురించి పలుసారులు చచ్చెను జంతుసంతతుల్
వేమరు చచ్చినారు ప్రజ వేనకు వేలు చరిత్రలోపలన్
క్షామము లెన్ని వచ్చిన రసజ్ఞత మాత్రము చావలేదు
జ్ఞానామృత వృష్టికిన్ కొరత నందని రాయలసీమ లోపలన్"

రాయలసీమలో కవులకు, కళాకారులకు కొదవలేదు. ముఖ్యంగా అనంతపురము జిల్లాలో ప్రతి ఆదివారము ఏదో ఒక సాహిత్య సభనో, పుస్తకావిష్కరణ సభలో నిరంతరం జరుగుతుంటాయి, ఇలాంటి సందర్భాలలో పెద్దలు శ్రీ నండూరి రామకృష్ణమాచార్యులు గారు చెప్పిన పై పద్యం గుర్తుకురాక మానదు. అనంతపురం నుండి కె. దాదాఖలందర్ "మౌనం నామతం కాదు" కవితా సంకలనాన్ని మన ముందుకు తీసుకువచ్చాడు.

దాదాఖలందర్ ఆంగ్లాన్ని బోధించే ఒక ఉపాధ్యాయుడు అయినా తెలుగుభాషపై అతని పట్టు చాలా లోతుగా ఉన్నట్లు ఈ కవితా సంకలనం రుజువు చేస్తుంది. సునిశిత పరిశీలన, ముక్కుసూటితనం, ముసుగు లేనితత్త్వం దాదా ఖలందరిది. ఆయన రాసే ప్రతి వాక్యం కూడా అలానే ముక్కుసూటితనంతో ప్రశ్నిస్తుంది. సమాజాన్ని, ప్రభుత్వాలను, మనుషులను బాధ్యతగా ఉండాలని చెబుతాడు. మూఢ మతవిశ్వాసాలపై ధిక్కారస్వరాన్ని వినిపిస్తాడు.

**ముఖ్యాంశాలు:**

మాతృదేశం, దేశభక్తి, స్వార్థవాగులు, మనిషితనం, బొమ్మలు, రథచక్రాలు

**కవితల విశ్లేషణ:**

'అక్షరమంత బలానికి
పుస్తకమంత ప్రేరణ చేకూరుస్తున్నానిప్పుడు!
నాదేశపు కలానికి కొత్త పాళీ తొడిగి
మూఢమత విశ్వాసగ్రంథాల నాలుకల్ని తెగ్గోసే
ఖడ్గధారనై ప్రవహిస్తున్నానిప్పుడు'

ఈ దేశపు కలానికి కొత్తపాళీ తొడగటం అనేది చాలా కొత్తగా వుంది. దాదాఖలందర్ మొదటి కవితా సంకలనంతోనే సాహితీ క్షేత్రంలో తనదైన ముద్రవేసుకున్నాడని చెప్పవచ్చు.

మనిషితనం కలగనే కవి ఖలందర్. వాస్తవానికి మనకు ఆయన అంతుర్ముఖీనుడుగా కనిపించినా, తన చుట్టూ ఉన్న వారిని ఎంతో ప్రేమ, ఆప్యాయతతో పలకరిస్తాడు. జ్ఞాపకాలను ఎంతో జాగ్రత్తగా గుర్తు పెట్టుకుంటాడు. దాదాపు పది సంవత్సరాల పాటు ఓ ప్రయివేట్ పాఠశాలలో పనిచేసిన అనుభవాలను ఎంతో గమ్మత్తుగా ఆ జ్ఞాపకాల తీగలను మనముందు పరుస్తాడు కవి.

'పదేళ్ల జ్ఞాపకాలు!
పదే పదే ముందు కొచ్చి ప్రశ్నల మూటలుగా
కళ్లపై కూర్చొని ఉప్పగా ద్రవిస్తున్నాయి!
అలా ఎలా వదిలి వచ్చేస్తావని ఒకటే గోల!'

ఆ పాఠశాలతో కవికి వున్న గొప్ప అనుబంధాల పెన కనబడుతుంది.

ఒక వ్యక్తి తనను తాను సరిదిద్దుకున్నప్పుడే వ్యక్తిత్వం వికశిస్తుందంటారు అలాంటి వికసించిన వ్యక్తిత్వం గల మనిషి ఖలందర్.

'అమ్మ' ను కవిత్వంలో చూపని కవులుండరు అమ్మ గొప్పతనం, కుటుంబ ఉన్నతికై ఆమె శ్రమించటం, కుటుంబ సభ్యులపై, బంధువులపై చూపే ప్రేమ వెలకట్టలేనివి. అలాగే కవి దాదా ఖలందర్ అమ్మగారిని అర్ధశాస్త్ర మేధా రచయిత్రిగా గొప్పగా ఆవిష్కరిస్తూనే అవిశ్రాంతంగా అల్లామార్గంలో ప్రయాణించే ఓ అరబ్బీ అక్షరం అంటూ కీర్తిస్తూ... ఖురాన్ చదవడానికి 'రిహాల్' ఎంత అవసరమో మా కుటుంబం నిలబడటానికి అమ్మిజాన్ అంత అంటూ అమ్మప్రేమను, ఆమె త్యాగాన్ని గొప్పగా ఆవిష్కరిస్తాడు. అమ్మ త్యాగంలో కవి మమేకం కావడం కనిపిస్తుంది.

ప్రతి మనిషి జీవితంలో 'బాల్యం' చాలా గొప్ప పాత్రను పోషిస్తుంది. బాల్యంలోని మధుర స్మృతులే జీవితంలోని ప్రతి సందర్భంలో దర్శనమిస్తాయి. దాదాఖలందర్ కూడా 'బాల్యం' లోని మధుర ఘట్టాలను ఇలా వెలిబుచ్చుతాడు.

'బడిలో బాధ్యతతో చదవాలనిపిస్తుంది
గురువులతో గుర్తింపు తెచ్చుకోవాలనిపిస్తుంది
ఇంగ్లీషులో గుడ్ అని వ్రాసి నోటు బుక్కుతో
టీచర్ ఇచ్చిన చాక్లెట్ తినకుండా అమ్మకు
గొప్పగా చూపించాలనిపిస్తుంది' అంటూ

తన చిననాటి జ్ఞాపకాల పందిరిని మనకు చూపిస్తాడు. టీచర్ ఇచ్చిన చాక్లెట్ తినకుండా అమ్మకు గొప్పగా చూపించాలనిపించడం తల్లి ప్రేమకు కవి ఎంత పొంగిపోతాడనే విషయం ఈ పంక్తులు ద్వారా తెలుస్తుంది.

చాలామంది తత్త్వవేత్తలు మనకు చెప్పేది మనల్ని మనం తెలుసుకోవాలని. నిన్ను నీవు తెలుసుకో అంటారు. మనందరం అవసరమైన 'మనం' గురించి కాక అనవసరమైన 'ఇతరులు' గురించి తెలుసుకోవడానికే అసలు సమయం వెచ్చిస్తూ, వృథా చేస్తుంటాం. అసలైన మనిషి తత్త్వాన్ని మనందరం ఎప్పుడో, ఎక్కడో జారవిడిచి, లేని తత్త్వంలో బ్రతుకుతున్నామనే అసలైన సత్యాన్ని ఆవిష్కరిస్తూ,

'నన్ను నేను పోగొట్టుకున్నానెక్కడో
వెతుక్కోవాలి!
ఎప్పుడు జరిగిందో ఎలా జరిగిందో
తెలియదుగాని
నాకిప్పుడు నేను కనబడడం లేదు!'

మనందరం అసలైన మనల్ని మనం ఎప్పుడో కోల్పోయాం అనే అసలైన తత్వాన్ని తెలియజేస్తాడు.

మనుషుల మధ్య సంబంధాలు తెగిపోవడం చూసిన ఖలందర్ విడిపోయిన మనుషులను, మానవ సంబంధాలను ఏకం చేయాలని తపన పడతాడు.

తెలుగు సాహిత్యంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకు, కాలంలో ముస్లిం వాద సాహిత్యం తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకుంది. 1991లో ఖాదర్ మోహియుద్దీన్ రాసిన 'పుట్టమచ్చ' దీర్ఘకవితలో

'క్రికెట్ మ్యాచ్ నా దేశభక్తిని
తూనికా, కొలమానం అవుతుంది
నేను నా మాతృదేశాన్ని
ఎంతగా ప్రేమిస్తున్నానన్నది కాదు
ఏయే పరాయి దేశాల్ని
ఎంతెంతగా ద్వేషిస్తున్నానన్నదే
నా దేశభక్తికి ఎంతో కొంత ఆధారమవుతుంది'' అన్నట్లు దాదాఖలందర్ కూడా

'బడేసాబ్ చెప్పింది చెప్పినట్లు చేసేసా!!
హమ్మయ్య! ఇక నాకు భయం లేదు
నేను ఇప్పుడు దేశభక్తుడినే!! అంటూ
ప్రస్తుత రాజకీయ వ్యవస్థ తీరును' ఎండగట్టడం కనిపిస్తుంది.

కరోనా కాలంలో ఎంతోమంది ప్రజలు చావు బ్రతుకులతో బ్రతుకుజీవుడా అని బెంబేలెత్తుతుంటే పాలకులు మాత్రం గంట కొట్టమని, లైట్లు ఆర్పమని చెప్పడాన్ని కవి ఖలందర్ విమర్శనాత్మక దృష్టితో ఇలా అంటారు.

'గంట కొడితే వైబ్రేషన్స్‌కి
కరోనా పురుగు చస్తాయంటే
లైట్లు బంద్ చేసి డిజే లెవల్‌లో
చప్పట్లుకొట్టి పురుగుల్ని చంపేసా!'

సైన్సు అభివృద్ధి చెందుతూ, కొత్తకొత్త ఆవిష్కరణలకు వేదిక అవుతున్న తరుణంలోనూ ప్రజల్ని మభ్యపెట్టే పాలకుల వైఖరిని చాలా వ్యంగ్య ధోరణిలో ఎత్తి చూపడం కవి దృక్పథానికి నిదర్శనం.

మార్కెట్ రంగంలోనే కాకుండా ప్రతి రంగంలోనూ వేళ్ళూనుకున్న దళారీవ్యవస్థను ప్రశ్నించడం తెలుగు సాహిత్యంలో

అనేక కథలు, నవలలు ద్వారా రచయితలు తెలియజేశారు. కవి ఖలందర్ తనదైన శైలిలో దళారీ వ్యవస్థను ప్రశ్నించడం మనం చూడవచ్చు.

'రెక్క లిదిలించడానికి ఆకాశమందివ్వాలని
తారల్ని ఏరుతూ
నిలదీస్తూ నడిచా
దళారీ మేఘాలు లేని దారులెక్కడనీ?'

కవి కలం నుండి జాలువారే ప్రతి అక్షరం ఎంత పదునైందో, అలాగే ఎంత మొండిదో కూడా తెలియజేస్తాడు. తనను ఎంతగా త్రొక్కేస్తే అంతగా ప్రతిఘటిస్తూ పైకి లేస్తానంటూ ఖలందర్ నిజస్వరూపాన్ని ఆవిష్కరించే కవిత 'స్ఫూర్తిచెట్టు' ఇది అందరికీ స్ఫూర్తినిచ్చే కవితా ఖండిక.

'ఎంత అణచినా
బండరాయిలో మొలిచే మొండిమొక్క
నాఅక్షరం!
ఏ కొండనైనా చీల్చుకొని ఎదిగి
నీడనిచ్చే స్ఫూర్తి చెట్టు
నా కలం!
రాళ్లతో కొట్టికొట్టి
ప్రాణాన్ని జుర్రుకొని విసిరే విత్తులన్నీ
నాలో మొలకెత్తే కవితలు!!

కవి యొక్క కంఠస్వరాన్ని పట్టించే ఈ కవితలో తాను ఏమిటో, తన అక్షరం యొక్క గురి ఏమిటో, తన కలం ఏమిటో, తన భావాలు ఏమిటో, తన కవితలు ఏమిటో చాలా సునిశితంగా ఆవిష్కరిస్తూ కవిత్వానికి ఓ సరికొత్త నిర్వచనం ఇస్తాడు ఖలందర్.

ప్రస్తుత కాలంలో జరుగుతున్న మతరాజకీయాలను తనదైన దృష్టికోణంలో నుండి ఆవిష్కరిస్తాడు ఖలందర్. హంతకులు ఏ మతం వారైనా ఆ సమయానికి ఆ మతం రంగు ఎలా పులుముకుంటారో ఈ కవితలో సున్నితంగా తెలియజేస్తాడు.

'హత్య అయితే జరిగిపోయింది
ఎవరిదో తెలుసుకునే లోపే
విషయం కాస్త మందిరం, మసీదు వరకు పాకింది
ఇప్పుడు హంతకులంతా
గీతా ఖురాన్ పట్టుకొని వీధులలో తిరుగుతున్నారు''

పై కవితా వాక్యాలు చదువుతుంటే, దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు అన్నట్లు 'మతమన్నది నా కంటికి మసకైతే మతం వద్దు గితం వద్దు' అన్న మాటలు గుర్తుకువస్తాయి.

మతం పేరుతో మనుషుల మధ్య దూరం పెరగడం మనవత్వాన్ని మర్చిపోవడం వంటి పరిస్థితులు మనల్ని ప్రశ్నిస్తాయి. మనిషి అసలైన తన 'మానవత్వం' అనే రంగును వదిలి మతమనే రంగును పులుముకోవడం నేటి పరిస్థితులకు దర్పణం పడుతుంది.

మనుషుల స్వార్థాన్ని గురించి ఎదుటి వారిని తమ అవసరాలకు కొందరు ఎలా వాడుకుంటారో, తెలియజేసే

కవిత 'నిద్రను తరిమేద్దామనీ' మనిషి నిద్రలోనే వుంటే ఎదుటి మనిషి ఎలా మోసం చేస్తాడో నకిలీ మనుషుల స్వార్థాన్ని విడమరచి చెబుతాడు కవి ఖలందర్. ఈ కవిత చదివినప్పుడు కారల్‌మార్క్స్ అన్నమాటలు 'నీవు మోసపోవడానికి సిద్ధంగా వుంటే, మోసగించే వాడు కూడా సిద్ధంగా వుంటాడు' గుర్తుకు వస్తాయి.

'ఇక్కడంతా
స్వార్థవాగులపై అవసరాల వంతెనలని తెలిసాక
నాకలచినబోయింది
ఫెళఫెళమని విరిగిపోయింది!'

కొంతమంది బాబాలుగాను, ఆధ్యాత్మిక వేత్తలు గానూ చలామణి అవుతూ, ఆ ముసుగులో తమ కామాన్ని ఎలా తీర్చుకుంటారో, అమాయకపు మహిళల్ని, చిన్నపిల్లల్ని ఎలా వంచెనకు గురిచేస్తారో ఆ దొంగబాబాల, దొంగ ఆధ్యాత్మిక వేత్తల అసలు రూపాన్ని తనదైన కోణంలో మన ముందు వుంచుతాడు కవి.

'ఎనిమిదేళ్ల చిన్నారి కాశీర్మాన్ని
కషాయ పళ్ళతో కొరికి చిదివేసాడు!
మనిషితనాన్ని ఆధ్యాత్మికంగానే
హోమంలో కాల్చేసాడు!'

మనుషుల మధ్య దూరం తగ్గి, అందరూ కలసి కట్టుగా ముందుకు సాగాలని, తనదైన అభ్యుదయ దృక్పథంతో ఆకాంక్షిస్తాడు కవి. ప్రకృతి ఎలాగైతే తన పని తాను చేసుకుంటూ తన ధర్మాన్ని పాటిస్తుందో, అలాగే మనిషి కూడా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగాలని అభిలషిస్తాడు ఖలందర్.

"ప్రకృతి ఏం పట్టనట్టు తన పని తాను చేసుకుంటోందిగా
మనం కూడా ముందడుగేసి ఓ సరళ పుస్తకమవుదాం పోయేదేముంది?
మంచే జరుగుతుంది!"

కవి ఎప్పుడూ మౌనంగా వుండడు. తనచుట్టూ జరిగే అన్యాయాల్ని, అణచివేతల్ని, పీడనల్ని ప్రశ్నిస్తూనే వుంటాడు. 'పైన పటారం, లోన లొటారం'గా వున్న నయవంచకుల తత్వాన్ని ప్రశ్నించడానికి కూడా వెనుకాడడు. కవి సమాజహితం కోసం కలం పట్టి సమాజాన్ని జాగృత పరుస్తాడు. అలాంటి లక్షణాలు అణువణువునా ఉన్న కవి ఖలందర్ అందుకే ఇలా అంటాడు.

'నేనెప్పుడూ నిర్భయంగా చుట్టూ జరుగుతున్న చెడునే
ఒంటికాలిపై నిలబడి తలెత్తి వ్రాస్తుంటాను!'

"అమృతం కురిసిన రాత్రి' కావ్యంలో దేవరకొండ బాలగంగాధర్ తిలక్ గారు అన్నట్లు

"నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు'

అన్నట్లు తన అక్షరాలు గురించి తెలియజేసినట్లు కవి ఖలందర్ కూడా తన అక్షరాల అర్థాన్ని పరమార్థాన్ని విడమరచి మనకు తెలియజేస్తాడు.

'నా అక్షరాలన్నీ సమాజ హిత రథ చక్రాలేనని
ఎప్పటికీ మారని నా మస్తిష్క మానస

భావ ప్రకటనలేనని ఎలుగెత్తి చెబుతుంటాను'

ఖలందర్ రాసే అక్షరాలు కూడా సమాజహితం కోసమే రాశారని 'మౌనం నా మతం కాదు' కవితా సంకలనం చదివితే ఖలందర్ అక్షర హృదయం మనకు అర్థం అవుతుంది.

స్నేహితులమని నమ్మినవారు ఒక్కోసారి మనల్ని ఎలా మోసంచేస్తారో, చెప్పుడు మాటలకు ఎలా తలొగ్గుతారో, కనీసం మాట్లాడడానికి కూడా ఎలా రంగులు మారుస్తారో, తన అనుభవంలోని చేదు సంఘటనలను తనదైన రూపంలో ఎంతో కవితాత్మకంగా తేటతెల్లం చేస్తాడు ఖలందర్.

'ఒకప్పుడు సన్నగా తెల్లగా కనపడి
ఎర్రగా మండే ఈ అక్షరాల పిట్ట
ఈమధ్య మాత్రం ప్రీపెయిడ్ ఫీడెడ్ ఫుడ్ తిని బలిసి రంగు తేలింది!
మనుషులపై వాలడమే మరచిపోయింది!'

మూఢ విశ్వాసాలతో, మూఢభక్తితో కష్టపడకుండా దేవుణ్ణి మొక్కే చేతులకు దేవుడు లేడనే సత్యాన్ని కష్టించి పనిచేసే చేతులు తయారు చేసిన బొమ్మలు అమ్ముడుపోయి ఓ పూట తిండి దొరికితే ఆ విగ్రహాలే దేవుడు అంటూ, మనిషి కష్టాన్ని ఇష్టంగా చేసుకోవాలని, మనంచేసే కష్టంలోనే దేవుడున్నాడనే యధార్థాన్ని విపులీకరిస్తాడు ఖలందర్.

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గారు కూడా తన 'గీతాంజలి' కావ్యంలో కూడా చెప్పే సత్యం ఇలాంటిదే.

నీవు పూజా మందిరంలో అగరబత్తీలు వెలిగించి దేవుణ్ణి పూజిస్తూ, ప్రార్థిస్తూవుంటే అక్కడ దేవుడు లేడని, ఎక్కడైతే కష్టజీవులు మట్టిబాట నిర్మిస్తూనో, తోటమాలి మొక్కలకు నీరు పెడుతూ కష్టపడుతుంటారో అక్కడ దేవుడు వుంటాడనే నగ్నసత్యాన్ని మనకు తెలియజేసినట్లే కవి ఖలందర్ కూడా 'మరి మీరేమంటారు?' అనే కవితలో తన కవితలు మనిషికి ఎలా ప్రబోధిస్తాయో చెబుతాడు.

'కష్టం మరచి అర్థాపర్థం లేని రాళ్ళకు
మొక్కే వ్యర్థ చేతులకు దేవుడు లేడని చెబుతుంటాయి!
మట్టి పిసుక్కొని బొమ్మలు చేసే చేతులకు
మంచిబేరం తగిలి
ఓ పూట తిండి దొరకగానే వాళ్ళు చేసిన
విగ్రహాలనే దేవుడని తీర్మానించేస్తుంటాయి!'

**ముగింపు:**

నీతి, న్యాయం, ధర్మం ఈ సమాజంలో చెట్టాపట్టాలేసుకొని నడవాలని ఆశించేకవి ఖలందర్. 'మౌనం నా మతం కాదు' కవితా సంకలనంలో పేదవాడి ఆకలి కేకల ప్రతిధ్వని వినిపిస్తుంది. కులగజ్జి, మతపిచ్చిని నిలదీస్తుంది. ఓ జానపదాన్ని కొత్త జాతీయగీతం చేద్దాం అనే భరోసా కనిపిస్తుంది. అలాగే చుక్కల చొక్కా వేసుకొని సంబపడిపోతున్న నింగిని నిలదీయడం కనిపిస్తుంది. అర్ధరూపాయి బర్ఫీ తియ్యదనం కనిపిస్తుంది.

తన కలం ద్వారా నవ్య స్వాతంత్ర్యానికి నాంది పలుకుతున్న 'ఖలందర్' సమాజానికి అవసరమైన కాలంలో రావాల్సిన కవిగా, తన ధిక్కార స్వరాన్ని భాస్వరంగా మండిస్తున్నందుకు అభినందనలు.

**ఆధార గ్రంథాలు :**

1) మౌనం నా మతం కాదు - కె. దాదాఖలందర్
2) మైనార్టీ కవిత్వం - తాత్త్విక నేపథ్యం - ఎస్. షమీవుల్లా
3) పదునెక్కిన పాట - దళిత కవితా సంకలనం.

★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# గిరిజనుల జీవనాధారము వేట సమగ్ర విశ్లేషణ



డా॥. భూక్యా వీరన్న
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(స్వ), నల్లగొండ
సెల్ : 95428 37542

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

## వ్యాస సంగ్రహము

అనుదినము మారుచున్న ఆధునిక పోకడలకు లోనుకాక తమతమ ప్రాచీన సంప్రదాయములను పరిరక్షించుకొను ఉద్దేశముతో నాగరిక ప్రపంచముతో సంపర్కమునకు విముఖత కలిగి, దుర్గమమైన కొండాకోనలలో నివసించుచున్న జాతులు, తెగలే గిరిజనులు. వీరినే ఆదిమ వాసులు, ఆదిమ జాతులు, వనవాసులు అని కూడా వ్యవహరిస్తారు. ఆ విధముగా స్వచ్ఛంద ఏకాంత వాసములో నున్న గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కలిగించి, వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగు పరచుటకు ప్రభుత్వములు వారిని 'గుర్తించబడిన జాతులు' (Scheduled tribes) గా పరిగణించి, ఎన్నో సంక్షేమ పథకములను అమలుచేయుటకు నిశ్చయించినవి.

## కీలక పదాలు

గిరిజనులకు వేటయే ముఖ్య జీవనాధారముగా వీరి నివాస ప్రాంతాలలో గల అడవులలోని, వేటకు వినియోగించే ఆయుధములు, వేటాడే సమయాలు, పద్ధతులు.

## ప్రవేశిక

అనాదిగా గిరిజనులకు వేటయే ముఖ్య జీవనాధారముగా ఉండెది. వన్యమృగ సంరక్షణ చట్టములు కట్టుదిట్టముగా అమలుచేయుట ప్రారంభమైనప్పటినుండి వీరు వ్యవసాయము, పశుపోషణ మొదలగు వాటిపై ఆధారపడుట మొదలుపెట్టిరి. వీరి నివాస ప్రాంతాలలో గల అడవులలోని చిరుతపులి, దుప్పి, కణుజు, ఏదుపంది, అడవిపంది, ఎలుగుబంటి, కొండమేక, కొండముచ్చు, కోతి, కుందేలు, ఉడుము, పాము, నెమలి, అడవికోడి, ఎలుకలు, వివిధ రకాల ఇతర పక్షులను వేటాడెడివారు. చేపలను, పీతలను కూడా పట్టి భుజించెడివారు.

**వేటకు వినియోగించే ఆయుధములు:**

విల్లంబులు, బల్లెములు, టెంటలు, టుబ్బులు, రాళ్ళు, గొడ్డళ్ళు, కఱ్ఱలు, నాటు తుపాకులు మొదలగు ఆయుధములతో పాటు ఉచ్చులు, అనేక రకాల మీటలు ఉపయోగించి వేటాడెడివారు.

**విల్లంబులు :**

విలువిద్యలో గిరిజనులు మంచి నేర్పరులు. పురుషులందరికి బాణాలు వేయడం వచ్చు. చిన్నప్పుడే అలవాటైపోతుంది. బాణాన్ని వెదురు బద్దలతోనూ, బాణం పుల్లను రెల్లుగడ్డిపుల్లతోనూ చేసుకొంటారు. బాణంపుల్లకు ముందున ఇనుపరేకునూ, వెనుక భాగాన పక్షి ఈకను అమర్చుతారు.

**టుబ్బులు :**

సూది ఇనుపరేకుకు బదులుగా చిన్న వెదురుబొంగు ముక్కను అమర్చిన బాణాన్ని టుబ్బు అంటారు. దీనిని పక్షులనూ, కుందేళ్ళనూ కొట్టడానికి వినియోగిస్తారు.

**మీటలు :**

తమ పెంపుడు జంతువుల కొరకు అడవి మృగాలు వస్తున్నట్లు పసిగడితే ఆ ప్రాంతాలలో మీట (trigger) ఏర్పాటు చేస్తారు. తుపాకితో గాని, బాణంతోగాని మీట పెడతారు. దాని ఎదురుగా మేకపిల్లని కట్టి ఉంచుతారు. దానిచుట్టూ చిన్న త్రాడుతో కంచె కడతారు. మేకపిల్ల కోసం వచ్చే అడివి జంతువు ఆ త్రాడుకు తగలగానే గురి పెట్టబడియున్న తుపాకి తూటా లేక బాణం దూసుకొనివచ్చి ఆ జంతువుని చంపుతుంది. మనిషి అవసరంలేకుండానే మీటను ఇలా ఏర్పాటు చేస్తారు.

**ఎలుకల మీటలు :**

ఎలుకలను పట్టడానికి కూడా ఒకరకం మీట ఉంది. రాళ్ళు, వెదురు పుల్లలతో దీన్నిచేసి, ఎలుకలకు ఎఱగా ధాన్యపు కంకులను తగిలించి ఉంచుతారు. ఎలుకవచ్చి ఆ గింజలను కదపడంతోనే ఆ రాయి ఎలుకమీద పడిపోతుంది. రాయిక్రింద ఉన్న ఎలుక చిక్కిందన్నమాటే. కొన్ని రకాల పక్షులకు గూడా ఈరకం మీటను వాడుతారు.

**బంకపుల్లలు :**

పక్షులను వేటాడడానికి ఈ బంకపుల్లలను వాడుతారు. సుమారు అడుగు పొడవుగల సన్నని వెదురు పుల్లలకు రావిచెట్టునుండి లభించే పాలతో వండిన బంకను పూస్తారు. ఆ బంకపుల్లలను చెట్ల చిటారుకొమ్మల రెమ్మలకు గ్రుచ్చుతారు. చెట్టుపై వ్రాలడానికి వచ్చిన పక్షుల రెక్కలు ఆ బంకపుల్లలకు అంటుకొనిపోగా ఎగరలేక అవి గిలగిల కొట్టుకొని నేలకు పడిపోతాయి. చెట్టుక్రిందనే కాచుకొని కూర్చున్నవారు ఆ పక్షులను ఏరుకొని బుట్టలో వేసుకొని పోతారు.

**ఉచ్చులు, ఉరులు :**

పక్షుల పిల్లలు, గ్రుడ్లు ఉన్న గూటి ప్రవేశము వద్ద చిన్న కొమ్మను వంచి రెండు ఉచ్చులను అమర్చుతారు. తల్లిపక్షి గూటిలోనికి ఆ ఉచ్చుద్వారా వెళ్ళవలసి వస్తుంది. ఆ పక్షి అలా గూటిలోనికి దూరేటపుడు దాని మెడ ఒక ఉచ్చులో ఇరుక్కుంటుంది. అలా పక్షిని పట్టుకొంటారు.

**నేల ఉచ్చులు :**

కొమ్మలకే కాకుండా నేలమీద కూడా ఉచ్చులను అమర్చే పద్ధతులు ఉన్నాయి. నెమళ్ళు, అడవికోళ్ళు, తురాయి కోళ్ళు వగైరా పక్షులను పట్టుకోడానికి నేలమీదనే వలయము వంటి ఉచ్చులు అమర్చి, ఆ వలయం మధ్యలో జొన్నగింజలు వేస్తారు. వాటిని తినడానికి వచ్చిన పక్షులు ఆ ఉచ్చులలో ఇరుక్కొని దొరికిపోతాయి.

నేల ఉచ్చును మరోక పద్ధతిలో కూడా వేస్తారు. ఒక అడవికోడి పిల్లను పుంజు అయ్యేవరకూ పెంచి, దానిని జొన్నగింజల బదులుగా ఉచ్చులమధ్య ఉంచుతారు. ఆ ఆడవికోడి పుంజుతో జత కలవడానికి వచ్చే అడవికోడి పెట్టలూ, దానితో పోరాడటానికి వచ్చే పుంజులు ఆ ఉచ్చుల్లో చిక్కుకొనిపోయినప్పుడు వాటిని పట్టుకొంటారు.

**ఎముక బెజ్జములు :**

ఉడుములను పట్టుకోడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఉడుము తన బొరియలో దూరిపోయిన తరువాత దాని బొరియ ముందు ఒక రంధ్రముచేసిన వెడల్పాటి ఎముకను అమర్చుతారు. సాధారణముగా అందుకు పశువుల పుజం ఎముకను వాడుతారు. ఆ ఉడుము బొరియనుండి వెలుపలకు వచ్చేటప్పుడు ఆ ఎముక రంధ్రములో తన తలనూ, ముందరి కాళ్ళను దూర్చి ఇరుక్కుపోతుంది. ఎటూ కదలలేని ఆ ఉడుమును పట్టుకొంటారు.

**ఎరలు :**

బల్లిని ఎరగా వేసి పీతలను పట్టుకోడానికి ఒక విధానము ఉంది. ఒక కఱ్ఱకు బల్లిని కట్టి దానిని పీత ఉండే బెజ్జం ముందు ఉంచుతారు. పీత ఆ బల్లిని, ఆ కఱ్ఱనీ తన కాళ్ళతో పట్టుకోగానే ఆ కఱ్ఱని తీసుకొని బల్లిని పట్టుకొని ఉన్న పీతని పట్టుకొంటారు.

**పొగపెట్టుట :**

బొరియలలో దాగిఉన్న ఎలుకలను, పాములను, ఉడుములను, గుహలలో దాగిఉన్న పెద్ద జంతువులను ఈ పద్ధతిలో వెలుపలకు రప్పిస్తారు. ఎండుటాకులను బొరియముందు, గుహముందు కుప్పగా వేసి దానికి నిప్పు పెడతారు. కాలుచున్నప్పుడు వచ్చే పొగ బొరియలోనికి వెళ్ళేటట్లుగా విసురుతారు. పొగకి ఊపిరి సలపక లోన ఉన్నవి బయటికి రాగానే వాటిని పట్టుకొంటారు.

**వేటాడే సమయాలు, పద్ధతులు :**

వ్యవసాయ పనులనుండి తీరిక లభించిన సమయాలలోనే గిరిజనులు వేటకు వెళ్తారు. సంవత్సరంపొడుగునా ఏదో ఒక వేట జరుపుతూనే ఉన్నా, ముఖ్యముగా ఆకురాలే కాలంలోనూ, వర్షాకాలంలోనూ, వేశవికాలంలోనూ వేటాడుతారు.

**ఆకురాలే కాలంలో వేట :**

కొండముచ్చులు, నెమళ్ళు, పాములు, ఉడుములు, కుందేళ్ళు ఈ సమయంలో జరిగే వేటలో ఉంటాయి. చెట్ల ఆకులు రాలిపోయినందున ఆయా జంతువులు చాలా సులభముగా కనిపిస్తాయి కనుక వేటాడటము సులువు.

**వర్షాకాలంలో వేట :**

వర్షాకాలంలో కొండమేకలనూ, కణుజులనూ, అడవిపందులనూ, దుప్పులనూ వేటాడుతారు. తడినేలమీద ఆయా మృగాలు నడిచేటపుడు కలిగే పాదముద్రలను అనుసరిస్తూ వాటి జాడ తెలుసుకొని, వేటాడుతారు.

**వేశవికాలంలో వేట :**

వేశవికాలంలో నీరు ఎండిపోగా మిగిలిన బురదగుంటలలో చేపలను, ఇతర జలచరాలను పడతారు.

పెద్ద జంతువులకోసం జరిపే వేటను రొప్పుడువేట అంటారు. ఇది పగటిపూట మాత్రమే జరుగుతుంది. ఈ వేటలో దాదాపు పదిమందివరకూ ఒక బృందంగా ఏర్పడుతారు. అందులో ముగ్గురు విలువిద్యలోనూ, బల్లెము విసరడంలోనూ నైపుణ్యముగలవారు ఉంటారు. ఇతరులు వారికి సహాయకారులుగా ఉంటారు. వేటబృందానికి నాయకుడు ఒక్కడే ఐనా, నైపుణ్యముగల ఇతరుల సలహాల మేఱకు వేట కొనసాగుతుంది. తెల్లవారుఝాముననే వేటకు బయలుదేరుతారు; చిన్నపిల్లలు వారికి నీరు అందిస్తూ ఉంటారు. కొందరు పిల్లలు చుట్టుప్రక్కలనున్న

చెట్లపై కూర్చుండి వేటచేసే పద్ధతిని అభ్యసిస్తారు. వేటలో వేటకుక్కలు కూడా సహాయపడతాయి. వేటలో గాయపడి తప్పించుకొన్న జంతువులను అవి వెంబడించి మరింత గాయపరుస్తాయి. గాయపడిన జంతువులు పొదలలో దాగొనిఉంటే వాటి జాడను పసిగడతాయి.

రాత్రివేళలలో జరిగే చిన్నమృగాల వేటబృందంలో 5 లేక 6గురు మాత్రమే ఉంటారు. రొప్పుడువేటలోవలెగాక, రాత్రివేటలో వేటబృందం పూర్తి నిశ్శబ్దత పాటించాలి.

రాత్రివేళలో పెద్ద మృగాలకోసం సాగించే వేట క్లిష్టమైనది; అపాయముతో కూడుకొని ఉన్నది. పెద్దమృగాలు సాధారణంగా సంచరించే ప్రదేశాలలో 5 అడుగుల లోతు గొయ్యిని త్రవ్వి, అందులో ముగ్గురు, లేక నలుగురు వ్యక్తులు దాగుంటారు. ఆ గొయ్యను పెద్ద కఱ్ఱలతో కప్పిఉంచి, తుపాకులు గురిపెట్టదానికి తగినంత ఖాళీలను ఉంచుతారు. ఆ గొయ్యకు కొద్ది దూరములో ఒక చిన్న కుంత త్రవ్వి అందులో నీళ్ళు పోస్తారు. ఆ నీటిని త్రాగడానికి వచ్చిన అడవి జంతువులను తుపాకుల సాయంతో వేటాడుతారు. ఈ విధమైన వేట ప్రమాదకరమైనదైననూ శ్రమకు తగ్గ ఫలితంగా పెద్ద జంతువు లభిస్తుంది.

రొప్పుడువేటలో వధించిన మృగాల మాంసమును వేటబృందంలోని అందరూ సమానముగా పంచుకొంటారు. కొంత భాగాన్ని వేటలో పాల్గొనని గ్రామస్థులకు తక్కువ ధరకు అమ్ముతారు. ఆయుధంతో జంతువుని చంపిన వానికి కొంచెం ఎక్కువ వాటా లభిస్తుంది. అడవికోళ్ళను, నెమళ్ళను వేటాడిన వ్యక్తులు వాటి మాంసాన్ని తమ స్వంతముగా భావించి దానిని సమీపములోని సంతలో అమ్ముకొంటారు.

వన్యమృగ సంరక్షణ చట్టాలు కచ్చితముగా అమలుచేయుటచేత వేట చాలావరకు తగ్గిపోయినది. గిరిజనులు వన్యమృగ సంరక్షణలో భాగస్థులౌతున్నారు.

**ముగింపు**

అనాదిగా గిరిజనులకు వేటయే ముఖ్య జీవనాధారముగా ఉండెడిది. విల్లంబులు, బల్లెములు, బెంటలు, టుబ్బులు, రాళ్ళు, గొడ్డళ్ళు, కఱ్ఱలు, నాటు తుపాకులు మొదలగు ఆయుధములతో పాటు ఉచ్చులు, అనేక రకాల మీటలు ఉపయోగించి వేటాడెడివారు. సూది ఇనుపరేకుకు బదులుగా చిన్న వెదురుబొంగు ముక్కను అమర్చిన బాణాన్ని టుబ్బు అంటారు. దీనిని పక్షులనూ, కుందేళ్ళనూ కొట్టడానికి వినియోగిస్తారు. వ్యవసాయ పనులనుండి తీరిక లభించిన సమయాలలోనే గిరిజనులు వేటకు వెళ్తారు. సంవత్సరంపొడుగునా ఏదో ఒక వేట జరుపుతూనే ఉన్నా, ముఖ్యముగా ఆకురాలే కాలంలోనూ, వర్షాకాలంలోనూ, వేశవికాలంలోనూ వేటాడుతారు.

చిన్నపిల్లలు వారికి నీరు అందిస్తూ ఉంటారు. కొందరు పిల్లలు చుట్టుప్రక్కలనున్న చెట్లపై కూర్చుండి వేటచేసే పద్ధతిని అభ్యసిస్తారు. వేటలో వేటకుక్కలు కూడా సహాయపడతాయి. వేటలో గాయపడి తప్పించుకొన్న జంతువులను అవి వెంబడించి మరింత గాయపరుస్తాయి. గాయపడిన జంతువులు పొదలలో దాగొనిఉంటే వాటి జాడను పసిగడతాయి. వన్యమృగ సంరక్షణ చట్టాలు కచ్చితముగా అమలుచేయుటచేత వేట చాలావరకు తగ్గిపోయినది. గిరిజనులు వన్యమృగ సంరక్షణలో భాగస్థులౌతున్నారు.

**ఉపయుక్త గ్రంథం**


1. భారతదేశము: గిరిజన సముదాయాలు - డా. ఏం. సూర్యనారాయణ.
2. గిరిజన వైభవం - బొల్లప్రగడ సుబ్బారావు.
3. సుగాలి సంస్కృతి, భాషా సాహిత్యాలు, సిద్ధాంత గ్రంథం - ఆచార్య ఎం. గోనానాయక్.
4. నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం, జీవన చిత్రణ - ఆచార్య సూర్యాధనంజయ్.


★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన ఆధునిక వైతాళికులు



డా॥. ఎస్. రవి ప్రసాద్
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగము, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్ నగర్.
raviprasads2022@gmail.com

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం:**

'హితేన సహితమ్ సాహిత్యం' జనహితాన్ని అనగా క్షేమాన్ని కోరునది సాహిత్యం. అలాంటి ఉన్నతమైన సాహిత్య చరిత్రలో కూడా 'తెలంగాణా' అందెవేసిన చేయియని చెప్పవచ్చు. హాలుడు, వేములవాడ భీమకవి, కొఱవి గోపరాజు, బమ్మెర పోతన పాల్కురికి సోమనవంటి ప్రాచీన కవులు కాళోజి నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్యులు, సి.నారాయణ రెడ్డి వానమామలై వరదాచార్యులు మొదలగు ఆధునిక కవులు 'తెలంగాణా' సాహిత్య వనాన్ని సుసంపన్నం చేశారు. "నేనురా వేయిస్థంబాల నీడలో నొక తెనుగుతోట' నాటి సుమాలు దూసినాను." అని దాశరథి పేర్కొన్న దానిని బట్టి 'తెలంగాణా' ప్రాంతంలో తెలుగు సాహిత్యం ఎంత వైభవంగా పరిడవిల్లిందో అవగతమవుతుంది. పద్యం, గద్యం, గేయం, నాటకం, నవల, కథానిక వచన కవిత్వం మొదలగు అనేక సాహిత్య ప్రక్రియలన్నింటిలోను మరే ప్రాంతానికి తీసిపోకుండా తనదైన చెరగని ముద్రవేసుకుంది. జనపదాల సమ్మేళనం జానపద వాఙ్మయం బిరుదురాజు రామరాజు గారిచే వెలువడింది ఈ ప్రాంతంలోనే 33 జిల్లాలున్న ఈ తెలంగాణాలో ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. ఇలా తన వాణిని తన బాణీని తనదైన శైలిలో వినిపిస్తున్న విశిష్ఠమైన మాగాణి, కోటిరత్నాల వీణ తెలంగాణ. ఇందులో సురవరం ప్రతాపరెడ్డి, దాశరథి, సినారె, పాకాల యశోదారెడ్డి మొదలైనవారు తెలంగాణ సమాజాన్ని జాగృతంచేసిన ఆధునిక వైతాళికులుగా ఈ వ్యాసాన్ని పరిశీలించడమే ప్రధాన ఉద్దేశ్యం.

**కీలక పదాలు:**

అభ్యుదయం, సంస్కృతి, మానవత, ఉద్యమం, ఆధునికం, మాండలికం, సామాజికత, వైతాళికులు, మధ్యతరగతి జీవనం, సాహిత్యసృజన.

**ప్రవేశిక:**

సమాజంలోని ఉపరితలాంశాలు ఒకదానితో ఒకటి సంఘర్షిస్తూ, పునాది అయిన ఆర్థిక వ్యవస్థతోటి సంఘర్షిస్తూ

సమాజంలోని జనం మీద తమ ప్రభావాన్ని చూపుతాయి. ఫలితంగా జనం వాటికి అనుకూలంగానో, ప్రతికూలంగానో, ప్రతిస్పందిస్తూ వాటిని యథాతథంగా నిలబెట్టుకోవటానికో, మార్చుకోవటానికో ప్రవర్తిస్తుంటారు. ఈ మానవ సంఘర్షణకూ, ప్రతి స్పందనకూ, ప్రవర్తనకూ అభివ్యక్త కళారూపం సాహిత్యం. దీన్ని తెలంగాణ ఆధునిక వైతాళికులుగా పేరుపొందిన ప్రసిద్ధ కవులను ఈ వ్యాసంలో విశ్లేషించడమైనది.

**తెలంగాణ ఆధునిక వైతాళికులు**

**1.బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి :**

నిజాం నిరంకుశత్వాన్ని తుడిచి తెలంగాణ ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని కొవ్వొత్తిలా వెలిగించుకున్న వైతాళికుడు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు. గోలకొండ పత్రిక నెలకొల్పి పాలకుల ఆగడాలకు అడ్డుకట్ట వేశాడు. తెలంగాణ ప్రగతిని కాంక్షించాడు. సాహిత్యములో ఎన్నో ప్రక్రియలు వెలువరించి అశేష జనసౌందర్యాన్ని ఆకాంక్షించారు. "ధనమా వ్యయమై పోవును/ మనమా చురుకుం దనమును మానును/ యశమా దినదినమును క్షీణించును / తనువా చెడిపోవు కల్లు ద్రావుట చేతన్" అంటూ మద్యపానం వల్ల కలిగే చెడును మనకు వివరిస్తారు సురవరం ప్రతాపరెడ్డి. మద్యపానం వ్యతిరేకంగా ఒక ఉద్యమమే చేశారాయన. కవిగా, చరిత్ర నిర్మాతగా, కథకుడిగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడిగా నిజాం వ్యతిరేకోద్యమ యోధుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారాయన. ప్రధమాంధ్ర సాంఘిక చరిత్రను తెలుగుజాతికి అందించి మహోపకారం చేశారాయన.

బహుముఖీనమైన ప్రతిభను చాటిన సురవరం ప్రతాపరెడ్డి 28-5-1896న మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ తాలుకాలోని ఇటికాలపాడు గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించారు. కర్నూలులో హైస్కూల్ విద్యను, హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. అటుపిమ్మట మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఏ.చదివారు. తిరువనంతపురంలో లా డిగ్రీ పూర్తి చేశారు. హైదరాబాద్లో కొంత కాలం న్యాయవాద వృత్తిని నెరిపారు. ఆయనకు పత్రికా రచనల పట్ల, సాహిత్యం పట్ల, పరిశోధనల పట్ల మక్కువ. నెలకు ఆ రోజుల్లోనే న్యాయవాదిగా దాదాపు 800 రూపాయలు సంపాదించేవారు. అయినా ఆ ఆదాయాన్ని వదులుకొని పత్రికా సంపాదకుడిగా స్థిరపడ్డారు. 1926 నుండి 1947 వరకు దాదాపు 22 సంవత్సరాలు గోలకొండ పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. గోలకొండ పత్రిక పేరు చెపితే సురవరం వారి పేరే గుర్తుకువస్తుంది. ఇక ఆయన వెలువరించిన గోలకొండ కవుల సంచిక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇది ఆయనకు అపారకీర్తిని సాధించి పెట్టింది. గోలకొండ కవుల సంచిక 1934 లో ప్రచురించారు. ఆయన రాసిన కథలు 'మొగలాయీ కథలు' పేరుతో రెండు భాగాలుగా వెలువడ్డాయి.

ఆయన 1952లో జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే ఆయన రాజకీయాల్లో ఇమడలేకపోయారు. "ఈ రాజకీయ చీకటి బజారులో నేను, నా వంటి వారు ఏమియును పనికి రారు" అని చెప్పుకున్నారు. "భాషా సేవయే రాష్ట్ర సేవ, భాషా విజృంభణమే ప్రజాభ్యుదయ హితవు, సారస్వతాభివృద్ధియే సంస్క ృతి అంటూ తనకు భాషా, సంస్క ృతి, సాహిత్యాల పట్ల గల అపార అభిమానాన్ని చాటుకున్నారు. "హలికుడగాని పట్టలేదు హలమునెపుడు / సీత తల్లికి సేవలు చేయ లేదు / కలము గిరగిర త్రిప్పితి తెలివి కొలది / వాణి కొలువుననే గడచె ప్రాయ మెల్ల" ! అంటూ నిరంతరం సాహిత్య సహవాసం చేసిన తీరును వివరించిన మహావ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కన్నుమూశారు. ఆయన రచనల్లో తెలంగాణా పలుకుబడి ప్రత్యేక రూపంలో అభివ్యక్తమయింది. రెడ్డిగారు రాసిన "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" పరిశోధకులకు మార్గాన్ని సుగమం చేసిన గ్రంథం. ఈ గ్రంథానికి కేంద్రసాహిత్య అకాడమీ తొలి బహుమతి

లభించింది. రామాయణ విశేషాలు, హిందువుల పండుగలు, కథలు, నవలలు, వ్యాసాలు జీవిత చరిత్రలను రచించారు. ఆయన "గోలకొండ కవుల సంచిక" ఆనాటి తెలంగాణాలో కవులు లేరన్న దుష్టబుద్ధుల కళ్లు తెరిపించింది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేశారు.

నిజాం నిరంకుశ పాలనను ప్రతిఘటించడానికి కలం ద్వారా ప్రయత్నించిన పండితుడు, సాహిత్య పరిశోధకుడు సురవరం ప్రతాపరెడ్డి. ఆయన 'గోలకొండ'కవుల సంచిక సాహిత్యలోకంలో ప్రాంతీయ చిహ్నాన్ని నిలిపిన సంకలనం. సాహిత్యానికి ప్రాంతీయ స్పృహ కలిగించిన సంకలనం. ఒక రకంగా మనకు తెలియని మన చరిత్రను కావ్యాల ద్వారా నిర్మించే పనికి బాటలు వేసిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. ప్రాచీనాధునిక సాహిత్యాలను సాంఘిక దృష్టితో అధ్యయనం చేసేవారికి ప్రతాపరెడ్డిగారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ఒక నమూనాగా నిలుస్తుంది. అందులోని వివిధాంశాలు తర్వాతి రోజుల్లో పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాలుగా వెలువడ్డాయి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావం తర్వాతి పరిశోధనపై ఏ విధమైన ప్రభావం చూపిందన్నది ఒక పరిశోధనాంశమే అవుతుంది. ఈ దృష్టితో ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావాన్ని అంచనా వేయవలసే ఉంది. 'రామాయణ విశేషాలు'లో రామాయణ కాలం నాటి సామాజిక జీవితాన్ని చెప్పడంతో బాటు బౌద్ధ, జైన రామాయణాలను జాతక కథలను తమ పరిశీలన కొరకు తీసుకున్నారు. ఆరుద్ర వంటి పరిశోధకులు దీన్ని అనుసరించారు.

'పొలికుడగాని పట్టలేదు హాలమునెపుడు
సీత తల్లికి సేవలు చేయలేదు
కలము గిరగిర త్రిప్పితి తెలివి కొలది
వాణి కొలువుననె గదిచె ప్రాయమెల్ల'

రైతు కుటుంబానికి చెందినవాడైనా ఎన్నడు వ్యవసాయము చేయలేదు.

తీరిక లేనంతగా రచనా వ్యాసంగములో మునిగితేలేవారు సురవరం వారు. తెలంగాణ ఆణిముత్యం సాహిత్యసేవ, భాష సేవలతో జీవితాన్ని గడిపిన ధన్యజీవి సురవరం ప్రతాపరెడ్డిగారు.

**2. సాహిత్య లోకపు దారిదీపం – దాశరథి:**

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ" ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని ఆనాటి పాశవిక ప్రభుత్వం దమననీతి మీద, 'అగ్ని ధార'లు కురిపించి, అనాథుని చైతన్యం కోసం 'రుద్రవీణ' మీటి 'తిమిరంతో సమరం' సాగించిన కవి యోధుడు దాశరథిగారు. ప్రాచీనార్వాచీన రీతుల్లో కవిత్వాన్ని రచించి అంగారాన్ని శృంగారాన్ని మేళవించి తెలుగు సాహిత్యంలో అద్భుత పరిణామాలను సాధించిన దాశరథిగారు మనోజ్ఞ కవితా దాశరథి. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి. తిమిరంతో సమరం సాగించి, ధ్వజమెత్తిన ప్రజా లక్ష్యాన్ని గళమెత్తి జగత్తుకు మినిపించారు దాశరథిగారు.

"మూగవోయిన కోటి తమ్ముల గళాల / పాట పలికింది కవితా జవమ్ము కూర్చి / నా కలానికి బలమునిచ్చి నట్టి / నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ" యొక్క గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు. ఈ పద్యము అజరామరంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.

ఉద్యమ కవిగా, ప్రణయ కవిగా, గేయ కవిగా, సినీ కవిగా కవితా ధారలు కురిపించిన దాశరథి ఆధునిక తెలుగు సాహిత్యంలో మొదటగాపేర్కొనదగినవారు. దాశరథి ఒక్క తెలంగాణ ఉద్యమమనే కాదు ప్రపంచంలో ఎక్కడ న్యాయమైన పోరాటం జరిగినా దాన్ని పూర్తిగా సమర్థించారు. ఆయన్ను విశ్వకవిగానే భావించాలి."దాశరథి అగ్నిధార, రుద్రవీణ, మహెూంద్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనాలు, గాలీబ్ గీతాలు, దాశరథి శతకం వంటి గొప్ప రచనలు చేశారు. సినీరంగంలో ప్రవేశించి

దాదాపు రెండువేలకు పైగా పాటలు రాశారు. ఆయన రాసిన పాటల్లోని సాహిత్యం కూడా గొప్పగా ఉంటుంది. ఒక్కోపాట ఒక్కో ఆణిముత్యం. 1962లో వాగ్దానం సినిమాలో రాసిన పాటతో ఆయన సినీ గీతాల ప్రస్థానం మొదలైయింది. రుద్రవీణ, అగ్నిధార ఈ రెండు దాశరథిగారి తొలి రచనలు. తెలంగాణ పోరాట కాలంలో ఉద్యమ స్ఫూర్తితో ఆయన గుండె నుంచి దూసుకొచ్చిన అనలాస్త్రాలు. అయితే ప్రకృతి వర్ణన కూడా లేకపోలేదు. తెలంగాణా విమోచనోద్యమ కాలంలో ఈ కావ్య సంపుటిల నుంచి పద్యాలను పాడుతూ సమరయోధులు వీరోచిత కార్యక్రమాలను ప్రజ్వలింపజేసారు.

**3.విశ్వంభరుడు – సినారె :**

"విత్తనాన్ని మట్టిలోకి విసిరికొడితే / వృక్షమై పేలుతుంది / ఒక్క నోటిని నొక్కేయాలని చూస్తే / లక్ష కంఠాలై మోగుతుంది" అంటారు అభ్యుదయ భావజాలంలో డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి. వివిధ ప్రక్రియలో దాదాపు దశాబ్దాలపాటు సాహిత్య సృజన గావించిన విశ్వంభరుడు సి.నారాయణరెడ్డి". ఆరంభంలో సికింద్రాబాద్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొంతకాలం అధ్యాపకుడిగా పనిచేశారు. అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా కొంతకాలం పనిచేశారు. తదుపరి కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు చేపట్టారు. 6ఏళ్ల పాటు సినారె రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. 1953 నవ్వనిపువ్వు సంగీత నృత్యనాటిక ప్రచురితమైంది. అదే సినారె తొలి ప్రచురణ. తదుపరి జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వంటివి వెలువడ్డాయి. ఆయన రాసిన రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఆయన పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరుపొందింది.

సినారె 1962లో వచ్చిన "గులేబకావళి కథ" చిత్రంద్వారా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. "నన్ను దోచుకుందువటే వెన్నెల దొరసాని అనే పాటతో ఆయన సినీకవిగా పేరు పొందారు. అది మొదలు దాదాపు మూడువేల సినీగీతాలు రాశారు. సినారె ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, అంబేద్కర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక సలహా దారుగా, రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. ఇక రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ఆయన పొందినన్ని పురస్కారాలు మరెవరూ పొంది ఉండరు. 1966వ సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారాన్ని సినారె అందుకున్నారు. ఇది అందుకున్న రెండవ తెలుగు కవి సినారె. సినారె రాసిన విశ్వంభర కావ్యానికి గాను ఈ పురస్కారం ఆయన అందుకున్నారు. సాహిత్యంలో ఎవరెస్టు శిఖరమంత ఎదిగిన డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి 12, జూన్ 2017న కన్నుమూశారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో సరికొత్త ప్రక్రియలను సృష్టించిన మహాకవి. నవ్వని పువ్వు నుంచి 80 గ్రంథాలను ముద్రించారు. "ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు: ప్రయోగములు" వంటి నవ్య పరిశోధనా గ్రంథాల్ని ముద్రించారు. పాఠాలతో విద్యార్థి మనసులను ఊగించారు. సినీ గీతాలతో రసికజనుల గుండెల్ని పొంగించారు. ఆచార్యుడుగా బి.ఆర్.అంబేద్కర్, తెలుగు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సులర్ గా విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టి ఆ సంస్థలు విద్యార్థుల జీవితాల్లో నందన వనాలుగా పరిమళించేట్టు కృషి చేశారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా విశేష కృషి చేసారు. 'విశ్వంభర' అనే సుదీర్ఘ కావ్యాన్ని రచించి జ్ఞానపీఠ పురస్కారం పొందారు. తెలుగునాట విస్తృతంగా పర్యటించి తన మధుర వాక్కులతో పులకరింపజేశారు. డా॥సి.నారాయణ రెడ్డి "సమగ్ర సాహిత్యం " పేరుతో తన సాహిత్యాన్ని 18 సంపుటాలుగా ముద్రించారని సి.నా.రె. తన సాహితీ యాత్రను కొనసాగించారు.

**తెలంగాణ భాష, యాసలకు పట్టం కట్టిన – పాకాల యశోదారెడ్డి :**

తెలంగాణ యాస భాషలకు పట్టం కట్టిన రచయిత్రి, కవయిత్రి పాకాల యశోదారెడ్డి, ఆమె రాసిన 'మా ఊరి ముచ్చట్లు' ఎందరినో ఆకట్టుకుంది. మా ఊరి ముచ్చట్లు కథా సంపుటిలో 1920-40 మధ్యకాలం నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రించారామె. ఆమె 'ఎచ్చమ్మ కథలు' పేరుతో కథా సంపుటిని 1999లో వెలువరించారు. ఈ కథా సంపుటి లోని కథలు 1950-70 మధ్యకాలం నాటి తెలంగాణ సంస్కృతి ప్రతీకలుగా నిలిచాయి. 'ధర్మశాల' కథా సంపుటిని 2000 సంవత్సరంలో వెలువరించారు. ఈ సంపుటిలో 1980-90 మధ్యకాలం నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులను చూపించారు. ఆమె దాదాపు వంద కథలు రాశారు. ఈ కథలలో తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, తెలంగాణ సామాజిక జీవితాలను చూపించారు. ఆమె రాసిన చాలా కథల్లో పాలమూరు జిల్లా మాండలికాన్ని ఉపయోగించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పాకాల యశోదారెడ్డి ఆగస్టు 8, 1929న పాలమూరు జిల్లా (నేటి నాగర్ కర్నూలు జిల్లా) బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు, సంస్కృతాలలో ఎం.ఏ. డిగ్రీలు పొందారు. ఆమె 1955లో లెక్చరర్‌గా వృత్తిలోకి ప్రవేశించి ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేశారు. యశోదారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి "తెలుగులో హరివంశాలు" అనే అంశంపై పరిశోధనచేసి పి.హెచ్.డి. పొందారు. 1990-93 మధ్యకాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా సేవలందించారు. ఆమె చేసిన సాహిత్య కృషిని గుర్తించి ఆగ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. భాగవత సుధ, నారదీయం వంటి రచనలు ఆమె కీర్తిని రెండింతలు చేశాయి. ఆమె భర్త పాకాల తిరుమలరెడ్డి చిత్రకళా రంగంలో పేరుగాంచారు. యశోదారెడ్డి పి.హెచ్.డి పూర్తయిన తరువాత అలీఘర్ విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ అందుకున్నారు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతోపాటు జర్మన్ భాషలో డిప్లమా పొందారు. యశోదారెడ్డి కథలతో పాటు ఎన్నో వ్యాసాలు రాశారు. అలాగే ఉగాదికి ఉయ్యాల, భావిక వంటి వచన కవితా సంపుటాలను వెలువరించి ప్రతిభ చాటుకున్నారు. ఆమె నిత్య అధ్యయనశీలిగా ప్రాచీన, ఆధునిక సాహిత్యాలను నిశితంగా పరిశీలనా దృష్టితో అధ్యయనం చేశారు. ఆమె కొంతకాలం కల్పనాశ్రీ పేరుతో రచనలు చేశారు. ఆమెపై ఆమె గురువు ఆచార్య దివాకర్ల వేంకటావధాని ప్రభావముంది. ఆమె సాహిత్య విమర్శలో నిక్కచ్చితనంగా వ్యవహరించేవారు. ఆమె రచనలలో తెలంగాణ పలుకు బళ్ళు, సామెతలు ఉపయోగించేవారు.

"ఆమె పరిశోధనగావించిన "తెలుగులో హరివంశాలు" వంటిది మరొకటి లేదు. ఈ గ్రంథం ఉత్తమ పరిశోధనా గ్రంథంగా పండితులచే ప్రశలందుకుంది. "మా ఊరి ముచ్చట్లు" పేరుతో వెలువరించిన కథా సంపుటిలోని కథలన్నీ దక్కన్ రేడియో లోను, ఆల్ ఇండియా రేడియోలోను ప్రసారమయ్యాయి. ఆమె కథను ప్రారంభించే తీరు, కథను నడిపించే తీరు ముగింపు అన్నీ ఆకట్టుకునే విధంగా ఉంటాయి. యశోదారెడ్డి ఇలా ఒక పద్ధతి ప్రకారం కథను నడపడంలో ప్రతిభ చూపించారామె. సంఘంలోని దురాచారాలను వ్యతిరేకిస్తూ తన కథలతో ఒక సందేశాన్నిస్తూ సాహిత్య సృజనగావించిన పాకాల యశోదా రెడ్డి అక్టోబర్ 7, 2007న కన్నుమూశారు.

**ముగింపు :**

తెలంగాణా తనదైన ఒక ప్రత్యేక సంస్కృతిలో విశ్వవిఖ్యాతమైన ప్రదేశం, కళలకాణాచి, తాత్వికవేదిక, వీరపుత్రుల త్యాగాలగడ్డ అంతేకాక ప్రపంపటంలో విప్లవాలపోరు గడ్డగా గుర్తింపుతో ప్రాధాన్యతను సంతరించుకున్న పుణ్యభూమి. మధ్యయుగాల నుండి ఫ్యూడల్ వ్యవస్థ ఈ ప్రాంతంలో వేళ్ళూని మర్రిచెట్టులా ఎదిగి తెలంగాణ సామాజిక వ్యవస్థను ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా పతన పాతాళానికి త్రోసివేసింది. ముఖ్యంగా 20వ శతాబ్దికాలం అంతా ఈ భూమిలో రక్తపుటేరులు పారి, శోకార్తితో బ్రతుకుపోరాటం సాగించిన అమాయక తెలంగాణా గ్రామీణ జనజీవితం,

వారి రక్తసిక్త గాయాల గురుతులు. ఈ ప్రాంతం భూమిదేహంపై కన్పిస్తూ కన్నీళ్ళు పెట్టిస్తాయి. తెలంగాణకు చెందిన పైన వివరించిన కవులు తెలంగాణ సమాజాన్ని ప్రజల వెతలను తన బలమైన స్వరంతో ఊపిరిలూదుతూ కవితా గానాన్ని వినిపించారు. వీరిని మరల ఒకసారి స్మరించుకుందాం.

**ఆధార గ్రంథాలు :**


1. ద్వానా శాస్త్రి, తెలుగు సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2004
2. తెలుగు సాహిత్య సమీక్ష- డా॥జి. నాగయ్య - నవ్య పరిశోధక ప్రచురణలు తిరుపతి, 1983-2009
3. ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు: ప్రయోగములు- డా॥సి.నారాయణరెడ్డి, స్వీయ ప్రచురణ- 1987, హైదరాబాద్.
4. ఆంధ్ర సాహిత్య సంగ్రహ చరిత్ర- శ్రీవారణాసి వెంకటేశ్వర్లు -స్టూడెంట్స్ ఫ్రెండ్స్-1974, గుంటూరు.
5. కదంబం- సాగికమలాకర శర్మ(సం) -మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాసపత్రిక, 2014 హైదరాబాద్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఆనందరావు పట్నాయక్ కథలలో సామాజక సమస్యలు - విశ్లేషణ



డా॥. తోట రామకృష్ణ
స్కూల్ అసిస్టెంట్, తెలుగు, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల,
పుల్లాయిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఫోన్ 7569518663.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**ఉపోద్ఘాతం :**

ఆనందరావు పట్నాయక్ ప్రవాసాంధ్ర రచయిత. వీరు ఒడిస్సా రాష్ట్రం రాయగడలో జన్మించారు. తెలుగు భాష పై తనకు కళ మక్కువను విడనాడకుండా రాయగడ రచయితల సంఘం (రా.ర.సం) ఏర్పాటు చేసి, అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాల పాటు తెలుగు సాహిత్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు విద్యుత్ శాఖలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్న కాలంలోనే అమూల్య కానుక, గురుదక్షిణ, ఆనందరావు కథలు మొదలైన కథా సంపుటాలను వెలువరించారు. వీరి కథలు తేలిక పదాలతో వ్యవహారిక భాషలో ఉంటాయి. గ్రాంథిక పదజాలం వీరి రచన శైలిలో ఉండదనే చెప్పాలి. ఆనందరావు పట్నాయక్ కథలు కాలంతో నడుస్తూ, కాలంతో నిలుస్తూ, కాలంతో గెలుస్తూ పాఠకులను అలరిస్తుంటాయి. తెలుగు సాహిత్య రంగంలో కవిగా, రచయితగా, నవలా కారునిగా, పాఠకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి ఆనందరావు పట్నాయక్. తన కథలలో వాస్తవికతకు పెద్దపీట వేస్తూ, సమకాలీన సమాజాన్ని మన ముందుంచిన నిర్విరామ రచయిత. వీరి కథలు సమాజాన్ని జాగృతి పరుస్తూ, ప్రతి కథలో సమాజాన్ని మేల్కొలిపే సందేశాత్మక ఇతివృత్తాలను తన కథలలో చోటు చేసుకున్నాయి. అటువంటి కొన్ని కథలను వ్యాస రూపంలో 'ఆనందరావు పట్నాయక్ కథలలో సామాజిక సమస్యలు - విశ్లేషణ' అనే పరిశోధన వ్యాసాన్ని తీసుకువస్తున్నాను.

**సంక్షిప్త పరిచయం :**

పెళ్లి అనే బంధం అందరి జీవితాలలో ఆనందం తీసుకురాలేదని 'ఓ కోయిల కూసింది' అనే కథ ఆధునిక సమాజాన్ని వేలెత్తి చూపుతూ రచయిత తనదైన శైలిలో సందేశాత్మకంగా తెలిపితే, "కవిత కాంతరావీయం" అనే కథలో నేటి సమాజంలో దాంపత్యాలలో అన్యోన్యత కొరవడి, అయిన దానికి, కాని దానికి గొడవలు పడి బంధాలు నాశనం చేసుకుని జీవిస్తున్న ఎంతోమంది భార్య భర్తల వ్యధను ఈ కథలో తెలియజేశారు. 'జీవన్మృతుడు' కథలో

విచ్చలవిడి శృంగారం సమాజాన్ని ఏ విధంగా నాశనం చేస్తుందో, అదేవిధంగా వ్యక్తిగత జీవితం ఎటువంటి పరిస్థితులు ఎదుర్కొంటుందో ఈ కథ మనకు తెలియజేస్తుంది.

**కీలకపదాలు :**

పలుకే బంగారమాయెనా, అలిగిన వనదేవతల, కవితా కన్యకల, గడ్డుకాలం, అరవింద దళనేత్రుడు, అన్యోన్యత, పెళ్ళిపెటాకులు, జీవన్మృతుడు, కెడావర్ (అవయవదానం) మొదలైనవి.

**విశ్లేషణ :**

**ఓ కోయిల కూసింది :**

ఆధునిక సమాజంలో ఎందరో ఆడపిల్లల జీవితాలలో పెళ్లంటే తల్లిదండ్రులు తమ బాధ్యత తీర్చుకోవడం అని, ఆడపిల్లలకు పెళ్లి చేసి పంపేయడంతో తమ ప్రధాన బాధ్యత అని ఆలోచిస్తున్నారు అనే విషయాన్ని రచయిత ఈ కథలో 'బాసంతి' పాత్ర ద్వారా తెలియజేశారు. బాసంతి పుట్టినప్పటి నుండి అందం, అణకువ గల అమ్మాయి. కానీ ఒకరోజు చక్కగా ఆడుకునే రోజుల్లోనే కోడెదూడ కుమ్మేయడంతో తనకి మాట రాకుండా పోతుంది. తండ్రి కుంటివాడు కావడం చేత తనలాంటి అమాయకురాలకు ఒక మూర్ఖుడిని చూసి వివాహం జరిపిస్తారు. నేటికీ మన సమాజంలో ఇలాంటి కుటుంబ పరిస్థితులు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఆడపిల్లలకు చిన్నచూపు చూడటం, వారికి పెళ్లి కాదు ఎవరు చేసుకుంటారు, ఇటువంటి వారిని అనుకోవడం వంటి మాటలు మనం తోటి వారి వద్ద విని వారి పిల్లలకు మంచి సంబంధాలు తెచ్చి పెళ్లి చేద్దాం అనే ఆలోచనలను తుడిచేసి ఎలాంటివాడో ఒకడికి ఇచ్చి పెళ్లి చేసేస్తే తమ బాధ్యత తీరిపోతుంది అని అనుకునే వారి జీవిత చిత్రాన్ని, వారు అనుభవిస్తున్న దరిద్రాన్ని రచయిత భాసంతి కుటుంబం ద్వారా చూపించాడు. ఇది ఆలోచించాల్సిన విషయం. ఇప్పటికీ, సమాజం తీరు, యువత తీరు మారాలి అని ఉద్దేశపూర్వకంగా రచయిత ఈ కథలో చెప్పాడు.

బాసంతి పరిస్థితి రోజురోజుకీ ఇబ్బందికరంగా మారుతుంది. కట్నం కోసమని, మరికొన్ని ఇతర కారణాలతో అత్తింట్లో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటుంది. ఒకసారి కథానాయకుడు మిల్లు పనిమీద అక్కడికి వెళ్ళినప్పుడు అక్కడ ప్రయాణంలో బాసంతి కథ అంతా కూడా ఒక మధ్య వయస్కురాలి వలన వింటాడు. తనని తన అమాయకత్వాన్ని చూసి ఇష్టపడతాడు. అదే సమయంలో తన కన్నీటి గాథను విని చలించిపోతాడు. అక్కడ క్లీనర్ గురువులు కథానాయకుడి చేతులు పట్టుకొని బాసంతి భర్తకు ఏదైనా పని తన మిల్లులో ఇప్పించమని ప్రాదేయపడతాడు. మన జీవితాన్ని మనం జీవించడమే కాకుండా తోటి వారికి సహాయం చేద్దాం అనే ఆలోచన ఉన్న మనకు క్లీనర్ గురువులు పాత్ర ద్వారా రచయిత పలికించడం నిజంగా గొప్ప విషయం.

''మిగతా పాసెంజర్ల దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు బాసంతీవాళ్ళ దగ్గర పురుగుల సొమ్ము (లారీలో ఎక్కిన పాసింజర్ల ఛార్జీలు) వసూలు చెయ్యలేదు. వాటిలో ఏదో ఆప్యాయత కొట్టొచ్చినట్లు కనపడుతోంది. మధ్య వయస్కురాలితో మాట్లాడుతున్నాడు. ఆమె మెటికలు విరిచి ఏమేమో చెపుతోంది. క్లీనర్ బాసంతిని రెండుమూడు ప్రశ్నలు వేశాడు. ఆమె అవున్నన్నట్లు తలూపింది. పలుకే బంగారమాయెనా రెండు ముక్కలు మాట్లాడితే నోటిముత్యాలు రాలి పోతాయా'' అనుకొనే కథా నాయకుడు మాటల్లో బాసంతి కుటుంబం పట్ల అక్కడున్న సాటి మనుషులు సమాజం వారంటే అనుభంధం ఆప్యాతలను పంచుతున్నారు తప్ప వారిమీ ఎవరు కించపరచడం గాని తక్కువగా చూడటం గాని చేయలదన్న నిజాన్ని మనకు చూపిస్తాయి.

బాసంతి అందాన్ని రచయిత మనకు కథానాయుకుడు వర్ణనలల ద్వారా తను ఎంత సౌందర్యవతో ఈ విధంగా వర్ణించాడు. ''సాదా నూలుచీరలో ఆమె అలిగిన వనదేవతలా ఉంది. నండూరి వారి ఎంకిలా ఉంది. కవులు కలలు

కనే కవితాకన్యకలా ఉందామె. అదురుతున్న పెదిమలు పళ్ళ బిగువున కింపులు రాలుస్తాయా... అన్న సందేహం కల్గింది. బ్రా లేని పాలిండ్లు రవివర్మ చిత్రాల్లోని దేవతను మరిపిస్తున్నాయి. 'సన్నని నడుము అంతటి బరువును ఎలా మోస్తుందా..? అన్న వింత అలోచన మెరిసి నవ్వుకున్నాను. ఆపాదమస్తకం పరికిస్తున్న నా చంచలాక్షులు చటుక్కున్న ఆగాయి. మెడలో నల్లపూసలు! బుద్ధిగా దృష్టి మరల్చుకొని రోడ్డువైపు చూస్తూ కూచున్నాను.''

కథలో మూడవ దశలోకి వచ్చేసరికి కథానాయుకుడు తండ్రి మరణించడంతో తల్లితో పాటు వారు ఒంటరి అవుతారు. తన మేనమామ కథానాయుకుడను పట్టించుకోడు అలాగే తన చదువుల నిమిత్తం కూడా అవసరమైతే ధన సహాయం కూడా చెయ్యడు. కాని తను జీవితంలో స్థిరపడే సరికి మరలా తన బంధాలను కలుపుకొని అందరిని తన అల్లుడును చేసుకోవడానికి ప్రాకులడుతుంటాడు. ''అమ్మకు సుస్తీగా ఉంది. వారంరోజులు గడిచిన తర్వాత నా సేవలో కాస్త కోలుకుంది. మామయ్య పెళ్ళిప్రస్తావన తెచ్చాడు. అప్పుడర్థమయ్యింది. మామయ్య రాకలో అంతర్యం! నాన్న చనిపోయిన తర్వాత అమ్మ ఒంటరిదయిపోతే ఆదుకోని మేనమామ, ఇంజనీరింగు చదివేటప్పుడు డబ్బు ఇబ్బందులు ఎదురైతే సాయపడని మామయ్య- ఈనాడు నేను ఇంజనీరునయితే పిల్లనిస్తామని వచ్చాడు. అమ్మ ఎంత అమాయకురాలు? మామయ్యను మళ్లీ నమ్మింది. అటువంటి స్వార్థపరుల ఆట కట్టించాలంటే నాలాంటి యువకులే ముందుకురావాలి. కట్నాల ప్రలోభంలో పడకుండా పాతబడిన బూజుపట్టిన సాంప్రదాయాలకు స్వస్తిచెప్పి నవశకానికి నాంది పలకాలి''.

మనం గడ్డు కాలంలో ఉన్నపుడు మనకు తోడ్పడని సహాయపడని మనుషుల కంటే మనం సహాయం చేయగలిగి ఉండి సహాయాన్ని ఆశించే మనుషులకు మనం తోడుగా నిలవాల్సిన సమయంలో నిలవాలి అనే దృక్పథాన్ని కథానాయకుడు బలంగా నమ్ముతాడు కొన్నాళ్ళకు తన తల్లి కూడా మరణించడంతో మరలా తన పనిలో పడతాడు అప్పుడే బాసంతి భర్త అక్కడ ఉద్యోగం కోసం వచ్చాను అని చెబుతాడు మరి బాసంతి అని అడిగితే తనకు విడాకులు ఇచ్చేసేసానని వేరే వాళ్ళని పెళ్లి చేసుకోన్నానని చెప్పడంతో ఎక్కడలేని కోపంతో వాణ్ణి బయటకు పొమ్మంటాడు. వెంటనే ట్రక్కు డ్రైవర్ గురువులుతో కలసి బసంతి దగ్గరకు పయనం అవుతాడు.

పెళ్లి అనే బంధం అందరి జీవితాలలో ఆనందం తీసుకురాలేదని బాసంతి లాంటి అమాయకురాల్ల జీవితాలలో అది ఒక శాపంగా కూడా మారుతుంది అని అభం శుభం తెలియని ఆడపిల్లల జీవితాలు కొందరి అనాగరికుల చేత్తుల్లో పడితే ఎలా నాశానమవుతున్నాయో వివరించాడు రచయిత. అలాగే వరకట్న వేధింపులు సమస్యలు ఇప్పటికి ఆధునిక సమాజంలో ఎలా అడ్డు లేకుండా విలయ తాండవం చేస్తున్నాయో సందేశాత్మకంగా చెప్పారు. కందుకూరి, గురజాడ లాంటి మహానుబావుల ఆశయాలను ముందుకు నడిపించాల్సిన భాద్యత మన మీద ఉందని గుర్తు చేసేలా కథానాయుకుడు పాత్రను రచయిత మలిచి ఒక అద్భుతమైన సందేశాన్ని తెలియజేసారు.

**కవిత కాంతరావీయం :**

**విశ్లేషణ :**

ఈ కథలో కథానాయకుడు కాంతారావు స్నేహితులు, కాంతారావు కవితలు మంచి పేరున్న దంపతులు అలాంటిది వారి విడిపోయారన్న విషయం తెలిసిన కథా నాయుకుడు ఆశ్చర్యపోతాడు. ''ఈ జంట గురించి ఒక విషయం చెప్పాలి. ఇంగ్లీషులో మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటారే.. అలాగే ఆరడుగుల ఆజానుబాహువు, అరవిందదళ నేత్రుడు, అందగాడైన కాంతారావుకి ఒడ్డూ, పొడుగూ సరిపోయిన ఈడు జోడూ కవిత! ఎఱ్ఱబొట్టుతో, పొడవాటి వాలుజడ, నల్లని కాటుక కళ్ళతో, చలాకీగా చకచకా తిరిగే ఆమెను చూస్తుంటే అచ్చమైన ఆంధ్రుల ఆడపడుచు గుర్తుకువస్తుంది. ఆమె మాట తీయన, మనసు తీయన, మనిషి మరీ తీయన!

వర్తమాన సమాజంలో పెళ్లి దాంపత్యం అనేవి కుటుంబాలలో ఎలాంటి పాత్రలు పోషిస్తున్నాయి అలాగే ఇద్దరు మనసులు కలవాలి లేదా విడిపోవాలి అనే వాటిలో ముఖ్య ప్రాముఖ్యత పోషిస్తాయి అనే ఇతివృత్తంతో రాసిన కథ. నేటి సమాజంలో దాంపత్యాలలో అన్యోన్యత కొరవడి అయిన దానికి కాని దానికి గొడవలు పడి బంధాలు నాశనం చేసుకొని జీవిస్తున్న ఎంతో మంది భార్య భర్తల వ్యధను రచయిత ఈ కథలో చక్కగా వ్యక్తీకరించారు. జీవితాంతం తోడుండ వలసిన జీవిత భాగస్వామిని చేసుకోవడాని కాంతారావు చేసిన పనులు చూస్తేనే అతడి వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చును. కాంతారావు తన భార్యను ప్రతి విషయంలో తనకు అనుకూలంగా ఉందని పక్షంలో తన అత్తా వారింటికి పంపిస్తాను అని బెదిరించడం లాంటివి అతడిలో అహానికి అలాగే ధనాశకు కారణాలు అని చెప్పవచ్చును. అలాగే కాంతారావు అసలు రూపం ఎలా ఉంటుందో ఆ కోణాన్ని ఇక్కడ గమనింప చేస్తున్నాను. "కాంతారావు మీద ఆఫీసు స్టాఫ్ అనేకం చెప్పుకొనేవారు. ముఖ్యంగా అతన్ని 'కంతిరిరావు' అనేవారు. కర్టెసీ కోసం కాఫీ కూడా ఇవ్వడు సరికదా... డబ్బు యావ జాస్తి! ఆంధ్రదేశమంతా గాలించి ఇరవై, పాతిక ఇంటర్వ్యూలు చేసి కవితను ఎంచుకొని పెళ్ళి చేసుకున్నాడు. కానీ కట్నం, కానుకల మీద పేచీ పెట్టుకొనేవాడుట. ముగ్గురు పిల్లలు పుట్టేవరకు ఆమెను సాధిస్తూండే వారనీ, తనకి కలర్ టీ.వీ. వీ.సీ.ఆర్., - కాశ్మీర్ యాత్రకి ఫ్లైట్ టిక్కెట్టు అత్తవారు ఇవ్వని పక్షంలో ఆమెను పుట్టింటికి పంపేస్తానని బెదిరించడం అడపాదడపా వింటుండేవాళ్ళం."

కథానాయుకుడు కాంతారావు తన భార్య గురించి అడిగినప్పుడు కూడా తప్పంతా తనదే అన్నట్లు చెప్పి ఆమె మీదకు నెట్టి వేయడం అతడి ఇరుకు గా ఉన్న మనస్తత్వానికి ప్రతీక. కాంతారావు భార్య మాత్రం తన భర్త తనను ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన ఏ ఒక్క రోజు కూడా ఎవరికీ పిర్యాదు చేసింది లేకపోవడంతో ఆమె ఉన్నత వ్యక్తిత్వాన్ని చూడొచ్చు. ఇంత జరిగిన కాంతారావులో మాత్రం ఎటువంటి మార్పు ఉండదు తన తల్లిదండ్రులు కూడా ఇలా ఉండొద్దు వేరొక పెళ్లి చేసుకో అని చెప్తున్నారని దానికి తన మనసు అంగీకరించడం లేదని చెప్పినప్పటికీ అతడి మనసులో ఉన్న భావన మాత్రం "మరో మాటకు మాత్రం ఒప్పుకున్నట్లు చెప్పాడు ఏమిటంటే... మరొక స్త్రీని తన జీవితంలోకి ఆహ్వానిస్తాడట! పెళ్ళిపెటాకులు మాత్రం వద్దట! అలా అయితే లీగల్ కాంప్లికేషన్స్ ఉండి ఉద్యోగం పోవడం, జైలు పాలవడం, లాంటివి జరుగుతాయి. తనకి వండి వడ్డించి, ముసలితనంలో సేవాశు శ్రూషలు చేసే గృహిణి రావాలి. సెక్సుప్రసక్తి ఏమాత్రం లేదని నొక్కి వక్కాణించాడు" కాంతారావు లాంటి వాడిని దారికి తెచ్చేందుకు మరియు కాంతారావు భార్య లాంటి ఒక మంచి మనిషికి అన్యాయం జరగకుండ ఆపేందుకు కథానాయుకుడు తనలో ఉన్న రచయితను మేల్కొలపడం మరొక ఎత్తు. కథానాయుకుడు కాంతారావు కు కవిత మీద తన ఉన్న ప్రేమ అభిమానం దాగి ఉన్నాయనే విషయాన్నీ గమనించి తన స్నేహితుడు కాపురం నిలబెట్టడం కోసం చేసిన ప్రయత్నం మన చుట్టూ ఉన్న వారి సుఖాన్ని కోరుకోవడం అనేది నేటి కాలంలో ఒక గొప్ప చర్య. కాంతారావు తరుపు నుండి తన పెళ్లికి అని వచ్చి ఆశీస్సులు ఇవ్వమని రాసి కవిత వైపు నుండి తన తల్లిదండ్రులు తనని పట్టించుకోవడం లేదని మీరే దిక్కు అని రాసేసరికి ఇరువురు ఉత్తరాలు అందుకొని మరల తమ దాంపత్య జీవితం కొనసాగిస్తారు.

విద్య అనేది ఒక్క మన వృత్తి దోహదానికి మాత్రమే కాకుండా మన మనస్సు పరివర్తనను నడిపించేదిగా ఉండాలని , సృష్టిలో స్త్రీ పురుషులు ఇరువురుది సమాన దృక్పథం అని ఎట్టి పరిస్థితుల్లోను అనవసర వాదాలకు అహానికి పోయి వారి జీవితం నాశనం చేసుకోవడమే కాకుండా పిల్ల జీవితం నాశనం చేసుకోకూడదు అనే సానుకూల సందేశం రచయిత ఈ కథలో అంతర్లీనంగా ఉన్నందుకు ఇంకా కథానాయుకుడు విషయానికొస్తే తన ఉన్న తన స్నేహితుడు జీవితం ఒంటరిగా మిగిలిపోకోడదని కవిత లాంటి ఒక మంచి భార్యను అతడు కోల్పేతే ఈ సమాజంలో అలంటి వారు దొరకడం కష్టం అని తను అనుకొన్న పథకాన్ని తను అనుకొన్న ప్రకారం అయ్యేట్టు చేసి ఇద్దరి

దంపతులను ఒక్కటి చేసి ఒక కాపురాన్ని నిలబెట్టడం లో సఫలికృతు డయ్యాడు. ఇతరులు కష్టాల్లో ఉంటె చూసి కూడా చలించలేని సమాజంలో కాంతారావు కు ఉన్న స్నేహితుడు లాంటి వాడు ఒకడు ఉంటే చాల వరకు సమస్యలను అరికట్టి ఎన్నో కుటుంబాలు కలకలం ఆనందంగా జీవిస్తాయని గొప్ప సందేశాన్ని అందించారు రచయిత.

**జీవన్మృతుడు :**

**విశ్లేషణ :**

సాహిత్యానికి సమాజానికి అవినవ భావ సంబంధం ఉండటం అనేది నిత్యం విన్నదే సాహిత్యం సమాజం కోసం అన్నది కూడా తెలిసినదే. అలాంటి సామాజిక సమస్యను ఇతివృత్తంగా తీసుకొని అది సందేశం లాగ ప్రజల్లోకి చొచ్చుకు పోవాలనే ఆలోచనతో పట్నాయిక్ గారు ఈ కథను రాశారు అని గుర్తించవచ్చు. ఎయిడ్స్ వ్యాధి వచ్చిన కొత్తలో చాలామంది తమ తప్పు వలన గానీ, ఇతరుల తప్పు వలన గానీ వ్యాధి భారిన పడటం అది పది మందికి తెలియడం తో చిన్న బుచ్చుకొని ఆత్మహత్య చేసుకోవడం అప్పట్లో ఎక్కువగా జరిగేవి గ్రామాల్లో అయితే దాని మీద పూర్తిగా అవగహన లేని చాలామంది చనిపోయిన దాఖలాలు ఉన్నాయి.

ఈ కథలో రుక్కు ప్రధాన పాత్ర మానవత దృక్పథం ఉన్నవాడు అతడికున్న సేవా గుణం తెలపడానికి ఇలా చెప్తాడు రచయిత "రోడ్డు ప్రమాదాల్లో, రైలు ప్రమాదాల్లో. రకరకాల సందర్భాల్లో తీవ్రంగా దెబ్బతిని మళ్లీ కోలుకునే పరిస్థితి లేకుండా... బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి అవయవాలు సేకరించి ఇతరులకు అమర్చడమే 'కెడావర్' అవయవ దానం. ఎంతోమంది కిడ్నీలు, కాలేయం, గుండె వంటి అవయవాలు చెడిపోయి దాతల కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు బ్రెయిన్ కెడ్ వ్యక్తులు అవయవాలు వృథా. అవుతూ ఉన్నాయి. ఈ విషయం రుక్కూని ఎంతో కదిలించింది. మిత్రులను కూడ గట్టుకుని, 'నేషనల్ డిసీజ్ డోనర్ ట్రాన్స్ ప్లాంటేషన్ నెట్వర్క్' అన్న సంస్థను నెలకొల్పాడు. ప్రభుత్వంతో సంప్రదించి ఒక పద్ధతిగా ముందుకు వెళ్ళడంతో అనూహ్య స్పందన లభించింది. రుక్కూ అతని స్నేహితుల కృషి ఫలితంగా సిటీలోని ఆసుపత్రులన్నీ అందులో భాగస్వాములయ్యాయి. కంప్యూటరైజ్ చేసి సిస్టమేటిక్ గా నిర్వహించి, ఫలానా ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ వ్యక్తి ఉన్నాడని సమాచారం రాగానే దానిని గురించి అప్పటివరకు వేచి ఉన్నవారిలో అత్యవసరం ఎవరికో వారికి సమాచారం పంపిస్తారు. ఈలోపు కౌన్సిలర్లుగా ఏర్పడిన రుక్కు బృందం వెళ్లి కుటుంబాన్ని కలిసి, వారికి దీని గురించి వివరించి, ఒప్పించి పనిచేస్తారు. దీనివల్ల ఎంతోమంది అవసరార్థులు పునర్జన్మ ఎత్తడం జరిగింది. కెడ్వార్ సంస్థని ఒక కొలిక్కి తెచ్చేందుకు తను ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అవమానాలు, తిట్లు, శాపనార్థాలు మామూలే! అయినా 'ఇచ్చుటలో ఉన్న హాయి వేరెచ్చటనో లేదోయ్ అన్న సిద్ధాంతం రుక్కూని ముందుకు నడిపించింది" రోడ్డు రైలు ప్రమాదాల్లో చనిపోతున్న అనేక మందికి అవయవదానం చేసి తిరిగి బ్రతికించడం అనేది ఒక గొప్ప చర్య అలంటి ఆలోచనలు ఎంతో మంది ప్రాణాలను కాపాడి సహాయం చేస్తాయి. రుక్కుకు తనకి అప్పటి వరకు తన చుట్టూ ఉన్న సమాజం ఒక్కసారిగా తనని పరాయి వాడిగా చూస్తుంది మంచిగా ఉన్నన్ని రోజులు మనతో ఉన్న సమాజం ఒక్క సారిగా అమంకు ఏమిన జరిగిందని తెలియగానే పరయివాడిగా మారుస్తున్న సమాజం అందులో మనుషుల తీరును ఎత్తి చూపుతాడు రచయిత.

రుక్కు ఇతర దేశాలకు విహార యాత్రలకు వెళ్లినప్పుడు పర స్త్రీని కూడా తాకడు అతడికి పెళ్ళి అయిన కొత్తనాల్లలో అత్తవారింటికి వెళ్ళినప్పుడు షేవింగ్ చేస్తున్నపుడు అక్కడ మంగలి బ్లేడు మార్చకపోవడం మూలాన వ్యాధి గ్రస్తుడు అవుతాడు.తన చేయని తప్పుకు తను ఒంటరి అని అనుకొన్న సమయానికి మందు కనుగొనడం రుక్కులో జీవితం పై ఆశ పుడుతుంది.

ఈ కథను రచయిత పట్నాయిక్ చక్కని కథనంతో నడిపించారు. గత, వర్తమానాలను బేరీజువేస్తూ రుక్కు పాత్ర కథను నడిపిస్తుంది. ఆధునిక సమాజంలో వస్తున్న మార్పులు, విపరీతమైన పోకడలు, చెడు దారిపడుతున్న యువత, ఆదాయానికి మించిన ఖర్చులు అనవసరమైన విలాసాలు, వింత అలవాట్లు ఇలా చాలా అంశాలను స్పృశిస్తూ ఈ కథ కొనసాగింది. రాను రాను మనుషులు ఆధునిక పోకడల్ని అలవరుచుకోవడంవల్ల లేనిపోని వ్యాధులు వలన పట్టణ, గ్రామ వ్యవస్థ ఎలా చిన్నా భిన్నమవుతుందో కళ్ళకి కట్టినట్లు. ఈ కథ ద్వారా తెలియజేశారు రచయిత పట్నాయిక్.

**ముగింపు :**

ఇంతవరకు 'ఆనందరావు పట్నాయక్ కథలలో సామాజిక సమస్యలు - విశ్లేషణ' అనే అంశంలో భాగంగా ఆడపిల్లకు వివాహం అయిన తరువాత అత్తింటివారి నుంచి ఎదుర్కొంటున్న వరకట్న సమస్యలను, వేధింపులను ' ఓ కోయిల కూసింది' అనే కథలో తెలియజేస్తే 'కవితా కాంతారావీయం' అనే కథలో పెళ్లి దాంపత్య జీవితంలో వచ్చే సమస్యలను, చిన్నచిన్న పొరపాట్లకు విడాకులు తీసుకుంటున్న నేటి ఆధునిక సమాజ తీరుకు ఈ కథ అద్దం పడుతుంది . 'జీవన్మృతుడు' అనే కథలో క్షణిక సుఖం కోసం తీసుకున్న నిర్ణయాల వల్ల నేటి యువత పెడదోవన పడి తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో ఈ కథ తెలియజేస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. అమూల్య కానుక, కథల సంపుటి, జయంతి పబ్లికేషన్స్, ఆనందరావు పట్నాయక్.
2. ఆనందరావు కథలు (కథా సంపుటి), ఇందిరా పబ్లికేషన్స్.

★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ సాహిత్యంలో బాలకార్మిక కథలు - విశ్లేషణ



డా॥. ఇలాసాగర్ ప్రభాకర్
మచ్చ బొల్లారం అల్వాల్, హైదరాబాద్, ఫోన్ : 9000609815,
Email : prabhakarelasagar@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం:**

బాల సాహిత్యం యొక్క ఉద్దేశ్యం పిల్లల్ని అలరించేదిగా ఉండాలి. అదే దాని ప్రధాన ప్రయోజనం. పిల్లలు పెరుగుతున్న కొద్దీ అందించే సాహిత్యంలో వారి విజ్ఞాన వికాసాలకు దోహదపడే విషయం వచ్చి చేరుతుంది. ఈ దశలో అందించే సాహిత్యం అలతి అలతి పదాలతో ఆసక్తి కరంగా ఉండాలి. మనసుకు హత్తుకునే విధంగా చెబితే ఎంతటి కఠిన విషయమైనా అవగతమవుతుంది. పిల్లలు ఇష్టపడే పూలు, చెట్లు మొదలగు వాటిని పాత్రలుగా చేసి ఆసక్తికరంగా కథనాన్ని నడిపించాలి. పిల్లల్లో దొంగ, దయ్యం, రాక్షసుడు ఇత్యాది విషయాలపట్ల ఉత్సకతతో కూడిన భయం ఉంటుంది. వీటిని ఉదాహరణగా తీసుకొని చెడుపై మంచి గెలుస్తుందనే నీతిని అద్భుతంగా చెప్పే అవకాశం వుంది. ఈ ధోరణిలో అనేక కథలు వచ్చాయి. రాజకుమారుడు రాజకుమారి, మంత్రాలు, మాయలు, సాహస కృత్యాలు పాతాళ బిలాలు ఇలాంటి ఫాంటసీల పట్ల పిల్లలు ఆకర్షితులవుతారు. వీటన్నింటిని ప్రధాన భూమికగా చేసుకొని, చెప్పదలచుకొన్న మంచి విషయాల్ని వివిధ ప్రక్రియల ద్వారా అందించవచ్చు. కథలు, పాటలు, కవితలులాంటి అనేక ప్రక్రియల్లో బాలసాహిత్యం విస్తరించింది. ఇటువంటి బాలకార్మికుల కథలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**కీలక అంశాలు:**

బాలసాహిత్యం, మానవీయ విలువలు, వస్తు సంస్కృతి, మూఢనమ్మకాలు, కథాసాహిత్యం, కార్మిక జీవనం, సరళీకృత ఆర్థిక విధానాలు, శాస్త్రీయదృక్పథం, సంఘర్షనలు.

**ప్రవేశిక:**

బాలసాహిత్యం రూపొందడానికి కేవలం "రచన" మాత్రమే సరిపోదు. ముఖ్యంగా బాలలు రచన చేయాలంటే, వారికి శిక్షణ ఇవ్వాలి. అభ్యసన క్రమంలో పిల్లలకు దగ్గరగా ఉండేది ఉపాధ్యాయులు. పిల్లలకు రచనలో మెళు

కువలు చెప్పాలంటే ఉపాధ్యాయులు సాహిత్యం తెలిసిన వారై, అభిరుచి కలిగిన వారై ఉండాలి. దానికి తోడు సాహిత్యసేవ చేయాలనే తపన ఉండాలి.

కథకు వస్తువు ప్రధానము. కథ రాయడానికి వస్తువు ఎన్నిక ముఖ్యము. పిల్లలు ఎన్నుకున్న కథా వస్తువుల్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. వారికున్న వస్తు విస్తృతి, నూటా అరవై మూడు కథల్లో కన్పడుతుంది. వివిధ కోణాల్లో అరవై ఐదు అంశాలు కథల్లో పరచుకొని ఉన్నవి.

స్నేహం, అదృష్టం, నష్టం, జీవకారుణ్యం, నిజాయితీ, పరోపకారం, త్యాగం, తెలివి, మార్పు, హింస, ప్రేమ, మోసం, లౌక్యం, జాలి, దుబారా ఖర్చు, ద్వేషం, బాల్య వివాహం, సహాయం, కాలుష్యం, కష్టం-సుఖం, పర్యావరణం, వలస, తల్లిదండ్రుల ప్రేమ, శుభ్రత, రసాయనిక ఎరువుల వాడకం, పొదుపు, స్వేచ్ఛ, అసూయ, ఉపాయం, దానం, బిక్షాటన, పట్టుదల, బద్ధకం, పిసినారితనం, సాహసం, పీడన, సంస్కారం, దొంగతనం, నీటికరువు, అమాయకత్వం, కొంటెతనం, పేదరికం, సర్కార్బడి, అంగవైకల్యం, చదువు, సాహిత్యం, ఆరోగ్యం, హరితహారం, మద్యం, మూఢనమ్మకాలు, టెక్నాలజీ, సోదరత్వం మొదలగునవి పిల్లల చేతుల్లో కథలుగా కొలువుదీరినవి.(కథా సోపానములు, డా॥బి.వి.ఎన్.స్వామి, పుట.116)

**బాలకార్మిక కథలు–విశ్లేషణ:**

సమాజంలో జరుగుతున్న ఉద్యమాలు, మార్పులు రచయితను ప్రభావితం చేస్తాయి. అవి రచనలలో కనిపిస్తాయి. బాలల కథ అందుకు మినహాయింపు కాదు. గ్రాంధిక భాష, ప్రామాణిక భాష, వాడుక భాష, మాండలిక భాష లాంటి భావనలు రచయితల మధ్య చర్చలను రేపాయి. పిల్లలు వినడం, మాట్లాడటం అనే రెండు నైపుణ్యాలను బడి బయట నేర్చుకుంటారు. దీనివల్ల వారికి భాష ఒంటబడుతుంది. అలా పట్టుబడిన భాష మాండలిక భాష, ఇంట్లో నేర్చుకున్న భాషను సంస్కరించి, చక్కదిద్ది బడిలో నేర్పేభాష ప్రామాణిక భాష, ఈ రెండు భాషల మధ్య తేడా స్పష్టంగా ఉంటుంది. మాతృభాషలో అభ్యసన తొందరగా జరుగుతుంది. కనుక మాండలిక భాషలో కథలు రాస్తే పిల్లలకు విషయం అర్థమవుతుందనేది నిజం. ఆ దిశగా ఆలోచించి కథలు రాసి మెప్పించిన వాడు పెండెం జగదీశ్వర్, "గజ్జెల దయ్యం", "పసిడిమొగ్గలు", "ఉపాయం", "తాను తీసిన గోతిలో" వంటి కథా సంపుటాలు అనేకం వెలువరించాడు.". వెలువరించాడు. బాల సాహిత్యం కోసమే కలం పట్టిన డా॥పత్తిపాక మోహన్, జీవితాంతం బాలసాహిత్యం రాస్తూ, పత్రిక, శీర్షికలు నిర్వహిస్తున్న తిరునగరి వేదాంతసూరి లాంటి చాలా మంది ప్రముఖులు తెలంగాణలో ఉన్నారు.

"సృష్టిలో పనికిరానిదేదీ ఉండదు అనే విషయాన్ని వాసాల నర్సయ్య తన కథ "భలేశ్రీవల్లి"లో తెలిపారు. పక్షులను ఉదహరిస్తూ శ్రమ ప్రాముఖ్యతను సరసిజ "బుచ్చిపిట్ట" ద్వారా అందించారు. "అబద్ధం" చేసేహాని ఎలా ఉం టుందో పెనుగొండ బసవేశ్వర్ తెలిపాడు. సామాజిక సమస్యల పై డా.వాసరవేణి పరుశురాం అవగాహన కల్పించాడు. బూతదయ పరమార్థాన్ని "పిల్లగబ్బిలం" ద్వారా బూర్ల వేంకటేశ్వర్లు తెలిపాడు. మొక్కల పెంపకం ప్రాధాన్యతను "గిఫ్ట్"గా పెద్దింటి అశోక్ కుమార్ అందించాడు. కూకట్ల తిరుపతి "బతికిసాధించు" అనే హితబోధ చేసాడు "కొత్త ప్రశ్న" ద్వారా గాజోజు నాగభూషణం జీవకారుణ్య అవసరాన్ని చెప్పాడు. చేరాల రామన్ భూసారం తగ్గడానికి కృత్రిమ ఎరువలే కారణం అంటూ "అనుభవసారం" అందించాడు. "చిత్తశుద్ధితో సఫలత" చేకూరుతుందని దండం రాజు సురేఖ అన్నాడు. "యుక్తి" ద్వారా సమస్యల్ని అధిగమించవచ్చని నామనిసుజనాదేవి సలహా ఇచ్చారు. పరస్పరం అర్థం చేసుకున్నప్పుడే స్నేహం వర్ధిల్లుతుందని గుండురమణయ్య "ఒంటెల స్నేహం" కథ ద్వారా చెప్పాడు. సిరిపురం వాణిశ్రీ "మార్పు" డా॥వైరాగ్యం ప్రభాకర్ "పరులకోసం" కథల్లో పిల్లల్లో పరివర్తన కోసం పెద్దలు పాటుపడాలని చెప్పారు.

"సోమరి" కథలో డా॥బి.వి.ఎన్.స్వామి పిల్లల్లో క్రమశిక్షణ అలవడాలని ఆకాంక్షించాడు. కథకు పద్యాన్ని జోడించి బి.వి.ఎన్.స్వామి చేసిన కథా ప్రయోగం "కశప", (కథాశతక పద్యం) ఇది బాలలకు కథను పద్యాన్ని అందించింది. (కథా సోపానం, బి.వి.ఎన్. స్వామి,పుట.125)

పైన పేర్కొన్న కథలు, కథకులే కాక తెలంగాణాలో తొలితరం నుండి ఈ తరం వరకు బాలల కోసం కథా సాహిత్య సృజన చేస్తున్నవారు అనేకులు ఉన్నారు. వారి వివరాలు సంక్షిప్తంగా.

బాలల కోసం కథతోపాటు ఇతర ప్రక్రియల్లో ఎక్కువగా రచనలుచేసిన పెద్దలు తెలంగాణలో చాలా మంది ఉన్నారు. ఇల్లందుల సరస్వతీ దేవి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఎ.వి. జనార్ధనరావు, రేగులపాటి కిషన్రావు, నలిమెల భాస్కర్, మేరెడ్డి యాదగిరి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, డా॥ దేవరాజు మహారాజు, వడ్డేపల్లి కృష్ణ, వడ్డేపల్లి వెంకటేశ్, డా॥ఎ అమృతలత, పైడిమర్రి గిరిజ, డా॥ వాసరవేణి పరశురాములు, స్వాతి శ్రీపాద, గర్భకుర్తి శ్యామల, గర్శకుర్తి రాజేంద్ర, సామ లక్ష్మారెడ్డి, పి.సుశీలాదేవి, మాదారపు వాణిశ్రీ, డా.దోరవేటి, జనపాల శంకరయ్య, బెజ్జారపు వినోద్కుమార్, వేముల సత్యనారాయణ, గంగరాజు సుశీలాదేవి, గూడూరి రాఘవేంద్ర, ఎర్రోజు సత్యం, ఉమ్మెత్తల యజ్ఞ రామయ్య మొదలగు వారు అనేకులు ఉన్నారు. చొక్కాపు వెంకటరమణ, దాసరి వెంకటరమణ, కన్నెగంటి అనసూయ. రెడ్డి రాఘవయ్య, మాచిరాజు కామేశ్వరరావు, పుట్టగుంట సురేశ్, బాలసాహిత్యం కోసం తమశక్తి యుక్తులను ధారపోశారు.

బి.వి.ఎన్. స్వామి 'రాత్రి, పగలు - ఒక మెలుకువ' కథ బీడీ కార్మికులందరు ఏకమై బీడీ కట్టల మీద బొక్కల గుర్తు, పుర్రె గుర్తు వేయద్దని పోరాటం చేసిన విషయాన్ని వస్తువుగా కథ రాశాడు. "నెలకు పదహారు వందలు సంపాదించేవాళ్ళు యాభై ఐదు సంవత్సరాల తరువాత నెలకు ఎనిమిది వందలు పింఛన్ తీసుకుంటుండ్రు, తునికాకు  పెట్టుబడి లేని పంట, బీడీ కంపెనీలు స్టేట్ గవర్నమెంట్ ఆకును కొంటాయి. బీడీ తయారైనంక కంపెనీలు సెంట్రల్ గవర్నమెంట్కు, ఎక్సైజ్ డ్యూటీ కింద టాక్సు కడతాయి. కార్మికశాఖ చట్టం అమలు వల్ల చాల ఇంటెన్సివ్లు, బోనస్లు దొరుకుతాయి. పి.ఎఫ్ నెంబర్ ఉన్న కార్మికుల కొడుకుల, బిడ్డలకు స్కాలర్షిప్లు వచ్చినయి. మొదలైన విషయాలన్ని కూడా బీడీ కార్మికుల వృత్తి జీవనాన్ని తెలియజేస్తున్నాయి.

సింగరేణి కార్మికుల పోరాటంలోని ఆటుపోట్లను బయటి ప్రపంచానికి తెలియ జేయడం కోసం, పోరాటంలో తలెత్తిన సమస్యల స్వరూపాన్ని అర్థం చేయించడం కోసం సాహిత్యం వచ్చింది. ఆ సాహిత్యంలో కథలు ఒక భాగం, జీవితం వాళ్ళకు పోరాటం నేర్పింది. వాళ్ళను రచయితలను చేసింది. వాళ్ళ రాతలన్నీ జీవితానుభవాలే. కార్మికవాడలు మురికి కూపాలకు మారురూపాలుగా ఉండేవి. నివసించే చోట పరమదయనీయ వాతావరణం, పనిచేసే చోట సరియైన వసతులు లేక కార్మికుల ప్రాణాల మీదికి వచ్చేది. రోజంతా బతుకంతా దుర్భరంగా గడిపిన కార్మికులు తమ యాతనను కథలు కథలుగా చెప్పుకున్నారు. ఈ కథల్లో కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులు కూడా చిత్రితమయ్యాయి.

కార్మిక జీవితం వెనుకగల అనేక అంశాలను ఒకదానికి మరొకదానితో గల - కార్యకారణాల సంబంధాలను పరిశోధించి రాసిన కథ "శత్రువు", పెండ్లి విధానంలోని దోపిడీని బొగ్గు బాయిలోని దోపిడీని పోల్చిచూపుతూ రాసిన కథ "పెండ్లి". సింగరేణి యాజమాన్య విధానాలు, కార్మికుల జీవితాల్లో ఏ విధంగా ప్రభావాన్ని చూపుతాయో కార్మిక జీవితం ఆధారంగా "ఉరి" అనే కథలో చిత్రించారు. కార్మికుల గుడిసెల్లో  నల్లాలు లేకపోవడం వల్ల నీళ్ళు లేని గుడిసె వాసులందరు కలిసి నీళ్ళ పంపులు, సాధించుకున్న వైనాన్ని తెలిపే కథ తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన "నీళ్ళతగువు" పూర్తి - సంఘర్షణాత్మకతతో ఉండి, అనేక నైతికాంశములను చర్చకు పెట్టిన కథ "ఇల్లు", కాలనీ

ఏరియాలోని వాతావరణం, జీవన విధానంలోని గందరగోళం, అక్కడి హింస "పట్టు" అనే కథలో కనపడుతుంది. కాలనీప్రాంతంలోని చిట్టీ, లాటరీలు, స్కీములు వాటి బందారం "బతక నేర్చినవాడు" లో చిత్రితమైంది.

సరళీకృత ఆర్థిక విధానాల పుణ్యాన, ప్రైవేటురంగం పుంజుకొని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు మూతపడ్డవి. అందుకు ప్రత్యక్షసాక్ష్యం రామగుండంలోని ఎరువుల కర్మాగారం. ఫ్యాక్టరీ మూత పడటంతో దాన్ని నమ్ముకొని బతుకీడ్చిన ఉద్యోగుల పరిస్థితి దయనీయమైంది. ఈ వాస్తవిక పరిస్థితులను ఆడెపు లక్ష్మీపతి "విధ్వంస దృశ్యం" కథలో - చూపెట్టాడు.

తెలంగాణలో అత్యధిక కార్మికులు పనిచేసే సంస్థ సింగరేణి. నాటి సింగరేణి మొదలుకొని నేటి "సెజ్"ల వరకు, కార్మికులు లేకుండా ఏవీ పనిచేయలేవు. వీటి వల్ల కార్మిక వాడలు వెలిసినవి. అనేక రకాల కర్మాగారాల్లోని, కార్మిక వాడల్లోని, కార్మికుల జీవన స్థితిగతుల్ని కథలు చిత్రించినవి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కార్మిక జీవితాల్ని, ప్రైవేటైజేషన్ వల్ల కార్మికుల జీవితాల్లో, పని ప్రదేశాల్లో వచ్చిన మార్పుల్ని కథ పట్టించుకుంది.

మనిషి జీవితంలో బాల్యదశ బహుమధురమైనది. చెలిమి నీటిలా స్వచ్ఛమైనది. బాల్యంలో పడిన ప్రభావాలే, పెరిగిపెద్దయ్యాక మార్గదర్శనం చేస్తాయి. బాల్యంలో పిల్లల్లో నాటిన మానవీయ విలువలే, భవిష్యత్తులో వారిని మంచి మనుషులుగా తీర్చిదిద్దుతాయి. పిల్లలకు సాహిత్యాభిరుచిని కలిగిస్తే అది వారి ఎదుగుదలకు దోహదపుతుంది. కండపుష్టి ఆధారంగా బరువులు ఎత్తాలి. మానసిక ఎదుగుదల ఆధారంగా విషయాన్ని అందించాలి. పిల్లలకు అందించే కథలే పిల్లల కథలు. 1) పిల్లల కథలు ఎలా ఉండాలి 2) బాల్య నిర్ధారణ ఎలా జరగాలి అనేవి ముఖ్యమైనవి. ఈ రెండు ప్రశ్నలకు వివిధ రకాల జవాబులు ఉన్నవి.

1) స్థూలంగా సున్నానుండి పదహారు సంవత్సరాల కాలాన్ని బాల్యంగా నిర్ధారించవచ్చు.
2) ఈ కాలంలోనే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు గణనీయంగా ఉంటుంది. ఎదుగుదలను సరియైన విధంగా సవరించేదే బాలల కథ. పదహారు సంవత్సరాల కాలంలో వివిధ దశలు కనిపిస్తాయి. పూర్వ కాలం నుండి నేటి వరకు వచ్చిన పిల్ల కథల్ని పరిశీలిస్తే అనేక రకాల కథలు కనపడతాయి. అవన్ని కూడా పిల్లల్లో సృజనాత్మక శక్తుల్ని పెంచేవిగా, మానసిక వికాసాన్ని పంచేవిగా పేరుగాంచాయి. వాటిని చదివినట్లయితే కథకులకు పిల్ల పట్ల గల తపన తెలుస్తుంది. ఒక్కొరకం కథల్లో ఒక్కొ విలువ ప్రతిష్టించారు.

| కథల రకాలు | కథా విభాగం | ప్రధాన విలువ |
|---|---|---|
| 1. | జానపద కథలు | ఆనందం, కాల్పనికత |
| 2. | మర్యాద రామన్న కథలు | నీతి ప్రధానం |
| 3. | సాహస కథలు | చెడుపై గెలుపు, ఊహాశక్తి పెంపు |
| 4. | పూటకుళ్ళమ్మ కథలు | మానవత్వం |
| 5. | దేశభక్తి, జాతీయత భావం | వీరగాథలు |
| 6. | శాస్త్రీయ దృష్టి కథలు | సైన్స్ ప్రధానం |
| 7. | బోధిసత్వుని కథలు | ధర్మం |
| 8. | భేతాళ కథలు | తార్కిక శక్తి |
| 9. | అక్బర్-బీర్బల్ కథలు | ప్రభు భక్తి |
| 10. | పరమానందయ్య శిష్యుల కథలు | గురుభక్తి, హాస్యం |

ఇలా పరిశీలిస్తూ పోతే ఇంకా అనేకం తెలిసి వస్తాయి. ఈ కథలు గమనిస్తే ''సంక్షిప్తత, సరళత, సూటిదనం'' అనే ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చదివితే పిల్లల్లో పదజాలం, భాష అభివృద్ధి చెందుతాయి. బాలల కథల్లో హాస్యం కరుణ ప్రధానంగా ఉండాలి. అవి పిల్లల ఆత్మస్థయిర్యాన్ని పెంచేవిగా శాస్త్రీయదృష్టి, ఆనందం పంచేవిగా, సభ్యత, సంస్కారాలు అందించేవిగా ఉండాలి. పెద్దల కథల్లోలాగా వర్ణనలు, కరడు కట్టిన వాస్తవాలు ఉండకూడదు. సమకాలీన సమస్యల్ని వాటి పట్ల స్ఫూర్తి దాయకర దృష్టిని కలిగించే కథలు రావాలి.

గబగబా పక్క సందులో ఉన్న ఉన్న అత్తగారింటికిపోయింది. ''అత్తా! మామా'' అంటూ 'బిగ్గరగా పిలిచింది. ఇద్దరు బయటకొచ్చి, విషయం తెలుసుకున్నరు. తలుపులు మూసుకున్నరు. తను ఒంటరిదయింది. ధైర్యం తెచ్చుకుంది. యాక్సిడెంట్ జరిగినచోటుకెళ్ళింది. యాక్సిడెంట్ జరిగిన ఆనవాళ్ళేం లేవు. అర్ధరాత్రి. అలికిడిలేదు. నడిరోడ్డుపై అచేతనంగా భర్త. ''ఉన్నడో, పోయిండో'' తేల్చుకోడానికన్నట్లు ముక్కుముట్టి చూసింది. ''ఏముంది, అంతా అయిపోయింది'' తేల్చుకుంది. గాభరాపుట్టింది. ఆందోళనా, అలజడి నిండిన మనసుతో తన ఇంటి యజమానిని లేపింది. విషయం చెప్పింది. ''వాని శవం మాత్రం నా ఇంట్ల ఎయ్యద్దు'' గట్టిగా చెప్పాడు. అచేతనురాలయ్యింది. దిక్కుతోచడం లేదు. తల్లి నుండి సమాధానం రాకపోయేసరికి దుఃఖం ముంచుకొచ్చింది. దిక్కుతోచని పరిస్థితి వచ్చింది. పిల్లలవైపు ఒకసారి చూసుకుంది. వాళ్ళకోసమైనా ధైర్యంగా ఉండాలనుకుంది. మొండి పట్టుదల తెచ్చుకుంది. నిండా పాతికేళ్ళు లేని తనకు ఎన్ని దెబ్బలు అయినా ఒంట్లో రక్తమాంసాల ఉదృతి, బయట బొడ్డు తెంచుకొని పుట్టిన బిడ్డల పెంపకం, కర్తవ్యాన్ని నిర్దేశించాయి. ఒక ఉదయాన పిల్లల్ని తీసికొని అత్తగారింటికి బయల్దేరింది. నేరుగా వెళ్ళి అత్తగార్ని కలిసింది.

**ముగింపు:**

అక్షర జ్ఞానము, వాక్య పద్ధతి తెలిసిన పిల్లలను రచనకు ప్రోత్సహించాలి. అనుభూతులను, అనుభవాల్ని రికార్డు చేయించాలి. విన్నవీ, కన్నవీ వారి చేతనే. రాయించాలి. వాక్య నిర్మాణంలో తప్పులుంటే సవరించాలి. విషయాన్ని తాకరాదు. అప్పుడే నిసర్గమైన బాల సాహిత్యం అందుబాటులోకి వస్తుంది. మనిషి జీవితంలో బాల్యదశ బహుమధురమైనది. చెలిమ నీటిలా స్వేచ్ఛమైనది. బాల్యంలో పడిన ప్రభావాలే, పెరిగి పెద్దయ్యాక మార్గదర్శనం చేస్తాయి. బాల్యంలో పిల్లల్లో నాటిన మానవీయ విలువలే, భవిష్యత్తులో వారిని మంచి మనుషులుగా తీర్చిదిద్దుతాయి. పిల్లలకు పిల్లలకు సాహిత్యాభిరుచిని కలిగిస్తే వారి ఎదుగుదలకు దోహదపడుతుంది. ఊహాలోకాలు, మాయా ప్రపంచాలు, కీలుగుర్రాలు, మాంత్రికశక్తులు, సాహసకృత్యాలు, క్రూరమృగాలు, సాధుజంతువులు, బాలల్ని అమితంగా ఆకర్షిస్తాయి. వాటిద్వారా చెప్పిన కథలు బాలల్ని మెప్పించాయి. పంచతంత్రం, సిందాబాద్ సాహసయాత్రలు ఆ కోవలోనివే. సంస్కృత, ఆంగ్ల సాహిత్యాలు ఈ ఒరవడిని మనకు అందించాయి. ఈ విధానం ఇప్పటికీ ఆచరణీయమే. పశుపక్ష్యాదులు, నదీనదాలు మట్లాడుతున్నట్లు, ప్రకృతి శక్తులతో మనిషి పోట్లాడుతున్నట్లు చిత్రించిన కథలు పిల్లల్ని సంభ్రమాశ్చర్యాలతో ముంచుతాయి. అదే సమయంలో మనం చెప్పదలచిన విషయం అందించాలి. ఆధునిక సాంకేతికత అందించిన పరికరం రోబో. అన్ని పనులు చేయించినట్లే రోబోతో కథలు కూడా చెప్పించాలి. రోబో సాయంతో అంతరిక్ష యానం చేయించి సైన్సును అర్థం చేయించాలి. ఆ విధంగా పిల్లలకు శాస్త్రీయ దృష్టిని అలవర్చాలి.

**ఆధార గ్రంథాలు:**


1. డా॥బి.వి.ఎన్.స్వామి, కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్. 2020.
2. డా॥బి.వి.ఎస్.స్వామి, కథా సోపనములు, నీల్‌కమల్ పబ్లికేషన్స్ ప్రవేట్ లిమిటెడ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్, 2023.
3. జి.గిరిజామనోహరబాబు, కథకు శతమానం, కథానికా సాహిత్య వ్యాసాలు, గన్నమరాజు ఫౌండేషన్, విజయనగర్ కాలనీ, హనుమకొండ, 2012.
4. డా॥ఎం.దేవేంద్ర, తెలంగాణ కథ వర్తమాన జీవన చిత్రణ (1990-2010), చందన మారోజు పబ్లికేషన్స్, తార్నాక, హైదరాబాద్, 2021.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ కథా సాహిత్యంలో సంస్కృతి, మానవతా వాద కథలు



డా॥. వెంకట్ బాలగోని
సినీరచయిత, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం:**

మనిషి పుట్టినప్పటి నుండి నేటి వరకు మానవ సంబంధాలు వర్ధిల్లుతూనేఉన్నవి. అవి ఏ ప్రాతిపదికలపై కొనసాగుతున్నవో వాటిని ఆయా పేర్లతో పిలుస్తున్నరు. ఇదంతా దృష్టి భేదం వల్ల జరుగుతుంది. సాహిత్యం విశ్వమానవ కళ్యాణాన్ని కాంక్షిస్తుంది. అదే అలవరసలపై కథ సాగుతున్నది. మానవ సంబంధాలకు కథ పెద్దపీట వేసింది. తెలంగాణ కథకులు ఆ దారిలో కథను ముందుకు నడిపారు. ఒక ప్రాంత సంస్కృతీసంప్రదాయాలు, అక్కడి ప్రజల ఆదానప్రదానాలను, మనుగడను సూచిస్తాయి. వీటి వల్ల ఆ కాలపుప్రజల మానవీయ స్పందనలు, స్ఫూర్తి, జీవన ప్రమాణాలు తెలుస్తాయి. తెలంగాణది పల్లె సంస్కృతి. ఇక్కడ ఉత్సవాలు, ఉర్సులు, వేడుకలు ఎక్కువ. జానపదులు శ్రమజీవులు, తెలంగాణవారు సమిష్టికి పీట వేస్తారు. వీరిది ఉమ్మడి సంస్కృతి. ఊరుమ్మడి బ్రతుకు. దీన్ని గమనిస్తే ఇక్కడ విరిసిన మానవీయత తెలుస్తుంది. ఈ మానవీయతను వివరించడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశం.

**కీలక అంశాలు:**

కథ, కథానిక, మానవ సంబంధాలు, విశ్వమానవ కళ్యాణం, సంస్క ృతి, ఆచార వ్యవహారాలు, పల్లెజీవనం, నాగరికత, ప్రైవేటికరణ, భూపోరాటం.

**ప్రవేశిక:**

కథ-కథానిక అనే రెండు పదాలు గందరగోళపరుస్తుంటాయి. వీటిని - సమానార్థ కాలుగా వాడుతుంటారు. వాస్తవానికి ఇవి రెండు కొద్ది భేదాలతో వేరువేరు. పేదరాశి పెద్దమ్మకథలు, కాశీమజిలీ కథలు, భట్టివిక్రమార్క కథలు, సాలభంజిక కథలు, భేతాళ కథలు ఇవన్ని కూడా పూర్వకాలం నుండి ఇప్పటి వరకు తెలుగు సమాజంతో కలిసి నడిచాయి. వీటికి ఒక ప్రయోజనం ఉంది. నీతి చెప్పటం వీటి పరమావధి. మానసి కానందానికి, అహ్లాదానికి, భయం పోగొట్టడానికి ఇవి సహాయ పడ్డాయి. ఆధునిక కథానిక ప్రయోజనం కథ కంటే భిన్నమైనది.

కథ లేని సమాజం లేనట్లే, కథానిక లేని సమాజం లేదు. కథకు కథానికకు లక్షణ, లక్ష్యాలు వేరు. వాటి ప్రాదుర్భావ నేపథ్యాలు వేరు. కానీ రెండూ మానవ జీవన స్థితిగతులని వ్యక్తీకరించడానికి జనించినవనేది సత్యం. ప్రాచీన కాలపు సమాజాల జీవన సాంస్కృతిక అంశాలను తెలిపేది కథ అయితే ఆధునిక కాలం ఒడిలోపుట్టి పెరిగింది కథానిక. మొదటిది జానపద, పౌరాణిక చారిత్రక పరిస్థితులను మౌఖిక రూపంలోనో లిఖిత రూపంలోనో తెలిపి తన ఉనికిని చాటుకుంటే, రెండోది కేవలం లిఖిత రూపంలోనే ఉంటుంది. తెలుగులో కథానికను 'చిన్నకథ' అని ఆంగ్లంలో "షార్ట్ స్టోరీ" అని పిలుస్తున్నారు. ఆధునిక సాహిత్యంలో మొదటిదానికి ప్రాచుర్యం లేదు. రెండోదే బహుళ ఆదరణ పొందినది. కథ అనే పదం నీడలో కథానిక కలిసిపోయింది. కథకైనా కథానిక కైనా జన్మనిచ్చింది 'తెలంగాణ' కావడం విశేషం.

**సంస్కృతి మానవతావాద కథలు-విశ్లేషణ:**

**I. సంస్కృతి, సంప్రదాయాలు:**

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను గురించి అనేకమంది కథా రచయితలు వారి వారి కథల్లో ప్రస్తావించారు. సమ్మెట ఉమాదేవి రాసిన 'బతుకమ్మ', బి.వి.ఎన్. స్వామి 'కుంపటి', నేరెళ్ళ శ్రీనివాస్ 'బతుకమ్మ' లాంటి. కథలు బతుకమ్మ పండుగ విశిష్టతతో పాటు తెలంగాణ బతుకు చిత్రాన్ని ఆవిష్కరించాయి.

బి.వి.ఎన్. స్వామి రాసిన 'కుంపటి' కథలో సందర్భానుసారంగా ఒక బతుకమ్మ పండుగ ప్రస్తావన ఉంది. "సాయంత్రం ఐదు అయింది ఒజ్జన జోం. ఒజ్జన్మజోం ఊర్లో మాదిగ డప్పుల చప్పుడు బతుకమ్మలతో బయల్దేరండ్రనే పిలుపు" రాంగనే సింగారించుకున్న ముత్తైదువలు, పిల్లలు, వారి వెనుక మగవారు అందరు బయలుదేరి ఆ ఊరి కట్టమైసమ్మ గుడి ముందర తీసుకెళ్ళిన బతుకమ్మలను పెట్టారు. "గుంపులో ఒకామె పాట చెబుతుంటే మిగిలినోల్లు చప్పట్లు కొట్టుకుంటూ, అనుకుంటూ తిరుగుతున్నరు" రచయిత కళవుకాటకాల్లో కూడా తెలంగాణ ప్రజలు బతుకమ్మను శక్తికొలది ఆరాధించే తీరును కూడా తెలియజేసాడు.

"అమ్మా ! ఒక్కొక్కలు వచ్చి పూలదండలు ఏసి మొక్కుండ్రి వరుసగ రాండ్రి" అంటూ కండలు ఇచ్చాడు. "ఎవ్వలు ఎడ్వదు. ఏడిస్తే ఆమె ఆత్మఘోషిస్తది" అంటూ బుక్కా గులాలు చల్లాడు. బియ్యం మూట కట్టి పాడెపై పెట్టి "ఈమెకు ఈ రోజుకు నూకలు "చెల్లినయ్" అంటూ మొక్కాడు. అందరిచేత మొక్కించాడు. రకరకాల తత్వాలు పాడుతూ ఏడ్పులను ఆపాడు. తాను ముందుండి శవయాత్రను పూర్తి చేశాడు. తర్వాత అందర్నీ తీసుకెళ్లి ఇల్లు చేర్చాడు. ఏమాత్రం శ్రమ లేకుండా, పెద్ద భారం దించుకున్న తృప్తి అందరిలోనూ కనిపించింది. అందరినోళ్లు శంకరయ్యను ప్రశంసించాయి. ఒక ఘట్టం ముగిసింది. ఉదయం ఐదింటి నుండి పగలు రెండింటి వరకు క్షణం తీరిక లేకుండా తిరిగిన నా శరీరం కుర్చీలో కూలబడింది. సలహాలు ఇస్తూ, 3 తీసుకుంటూ ప్రతి క్షణం జాగరూకతతో కదిలిన నా మెదడు కుర్చీలో సేద తీరింది. కళ్లు వాటంతటనే మూసుకున్నాయి..

"సార్! నేను పోత, నాకు వచ్చేటియి ఇయ్యిండ్రి" అనే మాట వినపడింది. మేనరికం పెండ్లి గురించి "గంగిరేగుచెట్టు" చెబుతుంది. అశ్రిత కుల పోషణ "తెగినబంధాలు" (పెద్దింటి అశోకక్కుమార్) తెలుపుతుంది. పద్మశాలి పెళ్ళితంతుగురించి "లగ్గం సంబురం" (అంబుల్ల జనార్దన్), పద్మశాలి జీవన విధానం గురించి 'కుంతనం' (బి.వి.ఎన్.స్వామి) కథలు వివరిస్తాయి. ముస్లిం పెండ్లి సంగతుల్ని 'వేటగాడి చూపులు' (తుమ్మేటి రఘోత్తమరెడ్డి), "ఛోటీబహన్" (స్కైబాబా), 'తజుర్బా' (యాకూబ్) కథలు చిత్రించాయి. గిరిజన సంస్కృతి, పెండ్లి వేడుకల గురించి "తేనెటీగలు" (బి.ఎస్.రాములు) "జంగుబాయి" (గోపే భాగ్యలక్ష్మి), "ఇప్పపూలు" (మెస్రం మనోహర్), "సంకుదేముడు" (పాకాల యశోదారెడ్డి) కథలు విపులీకరించాయి. భోజనసంస్కృతి, అలవాట్ల విశేషాల్ని "చల్లపులును"

(ధరణికోట(శ్రీనివాసులు), "ఉసుళ్ళు", "దోషులెవరు", "డోకా" (దిలావర్) "పీర్లపండుగ" కథలు ప్రదర్శించాయి. "మ్యానరికం", 'జమ్మి', 'ఎత్తుం(డ్రిపిడికిల్లు' (ముప్పాల లక్ష్మణరావు), 'పొన్నగంటి చెరువు', 'కుంపటి' (బి.వి.ఎన్.స్వామి), 'బతుకమ్మ' (వేముగంటి శుక్తిమతి) 'గద్దెతకపోయిన బతుకమ్మ' (జూపాక సుభద్ర), 'వర్గమూలాలు' (పెద్దింటి అశోక్ కుమార్), 'పాలమూరు నుండి కాశ్మీరు దాకా' కథల్లో దసరా, బతుకమ్మ సంస్కృతి విశిష్టత, వివిధ కులాల్లో బతుకమ్మ పండగజరిగేతీరు ఉంది. మూఢనమ్మకాల ఊబిలో పడికొట్టుకుపోవద్దని జి. ఎల్లం రాసిన "బొడ్డురాయి" కథ చెబుతుంది. ఎస్. సంపత్ కుమార్ రాసిన "గోపాల కాల్వలు" కృష్ణాష్టమి పర్వదినం నాడు జరిగే తంతును విడమర్చి చెబుతుంది. గర్శకుర్తి శ్యామల, గర్భకుర్తి రాజేంద్ర కథల్లో పండగల సంస్కృతీ వైభవం తొణికిసలాడుతుంది.

కాలంలో వచ్చిన మార్పుల్ని, పరిణామాల్ని తెలంగాణ కథ చిత్రించింది. ఇక్కడి ప్రజలమీద గల ఒత్తిడి వారిని ఉక్కిరిబిక్కిరి చేసింది. దాన్ని దాటుకొని రచయితలు రచనలు చేయడమనేది ఒక ఎదురీత లాంటిది. ఎదురీత లో వేగం ఉండదు. నిదానం. లక్ష్యం, ఉద్దేశ్యం అనేవి ఈ స్థితిలో ఉండాల్సినవి. ఈ లక్షణాలు కథారచనలో కనపడ తాయి. తెలంగాణలో ఏ కాలంలో కూడా కథా రచన కుంటుపడలేదు.

రైతాంగ పోరాట కథ చుక్క రాసి ముప్పాల లక్ష్మణరావు) "ఎత్తుం(డ్రి పిడికిల్లు" విశిష్టమైన కథ. ఈ కాలంలో వచ్చిన కథలన్నీ రాజకీయ అవగాహన కల్గి, ఉద్యమ స్పృహతో వచ్చినటువంటివే. కాని ఈ కథ సాంస్కృతిక నేపథ్యంలో వచ్చిన చక్కని కథ. కథలోని ఎత్తుగడనే, తెలంగాణ సాంస్కృతిక విశిష్టతను తెలిపే బతుకమ్మ పండగతో మొదలైంది. ఆనాటి ఉద్యమ వ్యూహకర్తలు, ప్రతీ అంశాన్ని దొరపై ఎక్కుపెట్టే సాధనంగా మలిచారు. అటువంటి స్థితిలో సాంస్కృతిక అంశమైన బతుకమ్మ కూడా తిరుగుబాటు సాధనమైంది. ఊర్లలో బతుకమ్మలు దొర ఇంటి ముందు పెట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరి ఆడాలి. దొరల ముందు ఆడిపాడాలి. ఆ సమయంలో దొరల వికృత చేష్టలు భరించాలే. ఈ ధోరణిని ఎదిరించడానికి ఎవరి బతుకమ్మలు వారి వాడలో పెట్టుకొని ఆడాలని ముఖ్యంగా దొర ఇంటి ముందు పెట్టకుండా సంఘం కట్టుదిట్టం చేసింది. ఈ విషయాన్ని కథకుడు కథీకరించాడు.(కాలిబాటలు, రైతు కథ, పుట28)

తెలంగాణా సాంస్కృతిక ప్రతినిధిగా బతుకమ్మను ప్రపంచం గుర్తించింది. దాదాపు సాహిత్య ప్రక్రియలన్నీ బతుకమ్మ విశిష్టతను వాటి చెప్పాయి. దుఃఖాన్ని గాని, సంతోషాన్ని గాని వెల్లడించడానికి ఒక సందర్భం అవసరం. బతుకమ్మను సందర్భంగా చేసుకొని తెలంగాణ వెతల్ని ఇక్కడి వారు కథలుగా మలిచారు. తెలంగాణ భూపోరాటం అనేక కథలకు భూమిక అయింది. అలా వచ్చిన అనేక కథలలో ముప్పాళ లక్ష్మణరావురాసిన "ఎత్తుం(డ్రి పిడికిల్లు" ఒకటి. ఇందులో బతుకమ్మ పోరాట వాహిక అయింది. ఊరంతా బతుకమ్మలు పేర్చి దొర ఇంటిముందు ఆడడం అనేదిరివాజు, సంఘం సూచన మేరకు ఎవరి వాడలో వాళ్ళు బతుకమ్మను ఆడటం జరుగుతది. ఒక రకంగా ఇది దొరను ధిక్కరించడం. ఈ విధం దొరకు కోపకారణమవుతుంది. అలా బతుకమ్మ కూడా పోరాటానికి ఆయుధమైంది. ఈ కథ నాటి మొత్తం వాతావరణానికి ప్రతీకగా నిలుస్తుంది.(చరిత్ర సంస్కృతుల కూడలిలో తెలంగాణ , కథా తెలంగాణం వ్యాసాలు, డా॥బి.వి.ఎస్.స్వామి, పుట.42)

తొలి, మలి దశల్లో సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేకమంది అసువులు బాసారు, తొలిదశలో అనేకులు హత్యాకాండకు గురి అయితే, మలిదశలో ఆత్మహత్యా రుతువుకు బలి అయినవారు అనేకులు, మొదటి దశలో భర్తను, రెండవ దశలో కొడుకును కోల్పోయిన స్త్రీగా స్వాతి శ్రీపాద రాసిన "బతుకమ్మ" కథలోని అమంత కనపడుతుంది. ఇలాంటి స్థితిలో ఆమె బతుకమ్మ ఆడి, చెరువులో వేసే సందర్భంలో "బతుకమ్మా, నువ్వే బతుకు, అన్యాయపు అక్రమార్కుల కోసమే బతుకు, నిన్ను నమ్ముకున్న మాకోసం కాదు, .పదవులకోసం ప్రాణాలు ఫణంగా పెట్టే వారి కోసం బతుకు! పిడికెడు జీవితానికి పరితపించే వారి కోసం కాదు....." అనుకుంటూ నది చెరువులోకి నడిచి తనువు చాలిస్తుంది. ఈ నడక నేటి రుతువుకు అద్దం పట్టింది.

ధనబలం, అధికారహెూదా, చదువు, స్థోమత కలిగి ఉన్న దళిత స్త్రీ ఏ విధంగా కుల వివక్షకు గురయిందో పెద్దింటి అశోక్ కుమార్ రాసిన వర్గమూలాలు కథ చెబుతుంది.

ప్రాకృతంలో హాలునికి పాండిత్యం ఉంది. హాల శాతవాహన గాధల నిండా నాటి "వ్యావసాయిక కౌటుంబిక, సామాజిక, జనజీవితాలు పరుచుకొని ఉన్నాయి. అవి మొత్తం ఏడు వందల కథలుగా విస్తరించాయి. కనుకనే అది శాలివాహన గాధాసప్తశతి అయింది. వీటిని "అమాస పున్నాలు" (గాథా సప్తశతి తీయని తెలుగు కథలు) పేరున కసిరెడ్డి వెంకటరెడ్డి గారు సంపుటిగా వెలువరించారు. తెలంగాణలోని గోదావరి పరిసరాలు, జొన్నపంట, సంప్రదాయాలు, దానధర్మాలు, ఆహారపానీయాలు, కలలు ఈకథల్లో చోటు చేసుకున్నాయి. బతాచంద్రయ్య రాసిన సందర్భనము అనే కథలో శాలివాహన రాజు పుట్టుక, అభివృద్ధి, రాజ్య విస్తరణ గురించిన చిత్రణ ఉంది. కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమదేవి. ప్రజలను కంటికి రెప్పవలె కాపాడుకున్న విధం మాడపాటి హన్మంతరావు గారి "హృదయశల్యము" కథలో కనపడితే, ఓరుగల్లు రాజ్య పతనానంతర ప్రసక్తి ఛాయా మాత్రంగా దొరవేటి రాసిన "ఒక మార్గదర్శకుడు కథలో కనబడుతుంది. సర్వాయిపాపడు, సోమనాద్రి, రాంజీగోండు, కొమురం భీం, సమ్మక్క-సారక్క మొదలగు వారందరు తెలంగాణ పోరాట చరిత్రకు కొత్త అధ్యాయాలను సమకూర్చిన వారే. వీరి జీవితాలు చారిత్రక కథలుగా కనపడుతాయి. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక విశేషాలను కథ అందిపుచ్చుకుంది. భావి తరాలకు అందిస్తుంది.

**II. మానవతావాద కథలు:**

ఊరి మానవీయసంబంధాల్ని, సంస్కృతీ విశేషాల్ని తెలుపుతూ జింబో "వేములవాడ కథలు" రాస్తే కులం కట్టుబాట్ల మధ్య మానవ సంబంధాలు ఎలా ఉంటవో శ్రీనివాస్ గౌడ్ రాసిన "పేదలబతుకులు తెలుపుతాయి. తెలంగాణది వ్యవసాయ సంస్కృతి. ఇక్కడి పండగలు ఎక్కువగా ప్రకృతితో ముడిపడినవి బతుకమ్మ, దసరా, కామునిపున్నమ, బోనాలు మొదలైనవి ఇక్కడిపండగలు. గ్రామదేవతల పండగలు ఈ ప్రాంత విశిష్టతను తెలుపుతాయి. గుండెడప్పుకనకయ్య రాసిన "తీర్థం", "గావు" వంటి కథల్లో గ్రామదేవతల పూజాదికాలను చూస్తాము. పీర్లపండగ, ముల్కీ ధోకా, అస్సోయిదూల మొదలగు కథల్లో పీర్లపండుగ విశేషాలు కనపడుతాయి. ఈ కథల్లో మానవ సంబంధాల్లోని రుణాత్మక, ధనాత్మక ధోరణులు కనపడతాయి. శ్రామికసంస్కృతికి చిహ్నాలైన పాటలు ఇక్కడి కథల్లో వినిపిస్తాయి. ఒకప్పటి మానవసంబంధాలు పల్లెల్లో కరువయ్యాయని, నాగరికత నీడల వల్ల పల్లెలు సహజడనాన్ని కోల్పోయాయని వనమాలచంద్రశేఖర్ రాసిన "శిథిలాలు" కథ చెబుతుంది. రైతు జీవితం చితికి పోవడానికి అనేక కారణాలున్నవి. అందులో బ్యాంకు అప్పులు కూడా ఒక కారణం ఈ అప్పులు రైతుజీవితాన్ని అమానవీయ పరిస్థితికి నెట్టి వేస్తున్నవి. ఈ విషయాల్ని ఎలికట్టె శంకర్ 'భూతనక" కథలో విశదీకరించారు.

గ్రామీణ మానవ సంబంధాలు కూడా ఆ నీళ్ళలో కొట్టుకు పోయిన వైనాన్ని అనేక కథలు నిరూపించాయి. అందులో బి.వి.ఎన్. స్వామి రాసిన "అభివృద్ధికి ఆవల" కథ ఒకటి. తెలంగాణాలో నీటి కరువు కరెంటు సంక్షోభం వల్ల రైతులు దివాలా తీస్తున్నారు. పదిమందికి పెట్టే రైతులు, కడుపు కట్టుకొని వలసలు పోవడం ఆత్మహత్యలు చేసుకోవడం కనపడుతున్నవి. వ్యక్తుల మధ్య పోటీలు, స్పర్ధలు, కుట్రలు మొదలయ్యాయి. ఈ దశలో మానవ సంబంధాలన్నీ ఎండమావులయ్యాయి. మనుషుల జీవితాల్లో మానవతాకరువును, దానివల్ల కలిగే దయనీయతను ఆర్తిగా చిత్రించిన కథ ఉదయమిత్ర రాసిన "అమ్మను జూడాలె!" ప్రాజెక్టులు ప్రజల్ని ముంపుకు గురిచేసినట్లే ఒపెన్ కాస్ట్ అక్కడి ప్రజల్ని భూనిర్వాసితుల్ని చేసినవి. భూములు, నివాసాలు కోల్పోయిన వారు తెగిన గాలిపటాలుగా బతుకుతున్నరు. ఇక వాళ్ళ జీవితాల్లో మానవ విలువలకు తావెక్కడ? ఆకలిచావులకు గురవుతున్న వారి జీవితాల్ని చిత్రించిన కథ "బొగ్గుదొంగ", పి.చంద్ రాసిన ఈ కథలో ముసలి, ముతక, పిల్లాపాపలు ఏ విధంగా బతుకీడుస్తున్నారో తెలుస్తుంది.

చింతల దేవేందర్ "జ్ఞాపకం" అనే కథలో చిన్ననాటి స్నేహితురాలి ఆదరణ కంటికి నీరు తెప్పించడాన్ని సహజంగా చిత్రించారు. చొప్పకట్ల చంద్రమౌళి వేములవాడ గుడి నేపథ్యంలో "గుడిగంటలు" అనే కథను రాశారు. అంతస్తులు అడ్డువచ్చి భగ్నప్రేమగా అంతమైన విషాదాంతగాథ ఇది. మానవుల జీవితం మనకంటే హీనంగా ఉన్నదనే విషయాన్ని రెండు ఎద్దుల సంభాషణ ద్వారా "మనమేనయం" అనే కథలో కాళోజీ చెప్పించారు. శేషాద్రి రమణ కవులురాసిన "ప్రణయ బంధము" అమలిన ప్రేమను, బి.వి.రంగారెడ్డి రాసిన "పాశ్చాత్య వ్యామోహము" భారతీయ కుటుంబ సంబంధాల విశిష్టతలను తెలిపాయి.

మానవ సంబంధాలపై వాఖ్యానాలుగా వచ్చిన కథలే కాకుండా అధ్యాత్మిక శోభతో అలరారే కథలు, చారిత్రక నేపథ్యం కలిగిన కథలు, తాత్విక ధోరణి కలిగిన కథలు, సెంటిమెంట్ వ్యాల్యూ ఉన్న కథలు, సైన్స్ ఫిక్షన్ కథలు, అపరాధ పరిశోధక కథలు, అంతరిక్ష కథలు, పిల్లల కథలు, అనేక సింగిల్ కాన్సెప్ట్ కథలు (ఉదా: యుద్ధం కథలు, జైలు కథలు) పాలనాసంబంధకథలు ఇలా జీవితపు ప్రతికోణాన్ని స్పృశిస్తూ ఇక్కడ కథలు వచ్చాయి. ఇలాంటి కథలు మానవుల్లోని జీవకారుణ్య గుణాన్ని పట్టి చూపుతవి. ఇవి మానవ సంబంధాల పరిపుష్టికి దోహదపడుతవి. ఇలా తెలంగాణ కథ అన్ని దిశల్లో అన్ని కోణాల్లో తన ఉనికిని ప్రదర్శిస్తుంది.

**ముగింపు:**

కాలంలో వచ్చిన మార్పుల్ని, పరిణామాల్ని తెలంగాణ కథ చిత్రించింది. ఇక్కడి ప్రజలమీద గల ఒత్తిడి వారిని ఉక్కిరిబిక్కిరి చేసింది. దాన్ని దాటుకొని రచయితలు రచనలు చేయడమనేది ఒక ఎదురీత లాంటిది. ఎదురీత లో వేగం ఉండదు. నిదానం. లక్ష్యం, ఉద్దేశ్యం అనేవి ఈ స్థితిలో ఉండాల్సినవి. ఈ లక్షణాలు కథారచనలో కనపడ తాయి. తెలంగాణలో ఏ కాలంలో కూడా కథా రచన కుంటుపడలేదు. భూమి కోసం భూస్వామితో పోరాడిన కథ, కోసం యాతన పడ్డ కథ, వ్యవసాయం భారమై తీయలేని రైతు దీన ఇచ్చిన భూముల్లో పంట మారి అప్పులపాలైన రైతు కింద భూములు కోల్ వ్యవసాయం, చేయడానికి నీటి భూమిని అమ్ముకున్న కథ, ప్రభుత్వం కథ, వ్యవసాయం ఖరీదైన వ్యవహారంగాత్య కథ, అభివృద్ధిలో భాగంగా కట్టిన ప్రాజెక్టుల ఆత్మహత్య తుల ముంపు కథ ఇలా అనేక కోణాల్లో కోల్పోయిన నిర్వాసితుల ముంపు కథ ఇలా అనేక కోణాల్లో మనిషికి భూమికి గల సంబంధాన్ని బి.వి.ఎన్.స్వామి పరిశీలించి చూపారు. ఆయన రచనలన్నీ సామాజికతతో పాటు మానవ సంబంధాల పరిపుష్టికి దోహదపడతాయని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు:**


1. ద్వానాశాస్త్రి, తెలుగు సాహిత్య చరిత్ర, ప్రగతి పబ్లికేషన్స్, హైదరాబాద్, 2008
2. డా॥. పంతంగి వెంకటేశ్వర్లు, తెలంగాణ తెలుగు కథ, తెలుగు విభాగం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వరంగల్, 2011
3. డా॥. బి.వి.ఎస్.స్వామి, నెలపొడవు కథా సంకలనం, కౌశిక్ ప్రచురణలు, కరీంనగర్, 2004
4. డా॥. బి.వి.ఎస్.స్వామి, వివరం- కథా సాహిత్య వ్యాసాలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2011.


★★★

**BHAVAVEENA**
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# బి.ఎస్.రాములు కథల్లో సామాజిక, తాత్త్విక ధోరణులు



డా॥. జ్యోతి అనుగుల
అధ్యాపకురాలు, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రజాదరణ పొందిన సాహిత్య ప్రక్రియ కథ. వ్యక్తీకరణకు చక్కని మార్గం కావడంతో నేటి సాహిత్యయుగంలో కథకు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతూ ఉంది. సమకాలీన సమాజంలోని అతిసూక్ష్మ విషయం నుండి అతి స్థూలమైన విషయాలను అభివ్యక్తీకరించడంలో కథ ముందున్నది. ఈ కథలు ధారావాహికాలుగా, సంపుటాలుగా సంకలనాలుగా నేడు ఆవిష్కరింప బడుతున్నాయి. ఈ కథలు తెలంగాణ ప్రజల సాంఘీక, ఆర్థిక సాంస్కృతిక, రాజకీయ సంబంధ విషయాలను కొంత వరకు సమగ్రంగా అధ్యయనం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజల జీవన విధానాలను, వారి మనస్తత్వాలను, ఆచార వ్యవహారాలను, కళల సంబంధ విషయాలను ఈ కథలు కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

తెలంగాణ కథా సాహిత్యం 1901 నుండి ప్రారంభమైంది. అది సమాజంలోని వివిధ అంశాలను సమస్యలను, స్వభావాలను, మనస్తత్వాలను చిత్రించి మనిషికి సమాజానికి సజీవమైన రూపురేఖలనిచ్చింది. కులం, ప్రాంతం, అస్తిత్వం, జెండర్ ఇటీవల కాలంలో మరి ఎక్కువగా చోటు చేసుకొని వాటి ప్రాముఖ్యతను లోకానికి చాటుతున్నాయి. వేల యేళ్ళ చరిత్ర కలిగిన తెలంగాణ సాహిత్యం ఎంతో శక్తివంతమైంది. వ్యక్తపరచదలుచుకున్న విషయాన్ని వ్యక్తీకరించేందుకు కవిత్వం తర్వాత ప్రక్రియ కథ ప్రక్రియ అనడంలో సందేహం లేదు. భండారు అచ్చమాంబ, గురజాడకు ముందే ప్రారంభమైన తెలుగు కథ నాటి నుండి సమాజంలోని మంచి చెడులను అన్నింటిని తనలో ఇముడ్చుకొని కొనసాగుతూ వస్తుంది. సమాజంలో జరిగే ప్రతి సంఘటనను అక్షరబద్ధం చేసి కథలు రాస్తున్న వారి సంఖ్య తక్కువేమి కాదు. ఆ మాటకొస్తే చదువుతున్న వాళ్ళు కూడా కొరతేమి కాదు. ఎవరు ఏమి రాసినా సమాజ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రాయబడిన కథలే చిరకాలం నిలుస్తాయి. రాశామనిపించుకోవడానికి మాత్రమే

రాసిన కథలు అనుకున్నంత ప్రాచుర్యాన్ని సంతరించుకోవు. అయితే బి.ఎస్.రాములు కథల్లో సామాజికత, తాత్త్వికధోరణులు కన్పిస్తాయి. ఈ కథలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**కీలకపదాలు :**

కథ, సమకాలీన సాహిత్యం, గ్రామీణ జీవనం, తాత్త్వికత, సామాజిక అస్తిత్వం, మాండలికం, ప్రామాణభాష, ప్రపంచీకరణ ప్రభావము, సామాజిక చైతన్యము, కులవృత్తులు.

**ప్రవేశిక :**

సహితస్య భావః సాహిత్యమ్, హితేన సహితం సాహిత్యమ్ అని సాహిత్యం అనే పదానికి నిర్వచనాలున్నాయి. అంటే హితంతో కూడినది, హితాన్ని చేకూర్చునది అని ఆ నిర్వచనాలకర్థం. కనుక మానవతకు పట్టంకట్టి, సమభావనను కలుగజేసి, సమాజాని కికంతటికీ మేలు చేకూర్చేదే సాహిత్యం అవుతుంది. సాహిత్యానికి సమాజానికి విడదీయ రాని బంధం ఎప్పుడూ ఉంది. ఎందుకంటే సాహిత్యం అనేది సమాజంలోంచే పుడతుంది. కనుక సాహిత్యం మనుగడ ఆయా సామాజికాంశాలపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి సామాజిక స్పృహ కలిగిన రచనలే సమాజంలో కలకాలం నిలిచుంటాయి. అవి తమ ప్రభావాన్ని సమాజంపై తప్పక చూపిస్తాయి. ఐతే సమాజాన్నంతటినీ మార్చగలిగే శక్తి సాహిత్యానికుందా? అంటే ఏ సాహిత్యమైనా సమాజాన్ని ఒకేసారి మార్చలేకపోయినా కాలక్రమంగా సామాజిక జీవన పరిణామానికి తోడ్పడుతుంది. మానవుని ఆలోచనలకు పదునుపెట్టి సంస్కారాన్ని పెంచుతుంది. అతనిలోని మానసిక పరివర్తనకి కారణభూతమై సామాజికాభ్యుదయానికి, మానవతకు, మంచి మార్పునకు ప్రధాన కారణమౌతుంది. ఇలా చూస్తే ప్రాచీనాంధ్ర సాహిత్యయుగం నుండి నేటి ఆధునికాంధ్ర సాహిత్యంలో వెలుగు వడుతున్న ఉన్నత విలువలున్న సాహిత్య రచనలన్నీ సామజికాభ్యున్నతికి, విశ్వమానవ కళ్యాణానికి ప్రధాన హేతువులే అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. కనుక మంచి సాహిత్యం కోసం సమాజం, మంచి సమాజంకోసం సాహిత్యం ఎప్పుడూ అవసరమే అనటం ఎంతో సముచితం.

**బి.ఎస్.రాములు కథలు-సామాజిక, తాత్త్విక ధోరణులు :**

సామాజిక తత్త్వవేత్తగా, సుప్రసిద్ధ కథా రచయితగా మనందరికి తెలిసిన వారు బి.ఎస్ రాములు. ఆయన పూర్తి పేరు (బేతి శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఏర్పాటు చేసిన బి.సి.కమీషను ఛైర్మన్‌గా నియమితులయ్యారు. తెలంగాణ ప్రజల జీవనాన్ని, సామాజికాంశాలను, చరిత్రను తన రచనల ద్వారా చాటుతున్నారు. కథలు, నవలలు, వ్యాసాలు గత వందేళ్ళ తెలంగాణ జీవితాల్ని సాహిత్య రూపంలో అందిస్తున్నారు. బి.ఎస్. రాములు కరీంనగర్ జిల్లాలోని జగిత్యాలలో 23 ఆగష్టు 1955న జన్మించారు.

బి.ఎస్.రాములు కథల్లో జాతీయ, అంతర్జాతీయ పరంగా వస్తున్న సామాజిక ఉద్యమాల ప్రభావం కనిపిస్తుంది. పంచవర్ష ప్రణాళికలు అవి తీసుకవచ్చిన ఆర్థిక పరమైన మార్పు, గ్లోబలైజేషన్ నేపథ్యంలో మనుషులు మారిపోయిన క్రమం, చేతి వృత్తుల పతనం, గ్రామాలు వదిలి పట్టణాలకు వలసపోతున్న ప్రజలు, కులకట్టుబాట్లను ఎదిరించిన తీరును, ఆధునిక వివాహ సంబంధాలకు సంబంధించిన అనేక అంశాలను గూర్చి కథలు రాశారు ఆయన. మానవ సంబంధాల్లో అత్యంత ముఖ్యమైనది కుటుంబం. భారతీయ వ్యవస్థ చాలా బలంగా వుందంటే అందుకు ఇక్కడి కుటుంబమేనని అంటారు. అట్లాంటి కుటుంబాలు నేడు బతుకు కోసం వలసల మార్గం పడుతున్నాయి. తరాల మధ్యన ఉండే బంధాలు తెగిపోతున్నాయి. గత ముప్పై సంవత్సరాల్లో వచ్చిన మార్పు ఒక్క కథలో చెప్పారు ఆయన. 'వరుసలు' కథ ద్వారా మనం కోల్పోతున్న ఆత్మీయతల గురించి వివరిస్తారు. పద్మశాలీల జీవితాల్లో వచ్చిన మార్పుల పరిణామక్రమాన్ని కూడా విశ్లేషణ చేస్తారు.

'బొంబాయి బట్టల మిల్లులో రాజీనామా చేస్తే ప్రావిడెంటు ఫండు చేతికొస్తుందని, దాంతో పొలం కొనుక్కోవచ్చని పెద్దనాన్నలు రాజీనామా చేశారు. కాస్త పొలాలు కొన్నారు. ఇంటి వద్ద ఏ గొడ్డూ గడ్డీ గాదంలేని మా మామ ఒకాయన రాజీనామా చేస్తే వచ్చిన ప్రావిడెంటు ఫండూ, మిగుల్చుకున్న పైసలు కలిపి భీవండిలోనే రెండు పవర్‌లూంలు పెట్టాడు. ఇపుడు యాభయి పవర్‌లూంల యాజయాని అయ్యాడు. పెదనాన్నకి దూరదృష్టి లేదు. ఎంతకు వ్యవసాయం మీద ఆశ. ఉన్న ఊరు మీద మమకారం. ముఖ్యంగా మిల్లు కార్మికులుగా కోల్పోయిన స్వేచ్ఛ వ్యవసాయ పనుల్లో అంతా తమ ఇష్టం. పెదనాన్నలు ఇలా ఆలోచించి ఇల్లు చేరినా ఆ తర్వాత ఇంట్లో వెళ్ళక నగదు చూసిన కన్ను భీవండి వెళ్ళక తప్పలేదు. భీవండిలో ఏ కార్మిక చట్టాలూ, రక్షణలూ ఉండవు కూలీ తప్ప' అనుకుంటూ బస్సు దిగి పెళ్లి కాడికి వెళ్ళుతాడు. గుర్తుపట్టిన వాళ్ళు పలకరిస్తారు.

పెళ్లి భోజనాల తర్వాత తిరిగి పోదామనుకుంటే అందరు అప్పగింత తర్వాత పొమ్మని, ఇప్పుడు ఆటోలు కూడా బాగానే తిరుగుతున్నాయని అంటారు. సరే కాసేపు విశ్రాంతి కోసం తన కుటుంబాన్ని సురేష్ వాళ్ళ ఇంటికి తీసుకపోతారు. ఇంటావిడకు మా ఆవిడను పరిచయం చేశాక ఆమె అడుగుతుంది. 'నన్ను గుర్తు పట్టలేదా బావా ?' నేను నిజంగానే గుర్తుపట్టలేదు. కాని బావా అన్న పిలుపుతో ఒళ్ళు పులకరించింది. మా ఆవిడ నాకేసి విచిత్రంగా చూసింది. ఆ చూపులో ఎన్ని భావాలో.. అసూయ, అనుమానం, ఈమెవరు, చిన్నప్పటి లవ్ ఎఫేరా?. నేను సరవ్వను, సరస్వతిని. నన్ను నీకు ఇమ్మని అత్త అడగవస్తే ఇయ్యాపో అని మా నాయిన ఎల్లగొట్టిండు సూడు గా సరవ్వను' చిన్నప్పుడు కలిసి ఆడుకున్న సరస్వతినే మరిచిపోయినా తన జ్ఞాపకశక్తిని తిట్టుకుంటాడు. ఇన్ని రోజులు ఎప్పుడు కనబడక పోతివి కదా. అందుకే గుర్తుపట్టలేదు అంటాడు. ఆమె వలసల కథను చెప్తుంది. వారి మధ్య జరిగిన సంభాషణ ద్వారా మనకు అనేక విషయాలు తెలుస్తాయి. ఆమె అడిగిన ప్రశ్న ఒకటి చాలు మార్పులను అంచనా వేయడానికి. 'నాయనా పనికి రాడనుకున్న నువ్వు బాగుపడ్డానికి, బతుకు గెల్చుకున్నామనుకున్న మేము వెనుకబడి పోవడానికి కారణం ఏంటిది బావా ?' అంటుంది.

చెప్పిన జవాబులతో సంతృప్తి చెందక ఇంకా ప్రశ్నలను అడుగుతూనే ఉంటుంది ఆమె. "ఏదైనా సరే కార్మికరంగం గానీ, ఉద్యోగరంగంగానీ, సంఘటితరంగంగా యాజమాన్యంతో బేరం చేయగలిగిన శక్తి, యాజమాన్యం తాలుకు ఆస్తిత్వంలో లాభాల్లో మనకు ఉండే కీలకస్థాయి ననుసరించి కూలీల జీతాలు గిట్టుబాటు అవుతాయి. వెనకట వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అందుకని అది లేని నాకు నిన్ను యివ్వనన్నారు. ఇపుడది గిట్టుబాటు లేనిదై పోతున్నది. వెనకటి బట్టల మిల్లు కార్మికుల్లోంచే చిన్న పెట్టుబడిదారులు పుట్టి యిపుడు షోలాపూర్, భీవండి బట్ట మిల్లుల యాజమానులయ్యారు. ఇపుడా అవకాశం లేదు. కంప్యూటర్ ఎలక్రానిక్ రంగాలిపుడీ దశలో ఉన్నాయి. అందులో నిన్నటి ఉద్యోగాల్లోంచి నేడు వేల కోట్ల అధిపతులయ్యారు' అని సామాజికరంగంలో వచ్చిన మార్పులను వివరిస్తాడు. అంతలోనే అప్పగింతలు అవుతున్నాయని పిలుపురావంతోనే అక్కడికి వెళ్ళుతారు. తర్వాత బంధువులు ఉండుమన్న ఉండకుండా ఆ రాత్రే ఇంటికిపోతారు. కథ కొసమెరుపు గా 'పెళ్ళికాక ముందు సరస్వతికీ నీకు ఏదైనా సంబంధం ఉండేదా ? అంటూ అడిగింది మా ఆవిడ. నాకు నవ్వు వచ్చింది. ఇన్నేళ్ళ సంసారం తర్వాత ఆ మాట అడగడం నన్ను బాధించింది. నీక్కుడా నీ మేనబావల్లో అలాంటి సంబంధాలుండేవా? ఎందుకట్లో అనుమానపడ్డావు' అన్నాను. అంతే మా ఆవిడ వరుసమారింది. మరుసటి రోజు ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది. ఏకకాలంలో అనేక విషయాల్ని వివరించిన ఈ కథ 'చికాగోలో నానమ్మా' కథ సంపుటిలో ఉంది. కనుమరుగౌతున్న వరుసలను కాపాడమంటున్నదీ కథ.

**కరువు :**

కరువు అనేది రైతుకు కొలిమి కాదు. అనావృష్టి పరిస్థితులున్నప్పుడు నీటికి, ధాన్యానికి, తిండిగింజలకు, పశు వుల మేతకు సాధారణంగా కరువు ఏర్పడుతుంది. ఆ కరువును ఎట్లాగో అధిగమించవచ్చు. కానీ మానవ సంంధాలలో

ఆప్యాయత అనురాగాలకు కరువు ఏర్పడితే నివారించడం కష్టమని తెలియజేసే కథ 'కరువు'. ఈ కథలో రాజిరెడ్డి అనే రైతు తన రెక్కల కష్టంతో కొడుకును ఇంజనీరింగ్ చదివిస్తాడు. పట్టణంలో స్థిరనివాసం ఉంటూ ఇంజనీర్ ఉద్యోగం చేస్తున్న రాజిరెడ్డి కొడుకు పల్లెకు రావడమే నామోషిగా భావిస్తుంటాడు. ఆయేడు వర్షాలు పడాల్సినంత పడక పోవటంతో మొదటిసారి వేసిన విత్తనాలు మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేస్తే మొలకలు వాడి పోయాయి. పశుగ్రాసానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో కొడుకు ఏదైన సహాయం చేయకపోడా? అన్న ఆలోచనతో కొడుకు దగ్గరికి వెళ్తాడు రాజిరెడ్డి. తండ్రి చెప్పిందంతా విన్న ఆ కొడుకు ఊళ్ళో ఉన్న భూమంతా అమ్మి డబ్బు తెస్తే, బ్యాంకులో వేసి దానిపై వచ్చే వడ్డీ నెలా నెలా పంపిస్తానంటాడు. కొడుకు పలికిన మాటలు మనస్సును బాధించగా ఇల్లు చేరుకుంటాడు. మానవత విలువలకు, ఆప్యాయతలకు కరువు ఏర్పడినట్లుగా ఈ కథ నిరూపిస్తుంది.

**నాయనమ్మ కోరిక :**

ఉత్తమ పురుష కథనంలో సాగిన 'నాయనమ్మకోరిక' మానవ సంబంధాల ఔన్నత్యాన్ని తెలిపేకథ. ఈ కథలోని నాయనమ్మకు మనమడు రాజయ్య అంటే ఎంతో ప్రేమ. ఇంట్లో తన పెద్దరికం నడిచి నన్నాళ్ళు రాజయ్యను ఎంతో ప్రేమగా చూసుకునేది. ఆమె పూర్తిగా వృదురాలై చేతగాకుంట అయిన స్థితిలో ముగ్గురు కొడుకులు ఆస్తిని సమానంగా పంచుకొని వంతుల వారిగా తలా నెల చొప్పున ఆమెను పోషించుకుంటూ వచ్చారు. రాజయ్య పదవ తరగతికి వచ్చే నాటికి నాయనమ్మ బ్రతికే ఉంది. ఆమెకు చుట్ట త్రాగే అలవాటుంది. రాజయ్య వాళ్ళింట్లో ఉన్న నెలరోజుల్లో చుట్ట త్రాగవద్దని రాజయ్య తల్లిదండ్రులు ఆంక్షలు విధించేవారు. కానీ నాయనమ్మకు చుట్టత్రాగకుంటే ఆదోలా ఉంటుందని రాజయ్యతో చెప్పుకొని ఏడ్చింది. జీవిత చరమాంకంలో ఉన్న నాయనమ్మ కోరిక తీర్చాలని అనుకున్న రాజయ్య చిన్నప్పుడు తన నాయనమ్మ ప్రేమతో కాలికి తొడిగించిన వెండి బేడిని అమ్ముతాడు. ఆ డబ్బులో కొంత ఖర్చు చేసి పొగాకు తెచ్చి తల్లిదండ్రుల లేని సమయంలో త్రాగడానికి ఏర్పాటు చేస్తాడు. మరో నెల తర్వాత చిన్నాన్న ఇంట్లో ఉన్నప్పుడు నాయనమ్మ కన్ను మూస్తుంది. ఇంకా మిగిలి ఉన్న డబ్బును నాయనమ్మ పేరున దేవుని హుండిలో వేస్తాడు. కొన్ని రోజుల తర్వాత రాజయ్య తల్లిదండ్రులు బేడి గురించి అడిగితే చెరువులో స్నానం చేస్తున్నప్పుడు పోయిందని అబద్ధం చెప్పి, తల్లిదండ్రుల చేత తిట్లు తింటాడు. అయినా నాయనమ్మ కోరికను తీర్చాను కదా ! అనే తృప్తి రాజయ్యకు మిగిలి పోతుంది. వృద్ధాప్యంలోకి చేరుకున్న వారి పోషణను గురించి కడుపున పుట్టిన వాళ్ళే నిర్లక్ష్యం చేయడం, వృద్ధాప్యంలో వారు పడే ఇబ్బందులు 'అమ్మమ్మ' కథలో చిత్రిత మవుతాయి. తల్లినొకరు, తండ్రినొకరు వంతుల వారిగా పోషణాభారం వహించడం చూస్తుంటే మానవ సంబంధాలు ఎట్లా అధ్వాన్న స్థితికి చేరుకున్నాయో అర్థం చేసుకోగలం.

**ఆ వృద్ధుడు మరణిస్తే :**

రోజురోజుకు లుప్తమవుతున్న మానవసంబంధాలు, రక్తసంబంధాల్లో, ఆర్థికాంశం చోటు చేసుకొని అమానవీయ విలువలు పెరగడం 'ఆ వృద్ధుడు మరణిస్తే' కథలో కన్పిస్తుంది. పారిశ్రామిక ప్రాంతంలో కూలీ పని చేసుకుంటూ బతికే అరవై ఏళ్ళు పైబడిన వృద్ధుడిని చూచినప్పుడల్లా చంద్రశేఖర్ అనే ఇంజనీరు జాలి కలుగుతుంది. అందుకే అతనితో చనువు పెంచుకొని కన్పించడం, తన అలవాట్లను అసహ్యించుకొని కొడుకు, కోడలు ఇంట్లోకి రానివ్వరని పల్లెలో భార్య చనిపోవడం వల్ల తాను ఇక్కడే కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని ఆ వృద్ధుడు చెప్తాడు. ఆ వృద్ధుని కుమారుడైన కృష్ణమూర్తి ఇంజనీరుగా తనకు తెలిసినవాడే కావడంతో చంద్రశేఖర్ అతన్ని కలుస్తాడు. మాకుటుంబ విషయాల్లో జోక్యం చేసుకోవడానికి మీరెవ్వరంటూ ఎదురు ప్రశ్నవేసి వెళ్ళిపోతాడు. కొన్నాళ్ళ తర్వాత ఆ వృద్ధుడు మరింత చిక్కిపోతాడు. ఆ వృద్ధుడు మరణిస్తే ? ఆ పాపం ఎవ్వరిది అన్న ఆలోచన కల్గి చంద్రశేఖర్ ఆ వృద్ధుణ్ని చేరదీసి తన ఖాళీ షెడ్ లో ఉంచుతాడు. పూర్తి అస్వస్థకు చేరిన వృద్ధుడు చంద్రశేఖర్‌ను తన వద్ద గల

డబ్బు సంచి ఇచ్చి, ఆ డబ్బుతో తన కర్మ జరిపించి మిగిలిన డబ్బును కొడుక్కు ఇవ్వమని చెప్తాడు. చంద్రశేఖర్ వృద్ధుని కొడుకు గురించి తెలుసుకుంటే అతను బదిలీ చేయించుకొని ఉత్తరప్రదేశ్ వెళ్ళాడని తెలుస్తుంది. మరి కొద్ది రోజుల్లోనే వృద్ధుడు మరణిస్తే చంద్రశేఖర్ తన ఖర్చుతోనే కర్మ జరిపిస్తాడు. కృష్ణమూర్తి చిరునామా అతి కష్టం మీద సంపాదించి ఉత్తరం రాస్తాడు. భార్యను వెంటబెట్టుకొని వచ్చిన కృష్ణమూర్తికి అతని తండ్రిచ్చిన డబ్బు సంచి ఇస్తే నాలుగు వేలకు పైగా డబ్బులుంటాయి. తాము రావడానికి అయిదువేయిల రూపాయలు ఖర్చు అయ్యాయని లెక్కగడుతారు. పైగా ఎలాంటి డబ్బు తీసుకోకుండానే కర్మ జరిపించావా? అని చంద్రశేఖర్ ముఖం పై అనేయడంతో, చంద్రశేఖర్ కి వాళ్ళ ముఖం చూడాలంటే అసహ్యమేసి లోనికెళ్ళాడు.

**పేగుబంధం :**

తరిగిపోతున్న మానవ సంబంధాలు, అట్లాకావడానికి దారి తీసిన పరిస్థితులను గూర్చి విడమరచి చెప్పేకథ 'పేగుబంధం' ఈ కథలో రామయ్య అనే రైతు దున్నపోతులతో వ్యవసాయం చేస్తూ రావడంతో ఊళ్ళో 'దున్నపోతుల రామయ్య'గా అవహేళనకు గురువుతాడు. పరిస్థితులు అనుకూలించి ఆ యేడు పండించిన పంటకు గిట్టుబాటు ధర పలకడంతో, ఎడ్లు కొనాలనే తనచిరకాల కోరిక నెరవేరబోతున్నందుకు సంతోషించాడు. అనుకోని సంఘటనగా తండ్రి చావుబతుకుల్లో ఉన్న పరిస్థితుల్లో తండ్రి చనిపోతేనే తన కోరిక నెరవేరుతుందను కుంటాడు. బస్సులో బయలుదేరి ఆస్పత్రికి వెళ్తున్నప్పుడు దారిలో చూసిన దృశ్యం మనస్సు కలచివేయగా, ఆఖరికి మనస్సు మార్చుకొని తండ్రిని రక్షించుకోవడానికి ఉద్యుక్తుడౌతాడు. మనిషిలో మిణుకు మిణుకు మంటూ ఆరిపోయే స్థితిలో ఉన్న మానవత్వాన్ని చివరకు పేగు బంధమే గెలుస్తుందని ఈ కథ ద్వారా నిరూపిత మవుతుంది.

**ముగింపు :**

తెలంగాణ కథ భిన్నమైన వస్తు స్వరూపత స్వభావాలతో సాహిత్యంతో నిలిచింది. రచయితలు / రచయిత్రులు సమాజంలోని అన్ని అంశాలను స్పృశిస్తూ కథలను రాశారు. వీరు రాసిన కథలు నేటి సమకాలీన సమాజంలోని వ్యక్తులను వారి మనస్సులను తెలియజేసేవిగా ఉన్నాయి. వీరి కథల్లోని పాత్రలు నేటి సమాకాలీన సమాజంలోని ప్రజల జీవన విధానానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఏ కవి రచనలోనైనా ఆ కవి సమకాలీన సమాజం ప్రతిబింబించడం అనివార్యం. సమాజం అంటే సంస్కృతితో, జీవనరీతితో తొణికిసలాడే నిండైన ప్రవాహం. 'హితేనం సహితం సాహిత్యం' కాబట్టి సాహిత్యం సరళంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉండాలి. అలా అర్థవంతమైన భావాన్ని ఆవిష్కరింప చేసేది ఉదాత్తమైన కవిత్వం, రచనలు సమాజ వికాసానికి మరియు మనుషుల్లో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. బతుకు చూచిన కవి అక్షరానికి ఒక స్పష్టమైన గమ్యం ఉంటుంది. ఆ అక్షరం అసమానతలపై ఉక్కుపాదం మోపి సమాజంలో ఒక వెలుగు రేఖల్ని ప్రసరింప చేయాలి. ఈ కథల పరంగా చూస్తే బి.ఎస్.రాములు సామాజికత, తాత్త్వికత అర్థమవుతుంది.

**ఆధార గ్రంథాలు :**


1. బి.ఎస్. రాములు, 'దళిత సాహిత్య విమర్శ దృక్పథం- పరిణామం  ఒక పరిచయం', ఆధునిక సాహిత్య విమర్శ రీతులు''.
2. అయిలయ్య బన్న. 2017. 'తెలంగాణ కథ- పరామర్శ, (ప్రపంచతెలుగు సభలు సందర్భంగా) కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్.
3. కాలువ మల్లయ్య. 2005. ఏటుకూరి ప్రసాద్, సదానందశారద, చంద్ర తెలంగాణ కథలు ముందుమాట. విశాలాంధ్ర పబ్లిషింగ్, హైదరాబాద్.
4. బి.ఎస్.రాములు కథా సంపుటాలు
4. రాములు.బి.ఎస్. 2008. తెలంగాణ కథకులు-కథానరీతులు, మహతి, యువభారతి ప్రచురణలు. ★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# 'కొండ కబుర్లు' కథల్లో గిరిజన అస్తిత్వ పోరాటం



డా॥. ఎం. మంజుశ్రీ
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, డా. ఏపిజె అబ్దుల్ కలామ్ ప్రభుత్వ డిగ్రీకళాశాల,
పటాన్ చెరువు, తెలంగాణ. ఫోన్: 9959626733.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**పత్ర సారాంశం**

ఈ పరిశోధన పత్రం బిలావత్ ధేనుకా నాయక్ రాసిన 'కొండకబుర్లు' కథల ద్వారా గిరిజన జీవనంలోని వాస్తవికతను విశ్లేషిస్తుంది. నల్లమల అటవీ ప్రాంత గిరిజనుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను అధ్యయనం చేయడం ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. గిరిజన సంస్కృతి, వారి అస్తిత్వ పోరాటాన్ని లోతుగా పరిశీలించి, ఆధునిక సమాజంలో వారికున్న సవాళ్లను గుర్తించడం ఈ పరిశోధన లక్ష్యం. విశ్లేషణాత్మక పరిశోధన పద్ధతిని అనుసరిస్తూ, గిరిజనులు తమ మూలాలను, ప్రకృతితో ఉన్న బంధాన్ని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాలే వారి అస్తిత్వానికి నిదర్శనమనే ఊహా ప్రతిపాదనను ఈ పత్రం వివరిస్తుంది. అడవిపై ఆధారపడి జీవించే గిరిజనులు పెత్తందారీ వ్యవస్థలకు, ఆధునికతకు ఎదురొడ్డి నిలుస్తున్న తీరును, వారి ఆత్మగౌరవాన్ని ఈ అధ్యయనం చర్చిస్తుంది.

**కీ వర్డ్స్:**

కొండకబుర్లు, గిరిజన అస్తిత్వం, సామాజిక జీవనం, పోరాటం, అడవి, సంస్కృతి.

**ఉపోద్ఘాతం:**

'కొండకబుర్లు' కథలు నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజనుల సహజ సిద్ధమైన జీవనాన్ని కళ్లకు కట్టినట్లుగా ఆవిష్కరిస్తాయి. ప్రకృతిని దైవంగా భావించే గిరిజనులు, అడవితో ముడిపడిన తమ మనుగడను ఎలా కాపాడుకుంటున్నారో ఈ కథలు వివరిస్తాయి. 'సెలయేటి పండుగ', 'అమ్మకోసం' వంటి కథల ద్వారా అడవి గిరిజనులకు కేవలం నివాసం మాత్రమే కాదు, వారి ఆత్మగౌరవానికి అస్తిత్వానికి ప్రతీక అని రచయిత స్పష్టం చేశారు. ఆధునిక సమాజం అడవిలోకి ప్రవేశించినప్పటి నుంచి గిరిజన జీవనశైలిలో వచ్చిన మార్పులు, వారు తమ సంప్రదాయాలను కోల్పోతున్నామనే ఆవేదన ఈ కథలలో దట్టంగా కనిపిస్తాయి. తమ అడవిని, సంస్కృతిని కాపాడుకోవడానికి గిరిజనులు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలను ఈ కథలు మనకు పరిచయం చేస్తాయి.

మరోవైపు అభివృద్ధి, ఆధునికత పేరుతో గిరిజనులపై జరుగుతున్న దోపిడీని 'మాయమైన పొలం', 'నివురుకప్పిన నిప్పు' వంటి కథలు తీవ్రంగా ప్రశ్నిస్తాయి. భూమిని ఆక్రమించుకునే పెత్తందారీ వ్యవస్థ, గిరిజనులను బానిసలుగా మార్చేందుకు చేసే ప్రయత్నాలపై వారిలోని తిరుగుబాటు తత్వాన్ని ఈ కథలు ప్రతిబింబిస్తాయి. ఆధునిక జీవనశైలితో గిరిజనులు పడుతున్న ఘర్షణ, నిరక్షరాస్యత వల్ల వారు ఎదుర్కొంటున్న మోసాలు, అట్టడుగున ఉన్న గిరిజన సమాజం చైతన్యవంతులై ఎలా ఎదురుతిరుగుతున్నారో ఈ పత్రం విశ్లేషిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే, 'కొండకబుర్లు' కేవలం గిరిజన జీవితాల కబుర్లు మాత్రమే కాకుండా, దోపిడీకి వ్యతిరేకంగా వారు చేస్తున్న అస్తిత్వ పోరాట ప్రతీకలుగా నిలుస్తాయి.

**పరిశోధన పద్ధతి:**

ఈ పత్రం కథా సాహిత్యంలోని అంశాలను సామాజిక శాస్త్ర దృక్పథంతో పరిశీలిస్తుంది. 'కొండకబుర్లు'లోని 20 కథలను మూలాధారాలుగా తీసుకుని, అందులోని గిరిజన పాత్రల ప్రవర్తన, వారి భాష, వాతావరణం, ఆచారాలను విశ్లేషించడం జరిగింది.

**అడవి బిడ్డలు అంటే ?**

కొండకబుర్లు కథల్లో రచయిత అడవి బిడ్డలు అని ప్రస్తావించాడు. కాబట్టి ఆయన ఎవరిని ఉద్దేశించి అడవిబిడ్డలు అన్నాడో ముందుగా పరిశీలించాలి. సాధారణంగా అడవులలో, ఆ పరిసరాలలో, అటవీ ఉత్పత్తులను నమ్ముకొని జీవించే వారిని వ్యవహారంలో అడవిబిడ్డలని అంటారు. వారినే గిరిజనులని, ఆదిమవాసులనీ కూడా పిలుస్తున్నారు. భారతరాజ్యాంగం వీరిని మరలా కొన్ని తెగలుగా గుర్తించి వేర్వేరు పేర్లు పెట్టింది. భారత రాజ్యాంగంలోని అధికరణ 342 (Article 342) ప్రకారం, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా షెడ్యూల్డ్ తెగలను (Scheduled Tribes - STs) గుర్తించడం జరుగుతుంది. భారతదేశంలో ఎస్.టి. తెగల సంఖ్య మరియు పేర్లు స్థిరంగా ఉండవు, ఎందుకంటే కాలక్రమేణా కొత్త తెగలను చేర్చడం లేదా ఉన్న జాబితాలో మార్పులు చేయడం జరుగుతుంటుంది. భారత జనాభా లెక్కలు, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (Ministry of Tribal Affairs) గణాంకాల ప్రకారం కొంత వివరిస్తాను.

భారతదేశం మొత్తం మీద సుమారు 705 కంటే ఎక్కువ విభిన్న తెగలు షెడ్యూల్డ్ తెగల జాబితాలో ఉన్నాయి. ఒక్కో రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేకమైన తెగలు ఉంటాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో గిరిజన జనాభాలో ప్రధానంగా లంబాడాలు (సుగాలీలు), కోయ, కొండరెడ్లు, గొండు, చెంచు వంటి తెగలు ప్రముఖమైనవి. భారతదేశంలో మొత్తం తెగల సంఖ్యను ఒక్క వాక్యంలో ఖచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు, ఎందుకంటే ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన ఎస్.టి. జాబితా ఉంటుంది. ఒక రాష్ట్రంలో ఎస్.టి.గా గుర్తింపు పొందిన తెగ, మరొక రాష్ట్రంలో ఉండకపోవచ్చు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు ఈ జాబితాను సవరిస్తూ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 33 షెడ్యూల్డ్ తెగలు అధికారికంగా గుర్తించబడ్డాయి. కానీ, సాహిత్య చరిత్రకాలు 35 తెగలుగా చెప్తున్నారు. వీటిలో బంజారాలు, కొండరెడ్లు, కోయ, చెంచు, ఎరుకల, యానాది, గొండు, సవర వంటి తెగలు ముఖ్యమైనవి. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 32 షెడ్యూల్డ్ తెగలు అధికారికంగా గుర్తింపు పొందాయి. వీటిలో లంబాడ (సుగాలి), కోయ, గొండు, చెంచు, కొలం, తోటి మరియు నాయకపోడు వంటి తెగలు ప్రధానమైనవి. వీటిని సంక్షిప్తంగా శాస్త్రీయంగా పత్రంలో స్పష్టత కోసం వివరిస్తాను.

**1. గిరిజనులు (Scheduled Tribes):**

భారత రాజ్యాంగం ప్రకారం, వెనుకబడిన సామాజిక సమూహాలను 'షెడ్యూల్డ్ తెగలు' (Scheduled Tribes) అని పిలుస్తారు. వీరు కొండ ప్రాంతాల్లో, అడవుల్లో నివసిస్తారు. రామ్ అహుజా తన 'ఇండియన్ సోషల్ సిస్టమ్'లో గిరిజన లక్షణాలను ఇలా పేర్కొన్నారు. "Tribes are a social group with territorial affiliation, endogamous,

with no specialization of functions, ruled by tribal chiefs, utilizing common wealth, with a regional distinctiveness and a distinct language." (Ahuja, 1993, p. 254). అంటే, వీరు ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమై, తమ తెగలోనే వివాహ సంబంధాలు కలిగి, తెగ పెద్దల పాలనలో, సమష్టి సంపదను పంచుకుంటూ, ప్రత్యేక భాషా సంస్కృతులతో జీవించే సామాజిక సమూహం.

**2. అడవి బిడ్డలు (Forest Dwellers):**

వీరి మనుగడ అడవితో విడదీయలేని విధంగా పెనవేసుకుని ఉంటుంది. 'అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006' ప్రకారం, జీవనోపాధి కోసం పూర్తిగా అడవులపై ఆధారపడే వారిని 'అటవీ నివాసులు'గా నిర్వచించారు. "The members or community of the Scheduled Tribes who primarily reside in and who depend on the forests or forest lands for bona fide livelihood needs." (Ministry of Law and Justice, 2007, p. 2). వీరు అడవిని తమ తల్లిగా భావిస్తారు. తరతరాలుగా అడవిలో నివసిస్తూ, అటవీ సంపదను సేకరిస్తూ జీవించే వీరిని 'అడవి బిడ్డలు' అని పిలవడం సహజం.

**3. మూలవాసులు (Original Inhabitants):**

'మూలవాసులు' అంటే ఒక ప్రాంతంలో ఆది నుండి నివసిస్తున్నవారు. ఇది అంతర్జాతీయంగా 'Indigenous' అనే పదానికి సమానమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. దీనిని మౌలిక నిర్వచనంగా ఇలా చూడవచ్చు. "Communities having a historical continuity with pre-invasion and pre-colonial societies that developed on their territories, considering themselves distinct from other sectors of the societies now prevailing on those territories." (Martinez Cobo, 1986, p. 379). ఈ నిర్వచనం ప్రకారం, వలస పాలనకు లేదా ఆక్రమణలకు ముందు నుండే తమ మాతృభూమిలో నివసిస్తూ, ప్రత్యేకమైన జీవనశైలిని కాపాడుకుంటున్న ప్రజలే మూలవాసులు.

**3. ఆదివాసి (Indigenous People):**

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) మరియు ఐక్యరాజ్యసమితి (UN) నివేదికల ప్రకారం Indigenous అనే పదానికి నిర్వచనం ఈ విధంగా పేర్కొనబడింది. "Indigenous communities, peoples and nations are those which, having a historical continuity with pre-invasion and pre-colonial societies that developed on their territories, consider themselves distinct from other sectors of the societies now prevailing on those territories, or parts of them." (Martinez Cobo, 1986, p. 379). దీనిని బట్టి, ఆక్రమణలకు లేదా వలస పాలనకు ముందు నుంచే ఒక ప్రాంతంలో చారిత్రక కొనసాగింపుతో నివసిస్తూ, ప్రస్తుతం అక్కడ ఉన్న ప్రధాన సమాజం కంటే భిన్నమైన సంస్కృతి, భాష, జీవనశైలిని కలిగి ఉండేవారు ఆదివాసులని స్పష్టమవుతోంది. అడవిని నమ్ముకుని, అడవితో విడదీయలేని బంధాన్ని కలిగి ఉండి, తమ మనుగడ కోసం పూర్తిగా ప్రకృతిపై ఆధారపడే వారే 'అడవి బిడ్డలు'. వీరు అడవిని కేవలం ఒక నివాసంగా మాత్రమే కాకుండా, తమ మాతృమూర్తిగా, సంస్కృతికి మూలాధారంగా భావిస్తారు.

తరతరాలుగా తమ జీవనోపాధి కోసం అడవిలోని ఫలసాయం, కట్టెలు, ఇతర అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే వారు వీరు. 'అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006' ప్రకారం, కనీసం మూడు తరాల పాటు అటవీ ప్రాంతంలో నివసిస్తూ, అటవీ భూములపై ఆధారపడి జీవించే గిరిజన తెగలు లేదా సాంప్రదాయ అటవీ నివాసులను 'అటవీ నివాసులు' (ఖీశీతీవర్ ఐఉవశ్రీశ్రీవతీం) అని అంటారు. అడవిలోని జంతుజాలం, చెట్లు, సెలయేళ్లు - ఇలా ప్రతి ప్రాణితోనూ వీరు ఒక ఆత్మీయ అనుబంధాన్ని కలిగి ఉంటారు. అడవిని దోచుకోవడమే కాకుండా, అడవిని సంరక్షిస్తూ, ప్రకృతికి హాని కలగని రీతిలో సహజీవనం చేసే సంస్కృతి వీరి సొంతం. క్లుప్తంగా చెప్పాలంటే, బిలావత్

థేనుకా నాయక్ 'కొండకబుర్లు' కథల్లో వర్ణించినట్లుగా, అడవి బిడ్డలు అంటే కేవలం అడవిలో ఉండేవారు మాత్రమే కాదు; అడవిలో ఒక భాగంగా, అడవి శ్వాసలో తమ శ్వాసను కలుపుకుని జీవించేవారు. వీరు ప్రకృతితో మమేకమై ఆత్మగౌరవంతో బతికే స్వతంత్రులు. జనవ్యవహారంలో చెప్పాలంటే గిరిజనులను అడవిబిడ్డలుగా ఈ కథల్లో రచయిత భావించాడు.

**కొండకబుర్లు కథల్లో గిరిజన జీవనగాథలు:**

బిలావత్ థేనుకా నాయక్ రచించిన 'కొండకబుర్లు' కథా సంపుటిలోని 20 కథలను వాటిలోని వస్తువు ఆధారంగా మూడు ప్రధాన విభాగాలుగా వర్గీకరించవచ్చు.

**1. జీవన పోరాటం – సామాజిక చైతన్యం:**

ఈ విభాగంలో గిరిజనుల దైనందిన కష్టాలు, ఉపాధి కోసం వారు చేసే ప్రయత్నాలు, సామాజిక హక్కుల పట్ల వారిలో కలిగే చైతన్యం ప్రధానంగా కనిపిస్తాయి.'తప్పి పోయిన మేక'లో బాలుని కష్టపడే తత్వం, 'మా ఊరి తిరునాలా'లో జాతర అనుభవాల ద్వారా నేర్చుకున్న జీవిత పాఠాలు, 'నిశీధి నడక'లో దళారీల మోసాలను అర్థం చేసుకోవడం, 'వలస'లో కరువు వల్ల ఊరొదిలి వెళ్లడం, 'ఉనికి'లో ఓటు హక్కును ఆయుధంగా మలచుకోవడం, మరియు 'మా ఊరికి బస్సు' కథలో రవాణా వ్యవస్థ కోసం యువకులు చేసిన ప్రయత్నాలు గిరిజనుల సామాజిక జీవనంలోని పోరాట పటిమను చాటిచెబుతాయి. ఈ కథలన్నీ గిరిజనులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వాటిని జయించే దిశగా వారు వేసే అడుగులను ప్రతిబింబిస్తాయి.

**2. అస్తిత్వ పోరాటం–భూమి, వనరులు–పెత్తందారీ వ్యవస్థపై తిరుగుబాటు:**

గిరిజనుల మనుగడకు ప్రధానాధారాలైన భూమి, అడవి, వనరుల కోసం వారు చేసే అస్తిత్వ పోరాటం ఈ కథల కేంద్ర బిందువు. 'సెలయేటి పండుగ'లో ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత, 'మాయమైన పొలం'లో లస్కరి అనే రైతు తన భూమి కోసం చేసే పోరాటం, 'నివురుకప్పిన నిప్పు' మరియు 'అగ్ని పిలుపు' కథల్లో భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా గిరిజనులలో పెల్లుబికిన ఆగ్రహం, 'బానిస స్వతంత్రియం' కథలో లాఖ్యా చేసిన తిరుగుబాటు గిరిజన తెగల ఆత్మగౌరవాన్ని ప్రదర్శిస్తాయి. ఈ కథలు పెత్తందారీ దోపిడీని, ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ, గిరిజన సమాజం తమ ఉనికిని కాపాడుకోవడానికి ఎందాకైనా వెళ్తారని నిరూపిస్తాయి.

**3. సంస్కృతి – కుటుంబ బంధాలు – విద్య:**

ఈ విభాగంలోని కథలు గిరిజనుల ఆచారాలు, విలువలు, కుటుంబ అనుబంధాలు మరియు విద్య ద్వారా వారు సాధించిన మార్పులను వివరిస్తాయి. 'మా (నా) గురుకులం' మరియు 'మలుపు' కథలు చదువు ద్వారా వ్యక్తిత్వం ఎలా మారుతుందో చూపిస్తే, 'ఆ దీపావళి' మరియు 'అమ్మ తత్వం' కథలు కుటుంబ సభ్యుల మధ్య ఉన్న గాఢమైన ప్రేమానురాగాలను ఆవిష్కరిస్తాయి. 'పుట్ట మన్ను'లో సృజనాత్మకత, 'మోగని గుడి గంట'లో సంస్కృతిని కాపాడుకోవడం, 'అమ్మకోసం'లో అమ్మ పడే శ్రమ, 'మర్రివూడలు'లో పర్యావరణ స్పృహ, మరియు 'దూరమైన కొండలు' కథలో పట్నం వెళ్లినా ఊరి మీద ఉండే మమకారం ఈ కథలన్నీ గిరిజన హృదయాలలోని సున్నితత్వాన్ని మరియు వారు నిలుపుకున్న గొప్ప మానవీయ విలువలని ప్రతిబింబిస్తాయి.

'బానిస స్వతంత్రియం' కథలో లాఖ్యా పాత్ర గిరిజనుల ఆత్మగౌరవానికి, అస్తిత్వ పోరాటానికి ప్రతీకగా నిలుస్తుంది. అడవిలో సహజీవనం చేసే గిరిజనులు పెత్తందారుల అణచివేతకు లొంగి ఉండటం వారి చేతకానితనం కాదని, అది వారి మంచితనమని లాఖ్యా భూస్వామితో వాదించే తీరు గిరిజనుల ఆత్మగౌరవానికి నిదర్శనం. తన ఆవుల మందను బలవంతంగా లాక్కెళ్లిన పెత్తందారుడిని ఎదురించి, తన సమాజంపై జరిగిన దాడిని కేవలం వ్యక్తిగత అవమానంగా కాకుండా, సామాజిక అస్తిత్వ సమస్యగా గుర్తించి, ఆ భూస్వామినే తన గ్రామస్తుల ముందు నిలదీయడం

గిరిజన ఆత్మగౌరవ ప్రతీక. ఈ కథలో లాఖ్యా, భయం మనిషిని బానిసగా మారుస్తుందని గ్రహించి, పెత్తందారుడిని బంధించి పశువుల గాటికి కట్టేయడం ద్వారా గిరిజనులు ఏనాటికీ బానిసలు కారని నిరూపించాడు. ''బానిసత్వానికి ఒక అంతముంటుంది'' అని లాఖ్యా గర్జించిన తీరు, గిరిజన సమాజం తమను పీడిస్తున్న భూస్వామ్య వ్యవస్థను ఎలా తిప్పికొట్టగలదో సోదాహరణంగా వివరిస్తుంది. ఆ సంఘటనతో పెత్తందారుడి అహం అణగిపోవడం మరియు గిరిజనులు భయాన్ని జయించి నిజమైన స్వాతంత్ర్యం వైపు అడుగులు వేయడం, వారిలో నిగూఢంగా ఉన్న ఆత్మగౌరవ చైతన్యానికి నిలువుటద్దం.

**గిరిజన సంస్కృతికి ఆధునిక వ్యవస్థకు మధ్య జరుగుతున్న సంఘర్షణ:**

'కొండకబుర్లు' కథల సంపుటిని పరిశీలిస్తే, గిరిజన సంస్కృతికి ఆధునిక వ్యవస్థకు మధ్య జరుగుతున్న సంఘర్షణ ఒక నిరంతర ప్రక్రియగా కనిపిస్తుంది. అడవితో సహజీవనం చేసే గిరిజనుల అమాయకత్వాన్ని, ప్రకృతి పట్ల వారికున్న భక్తిని ఆధునిక వ్యవస్థ తన స్వార్థం కోసం ఎలా వినియోగించుకుంటుందో ఈ కథలు స్పష్టం చేస్తాయి. 'మా ఊరికి బస్సు', 'మాయమైన పొలం' వంటి కథలు అభివృద్ధి పేరిట గిరిజనుల భూములను, వనరులను హస్తగతం చేసుకోవడాన్ని, 'సెలయేటి పండుగ' వంటి కథలు ఆచారాల ముసుగులో ప్రకృతిని దోచుకునే వ్యాపార ధోరణులను నిలదీస్తాయి. చదువు, ఉద్యోగం వంటి ఆధునిక పోకడలు గిరిజన యువతను తమ మూలాల నుండి దూరం చేస్తున్నా, అదే చదువు వారిని తమ హక్కుల పట్ల చైతన్యవంతులుగా మారుస్తుందని 'ఉనికి', 'మలుపు' కథలు తెలియజేస్తాయి. మొత్తంగా, గిరిజనులు తమ సంప్రదాయాలను, అడవిని కాపాడుకుంటూనే ఆధునిక సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నారో, ఈ సంఘర్షణలో వారు కోల్పోతున్నది ఏమిటో, గెలుచుకుంటున్నది ఏమిటో ఈ కథలన్నీ సమగ్రంగా విశ్లేషిస్తాయి. 'సెలయేటి పండుగ' కథ గిరిజన సంస్కృతికి ఆధునిక వ్యవస్థకు మధ్య జరుగుతున్న సంఘర్షణను, దోపిడీని అత్యంత వేదనతో చిత్రించింది. ఈ కథను తెలుసుకోవడం ద్వారా గిరిజన సంస్కృతికి ఆధునిక నాగరకసమాజం చేస్తున్న దోపిడీ తెలుస్తుంది.

**కనుమరుగవుతున్న గిరిజన సంస్కృతి:**

ఈ కథలో సెలయేరు గిరిజనులకు కేవలం నీటి వనరు మాత్రమే కాదు, అది వారి పూర్వీకుల ఆశీస్సులకు, నమ్మకాలకు ప్రతీక. ప్రకృతిని, నీటిని దైవంగా భావించి ఏటా జరుపుకునే 'సెలయేటి పండుగ' వారి సామాజిక ఐక్యతకు నిదర్శనం. అయితే, కాలక్రమేణా ఆధునిక పోకడల ప్రభావంతో ఈ సంప్రదాయం వెలవెలబోతోంది. ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు యాంత్రికంగా మారిపోవడం, తరాలు మారుతున్న కొద్దీ ఆచారాల పట్ల యువతలో ఆసక్తి తగ్గడం గిరిజన సంస్కృతి అంతర్ధానమవుతున్న తీరుకు నిదర్శనం. దీనికి తోడు అడవిలో నీటి ఊటలు ఎండిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాలు వారి నమ్మకాల పునాదులను కదిలిస్తున్నాయి.

**ఆధునిక నాగరిక సమాజం చేస్తున్న దోపిడీ:**

ఆధునిక వ్యవస్థ గిరిజనుల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకుని, ప్రకృతి వనరులను ఎలా హస్తగతం చేసుకుంటుందో ఈ కథ కళ్లకు కడుతుంది. ఆ సెలయేటి గొప్పదనాన్ని గుర్తించిన బడా వ్యాపారవేత్తలు, ఆ నీటి వూటను కబ్జా చేసి స్వార్థ ప్రయోజనాల కోసం దాన్ని మళ్లించారు. అభివృద్ధి, ఆధునికత పేరుతో గిరిజనుల జీవనాధారాన్ని దోచుకోవడమే కాకుండా, వారిపై లేనిపోని అపోహలను సృష్టించి వారిని అణిచివేస్తున్నారు. ఒక వ్యవస్థీకృత వ్యాపార భావజాలంతో గిరిజనుల కడుపు కొడుతున్న ఈ ఆధునిక దోపిడీని రచయిత తీవ్రంగా విమర్శించారు. ఇతరుల పొట్ట కొట్టి, ప్రాజెక్టుల పేరుతో గిరిజనుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న ఆధునిక నాగరిక సమాజం, ఒక మనిషి మరొక మనిషిని దోచుకోవడం మానవత్వం కాదని ఈ కథ ద్వారా హెచ్చరించారు.

ఒకవైపు గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు పెడుతున్నా వారికి నేటికీ కనీస సౌకర్యాలు లేవు. మరొకవైపు వారి దగ్గర ఉన్న అటవీ సంపదను దోచుకుంటున్నారు. అనివార్యంగా వలసలు తప్పడంలేదు. ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం పేరుతో అనేక పథకాలను ప్రవేశపెడుతున్నా, క్షేత్రస్థాయిలో వారికి కనీస సౌకర్యాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. 'మా ఊరికి బస్సు' కథలో వివరించినట్లుగా, దశాబ్దాల తరబడి అర్జీలు పెట్టుకున్నా మారుమూల గిరిజన గ్రామాలకు సరైన రవాణా వ్యవస్థ లేకపోవడం, విద్యార్థులు, గర్భిణులు, వృద్ధులు కిలోమీటర్ల కొద్దీ నడిచి వెళ్లాల్సిన దుస్థితి నేటికీ కొనసాగుతోంది. అలాగే, 'పుట్ట మన్ను' కథలో చర్చించినట్లుగా, పట్టణాల్లోని పాఠశాలలకు, గిరిజన ప్రాంతాల్లోని బడులకు మౌలిక వసతుల్లో ఉన్న భారీ వ్యత్యాసం, సమాన విద్య అందకపోవడం గిరిజనులను మరింత వెనుకబాటుతనానికి గురిచేస్తున్నాయి. పథకాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల, అక్షరాస్యత మరియు కనీస జీవన ప్రమాణాల్లో గిరిజనులు ఇంకా వెనకబడే ఉన్నారు.

మరోవైపు, అడవిని నమ్ముకున్న గిరిజనుల వద్ద ఉన్న విలువైన అటవీ సంపదను ఆధునిక వ్యవస్థ క్రమబద్ధంగా దోచుకుంటోంది. 'సెలయేటి పండుగ' కథలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సెలయేటిని బడా వ్యాపారవేత్తలు కబ్జా చేసి, వారి జీవనాధారాన్ని ఎలా దెబ్బతీశారో స్పష్టమవుతుంది. 'మాయమైన పొలం' కథలో అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను సేకరించి, వారికి సరైన పరిహారం అందక వారు వలసల బాట పట్టాల్సి రావడం ఒక విషాద చిత్రం. 'వలస' కథలో కరువు కారణంగా ఊరిని విడిచిపెట్టి, బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం, అక్కడ కూలి పనుల కోసం పడే పాట్లు గిరిజనుల అనివార్యమైన వలసలను హృద్యంగా ఆవిష్కరిస్తాయి. అటవీ సంపదను కోల్పోయి, సొంత గడ్డపైనే పరాయీకరణకు గురవుతున్న గిరిజన సమాజం, వలసల వల్ల తమ సంస్కృతిని, అస్తిత్వాన్ని కూడా కోల్పోయే ప్రమాదంలో ఉందని ఈ కథలు హెచ్చరిస్తున్నాయి.

**గిరిజనుల దోపిడీ, వివక్ష:**

'కొండకబుర్లు' కథలు గిరిజన సమాజంపై జరుగుతున్న దారుణమైన దోపిడీని, సామాజిక వివక్షను కళ్లకు కట్టినట్లుగా వివరిస్తాయి. 'మాయమైన పొలం' కథలో ప్రభుత్వాలు, బడా పెత్తందారులు కుమ్మక్కై గిరిజనుల భూములను అభివృద్ధి పేరుతో ఆక్రమించడం, లస్కరి వంటి రైతుల భూమి రికార్డులను మాయం చేయడం వంటి సంఘటనలు వారి ఆర్థిక దోపిడీకి నిదర్శనాలుగా నిలుస్తాయి. అదేవిధంగా, 'నివురుకప్పిన నిప్పు' కథలో నాటు సారా వ్యాపారం నేపథ్యంలో పెత్తందారులు గిరిజనులను బానిసలుగా చూస్తూ, కులం పేరుతో దూషిస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సామాజిక వివక్షకు పరాకాష్ట. గిరిజనుల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకుని వారి అటవీ సంపదను, శ్రమను దోచుకుంటూనే, వారిని తమకంటే తక్కువగా చూసే ఆధునిక వ్యవస్థ వైఖరిని ఈ కథలు ఎండగట్టాయి.

**గిరిజన బాల్యం– విద్యావకాశాల లేమి:**

గిరిజన బాల్యం ప్రకృతి ఒడిలో, అడవిని ఒక పాఠశాలగా మార్చుకుని సాగుతుంది. 'తప్పి పోయిన మేక' కథలో బాలుడు తన తండ్రితో కలిసి అడవికి వెళ్లడం, కొండపై నుంచి ఊరిని చూడటం వంటి సంఘటనల ద్వారా గిరిజన పిల్లలకు చిన్నతనం నుంచే ప్రకృతితో, అడవితో ఉన్న అనుబంధం స్పష్టమవుతుంది. వీరికి బడికి వెళ్లే వయసులోనే మేకలను కాయడం, పశువులను మేపడం వంటి బాధ్యతలు అప్పగించడం ద్వారా కష్టపడి బతికే తత్త్వం అలవడుతుంది. 'పుట్ట మన్ను' కథలో పిల్లలు ఆటబొమ్మలను కొనుక్కోవడం కాకుండా, బంకమట్టితో రకరకాల బొమ్మలను తయారు చేసుకుంటూ, తమ సృజనాత్మకతను ఎలా వెలికితీసుకుంటారో వివరించబడింది.

అదే సమయంలో, గిరిజన బాల్యంలో చదువు పట్ల ఎంతో ఆశయం ఉంటుంది. 'మా (నా) గురుకులం' కథలో బాలుడు తన తొమ్మిదవ ఏట బడిలో చేరడం, అక్కడ చదువు పట్ల కనబరిచిన ఆసక్తి, గంటగంటకు టీచర్లు మారి పాఠాలు చెప్పే గురుకుల విద్యాలయంలోని క్రమశిక్షణ వారి జీవితాన్ని ఎలా మారుస్తాయో తెలుస్తుంది. అయితే,

ఆధునిక విద్యా వ్యవస్థలో వారికి ఎదురయ్యే భాషా సమస్యలు, సౌకర్యాల లేమి, చిన్నతనంలోనే కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకోవాల్సిన అనివార్యత వారి బాల్యంలో ఒక అంతర్లీనమైన సంఘర్షణగా కనిపిస్తాయి. అయినప్పటికీ, అమ్మ నేర్పిన ధైర్యం, అడవి ఇచ్చిన పాఠాలు వారిని ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా తట్టుకునేలా తీర్చిదిద్దుతాయి.

**గిరిజనుల ఆరోగ్యం– జీవన ప్రమాణాలు:**

గిరిజనుల ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాలు పూర్తిగా అడవిపై ఆధారపడి ఉన్నాయి. వారి జీవనశైలి ప్రకృతితో మమేకమై ఉండటమే కాకుండా, అడవిలో లభించే మూలికలు మరియు సంప్రదాయ వైద్యం వారి ఆరోగ్యానికి ప్రధాన ఆధారం. 'నివురుకప్పిన నిప్పు' కథలో గిరిజనులు తమకు తెలిసిన ప్రాచీన వైద్య విధానాల ద్వారా పాముకాటు, తేలుకాటు వంటి ప్రమాదకర పరిస్థితులను ఎలా ఎదుర్కొంటారో వివరించబడింది. అయితే, ఆధునిక వైద్య సౌకర్యాలు అందని మారుమూల ప్రాంతాల్లో సరైన వైద్యం లేక ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు కూడా వారి జీవితాల్లో భాగమే.

జీవన ప్రమాణాల విషయానికి వస్తే, 'కొండకబుర్లు' కథలు గిరిజనుల పేదరికాన్ని మరియు వారి కనీస అవసరాల కోసం పడే శ్రమను స్పష్టం చేస్తాయి. 'అమ్మకోసం', 'వలస' వంటి కథలు ఎండాకాలంలో ఆహారం కోసం, కరువు పరిస్థితుల్లో బతుకుదెరువు కోసం వారు అడవుల్లో ఎలా తిరుగుతారో, ఎంతటి కఠిన శ్రమను అనుభవిస్తారో తెలియజేస్తాయి. కనీస రవాణా సౌకర్యాలు లేకపోవడం, పోషకాహార లోపం, మరియు ఆధునిక వ్యవస్థ కల్పిస్తున్న సౌకర్యాలు వారికి అందుబాటులో లేకపోవడం వారి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయి. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల, గిరిజనులు ఇంకా ప్రాథమిక జీవన ప్రమాణాల కోసం పోరాడాల్సిన పరిస్థితుల్లోనే ఉన్నారని ఈ కథలు హెచ్చరిస్తున్నాయి.

ఈ కథల సంపుటిలో 20 కథలు ఉన్నాయి. 'తప్పి పోయిన మేక' కథలో ఒక గిరిజన బాలుడు తన తండ్రితో అడవికి వెళ్లడం, ఆ తర్వాత ఒక యజమాని వద్ద పనిలో చేరడం వంటి సంఘటనల ద్వారా కష్టపడి బతకడం ఎలాగో, ఆ క్రమంలోనే చదువు పట్ల ఆసక్తి ఎలా కలిగిందో ఈ కథ తెలియజేస్తుంది. 'మా ఊరి తిరునాలా' కథలో జాతరల సమయంలో ఊరిలోకి వచ్చే మోటారు బళ్లు, వ్యాపారాల వల్ల కలిగే ఆశ్చర్యం, చిన్నపాటి సంపాదన ద్వారా దొరికే ఆనందం, చివరికి జాతరలో లభించే అనుభవాలు ఎలా జీవిత పాఠాలుగా మారతాయో ఇందులో చూడవచ్చు. 'మా (నా) గురుకులం' కథలో చదువు కోసం ఊరిని దాటి గురుకులానికి వెళ్లడం, అక్కడ ఎదురైన భాషా సమస్యలు, గురువుల పట్ల ఉన్న గౌరవం, చదువు ఎలా వ్యక్తిత్వాన్ని మారుస్తుందో ఈ కథలో ప్రధానాంశం. 'నిశీధి నడక' కథలో పంటల విషయంలో దళారుల మోసాలను అర్థం చేసుకోవడం, భయాన్ని జయించి ఒంటరిగా అడవిలో ప్రయాణించడం, ధైర్యంతో సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఈ కథ వివరిస్తుంది. 'ఆ దీపావళి' కథలో పండగ సమయంలో పాత జ్ఞాపకాలు, తండ్రి మరణం కలిగించిన విషాదం, ఆ కష్టాల్లోనూ కుటుంబ బాధ్యతను పెద్దన్నయ్య ఎలా స్వీకరించాడో ఈ కథలో ఆవిష్కృతమవుతుంది. 'ఉనికి' కథలో గిరిజన గ్రామాల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన పెంచుకోవడం, మోసపూరిత రాజకీయాలను ఎదుర్కొని ఓటరు కార్డును ఒక ఆయుధంగా ఎలా మలచుకోవాలో ఇందులో చర్చిస్తారు. 'నివురుకప్పిన నిప్పు' కథలో నాటు సారా వ్యాపారం, పెత్తందారుల అణచివేత, ఆ బానిసత్వానికి వ్యతిరేకంగా గిరిజనులు ఎలా తిరుగుబాటు చేసి తమ పౌరుషాన్ని చాటుకున్నారో ఈ కథలో కనిపిస్తుంది.' అమ్మకోసం' కథలో ఎండాకాలంలో అడవిలో దొరికే ఫలసాయం కోసం అమ్మ పడే శ్రమ, అమ్మ పట్ల కొడుకుకి ఉన్న ప్రేమ, అడవి తల్లిగా ఎలా సంరక్షిస్తుందో ఈ కథలో హృద్యంగా ఉంటుంది. 'వలస' కథలో కరువు వల్ల ఊరిని వదిలి వలస వెళ్లడం, పరిగ ఏరడం వంటి కష్టమైన పనులు

చేయడం, తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాక జన్మభూమి విలువను గ్రహించడం ఈ కథా సారాంశం.'సెలయేటి పండుగ 'కథలో అడవిలోని నీటి వనరులను, పండుగలను వ్యాపారవేత్తలు ఎలా కబ్జా చేస్తున్నారో, ఆ ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ కథ ఎత్తి చూపుతుంది. 'అగ్ని పిలుపు' కథలో మంగ్యా అనే పాత్ర ద్వారా భూస్వాముల అణచివేతను, నిరంకుశత్వాన్ని ఎదిరించడం, మనిషి తన అస్తిత్వం కోసం పోరాడే క్రమంలో అగ్నిలా ఎలా మండుతాడో ఈ కథ వివరిస్తుంది. 'పుట్ట మన్ను' కథలో బొమ్మల తయారీ ద్వారా సృజనాత్మకతను వెలికితీయడం, దురదృష్టవశాత్తూ జరిగిన ప్రమాదంతో ఆనందం విషాదంగా మారడం, విద్యా వ్యవస్థలోని లోపాలను ఈ కథ చర్చిస్తుంది.

'మాయమైన పొలం' కథలో భూమి కోసం జరిగే పోరాటం, ప్రభుత్వ అధికారుల మోసాలు, గ్రామసభ ద్వారా లస్కరి అనే రైతు తన పొలాన్ని ఎలా నిలబెట్టుకున్నాడో ఈ కథ సారాంశం. 'బానిస స్వతంత్రియం' కథలో లాఖ్యా అనే గిరిజన యువకుడు పెత్తందారుల పట్ల తిరుగుబాటు చేసి, ఆవుల మందను తిరిగి పొంది, బానిసత్వం నుండి తన సమాజాన్ని ఎలా విముక్తం చేశాడో ఈ కథలో చూడవచ్చు.'మా ఊరికి బస్సు' కథలో బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామానికి రవాణా వ్యవస్థను తీసుకురావడానికి గిరిజన యువకులు చేసిన నిరంతర ప్రయత్నాలే ఈ కథా సారాంశం. 'మోగని గుడి గంట' కథలో సంస్కృతి, ఆచారాల ముసుగులో జరిగే మోసాలను, అపరిచితులు చెప్పే మాటలను విశ్లేషించి, సొంత సంస్కృతిని కాపాడుకోవడమే అసలైన స్వర్గమని ఈ కథ చెబుతుంది. 'మలుపు' కథలో చదువు కోసం రత్లు పడ్డ కష్టాలు, ఎన్నో అవమానాలను దాటి జాతీయ స్థాయి విద్యా సంస్థలో సీటు సంపాదించడం, జీవితంలో మలుపులు ఎలా ఉంటాయో ఈ కథలో ఉంటాయి. 'అమ్మ తత్వం' కథలో మరణశయ్యపై ఉన్న అమ్మకు తన కొడుకుపై ఉన్న ప్రేమ, అమ్మ పెంపకంలో ఉన్న గొప్పతనం, అమ్మే ఈ ప్రపంచంలో నిజమైన వెలుగు అని నిరూపించే భావోద్వేగ కథ. 'మర్రివూడలు' కథలో పర్యావరణ స్పృహ, దోమల మందు చల్లడం వంటి చిన్న విషయాల ద్వారా ఊరిని ఎలా అభివృద్ధి చేయవచ్చో, మర్రి వృక్షంలా అందరికీ ఆశ్రయంగా ఎలా మారవచ్చో ఇందులో ఉంటుంది. 'దూరమైన కొండలు' కథలో ఉద్యోగం సాధించిన తర్వాత కలిగే ఆనందం, తల్లి పట్ల ఉన్న బాధ్యత, పట్నంలో స్థిరపడ్డాక కూడా ఊరి మీద మమకారం ఎలా ఉంటుందో ఈ కథలో చూడవచ్చు.

'కొండకబుర్లు' - సామాజిక జీవనం ఈ కథలలో అడవి, కొండలు, సెలయేళ్లు, పశువుల మందలు గిరిజన జీవితంలో అంతర్భాగంగా కనిపిస్తాయి. 'తప్పి పోయిన మేక', 'మా ఊరి తిరునాలా', 'సెలయేటి పండుగ' వంటి కథలు వారి అమాయకత్వాన్ని, ప్రకృతిపై వారికున్న ప్రేమను, ఆధునిక వ్యవస్థతో ఎదురయ్యే ఇబ్బందులను స్పష్టం చేస్తాయి. వీరి జీవితం కష్టాలతో కూడినదైనా, ఆ కష్టాల్లోనే ఆనందాన్ని వెతుక్కునే తత్వం వారి సొంతం. గిరిజన అస్తిత్వ పోరాటం గిరిజనుల అస్తిత్వం అడవిపైనే ఆధారపడి ఉంటుంది. 'ఉనికి', 'మాయమైన పొలం', 'బానిస స్వతంత్రియం' వంటి కథలు గిరిజనుల భూమిని, వనరులను ఆక్రమించుకుంటున్న పెత్తందారీ వ్యవస్థపై వారికున్న అసహనాన్ని, పోరాట పటిమను తెలియజేస్తాయి. తమ ఉనికిని కోల్పోకుండా, అడవిపై తమకున్న హక్కులను కాపాడుకోవడానికి వారు చేసే ప్రయత్నం ఈ కథల్లో బలంగా వినిపిస్తుంది.ఆధునికత, గిరిజన సంఘర్షణ ఆధునిక సౌకర్యాల రాకతో గిరిజనుల సంప్రదాయ జీవనశైలి మారుతోంది. 'మా ఊరికి బస్సు', 'మోగని గుడి గంట' వంటి కథలు ఈ మార్పును, దాని వల్ల వారు పొందే లాభనష్టాలను విశ్లేషిస్తాయి. అభివృద్ధి పేరుతో జరుగుతున్న వినాశనాన్ని, గిరిజనులు తమ సంస్కృతిని వదులుకోకుండానే ఆధునికతను ఎలా స్వీకరిస్తున్నారో ఇక్కడ చూడవచ్చు.

**ముగింపు**

'కొండకబుర్లు'కథలు గిరిజన జీవన దృశ్య చిత్రాలుగా నిలుస్తాయి. వీరి అస్తిత్వ పోరాటం నిరంతర ప్రక్రియ.ఈ సాహిత్యం గిరిజనుల సమస్యలను, వారి పోరాటాలను ప్రపంచానికి చాటిచెప్పడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఆధునిక సమాజం వీరి అస్తిత్వాన్ని గుర్తించి, గౌరవప్రదంగా చూసుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిశోధన నొక్కి చెబుతుంది. వీటితో పాటు ఇప్పటికే కొన్ని గిరిజన కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. విద్యాసాగర్ గారి 'భద్రాచలం మన్నెం కథలు' గిరిజన ప్రాంతాల సామాజిక స్థితిగతులను, జీవన్ గారి సంపాదకత్వంలో వచ్చిన 'ఇప్పపూలు' గిరిజన సంస్కృతిలోని మాధుర్యాన్ని మరియు ఆవేదనను ప్రతిబింబిస్తాయి. అలాగే డాక్టర్ సూర్యాధనంజయ్, రమేష్ కార్తీక్ నాయక్ సంపాదకత్వంలో వెలువడిన 'కేసులా' గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల చుట్టూ అలుముకున్న న్యాయ, సామాజిక పోరాటాలను చర్చించగా, బి.ఎస్. రాములు గారి 'అడవిలో వెన్నెల' గిరిజన ఆత్మగౌరవాన్ని, వారి అస్తిత్వ స్పృహను సృజనాత్మకంగా చిత్రించింది.

**ఆధార గ్రంథాలు:**


1. ధేనుకా నాయక్, బిలావత్., (2025). కొండకబుర్లు. డ్రీమ్ బుక్ పబ్లిషింగ్.
2. శాస్త్రి, వి.ఎన్.వి.కె. (2014).రాష్ట్రంలో గిరిజనులు-సమస్యలు. ప్రజాశక్తి ప్రింటింగ్ ప్రెస్. హైదరాబాద్.
3. వెంకటరావు పొన్నాడ. (2002). ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు-సంక్షేమం. తెలుగు అకాడమీ, హైదరాబాద్.
4. రంగారెడ్డి, కెచ్చెల. (2004).అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు. సి.పి.ఐ.(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ,ఖమ్మం జిల్లా కమిటీ.
5. Ahuja, R. (1993). Indian social system. Rawat Publications.
6. Martinez Cobo, J. R. (1986). Study of the problem of discrimination against indigenous populations (Vol. United Nations Commission on Human Rights.
7. Ministry of Law and Justice. (2007).The Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006. Government of India.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# శేషప్ప త్రిశతి పూర్వ కవుల ప్రభావం



డా॥. గోలి శ్రీలత
సహాయ ఆచార్యులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), జగిత్యాల,
జిల్లా : జగిత్యాల, చారవాణి : 9293802345.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**ఉపోద్ఘాతం:**

నవ నరసింహ క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ధర్మపురి. ఈ ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి పై శేషప్ప నరసింహ శతకం, నరహరి శతకం, నృకేసరి శతకాలను రచించాడు. ధర్మపురి పేరు వినగానే మనకు శేషప్ప పేరు,శేషప్ప పేరు వినగానే ధర్మపురి గుర్తుకు వస్తుంది. ఈ మూడు శతకాలు త్రిశతిగా ఎంతో ప్రసిద్ధిగాంచినవి. ఈ శతక పద్యాలు తెలంగాణలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా ప్రజల నాలుకలపై నేటికీ ఈ శతకాలు సజీవంగానే ఉన్నాయని చెప్పడంలో అతిశక్తి లేదు. వీటితోపాటు శేషప్ప 'కృష్ణ శతకం', 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని కూడా రచించాడు.

సాధారణంగా కవుల రచనలలో సమకాలీన అంశాలతో పాటు పూర్వ కవుల ప్రభావమం , అనుకరణ ఎంతో కొంత ఉంటుంది. శతక కవులపై శ్రీనాథ, పోతన లాంటి వారి ప్రభావం, శ్రీనాధ,పోతనపై వాల్మీకి,వ్యాసుని లాంటి వారి ప్రభావం, వాల్మీకి,వ్యాసుని వంటి వారిపై వేదాల ప్రభావం కొంత మేరకు ఉందని చెప్పవచ్చు. మమ్మటుడు ప్రతిభ, వ్యుత్పత్తి,అభ్యాసం అనే మూడు కావ్యహేతువులుగా పేర్కొన్నాడు. అంటే కవి స్వయంగా ప్రతిభావంతుడై నప్పటికిని వాటికి వ్యుత్పత్తి, అభ్యాసం అనేవి తోడైనప్పుడే ఆ కావ్యం మరింత పరిష్టమవుతుంది.

శతకాలు భక్తి ప్రధానమైనవి. ఇలాంటి భక్తి ప్రధానమైన శతకాలను శేషప్ప విపరీతంగా చదివి ఉంటాడు. అంతేకాకుడా తను భారత, భాగవతాలను భక్తితో నిత్యం పారాయణం చేసవాడు.కనుకనే తన త్రిశతి (నరసింహ, నరహరి, నృకేసరి)లో పూర్వ కవులైన పోతన, ధూర్జటి లాంటి గొప్ప కవుల భావాలు ప్రతిబింబించి ఉంటాయని చెప్పవచ్చు. ఆయన రచించిన ఈ త్రిశతిలోని పద్యాలను పరిశీలించినట్లయితే మనకు ఈ విషయం ద్యోతకమవుతుంది. శేషప్ప రచించిన ఈ త్రిశతిలోని పద్యాల పైన పోతన, ధూర్జటి, రామదాసు, బద్దెన, వేమన మొదలగు వారి పద్యాల ప్రభావం ఏ విధంగా ఉందో వివరిచడమే ఈ వ్యాస ఉదేశం. అంతేకాకుండా శతక సాహిత్యం విస్తృతంగా వెలుగుందిన

దక్షిణాంధ్ర యుగ ప్రభావం కూడా శేషప్ప పై ఉందని అనవచ్చు. ఎందుకంటే దక్షిణాంధ్ర యుగంలోనే శతకాలతో పాటు యక్షగాన ప్రక్రియ కూడా ఎక్కువ ప్రాచుర్యం పొందింది. శేషప్ప శతక రచనతో పాటు 'ధర్మపురి రామాయణం' అనే యాక్షగాన్ని రచించాడు. ఈ రచనపై దక్షిణాంధ్ర యుగ యక్షగాన ప్రక్రియ ప్రభావం ఉండి ఉంటుంది. శేషప్ప క్రీ.శ.1780 కాలానికి చెందిన వాడని వంగూరి సుబ్బారావు గారు తన "శతక కవుల చరిత్ర"లో చెప్పారు. (సుబ్బారావు, వంగూరి. " శతక కవుల చరిత్ర" పుట 436)

**1.పోతన ప్రభావం:**

సీ. "మందార మకరంద మాధుర్యమున దేలు
మధుపంబు బోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికల దూగు
రాయంచ చనునే తరంగిణులకు - -" (సప్తమ స్కం. ప్ర. చ.)

మందార పూల మకరందములోని మాధుర్యమును ఆస్వాదించే తుమ్మెద ఉమ్మెత్త పూల వైపు పోదు కదా, స్వచ్ఛమైన ఆకాశగంగా తరంగాలపై విహరించే రాజహంస సాధారణ వాగుల వైపుకు చూడదు కదా, తీయని మామిడి లేత చిగురులను తిని పులకించి, పాటలు పాడే కోకిల కొండ మల్లెల దరికి వెళ్ళదు కదా, నిండు పున్నమిలో విహరించే చకోర పక్షులు దట్టమైన మంచు తెరల మాటకు పోవు కదా. ఈ విధంగానే విష్ణు పాదాల సేవలో మైమరిచిన నా మనసు ఇతర విషయాలపైకి వెళ్ళదు కదా.

అనే భాగవతంలోని పద్య పోలికలు నరసింహ శతకంలోని ఈ పద్యంపై కన్పిస్తున్నాయి.

సీ. "ఇభకుంభముల మెదడకెగిరెడి సింగంబు
ముట్టునే కుఱుచైన మూషికమును?
నవచూతపత్రముల్ నములుచున్న పికంబు
కొఱుకునే జిల్లేడు కొనలునోట?
అరవింద మకరంద మనుభవించెడి తేటి
పోవునే పల్లేరు పూలకడకు? - -" (నరసింహ శ. 76)

ఏనుగు కుంభస్థలమును కొట్టే సింహము చిట్టెలుకను పట్టుకోదు. లేత మామిడి చిగుళ్ళను తినే కోయిల జిల్లేడు చిగుళ్ళను కొరుకుతుందా? పద్మములోని మకరందమును ఆస్వాదించే తుమ్మెద పల్లేరు పువ్వుల చెంతకు పోదు. తియ్యని మామిడి పండ్లను తినే చిలుక ఉమ్మెత్త కాయలను తినదు. ఈ లోకంలో నీ కీర్తనలు పాడుటకు అలవాటు పడినవారు పరుల కీర్తనలు పాడలేరు.

ఈ రెండు పద్యాలను పరిశీలించినట్లైతే సీస పద్య నిర్మాణంలో, భావ ప్రకటనలో శేషప్ప పోతన ,శ్రీనాథ వంటి కవులను అనుసరించాడని చెప్పవచ్చు .

సీ. "ప్రాణేశ! నీ మంజుభాషలు వినలేని
కర్ణరంధ్రంబుల కలిమియేల?
భువనమోహన ! నిన్నుబొడగానఁగాలేని
చక్షురింద్రియముల సత్వమేల - -" (దశమ . స్కం, రు. క)

పోతన భాగవతంలోని రుక్మిణి కళ్యాణ ఘట్టం నందలి ఈ పద్యాన్ని పోలిన పద్యం శేషప్ప నరసింహశతకంలో కన్పిస్తున్నది.

సీ. "భువన రక్షక ! నిన్ను బొగడనేరని నోరు
ప్రజకగోచరమైన పాడుబొంద
సురవరార్చిత నిన్ను జూడఁగోరనికనుల్
జలములోపల నెల్లి సరపుగుండ్లు - -" (నరసింహ. శ. 30)

తండ్రీ! లోకరక్షకా! నిన్ను స్తుతించని నోరు ప్రజలకు ఉపయోగపడని పాడుపడిన నుయ్యిలాంటిది. సురపూజితా! నిన్ను చూడని కన్నులు నీటిమొగ్గలు. రమానాథా! నీ సేవ చేయని శరీరము పనికిమాలిన తోలు తిత్తి. నీ దివ్య కథలను ఆలకించని చెవులు బండరాతి లోని బొందలు. కమలనయనా! నీ మీద భక్తి లేనివాడు రెండు కాళ్ళు గల దున్నపోతు.

ఈ విధంగా దేవుడిచ్చిన ఇంద్రియాలు శరీరం, ఆత్మ,చిత్తం మొదలగునవి ఆయన సేవ కొరకు వినియోగించకపోతే వాటి ప్రయోజనం వృథా అని ఇరువురి భావాలు ఒకే విధంగా భక్త్యావేశంగా వెలువడినాయి.

**2. ధూర్జటి ప్రభావం:**

చ. "కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవన భ్రాంతులై
కొడుకుల్ పుట్టరే కౌరవేంద్రునకనేకుల్ వారిచేనే గతుల్
వడసెన్ ? పుత్రులు లేని యా శుకునకున్ బాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీకాళహస్తీశ్వరా" (శ్రీకాళ. శ.28)

ఈశ్వరా! ఈ లోకములోని జనులు ఎంతటి అవివేకులయ్యా, కొడుకులు పుట్టలేదనియ, తమకు ఇక ఉత్తమ గతులు కలుగవని అజ్ఞానంచేత ఏడుస్తున్నారు. కౌరవచక్రవర్తి యైన ధృతరాష్ట్రునకు వందమంది కొడుకులు పుట్టిరిగదా! వారివల్ల అతడెంత ఉత్తమగతికి పొందినాడు? బ్రహ్మచారిగా నుండి అపుత్రకుడైన శుకమహర్షికి ఏ దుర్గతులు గలిగినవి? ఇదంతయు భ్రాంతి తప్ప మరొకటి కాదు; అపుత్రకుడైన వానికి మోక్షమార్గము లేకుండా పోతుందా?ఇదంతా వట్టిదే.

ఈ పద్యచ్ఛాయలు శేషప్ప రచించిన నరహరి శతకంలో కన్పిస్తున్నవి.

సీ. "సుతులు లేకున్న సద్గతి లేదనిరి గాని
తాను ధన్యుండైన తనయులేల
శుకమునీంద్రుడు సతీసుతుల నార్జింపక
వ్యర్థుడై పోయెనా వసుధలోన
ధృతరాష్ట్రునకు దండి సుతులు నూఱుగురుండి
తాముద్ధరించిరా తండ్రినెల్ల
భక్తులైనటువంటి పరమ భాగవతోత్తముల
కేమి లేకున్న ముక్తి గద్దు

తే. నీ పద ధ్యాన పరులైన నిర్మలులకు
కొడుకులాలును లేకున్న కొదవలేదు - -" (నరహరి. శ.90)

ముక్తికి భక్తే సాధనం తప్ప సంతానం కదాని ధూర్జటి, శేషప్ప ఇరువురు ఒకే భావాన్ని వ్యక్తీకరించారు.

మ. "గడియల్ రెంటికో మూటికో గడియకో కాదేని నేదెల్లియో
కడనేడాదికో యెన్నడో యెఱుగమి కాయంబు లీ భూమిపైఁ
బడగానున్నవి ధర్మమార్గ మొకటిం బాటింప రీ మానవుల్
చెడుగుల్ నీ పదభక్తినిం దెలియరో శ్రీకాళహస్తీశ్వరా" (శ్రీకాళ. శ.104)

శేషప్ప రచించిన నరసింహ శతకంలోని ఈ క్రింది పద్యంను, ధూర్జటి కాళహస్తీశ్వర శతకంలోని పై పద్యం రెండును ఒకే రకమైన భావాన్ని కల్గియున్నాయి.

సీ. "పాంచభౌతికము దుర్భరమైన కాయంబి
దెప్పుడో విడుచుట యెఱుకలేదు
శత వర్షముల దాకా మితము జెప్పిరి గాని
నమ్మరా దామాట నెమ్మనమున
బాల్యమందో మంచి ప్రాయమందో లేక
ముదిమియందో లేక ముసలియందో
యూరనో, యడవినో యుదక మధ్యముననో
యెప్పుడో విడుచుట యే క్షణం బో - -" (నరసింహ.శ.20)

తండ్రీ! పాంచభౌతికమైన ఈ దేహమును విడిచేదెప్పుడో ఎవరికీ తెలియదు. బాల్యంలో పోవచ్చు. యౌవనంలో పోవచ్చు. కౌమారంలో పోవచ్చు. వృద్ధాప్యంలో పోవచ్చు. ఊరిలోనో, అడవిలోనో, నీటిలోనో, ఎప్పుడో, ఏ క్షణమో విడచుట తథ్యము. దేహముండగనే బుద్ధిమంతులు నిన్ను తెలుసుకోవాలి,అనిశేషప్ప నరసింహ శతకంలో వివరించారు.

**3. రామదాసు ప్రభావం:**

ఉ॥ "కంటి నదీ తటంబుఁ బొడగంటిని భద్రనగాధి వాసమున్
గంటి నిలాతనూజ, నూరు గార్ముకమార్గణ శంఖచక్రముల్
గంటిని, మిమ్ము లక్ష్మణునిఁగంటి, కృతార్థుండనైతి నో జగ
త్కంటక దైత్య నిర్ధళన, దాశరథీ, కరుణాపయోనిధీ" (దా. శ. 21)

ఉ॥ "చూచితి నీ కిరీటమును జూచితి కుండలముల్ ముఖంబు న్దఁ
జూచితి శంఖచక్రములు చూచితి కౌస్తుభ వక్షదేహము
జూచితి పీతవస్త్రమును జూచితి లక్ష్మిని నిను లెస్సగా
జూచితిఁ గన్నులారా మధుసూదన ధర్మపురీ నృకేసరీ" (నృ.శ. 6)

పైన రామదాసు ఒక క్రమ పద్ధతిలో నది తీరాన్ని చూసి, ఆ తర్వాత ఆయన నివాసమైన భద్రాదిని, ఆ తర్వాత సీతాదేవిని, విల్లు, బాణం, శంక చక్రం, చూసానని వివరిస్తే అదే విధంగా శేషప్ప కూడా నరహరి శతకంలో ముందు నరసింహ స్వామి యొక్క కిరీటమును చూసి, ఆ తర్వాత కుండలాలను,ముఖంను,, శంఖ చక్రములను చూశానని ఒక వరుస క్రమంలో వివరించాడు.

దాశరథి శతకంలో రామదాసు 'కంటిన్' అనే సమాపక్రియతో పద్యాన్ని ప్రారంభంచి ఎత్తుగడలోని సౌందర్యాన్ని ప్రదర్శిస్తే, శేషప్ప 'చూచితి' అనే సమాపక క్రియ తో పద్యాన్ని ప్రారంభించాడు. ఇక్కడ పద్య నిర్మాణంలోనూ, ఎత్తుగడలోనూ, భావ ప్రకటనలోనూ శేషప్పపై రామదాసు ప్రభావం కనిపిస్తుంది.

**4. బద్దెన ప్రభావం:**

కం. "తాను భుజింపని యర్థము
మానవ పతి జేరు గొంత మరి భూగతమౌ
గానల నీగలు గూర్చిన
దేనియ మురు జేరునట్లు తిరునగ సుమతీ" ( సు.శ. 57 )

ఈ పద్యాన్ని పోలిన పద్యం శేషప్ప నరసింహ శతకంలో కన్పిస్తుంది.

సీ. "తల్లి గర్భము నుండి ధనము తేడెవ్వడు
వెళ్లిపోయిడినాడు వెంటరాదు
లక్షాధికారైన లవణమన్నమే కాని
మెరుగు బంగారంబు మ్రింగబోడు
విత్తమార్జన జేసి విఱ్ఱవీగుటె కాని
కూడబెట్టిన సొమ్ము కుడువబోడు
పొందుగా మరుగైన భూమిలోపల బెట్టి
దాన ధర్మము లేక దాచిదాని

తే. తుదకు దొంగల కిత్తురో దొరల కగునో
తేనె జుంటీగ లియ్యవా తెరువరులకు - -" (నరసింహ.శ.15)

ఇక్కడ సుమతీ శతకంలో 'గానల నీగలు' అని ప్రయోగిస్తే శేషప్ప 'జుంటీగ' (తేనెటీగ) అని ప్రయోగించాడు. సుమతీ శతకంలో 'మానవ పతి జేరు, మరి కొంత భూగతమౌ' అనగా ఇక్కడ శేషప్ప 'తుదకు దొంగలకిత్తురో, దొరలకవునో' అనే ఇరువురు ఒకే భావాన్ని ప్రకటించారు. ఈ రెండు పద్యాలను పరిశీలింపగా పైపద్యానికి అనుకరణంగా శేషప్ప ఈ పద్య రచన గావించినట్లుగా తెలుస్తున్నది.

**5. వేమన ప్రభావం:**

"కఫము మీఱి మఱియు గనులు మూతలు పడి - -" -- అని వేమన చెప్పిన పద్యాన్ని అనుకరించినట్లుగా ఈ క్రింది పద్యం కన్పిస్తుంది.

సీ. "కఫవాత పైత్యముల్ గప్పగా భ్రమచేత
గంపముద్భవమంది కష్టపడుచు - -" (నరసింహ శ. 19)

"ఉత్తుత్తితోలు దీని యుపయోగములు లేవు - -" వేమన చెప్పగ

సీ. "పచ్చి చర్మపుత్తిత్తి పసలేదు దేహంబు
లోపల నంతట రొయ రోత - - -" (నరసింహ శ. 52)

"దానమరసి చేయు దాతదగ్గర జేరి
వక్రభాషణములు -- "వేమన చెప్పగా

సీ. "దాత దగ్గరజేరి తనముల్లె చెడినట్లు
జిహ్వతో చాడీలు చెప్పుచుండు - - -" (నరసింహ శ. 16 )

"సంధ్య వార్చనేమి? జపము చేయనేమి?
వేద శాస్త్రములను ----" వేమన చెప్పగా శేషప్ప

ఉ॥ “జందెమింపుగ వేసి సంధ్య వార్చిన నేమి
బ్రహ్మమందక కాడు బ్రాహ్మణుండు--” (నరసింహ శ. 38)

ఈ విధంగా పరిశీలించినట్లయితే శేషప్ప రచనలపై పూర్వకవుల ప్రభావం ఏ విధంగా ఉందో తెలుస్తున్నది.

పోతన భాగవతం, ధూర్జటి కాళహస్తీశ్వర శతకం, వేమన శతకం, సుమతీ శతకం, దాశరథీ శతకంలోని పద్యాలు ప్రజాదరణను పొంది, ప్రసిద్ధిగాంచినవి. కనుక శేషప్ప అలాంటిపద్యాలను ఎక్కువగా పఠించడం వలననో, గానం చేయడం వలననో వాటి ప్రభావం తను రచించిన త్రిశతిపై పడిందని మనం భావించవచ్చు.

**ఆధార గ్రంథాలు**

1) శేషప్ప, ‘నరసింహ శతకము’, 1982.
2) శేషప్ప, ‘నరహరి శతకము’, 1982.
3) శేషప్ప,’నృకేసరి శతకము’, 1982.
4) వెంకట నరసయ్య,కుందుర్తి,’భక్తి రసామృత సింధువు’.
5) పోతన, భాగవతం.
6) శ్యామ సుందర శాస్త్రి, మద్వాచారి. ‘త్రిశతి’.
7) నరసయ్య, సంగనపట్ల. ‘శ్రీ ధర్మపురి క్షేత్ర చరిత్ర’, 2004.
8) సుబ్బారావు, వంగూరి, ‘శతక కవుల చరిత్రనము’, 1957.
9) వెంకట రామ శాస్త్రి, కొంపెల్ల. ధూర్జటి మహాకవి విరచిత కాళహస్తీశ్వర శతకము’ ‘టీకాతాత్పర్యసహితము’. రాజమండ్రి: రోహిణి పబ్లికేషన్.
10) ‘దాశరథి శతకము’. 2005. విజయవాడ : వసుంధర పబ్లికేషన్.

★★★

భావవీణ
**BHAVAVEENA**
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలుగు సాహిత్యంలో పర్యావరణ విపత్తు చిత్రణ



**మోటూరి హిమబిందు**
సీనియర్ రీసెర్చ్ స్కాలర్, తెలుగు శాఖ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాదు.
Email : himabindu8412@gmail.com

సమర్పణ **(D.O.S) : 20-07-2026** ఎంపిక **(D.O.A) : 28-07-2026** ప్రచురణ **(D.O.P) : 01-08-2026**

**ఉపోద్ఘాతం:**

ప్రకృతికి, మానవ జీవనానికి మధ్య ఉన్న బంధం విడదీయరానిది. సమాజానికి సజీవ సాక్ష్యంగా నిలిచే సాహిత్యంలో ఈ బంధం అత్యంత సహజంగా ప్రతిఫలిస్తుంది. ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు తెలుగు కవులు, రచయితలు ప్రకృతి రమణీయతను ఎంతగానో ఆరాధించారు. అయితే, అదే ప్రకృతి ప్రళయ రూపాన్ని దాల్చి పర్యావరణ విపత్తులకు దారితీసినప్పుడు, మానవ మనుగడపై పడే తీవ్ర ప్రభావాన్ని సైతం కవులు తమ కలాలకు పనిచెప్పి ఆర్ద్రంగా అక్షరబద్ధం చేశారు. తెలుగు సాహిత్యంలో పర్యావరణ విపత్తుల చిత్రణను పరిశీలించడం వల్ల ప్రకృతి బీభత్సాన్ని, అది సామాన్యుల కన్నీటి గాథలకు, వలసల వ్యథలకు, అస్తిత్వ పోరాటాలకు నిలువుటద్దంగా నిలిచిందని తెలుస్తుంది. ప్రస్తుత కాలంలో పర్యావరణ స్పృహతో కూడిన విమర్శ (Eco-criticism) తెలుగు సాహిత్యంలో ఒక ప్రధాన స్రవంతిగా మారింది. అభివృద్ధి, పారిశ్రామికీకరణ పేరుతో ప్రకృతిని కేవలం ఒక వనరుగా మాత్రమే చూస్తూ, ఆర్థిక లాభాపేక్షతో జరుగుతున్న విధ్వంసాన్ని ఆధునిక రచయితలు తమ రచనల ద్వారా శాస్త్రీయంగా విశ్లేషిస్తున్నారు. పర్యావరణ విపత్తుల వల్ల వేలాది కుటుంబాల చెదిరిన స్వప్నాలకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో, తెలుగు సాహిత్యం పర్యావరణ విపత్తులను ఏ కోణం నుండి రికార్డు చేసింది, బాధితుల వేదనను ఏ విధంగా ఆవిష్కరించింది, భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ఎలా చాటిచెబుతోంది అనే అంశాలను ఈ పరిశోధనా వ్యాసంలో పర్యావరణ స్పృహ, విపత్తుల చిత్రీకరణను సమగ్రంగా విశ్లేషించేందుకు తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల నుంచి ప్రతినిధి రచనలను ఎంపిక చేసుకోవడం జరిగింది. కవిత్వ విభాగంలో ప్రకృతిని జల సంక్షోభ కోణంలో ఆవిష్కరించిన ఆచార్య ఎన్. గోపి గారి “జలగీతం”, విపత్తుల పట్ల వ్యవస్థల నిర్లిప్తతను ప్రశ్నించే నగ్నముని గారి “కొయ్యగుర్రం”, ప్రకృతి-మానవ సంబంధాన్ని తాత్వికంగా చర్చించిన సి. నారాయణరెడ్డి గారి “విశ్వంభర” కవితాఖండికలను ప్రామాణికాలుగా స్వీకరించాను. కథా సాహిత్యం నుంచి

తుఫాను వంటి విపత్తుల్లోని మానవీయ పరివర్తనను చాటిచెప్పే పాలగుమ్మి పద్మరాజు గారి "గాలివాన", కరువు యొక్క బీభత్సాన్ని చిత్రీకరించే సింగమనేని నారాయణ గారి "జూదం", మానవ నిర్మిత విపత్తులపై హెచ్చరించే ధర్మవరపు చాముండేశ్వరి గారి "ప్లాస్టిక్ భూతం" వంటి కథలను విశ్లేషణకు పునాదులుగా తీసుకున్నాను. అలాగే, నవలల విభాగంలో మానవ అస్తిత్వంపై పర్యావరణ ప్రభావాలను చర్చిస్తున్న చంద్రలత గారి "దృశ్యాదృశ్యం", ప్రకృతి-మానవ ఘర్షణను అత్యంత బలంగా చిత్రించిన కేశవరెడ్డి గారి "అతడు అడవిని జయించాడు" వంటి నవలలను ఈ వ్యాసంలో సమన్వయ పరిచాను. ఈ రచనలన్నీ పర్యావరణ విపత్తులను ఒక సామాజిక చైతన్య వేదికగా ఎలా పరివర్తనం చెందుతాయో విశ్లేషించడానికి సహకరిస్తాయి. వీటన్నింటినీ ఈ వ్యాసంలో విశ్లేషణాత్మకంగా పరిశీలించే ప్రయత్నం చేస్తున్నాను.

**కీలక పదాలు:**

పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తు, ఎకో-క్రిటిసిజం, పర్యావరణ సమతుల్యత, మాసానవ నిర్మిత విపత్తులు

**పర్యావరణ స్పృహ, విపత్తుల నిర్వచనాలు–సిద్ధాంత అవగాహన:**

పర్యావరణ స్పృహ, విపత్తులను తెలుసుకొనేముందు వాటిని శాస్త్రీయంగా నిర్వచనాలను, సిద్ధాంతాలను తెలుసుకుందాం. పర్యావరణ విపత్తును ఆంగ్లంలో Environmental Disaster "లేదా" Ecological Disaster అంటారు. సమాజం యొక్క సాధారణ జీవన విధానానికి తీవ్రమైన విఘాతం కలిగించే భారీ ప్రాణ, ఆస్తి లేదా పర్యావరణ నష్టాన్ని విపత్తు (Disaster) అంటారు. an event that causes a lot of harm or damage n" Oxford Dictionary నిర్వచించింది. ఐక్యరాజ్యసమితి విపత్తును "ఏ స్థాయిలోనైనా ఒక సమాజం లేదా సంఘం యొక్క పనితీరుకు తీవ్ర అంతరాయం"గా నిర్వచిస్తుంది. [ 10 ] : 13 విపత్తు (Disaster) అనే పదానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికమైన నిర్వచనాన్ని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఇచ్చింది. 'ఒక సమాజం యొక్క రోజువారీ పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తూ, వారి సామర్థ్యానికి మించిన స్థాయిలో ప్రాణ, ఆస్తి, ఆర్థిక , పర్యావరణ మిగిల్చే పరిణామమే విపత్తు" (UNISDR Terminology on Disaster Risk Reduction. Geneva, 2009 (Updated 2017) పుటః 9-10.

విపత్తు రెండు రకాలు. 1. సహజ విపత్తు. భూకంపాలు, వరదలు తుఫానులు, కరువు కాటకాలు. 2. మానవ నిర్మిత విపత్తులు:. అగ్ని ప్రమాదాలు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, అడవుల నరికివేత, పారిశ్రామిక వ్యర్థాలు, సునామీలు, ప్లాస్టిక్ వాడకం మొదలైనవి మానవ నిర్మిత కార్యకలాపాల వల్ల ఏర్పడే విపత్తులు. కాలుష్యం రెండు రకాలుగా చెప్పవచ్చు. ప్రకృతిలో సహజ ప్రక్రియల వల్ల ఏర్పడే కాలుష్యం సహజ కాలుష్యం. మానవ కార్యకలాపాల వల్ల ఏర్పడే కాలుష్యాన్ని కృత్రిమ కాలుష్యంగా చెప్తాం. ఇది పర్యావరణ విపత్తుకు దారితీస్తుంది. ప్రకృతి వైపరీత్యాల కంటే మానవ కార్యకలాపాల వలన వెలువడే కాలుష్యం జీవావరణానికి ఎక్కువ హానిని కలిగిస్తుంది. సహజంగా పర్యావరణం కాలుష్యాలను విలీనం చేసుకునే శక్తి కలిగి ఉంటుంది. కానీ అది పరిమితి మించి పోవడంతో పర్యావరణం సమతౌల్యాన్ని కోల్పోయింది.

ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోవడంతో గాలి, భూమి, నీరు కలుషితమై పోతున్నాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమలు పెద్ద మొత్తంలో కార్బన్ మోనాక్సైడ్ ,డయాక్సైడ్, హైడ్రోజన్, సైనైడ్ లాంటి వాయువులను విడుదల చేయటంతో గాలి కలుషితమైపోతుంది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీకి వాడే వర్ణకాలు క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులకు కారణమవుతున్నాయి. అంతేకాకుండా ఆహారంతో పాటు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లను తింటున్న పశువులు, సముద్రంలోని జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. దీన్ని ధర్మవరపు చాముండేశ్వరి రచించిన "ప్లాస్టిక్ భూతం" కథలో చూడవచ్చు. ఆరో తరగతి విద్యార్థి తరుణ్, తన స్కూల్లో ప్లాస్టిక్ వల్ల సముద్ర జీవులకు జరుగుతున్న ముప్పు

గురించి తెలుసుకున్న రాత్రే ఒక వింత కలను (అనుభవాన్ని) ఎదుర్కొంటాడు. ఒక డాల్ఫిన్ అతడిని సముద్ర లోతుల్లోకి తీసుకెళ్లి, మనుషులు పారవేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చిరిగిన చేపల వలల వల్ల సముద్ర జీవులు, పక్షులు ఆహారం లేక, ఊపిరాడక ఎలా చనిపోతున్నాయో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. మైక్రో ప్లాస్టిక్ వల్ల చివరికి మనుషుల ఆరోగ్యానికే ప్రమాదం పొంచి ఉందని, 2050 నాటికి సముద్రంలో చేపల కంటే ప్లాస్టికే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తుంది. ఈ ప్లాస్టిక్ భూతం నుండి పర్యావరణాన్ని, జలచరాలను కాపాడటానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం (Reduce), మళ్లీ వాడటం రీసైకిల్ చేయడం ఒక్కటే మార్గమని తెలుసుకున్న తరుణ్, సముద్ర జీవులను కాపాడతానని ఆ డాల్ఫిన్‌కు బలంగా మాట ఇస్తాడు.

**పర్యావరణ స్పృహ, విపత్తుల మధ్య ఉన్న అంత: సంబంధం:**

పర్యావరణ స్పృహ, విపత్తుల మధ్య ఉన్న అంతర్సంబంధాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి UNISDR (United Nations Office for Disaster Risk Reduction) 'న్యూ ఎన్విరాన్‌మెంటల్ పారడైమ్' సిద్ధాంతాలు కీలకమైన పునాదులు. ఖచీఖూణ= ప్రకారం, 'విపత్తు' అనేది ఒక సమాజం యొక్క మనుగడకు విఘాతం కలిగించే తీవ్రమైన సంఘటన, ఇది సహజమైన లేదా మానవ నిర్మిత ప్రమాదాలు, ఆ సమాజపు 'దుర్బలత్వం' కలవడం వల్ల సంభవిస్తుంది. దీనికి విరుద్ధంగా, రిలే డన్‌లాప్ ప్రతిపాదించిన 'న్యూ ఎన్విరాన్‌మెంటల్ పారడైమ్' , మానవుడు ప్రకృతికి యజమాని కాదని, ప్రకృతిలో అంతర్భాగమైన ఒక జీవి అని నొక్కి చెబుతూ, ప్రకృతి పరిమితులను గుర్తించడమే నిజమైన 'పర్యావరణ స్పృహ' అని నిర్దేశిస్తుంది. అంటే, పర్యావరణ స్పృహ అనేది ప్రకృతితో సమతుల్యతను కాపాడే ఒక తాత్విక, శాస్త్రీయ జ్ఞాన స్థితి అయితే, విపత్తు అనేది ఆ సమతుల్యతను విస్మరించడం వల్ల వ్యవస్థలో కలిగే ఒక అనివార్యమైన అస్థిరత. ఈ నిర్వచనాల ద్వారా విపత్తును కేవలం ఒక దుర్ఘటనగా కాకుండా, పర్యావరణ నియమాలను ఉల్లంఘించడం వల్ల, పర్యావరణ స్పృహ లేకపోవడం వల్ల కలిగే 'వ్యవస్థీకృత వైఫల్యం'గా గుర్తించవచ్చు. ఈ సందర్భంగా సంక్షిప్తంగానైనా పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తుల నిర్వచనాలు, సిద్ధాంతాల సారాంశాన్ని శాస్త్రీయంగా ఇలా వివరించుకోవచ్చు.

**పర్యావరణ స్పృహ (Environmental Consciousness):**

మానవుడు తన చుట్టూ ఉన్న ప్రకృతిలోని గాలి, నీరు, నేల, వృక్ష , జంతు సంపదలతో సామరస్యంగా జీవించాలనే అవగాహన కలిగి ఉండటం. ప్రకృతి వనరులను తన అవసరాలకు వాడుకున్నప్పటికీ, తన చర్యల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా చూసుకోవాలనే బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పర్యావరణ స్పృహ అంటారు. మనిషి ప్రకృతికి యజమాని కాదని, సృష్టిలో అది ఒక భాగం మాత్రమేనని గుర్తించి, భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే దూరదృష్టితో వ్యవహరించడమే నిజమైన పర్యావరణ స్పృహ.

**పర్యావరణ విపత్తు (Environmental Disaster) :**

సమాజ సాధారణ జీవన విధానానికి తీవ్రమైన విఘాతం కలిగించే భారీ ప్రాణ, ఆస్తి లేదా పర్యావరణ నష్టాన్ని సూచిస్తుంది. ఐక్యరాజ్యసమితి నిర్వచనం ప్రకారం, ఒక సంఘం తన స్వంత వనరులతో ఎదుర్కోలేని స్థాయిలో పర్యావరణ వ్యవస్థ విచ్ఛిన్నం కావడమే పర్యావరణ విపత్తు అంటారు. ఇవి ప్రకృతి సిద్ధంగా సంభవించే తుఫానులు, వరదలు, భూకంపాల రూపంలోనే కాకుండా, పారిశ్రామిక వ్యర్థాలు, అడవుల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం వంటి మానవ నిర్మిత కార్యకలాపాల వల్ల కూడా ఏర్పడతాయి.ఈ రెండింటి మధ్య విడదీయరాని కార్యకారణ సంబంధం ఉంది. సమాజంలో పర్యావరణ స్పృహ కొరవడినప్పుడే ప్రకృతి తన సమతుల్యతను కోల్పోయి విపత్తులకు దారితీస్తుంది. అంటే, పర్యావరణ స్పృహ ఒక రక్షక కవచంలా 'నివారణ'కు తోడ్పడితే, ఆ స్పృహను విస్మరించినప్పుడు ఎదురయ్యే

ఘోర పరిణామమే విపత్తు. విపత్తులు సంభవించినప్పుడు కలిగే నష్టం మనిషిని తిరిగి ప్రకృతి గురించి ఆలోచించేలా ప్రేరేపిస్తుంది, తద్వారా విపత్తు ఒక చేదు పాఠంలా సమాజంలో పర్యావరణ స్పృహను పునరుద్ధరిస్తుంది.

తెలుగు సాహిత్యంలో పర్యావరణ స్పృహను ప్రతిబింబించే రచనలు కేవలం ప్రకృతిని వర్ణించడానికే పరిమితం కాకుండా, మనిషికి, ప్రకృతికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని బలంగా చాటిచెప్పాయి. ఆచార్య ఎన్. గోపి గారి "జలగీతం" వంటి దీర్ఘకవితలు మనిషి స్వార్థం వల్ల నదులు ఎలా ఎండిపోతున్నాయో, భూగర్భ జలాలు ఎలా అడుగంటుతున్నాయో హెచ్చరిస్తూ, జల సంక్షోభంపై తీవ్రమైన పర్యావరణ స్పృహను కలిగిస్తాయి. అదేవిధంగా, డా. సి. నారాయణరెడ్డి గారి "విశ్వంభర" కావ్యం మానవ పరిణామ క్రమంలో ప్రకృతిని జయించాలన్న మనిషి అహంకారం, అంతిమంగా పర్యావరణ విధ్వంసానికి ఎలా దారితీస్తుందో తాత్విక కోణంలో విశ్లేషించి, సృష్టిలో మనిషి ఒక భాగం మాత్రమేనన్న సత్యాన్ని ఆవిష్కరిస్తుంది.

కథా సాహిత్యం విషయానికొస్తే, ధర్మవరపు చాముండేశ్వరి రాసిన "ప్లాస్టిక్ భూతం" వంటి కథలు ప్లాస్టిక్ వినియోగం వల్ల గాలి, నీరు, భూమి కలుషితమై జలచరాలు, పక్షులు ఎలా మృత్యువాత పడుతున్నాయో కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. మైక్రో ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో మానవాళికి ఎదురయ్యే ఆరోగ్య ముప్పును ఈ కథ హెచ్చరిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం వంటి ఆచరణాత్మక మార్గాలను సూచిస్తుంది. ఇవి పర్యావరణ స్పృహను కేవలం ఒక సిద్ధాంతంలా కాకుండా, ప్రతి వ్యక్తి బాధ్యతగా గుర్తుచేస్తాయి.

నవలల్లో డా. చంద్రలత గారి "దృశ్యాదృశ్యం" ఒక కీలక మలుపు. ఇది ఆధునిక అభివృద్ధి పేరుతో చేపట్టిన ప్రాజెక్టుల వల్ల సంభవించే 'అదృశ్య విపత్తుల'ను, అంటే జీవవైవిధ్య విధ్వంసాన్ని, స్థానిక ప్రజల జీవన సంక్షోభాన్ని ఒక హృదయవిదారక అనుభవంగా మలుస్తుంది. కేశవ అనే ఇంజనీర్ పాత్ర ద్వారా వృత్తిపరమైన సందిగ్ధతను, ప్రకృతిని జయించాలనుకున్నప్పుడు అది ప్రదర్శించే ప్రతిచర్యను రచయిత్రి సునిశితంగా విశ్లేషించారు. ఈ రచనలన్నీ కూడా పర్యావరణ పరిరక్షణ వైపు సమాజాన్ని మేల్కొల్పుతూ, అభివృద్ధికి, ప్రకృతి సంరక్షణకు మధ్య ఉండాల్సిన సమతుల్యతను ప్రతిపాదిస్తాయి.

**పర్యావరణ స్పృహ-పర్యావరణ విపత్తుల సాహిత్య ప్రతిఫలనం:**

పర్యావరణ విపత్తు (Environmental Disaster) అనేది ఒక సమాజం యొక్క సాధారణ జీవన విధానానికి తీవ్రమైన విఘాతం కలిగిస్తూ, ప్రాణ, ఆస్తి, పర్యావరణ వ్యవస్థలకు కోలుకోలేని నష్టాన్ని కలిగించే దుర్ఘటనగా చెప్పుకున్నాం కదా. ఇది కేవలం ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు, మనిషి ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం వల్ల సంభవించే 'దుర్బలత్వానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఐక్యరాజ్యసమితి నిర్వచించినట్లుగా, ఒక కమ్యూనిటీ తన స్వంత వనరులతో ఎదుర్కోలేని ఈ సంక్షోభాలు, ఆధునిక సమాజంలో ప్రకృతికి, మనిషికి మధ్య ఉన్న విచ్ఛిన్నమైన బంధానికి ప్రతిబింబాలుగా నిలుస్తాయి. ఈ విపత్తుల బీభత్సాన్ని తెలుగు సాహిత్యం అత్యంత ఆర్ద్రంగా అక్షరబద్ధం చేసింది. తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా ఆధునిక కవిత్వంలో పర్యావరణ స్పృహ, విపత్తుల చిత్రణ ఎలా ఉందో కొన్ని కవితాఖండికల ద్వారా సోదాహరణంగా విశ్లేషించుకుందాం. "అక్షరవృక్షాలు" (పర్యావరణ కవితలు) పేరుతో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ హైదరాబాదు వారు 2020 లో డా.జె.బాపురెడ్డి, డా. ఎస్వీ.రామారావు, డా.ఓలేటి పార్వతీశం గార్ల సంపాదకత్వంలో ఒక కవితాసంకలనాన్ని తీసుకుచ్చారు. వీటిలో పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తులను స్పష్టంగా వివరించే కవితలు ఉన్నాయి.

"ఇది ఏమి కాలుష్యమన్నా?
ఇది ఏమి కాలుష్యమన్నా?

ఇది ఏమి ప్రళయమురన్నా?
రోజు రోజుకు గండాలు పెరుగుతు
బతుకు మీద ఆశేమో లేకుండా
ఓజోన్ పొర చీల్చబడిపోతంది
సూరీడి వీక్షణాలు తీక్షణంగుంటాయి.
పుడమితల్లి భవిష్యత్తు అగ్గిబుగౌతుంది.
ప్రాణికోటి మనుగడ మాయమైపోతంది
చెట్ల నరికివేత ఎక్కువౌతున్నాది వర్షాభావాలు,
అతివృష్టి- అనావృష్టి ప్రళయంగ,
విలయంగ కనపడుతున్నాయి.
ప్రకృతంతా వికృతంగా వికటాట్టం చేస్తుంది
పరిశ్రమల పొగలు,
కార్బన్మోనాక్సైడ్లు తిత్తుల్లో
జొరబడి ఊపిరాడకున్నది.
ఆక్సిజన్ తగ్గుతోంది,
బొగ్గుపులుసు పెరుగుతోంది.
గాలెట్టా పీలుద్దాము, మనమెట్టా బతుకుదాము?
చెత్తా చెదారాలు నీళ్లల్లో కలుస్తుంటే
నీళ్లన్నీ విషంగా మారిపోతున్నాయి.
జలంతాగి జీవి జీవం కోల్పోతుంది
భూమంతా రసాయనికంగా మారిపోతున్నది
వాహనాల శబ్దాలు,
భీకర శబ్దాలు కర్ణభేరులు బద్దలౌతున్నాయి (అక్షరవృక్షాలు -పర్యావరణ కవితలు, పుట: 103)

అక్షరవృక్షాలు సంకలనంలోని ఈ కవిత, పర్యావరణ క్షీణత, విపత్తుల పట్ల మానవ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తున్న ఒక ఆర్తనాదం. ఓజోన్ పొరలో ఏర్పడిన చిల్లులు, భూతాపం, అడవుల నరికివేత వంటి పర్యావరణ మార్పులను కేవలం శాస్త్రీయ అంశాలుగా, మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేసే 'ప్రళయం'గా కవి ఇందులో చిత్రించారు. ముఖ్యంగా, కాలుష్యం ఊపిరితిత్తులను ఎలా దెబ్బతీస్తుందో, రసాయనిక వ్యర్థాలు నీటిని ఎలా విషతుల్యం చేస్తున్నాయో వివరించడం ద్వారా, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే అది కేవలం ప్రకృతికి మాత్రమే కాదు, సమస్త ప్రాణికోటికి ఎంతటి భీకరమైన వినాశనాన్ని తెచ్చిపెడుతుందో ఈ కవిత కళ్ళకు కడుతుంది. ప్రకృతిని తన స్వార్థంతో వికృతం చేస్తున్న మనిషికి, కాలం చెల్లిన ముందస్తు హెచ్చరికగా ఈ కవిత నిలుస్తుంది.

"మొక్కలు నాటెడి ఓ మొనగాడా.
తప్పులు పెరిగిన నిప్పులు పడునని
ఓజోను పొరకు చిల్లులు పడునని
గ్లోబల్ వార్మింగ్ స్లోగన్ వార్నింగ్
పెడచెవిన పెడితే మనుగడ లేదని"

యానాల ఇంద్రసేనారెడ్డి 'గోబల్ వార్మింగ్' పేరుతో ఓ కవితను రాశాడు. ఈ కవితలో పర్యావరణ స్పృహ, ప్రకృతి వనరులను గౌరవించే ఒక బాధ్యతాయుతమైన జీవన దృక్పథంగా ఆవిష్కృతమైంది. కవి మొక్కలు నాటడాన్ని కేవలం ఒక సామాజిక ప్రక్రియగా కాకుండా, ప్రకృతితో మమేకమయ్యే ఒక "మొనగాడి" సాహసంగా అభివర్ణించడం ద్వారా పర్యావరణ స్పృహకు ఒక ఉదాత్తమైన కోణాన్ని ఇచ్చారు. పువ్వులు, ఫలాలు, జలాలు, పక్షులు మరియు పశువుల ఉనికిని కాపాడటం అంటే, కేవలం జీవవైవిధ్యాన్ని కాపాడటమే కాకుండా, మానవ మనుగడకు అవసరమైన "చక్కని నీడను" భద్రపరచుకోవడమని ఆయన గుర్తించారు. ఈ స్పృహ, ప్రకృతిని యజమానిగా కాకుండా, ఒక భాగస్వామిగా చూసే 'న్యూ ఎన్విరాన్‌మెంటల్ పారడైమ్' సిద్ధాంతానికి నిలువుటద్దంగా నిలుస్తుంది.

పర్యావరణ స్పృహ అంటే ప్రకృతిని ఒక వనరుగా కాకుండా, ప్రాణప్రదమైన మిత్రుడిగా చూడటం. ఆచార్య ఎన్. గోపి గారి "జలగీతం"లో ప్రకృతి పట్ల అపారమైన గౌరవం కనిపిస్తుంది. "నది ఒట్టిపోతే నిద్రపోని ఊరు ఏది?" ఈ కవితాఖండికలో 'నది' కేవలం నీటి ప్రవాహం కాదు, అది గ్రామీణ జీవనానికి ఆధారం. నది ఎండిపోవడం అనేది ఊరి ఆత్మను కోల్పోవడమే అని కవి హెచ్చరించడం ద్వారా, జల సంరక్షణ పట్ల మనిషికి ఉండాల్సిన ప్రాథమిక స్పృహను ఆవిష్కరించారు. ఇక్కడ కవిత్వం 'నీటిని కాపాడటం' అనే కర్తవ్యాన్ని మానవీయ కోణంలో చూపుతోంది.

**విపత్తు బీభత్సం – వ్యవస్థాత్మక స్పృహారాహిత్యం : 'కొయ్యగుర్రం'**

పర్యావరణ విపత్తులు సంభవించినప్పుడు ప్రకృతి సృష్టించే విధ్వంసం ఒక ఎత్తయితే, దానిని ఎదుర్కోవడంలో మానవ వ్యవస్థలు చూపే నిర్లిప్తత ఆ విపత్తు తీవ్రతను మరింత పెంచుతుంది. ఈ నిజాన్ని తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రతీకాత్మకంగా ఆవిష్కరించిన కావ్యం నగ్నముని 'కొయ్యగుర్రం'. 1977 దివిసీమ ఉప్పెన సృష్టించిన మారణహోమాన్ని, పదివేల పైచిలుకు ప్రాణాలు గాలిలో కలిసిపోయిన తీరును కవి హృదయవిదారకంగా వర్ణించారు.

ఉప్పెన తర్వాత శవాల గుట్టలుగా మారిన దివిసీమ దృశ్యాలను కవి వర్ణిస్తూ, ఆ విపత్తు పట్ల ఏమాత్రం చలించని ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రాణం లేని "కొయ్యగుర్రం"తో పోల్చారు.

"కొయ్యగుర్రానికి కళ్లుండవు, కన్నీళ్లుండవు
అది ఎవరి కోసమూ ఏడవదు
దాని గుండెలు ఎప్పటికీ కరగవు"

**విపత్తు (Disaster):**

UNISDR నిర్వచించినట్లుగా, 'ఒక సమాజం తన వనరులతో తాను ఎదుర్కోలేని దుర్బలమైన పరిస్థితి' దివిసీమలో ఎలా దాపురించిందో ఈ కావ్యం కళ్లకు కడుతుంది. సముద్రం ఉప్పెనై విరుచుకుపడినప్పుడు ప్రకృతి ముందు మనిషి ఎంత నిస్సహాయుడో కవి వాస్తవిక దృక్పథంతో చిత్రించారు.నగ్నముని రాసిన "కొయ్యగుర్రం" కావ్యం, ప్రకృతి ప్రళయం జరిగినప్పుడు వ్యవస్థల వైఫల్యాన్ని ఎండగడుతుంది. దివిసీమ ఉప్పెన నేపథ్యంలో:"కొయ్యగుర్రానికి కళ్లుండవు, కన్నీళ్లుండవు / అది ఎవరి కోసమూ ఏడవదు" ఇక్కడ 'కొయ్యగుర్రం' అనేది విపత్తు సంభవించినప్పుడు కదలని అధికార యంత్రాంగానికి ప్రతీక. ప్రకృతి బీభత్సం వల్ల వేలాది మంది చనిపోతుంటే, స్పందించని వ్యవస్థను కవి 'కొయ్య'తో పోల్చడం ద్వారా, పర్యావరణ విపత్తులు సంభవించినప్పుడు మన వ్యవస్థల్లోని 'స్పృహారాహిత్యాన్ని' అత్యంత ఘాటుగా విమర్శించారు.

డా. సి. నారాయణరెడ్డి గారి "విశ్వంభర" కావ్యం, ప్రకృతిని జయించాలని చూసే మనిషి ప్రయత్నం అంతిమంగా వినాశనానికే దారితీస్తుందని హెచ్చరిస్తుంది. ఈ కవితలో స్పృహ, విపత్తుల సమన్వయం ఇలా ఉంటుంది. "మనిషికి

ప్రకృతి వనరుల నిధి / దాన్ని కొల్లగొడితే అది మనిషికి పడతి మరణం" మనిషి ప్రకృతికి యజమానిని కాదని, అందులో ఒక అణుమాత్రమైన భాగమని సినారె గుర్తుచేస్తారు. ఒకవేళ మనిషి ప్రకృతి పరిమితులను ఉల్లంఘిస్తే, అదే ప్రకృతి 'విపత్తు' రూపంలో ప్రతీకారం తీర్చుకుంటుంది. అంటే, విపత్తు అనేది మనిషి అహంకారానికి, ప్రకృతి చట్టానికి మధ్య జరిగే ఘర్షణ. గోపి గారి కవిత్వం పర్యావరణ స్పృహను 'నిర్మాణాత్మక బాధ్యత'గా చూపుతుంది. నగ్నముని కవిత్వం విపత్తు సమయాల్లో సమాజపు 'నిర్లిప్తతను' నిలదీస్తుంది. సినారె కవిత్వం ప్రకృతి సమతుల్యతను గౌరవించకపోతే జరిగే 'వినాశనాన్ని' (విపత్తును) హెచ్చరిస్తుంది.

మరోవైపు, పర్యావరణ విపత్తుల విషయంలో కవి వ్యక్తం చేసిన హెచ్చరికలు, మానవ నిర్లక్ష్యం ప్రకృతిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో స్పష్టం చేస్తున్నాయి. "ఓజోను పొరకు చిల్లులు", "గ్లోబల్ వార్మింగ్" వంటి ప్రయోగాలు, పర్యావరణ వ్యవస్థలో కలిగే అనివార్యమైన అస్థిరతను విపత్తులుగా చిత్రించాయి. "తప్పులు పెరిగిన నిప్పులు పడునని" అనడం ద్వారా, మానవుడు ప్రకృతి నియమాలను ఉల్లంఘిస్తే, పర్యావరణం తన ప్రతీకారాన్ని విపత్తుల రూపంలో చూపిస్తుందని కవి శాస్త్రీయ దృక్కోణాన్ని కవితాత్మకంగా చెప్పారు. మొత్తంగా, పర్యావరణ స్పృహను పాటించని పక్షంలో మానవ జాతి మనుగడే ప్రశ్నార్థకమవుతుందనే హెచ్చరిక, విపత్తు నిర్వహణలో 'నివారణ' ఎంత అవసరమో తెలియజేసే బలమైన సాహిత్య నిదర్శనంగా నిలుస్తుంది.

**తెలుగు కల్పనా సాహిత్యంలో పర్యావరణ స్పృహ – పర్యావరణ విపత్తు :**

పాలగుమ్మి పద్మరాజు గారి "గాలివాన" కథ తుఫాను వంటి ప్రకృతి విపత్తు వేళ మనిషి అహంకారం, కులమతాల అడ్డుగోడలు ఎలా కరిగిపోతాయో చూపిస్తూ, మరణం అంచున మనిషికి తోటి మనిషి అవసరమనే ప్రాథమిక సత్యాన్ని ఆవిష్కరిస్తుంది. ఇవి విపత్తును కేవలం విధ్వంసంగా కాకుండా, మానవ అంతరంగంలోని కపటత్వాన్ని కడిగేసే ఉత్ప్రేరకాలుగా చిత్రించాయి. మరోవైపు, కరువు వంటి 'నెమ్మదిగా విస్తరించే విపత్తు'ను చిలుకూరి దేవపుత్ర గారి "వానరాని కాలం" నవల సమర్థవంతంగా విశ్లేషిస్తుంది. వర్షాలు లేని నేల, బీటలు వారిన బతుకులు, వలసల వ్యథలు వీటి ద్వారా ఒక సామాజిక-ఆర్థిక వ్యవస్థ ఎలా కుప్పకూలుతుందో ఈ నవల కళ్లకు కడుతుంది. చివరగా, చంద్రలత గారి "దృశ్యాదృశ్యం" వంటి రచనలు, అభివృద్ధి పేరుతో జరిగే విధ్వంసాన్ని 'అదృశ్య విపత్తు'గా గుర్తించి, ప్రకృతి కేంద్రక దృక్పథం అవసరమని హెచ్చరిస్తాయి. ఈ సాహిత్య కృతులన్నీ విపత్తును ఒక పాఠంగా స్వీకరించి, పర్యావరణ స్పృహను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను బలంగా చాటిచెబుతున్నాయి.

తెలుగు కథా సాహిత్యంలో పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తులు కేవలం ఇతివృత్తాలు మాత్రమే కావు; అవి మనిషి జీవనవిధానంపై విసిరిన ప్రశ్నలు. ప్రముఖ కథల ద్వారా వీటిని విశ్లేషించుకోవచ్చు.పాలగుమ్మి పద్మరాజు "గాలివాన" కథ పర్యావరణ విపత్తును ఒక 'ఉత్ప్రేరకం'గా చూపిస్తుంది. తుఫాను అనే ప్రకృతి ప్రకోపం ఒక రైల్వే స్టేషన్‌లో విభిన్న వర్గాల మనుషులను ఒక్కచోట చేర్చుతుంది. సాధారణ పరిస్థితుల్లో మనిషిని విభజించే కుల, వర్గ అహంకారాలు, విపత్తు ముందు ఎంత చిన్నవో ఈ కథ నిరూపిస్తుంది. ఇక్కడ గాలివాన (విపత్తు) మనిషిలోని కృత్రిమ పొరలను తొలగించి, తోటి మనిషిని ప్రేమించాలనే 'మానవీయ స్పృహను' మేల్కొల్పుతుంది. విపత్తు ఎదురైనప్పుడు మనిషి తన అహంకారాన్ని వదిలి, ప్రకృతిలో తానూ ఒక బలహీనమైన జీవినని గుర్తించడమే ఈ కథలోని ప్రధానాంశం.

సింగమనేని నారాయణ "జూదం" అనే కథ రాయలసీమ కరువును ఒక 'జూదం'గా చిత్రీకరించడం ద్వారా సింగమనేని పర్యావరణ విపత్తు యొక్క తీవ్రతను ఆవిష్కరించారు. భారీ తుఫానుల వంటి విపత్తులు ఆకస్మికంగా వస్తే, కరువు అనేది సమాజాన్ని నెమ్మదిగా పీల్చి పిప్పి చేసే విపత్తు. వర్షం కోసం ఎదురుచూసే రైతు వేదన, పంటలు పండక అప్పుల ఊబిలో కూరుకుపోయే దుస్థితిని రచయిత కథనం ద్వారా కళ్లకు కట్టారు. పర్యావరణం

సహకరించనప్పుడు ఒక వ్యవసాయక సమాజం తన అస్తిత్వాన్ని ఎలా కోల్పోతుందో, మనిషి ప్రకృతితో పెట్టుకున్న 'జూదం'లో ఎలా ఓడిపోతాడో ఈ కథ స్పష్టం చేస్తుంది. ఇది సమాజంలో పర్యావరణ స్పృహ లేకపోవడం వల్ల జరిగే సామాజిక వినాశనానికి నిలువుటద్దం.ధర్మవరపు చాముండేశ్వరి "ప్లాస్టిక్ భూతం" కథ పర్యావరణ స్పృహను పెంపొందించే దిశగా సాగే ఒక చైతన్యవంతమైన రచన. సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జలచరాలు ఎలా నశిస్తున్నాయో ఒక బాలుడి కలతో కథాంశాన్ని మలిచారు. ప్లాస్టిక్ భూతం అని పిలవబడే ఈ విపత్తు, పూర్తిగా మానవ నిర్మితం. "రీసైకిల్ , రెడ్యూస్" అనే సందేశాన్ని ఇవ్వడం ద్వారా, పర్యావరణ పరిరక్షణ అనేది భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి అని రచయిత్రి గుర్తుచేశారు. ప్రకృతికి మనం చేసే అపకారం చివరికి మానవ ఆరోగ్యానికి ఎలా ముప్పుగా మారుతుందో (మైక్రో ప్లాస్టిక్ ద్వారా) ఈ కథ సూటిగా హెచ్చరిస్తుంది. కథా సాహిత్యం ద్వారా మనం గ్రహించాల్సింది ఏమిటంటే, గాలివాన వంటి కథలు విపత్తును 'ఆత్మపరిశీలన'కు వాడుకుంటే, జూదం వంటి కథలు కరువును 'సామాజిక వ్యథ'గా నమోదు చేస్తాయి.ప్లాస్టిక్ భూతం వంటి రచనలు 'నివారణాత్మక స్పృహ'ను పెంపొందిస్తాయి. ఈ మూడు కథలు పర్యావరణం పట్ల మనిషికి ఉండాల్సిన బాధ్యతను, ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే ఎదురయ్యే విపత్తుల తీవ్రతను పాఠకుడికి అనుభూతి ద్వారా బోధిస్తాయి.తెలుగు నవలల్లో పర్యావరణ విపత్తులు , పర్యావరణ స్పృహ నేపథ్యంగా అనేక బలమైన రచనలు వచ్చాయి. నవల అనేది విస్తృతమైన వస్తువును స్వీకరించగలదు కాబట్టి, ఇందులో ప్రకృతి వైపరీత్యాలు ఒక పాత్రగా మారి సమాజ స్థితిగతులను ప్రతిబింబిస్తాయి. ప్రధానమైన నవలల విశ్లేషణ.

చిలుకూరి దేవపుత్ర "వానరాని కాలం నవల పర్యావరణ వినాశనాన్ని, దాని వల్ల గిరిజన సంస్కృతికి జరిగిన నష్టాన్ని అత్యంత సహజంగా చిత్రించింది. అడవిని నమ్ముకున్న ఆదివాసుల జీవితాల్లోకి ఆధునికత, అటవీ విధ్వంసం ఎలా ప్రవేశించిందో రచయిత చూపారు. అడవిని కొల్లగొట్టడం అనే 'మానవ నిర్మిత విపత్తు' ఒక సంస్కృతినే ఎలా మరుగున పడేస్తుందో ఇందులో చూడవచ్చు. ఇక్కడ పర్యావరణ స్పృహ అంటే అడవిని కేవలం వనరుగా చూడటం కాదు, దానిని ఒక జీవన మూలంగా గుర్తించడం. నవల నిండా అడవికి సంబంధించిన వర్ణనలు ఒక పర్యావరణ వాదంగా కనిపిస్తాయి. చంద్రలత "దృశ్యాదృశ్యం" నవల పర్యావరణ మార్పులు, వాటి ప్రభావంతో మారుతున్న మానవ సంబంధాలను లోతుగా విశ్లేషిస్తుంది. ఆధునిక జీవనశైలి వల్ల ప్రకృతిపై పడుతున్న ఒత్తిడిని, దాని పర్యవసానంగా వస్తున్న మార్పులను రచయిత్రి చాలా సున్నితంగా చిత్రించారు. భౌతికమైన పర్యావరణ విపత్తుల కంటే, మానవ హృదయాల్లో పర్యావరణ స్పృహ క్షీణించడం వల్ల కలిగే 'నైతిక విపత్తు'ను ఈ నవల చర్చిస్తుంది. ప్రకృతితో మనిషికి తెగిపోతున్న అనుబంధాన్ని ఇది ఒక సవాలుగా తీసుకుంటుంది. కేశవరెడ్డి "అతడు అడవిని జయించాడు" నవల కేవలం ఒక కథనం మాత్రమే కాదు, ప్రకృతి ముందు మనిషి ఎంత అల్పుడో చెప్పే ఒక తాత్విక నవల.అడవిని జయించాలని ప్రయత్నించే మనిషి, చివరికి ప్రకృతి శక్తుల ముందు ఎలా లొంగిపోతాడో, మళ్ళీ ఎలా మమేకమవుతాడో ఇందులో అద్భుతంగా ఉంటుంది. పర్యావరణ విపత్తులు (ఎండలు, వన్యమృగాల దాడులు, ఆకలి) ఒక మనిషిలోని అహంకారాన్ని ఎలా విచ్ఛిన్నం చేస్తాయో చూపిస్తూనే, పర్యావరణంతో సహజీవనం చేయడమే జీవన పరమార్థమని ఈ నవల ధ్వనిస్తుంది.

పర్యావరణాన్ని నాశనం చేసే అభివృద్ధి నమూనాలపై తెలుగు నవలలు పదునైన విమర్శను చేస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో జరిగే అటవీ విధ్వంసాన్ని ఇవి ఒక ప్రధానాంశంగా తీసుకుంటున్నాయి. విపత్తుల వల్ల ఎక్కువగా నష్టపోయేది సామాన్యులేనని, ఆ సమయంలో కులం, మతం దాటి మనిషి మనిషితో ఎలా కలుస్తున్నాడో (లేదా ఎందుకు కలవలేకపోతున్నాడో) నవలలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ నవలలు పర్యావరణ స్పృహను కేవలం నినాదంగా కాకుండా, పాత్రల జీవన విధానంలో భాగంగా చూపిస్తున్నాయి.

**పర్యావరణ స్పృహలో అంతర్భాగమే పర్యావరణ విపత్తు:**

పర్యావరణ స్పృహ అనేది కేవలం ప్రకృతిని ప్రేమించడం లేదా మొక్కలు నాటడం వంటి సానుకూల చర్యలకు మాత్రమే పరిమితం కాదు; ప్రకృతికి జరిగే విధ్వంసాన్ని, అంటే 'విపత్తు'ను గుర్తించి, దాని ద్వారా పాఠాలు నేర్చుకోవడం కూడా అందులో ఒక అంతర్భాగమే. పర్యావరణ స్పృహ అనే నాణేనికి ఒక వైపు ప్రకృతి రక్షణ ఉంటే, రెండో వైపు విపత్తుల పట్ల అవగాహన ఉంది. విపత్తులు సంభవించినప్పుడు మాత్రమే మనిషి తన అహంకారాన్ని వీడి, ప్రకృతితో తనకున్న సంబంధాన్ని తిరిగి సమీక్షించుకుంటాడు. కాబట్టి, పర్యావరణ స్పృహను సంపూర్ణం చేయడంలో విపత్తు ఒక 'జ్ఞాన సాధనం'గా పనిచేస్తుంది.విపత్తును అర్థం చేసుకోవడం అంటే కేవలం జరిగిన నష్టాన్ని గణించడం కాదు, దాని వెనుక ఉన్న 'స్పృహారాహిత్యాన్ని' విశ్లేషించడం. ఉదాహరణకు, నదుల సహజ ప్రవాహ మార్గాలను ఆక్రమించి కట్టడాలు నిర్మించడం వల్ల సంభవించే వరదలు లేదా అడవుల నిర్మూలన వల్ల వచ్చే కరువులు కేవలం ప్రకృతి వైపరీత్యాలు కావు; అవి మనిషి పర్యావరణ స్పృహను విస్మరించినందుకు లభించే ప్రతిఫలాలు. సాహిత్యంలో 'కొయ్యగుర్రం' లేదా 'దృశ్యాదృశ్యం' వంటి రచనలు విపత్తును కేవలం ఒక ప్రకృతి సంఘటనగా కాకుండా, మానవ నిర్మిత వ్యవస్థల వైఫల్యంగా చిత్రించడం ద్వారా మనలో ఆ 'నిజమైన స్పృహను' మేల్కొల్పుతాయి.

అంతిమంగా, విపత్తు లేని పర్యావరణ స్పృహ కేవలం ఒక కేవల భావన మాత్రమే కావచ్చు, కానీ విపత్తును అనుభవించిన లేదా విశ్లేషించిన స్పృహ ఒక ఆచరణాత్మక వాస్తవం. ఒక ప్రమాదాన్ని చూసినప్పుడు మనం ఎంత అప్రమత్తమవుతామో, పర్యావరణ విపత్తుల గురించి అవగాహన ఉన్నప్పుడు అంతే బాధ్యతగా వ్యవహరిస్తాం. విపత్తులు మనకు ప్రకృతి యొక్క పరిమితులను గుర్తుచేస్తూ, మానవాళి సుస్థిర జీవనం వైపు సాగాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతాయి. ఈ విధంగా, విపత్తు అనేది పర్యావరణ స్పృహకు ఒక కఠినమైన పరీక్షగా ఉంటూనే, మానవ మనుగడను కాపాడే మార్గదర్శిగా నిలుస్తుంది.

**పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తు మధ్య ఉన్న సంబంధం:**

పర్యావరణ స్పృహ , పర్యావరణ విపత్తు మధ్య ఉన్న సంబంధాన్ని సైద్ధాంతికంగా పరిశీలిస్తే, ఇవి 'కార్యకారణ' సూత్రంపై ఆధారపడి ఉన్నట్లు కనిపిస్తాయి. డన్‌లాప్ (Dunlap) వంటి పర్యావరణవేత్తల 'న్యూ ఎన్విరాన్‌మెంటల్ పారాడైమ్ ప్రకారం, పర్యావరణ స్పృహ అనేది ప్రకృతిని జయించాలనే 'మానవ కేంద్రక' అహంకారాన్ని తిరస్కరించి, మనిషి ప్రకృతిలో ఒక భాగం మాత్రమేనని అంగీకరించే సైద్ధాంతిక వైఖరి. దీనికి విరుద్ధంగా, ఈ స్పృహ లోపించినప్పుడు ప్రకృతిపై మనిషి చేసే మితిమీరిన ఆధిపత్యమే 'విపత్తు'గా పరిణమిస్తుంది. ఇక్కడ విపత్తు అనేది కేవలం భౌతిక నష్టం మాత్రమే కాదు, మనిషి తన పరిమితులను మర్చిపోయినప్పుడు ప్రకృతి విధించే ఒక క్రమశిక్షణా చర్యగా చూడవచ్చు.

తులనాత్మక విశ్లేషణలో, సాహిత్యం ఈ రెండింటి మధ్య ఉన్న అంతరాన్ని 'నివారణ', 'పరిణామాత్మక జ్ఞానం' అనే కోణాల్లో చూస్తుంది. పర్యావరణ స్పృహ అనేది విపత్తును రాకుండా ఆపే 'నివారణ' అయితే, విపత్తు అనేది ఆ స్పృహను అత్యంత కఠినమైన మార్గంలో మేల్కొలిపే 'జ్ఞాన సాధనం'. ఉదాహరణకు, నగ్నముని 'కొయ్యగుర్రం'లో ప్రతీకగా కనిపించే వ్యవస్థాగత జడత్వం, విపత్తు సమయంలో మానవత్వపు దుర్బలత్వాన్ని ఎలా బయటపెడుతుందో విశ్లేషిస్తుంది. అటు 'గాలివాన', ఇటు 'వానరాని కాలం' వంటి రచనలు విపత్తును ఒక 'సమానతా సాధనం'గా చూపిస్తాయి; ఇవి విపత్తు సమయంలో కుల, మత, హోదా అహంకారాలను తుడిచిపెట్టి, మనిషికి తోటి జీవి పట్ల ఉండాల్సిన ప్రాథమిక స్పృహను తిరిగి గుర్తుచేస్తాయి.

అంతిమంగా, ఈ రెండు అంశాలు సుస్థిర అభివృద్ధి అనే లక్ష్యం వైపు ప్రయాణించే రెండు భిన్న మార్గాలు. పర్యావరణ స్పృహ సానుకూలమైన విజ్ఞతతో ప్రకృతిని రక్షించమని కోరితే, విపత్తు భయంకరమైన అనుభవంతో

అదే పాఠాన్ని బలవంతంగా బోధిస్తుంది. సైద్ధాంతికంగా చూస్తే, విపత్తులు సమాజపు ఉమ్మడి బాధ్యతారాహిత్యాన్ని ప్రతిబింబించే దర్పణాలుగా, స్పృహ అనేది భవిష్యత్ తరాల మనుగడకు అవసరమైన నైతిక కవచంగా నిలుస్తాయి. సాహిత్యం ఈ రెండింటిని సమ్మేళనం చేయడం ద్వారా, ప్రకృతితో మనిషికి ఉండాల్సిన 'సహజీవన' సూత్రాన్ని సమర్థవంతంగా ప్రతిపాదిస్తుంది.

**పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తుల మధ్య ఉన్న భేద సాదృశ్యాలు:**

పర్యావరణ స్పృహ, పర్యావరణ విపత్తుల మధ్య ఉన్న భేద సాదృశ్యాలను విశ్లేషిస్తే, ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వలె కనిపిస్తాయి. భేదం విషయానికి వస్తే, పర్యావరణ స్పృహ అనేది మనిషిలోని ఆలోచనా విధానానికి, అవగాహనకు సంబంధించిన అంతర్గత 'జ్ఞాన స్థితి'. ఇది నివారణాత్మకమైనది, నిర్మాణాత్మకమైనది, ముందుచూపుతో కూడుకున్నది. దీనికి విరుద్ధంగా, పర్యావరణ విపత్తు అనేది బయటపడే బాహ్య 'వాస్తవిక సంఘటన'. ఇది ఆకస్మికమైనది, వినాశకరమైనది , మనిషి నియంత్రణ కోల్పోయిన స్థితికి నిదర్శనం. స్పృహ అనేది సంకల్పం అయితే, విపత్తు అనేది అసంకల్పితమైన దుష్పరిణామం.అయితే, వీటి మధ్య సాదృశ్యాలు లోతైనవి. రెండూ కూడా ప్రకృతికి, మానవ మనుగడకు ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తుచేసేవే. పర్యావరణ స్పృహ ఉన్న వ్యక్తి ప్రకృతిని ఒక మిత్రుడిగా భావిస్తే, విపత్తు ఆ మిత్రుడి కోపాన్ని (ప్రకృతి ప్రకోపాన్ని) ప్రత్యక్షంగా అనుభవించేలా చేస్తుంది. రెండింటి లక్ష్యం కూడా 'మానవ మనుగడ'. స్పృహ ఉన్నప్పుడు మానవుడు తనను తాను రక్షించుకుంటాడు, విపత్తు సంభవించినప్పుడు తనను తాను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఈ రెండు సందర్భాల్లోనూ మనిషి ప్రకృతి శక్తుల ముందు తన ప్రాధాన్యతను, తన పరిమితులను పునరాలోచించుకోవాల్సి వస్తుంది.

మొత్తం మీద వీటి మధ్య ఉన్న సంబంధం 'కార్యకారణ'మైనదిగా తెలుస్తుంది. స్పృహ లోపించడం అనే కారణం విపత్తు అనే కార్యానికి దారితీస్తుంది; అలాగే విపత్తు అనే అనుభవం స్పృహ అనే జ్ఞానానికి దారితీస్తుంది. స్పృహ అనేది విపత్తును రాకుండా అడ్డుకునే 'కవచం' అయితే, విపత్తు అనేది స్పృహను మేల్కొలిపే 'అలారం'. సమాజం పర్యావరణ స్పృహతో నివసిస్తే విపత్తులు తగ్గుతాయి, ఒకవేళ విపత్తులు సంభవిస్తే అవి సమాజానికి స్పృహను కలిగిస్తాయి. ఈ విధంగా, విభిన్నమైన లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ రెండూ ప్రకృతి-మనిషి మధ్య సమతౌల్యాన్ని సాధించడానికి అవసరమైన అత్యంత కీలకమైన అంశాలు.

పర్యావరణ స్పృహ, విపత్తుల మధ్య ఉన్న సంబంధం కేవలం కారణ-కార్యాలకే పరిమితం కాకుండా, ఒక నిరంతర అంతర్మథన ప్రక్రియగా సాగుతుంది. పర్యావరణ స్పృహ అనేది మానవునిలో ప్రకృతి పట్ల ఉండే 'అంతర్గత నైతికత'. ఇది ప్రకృతిని ఒక వనరుగా కాక, మనుగడకు ఆధారమైన జీవవ్యవస్థగా గుర్తించే జ్ఞాన స్థితి. దీనికి విరుద్ధంగా, పర్యావరణ విపత్తు అనేది మానవ అజ్ఞానం లేదా స్వార్థం వల్ల ప్రకృతి తన సమతుల్యతను కోల్పోయి, బాహ్య ప్రపంచంపై చూపే 'ప్రతీకార రూపం'. సంక్షిప్తంగా చెప్పాలంటే, స్పృహ అనేది నివారణాత్మకమైన కవచం అయితే, విపత్తు అనేది అజాగ్రత్త వల్ల ఎదురయ్యే ఆఖరి హెచ్చరిక.

**ముగింపు:**

తెలుగు సాహిత్యం ఈ రెండింటిని సమన్వయం చేస్తూ సమాజానికి దిశానిర్దేశం చేస్తోంది. గోపి గారి 'జలగీతం' వంటి రచనలు నీటిని దైవంగా భావించే స్పృహను పెంపొందిస్తుంటే, నగ్నముని వంటి కవులు 'కొయ్యగుర్రం' ద్వారా విపత్తు సమయంలో యంత్రాంగం నిస్సహాయతను, పర్యావరణస్పృహ రాహిత్యాన్ని ఎండగట్టారు. పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన' కథలో విపత్తు మనుషుల మధ్య ఉన్న అడ్డుగోడలను తొలగించి, వారిలోని మానవీయ స్పృహను ఎలా మేల్కొల్పుతుందో చిత్రించారు. ఈ సాహితీ ప్రక్రియలన్నీ పర్యావరణ విపత్తును ఒక దుర్ఘటనగా మాత్రమే కాకుండా, మనిషి తన ఉనికిని పునఃసమీక్షించుకునే ఒక 'జ్ఞానోదయ వేదిక'గా చూపిస్తున్నాయి.

వీటన్నింటినీ చూసినప్పుడు, పర్యావరణ స్పృహను పెంచడం ద్వారా విపత్తులను అడ్డుకోవడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం. విపత్తులు సంభవించినప్పుడు కలుగుతున్న నష్టం కంటే, ఆ తర్వాత పొందే స్పృహ విలువైనది. ఏ సమాజమైతే ప్రకృతితో జరిపే పోరాటాన్ని విరమించుకుని, సహజీవనానికి సిద్ధమవుతుందో, ఆ సమాజమే విపత్తుల నుండి రక్షించబడుతుంది. పర్యావరణ స్పృహను ఒక సామాజిక బాధ్యతగా మార్చుకోవడం ద్వారా మాత్రమే, భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన ప్రకృతిని అందించడం సాధ్యమవుతుంది. విపత్తులు సంభవించినప్పుడు మాత్రమే కాదు, ప్రశాంత కాలంలోనే ప్రకృతి పట్ల స్పృహతో మెలగడం ఆధునిక మానవుని తక్షణ కర్తవ్యం. పర్యావరణ స్పృహ అనేది కేవలం ప్రకృతిని ప్రేమించడం మాత్రమే కాదనీ అది ప్రకృతిలోని క్రమబద్ధతను, ఆ క్రమబద్ధత దెబ్బతింటే కలిగే పరిణామాలను (విపత్తులను) లోతుగా అర్థం చేసుకోవడమనీ గుర్తించాలి. పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తి ప్రకృతిని ఒక సంక్లిష్టమైన జీవజాలంగా చూస్తాడు. ఈ దృష్టికోణంలో 'పర్యావరణ విపత్తు' అనేది విడిపోయిన ఒక ప్రత్యేక సంఘటన కాదు, అది మానవుడు ప్రకృతితో జరిపిన తప్పుడు సంభాషణల హేతుబద్ధమైన ముగింపుగా చెప్పుకోవచ్చు. అంటే, ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం లేదా దాని హద్దులను మీరడం అనే పర్యావరణస్పృహ రాహిత్యపు చర్యల వల్లనే విపత్తు పుడుతుంది. కాబట్టి, విపత్తును అర్థం చేసుకోవడం అనేది పర్యావరణ స్పృహలో ఒక అనివార్యమైన భాగం. విపత్తును గుర్తించడం ద్వారానే, మనిషి తన పరిమితులను తెలుసుకొని, తిరిగి ప్రకృతితో సమతుల్యతను సాధించేందుకు అవసరమైన 'సుస్థిర స్పృహ'ను పెంచుకుంటాడు. సాహిత్యం ఈ రెండూ విపత్తును ఒక హెచ్చరికగా చూపిస్తాయి; ఆ హెచ్చరికను అందుకోగలగడమే పర్యావరణ స్పృహకు పరాకాష్ట. ఉదాహరణకు, ఒక వరదను కేవలం నీటి ప్రవాహంగా చూడటం ప్రాథమిక స్థాయి అయితే, ఆ వరదకు కారణమైన అటవీ విధ్వంసాన్ని, నదీ పరీవాహక ప్రాంతాల్లోని మార్పులను విశ్లేషించడం పర్యావరణ స్పృహలో అంతర్భాగం. విపత్తు జరిగినప్పుడు కలిగే ఆవేదన లేదా సానుభూతి కంటే, విపత్తు సంభవించకముందే దాని మూలాలను గుర్తించి అడ్డుకునే చైతన్యమే నిజమైన పర్యావరణ స్పృహ. అందువల్ల, విపత్తు అనేది పర్యావరణ స్పృహ విచ్ఛిన్నం కాదు, అది ఆ స్పృహను మరింత పదును పెట్టే ఒక 'ప్రక్రియ' మాత్రమే.

**ఆధార గ్రంథాలు :**

**తెలుగు గ్రంథాలు :**


1. కల్లూరి భాస్కరం. గ్లోబల్ సందర్భంలో కొయ్యగుర్రం. ప్రజాస్వామ్య ప్రచురణలు: హైదరాబాద్.2017.
2. ఎం.ధనంజయ్ నాయక్.ఎన్.గోపి'జలగీతం' వైజ్ఞానిక, మానవీయ, తాత్త్విక దర్శనం.శీతల్ పబ్లిషర్స్: హైదరాబాద్.2019
3. చంద్రలత. దృశ్యాదృశ్యం. ప్రభవ పబ్లికేషన్స్: నెల్లూరు. 2018.
4. పాలగుమ్మి పద్మరాజు. గాలివాన. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1952.
5. మోహన్ కందా. విపత్తు నిర్వహణ. తెలుగు అకాడమీ, హైదరాబాద్, 2022.
6. నాగేశ్వరరావు, కందం. (సంపా.).ఆర్థికాభివద్ధి- పర్యావరణం.తెలుగు అకాడమీ, హైదరాబాదు. 2022.
7. చాముండేశ్వరి, ధర్మవరపు. ప్లాస్టిక్ భూతం (కథ). సంచిక మాసపత్రిక, జనవరి 1, 2019.
8. బాపురెడ్డి, ఎస్వీ.రామారావు మరియు ఓలేటి పార్వతీశం,(సంపాదకులు) అక్షర వృక్షాలు (పర్యావరణ కవితలు), కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్, హైదరాబాద్. 2020 (మొదటి ప్రచురణ: 2011.)

**English Sources (Books, Reports, and Articles) :**

1. Becker, Jasper.,Chinaµs Growing Pains., National Geographic, Mar. 2004.
2. Black, Richard.,Battle over anti-malaria chemical, BBC News, 4 Mar. 2004,
3. West stands accused over malaria.BBC News, 4 Mar. 2004,
4. Carson, Rachel. Silent Spring. Houghton Mifflin, 1994.
5. Marco, Gino J., et al., editors. Silent Spring Revisited. American Chemical Society, 1987.
6. United Nations Office for Disaster Risk Reduction (UNDRR). Sendai Framework for Disaster Risk Reduction 2015--2030. 2015.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# గిరిజనుల జీవనాధారము వ్యవసాయ పంటలు సమగ్ర విశ్లేషణ



సునావత్ నాగలక్ష్మి
సూర్యాపేట జిల్లా. చరవాణి : 8367587950

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహము**

వన్యమృగ వేటతోనూ, ఆడవులలో సహజముగా లభించు కందమూలాల సేకరణతోనూ చాలా కాలముపాటు ఆకలిని తీర్చుకొనిన గిరిజనులు క్రమముగా వ్యవసాయము చేసి పంటలను పండించి తమ ఆహారావసరములను తీర్చుకొనుట నేర్చుకొనినారు. కొండవాలు ప్రాంతములలో స్థిరనివాసము ఏర్పరుచుకొనునాటికి గిరిజనులు భూమిహీను లగుటచే అటవీ ప్రాంతములోని కొంత భూమిని దహించి అచ్చట వ్యవసాయము చేయుట ఆరంభించిరి.

**కీలక పదాలు**

జీవనాధారము, భూమిని అంచెలుగా చేయుట, గిరిజనుల వ్యవసాయ పంటలు, నూనె గింజలు, ధాన్యములు, చిఱుధాన్యములు.

## ప్రవేశిక

### మారక వ్యవసాయము

ఈ పద్ధతి వ్యవసాయములో తొలిదశగా కొండమీద, కొండవాలు ప్రాంతములలో ఎక్కువ చెట్లు, తుప్పలు గల ప్రదేశమును ఎన్నుకొంటారు. రెండవ దశలో అచ్చటి చెట్లను, తుప్పలను నరికి అచ్చటనే పడవేసెడివారు. ఇందుకు కుటుంబీకులు బంధువులు తోడ్పడెడివారు. ఇట్లు అడవులను నరుకుటకు వాడెడి గొడ్డళ్ళు, కత్తులు, బొరిగెలు, కొడవళ్ళు మొదలగు పనిముట్లు 'ఆయుధములు, పనిముట్లు' అను పటములో చూపబడినవి. తరువాత ఆ స్థలమును 10-15 రోజులపాటు ఎండనిచ్చెదరు.

నైరుతి రుతుపవనాలు వచ్చే మే, జూన్ నెలలలో గిరిజన వ్యవసాయదారులు ఆ భూమిని మళ్ళుగా చేసుకొనెడివారు. తొలకరి జల్లులు పడగానే బొరిగెలతో భూమిని త్రవ్వి గుల్లచేసెడివారు. తరువాత ఆ భూమిలో ధాన్యములు,

చిఱుధాన్యములు, పప్పుల విత్తనాలు జల్లెడివారు. అక్కడ పడిఉన్న బూడిదయే ఏఱువుగా ఉపయోగపడెడిది. తక్కువ కాలపు పంటలను పండించెడివారు. ఆ విధముగా ఒకటి లేక రెండు సంవత్సరములు ఆ భూమిలో వ్యవసాయము చేయుటవలన భూమి నిస్సారమైపోవుచుండెడిది. అపుడు ఆ స్థలమును వదలి వేరొకచోట వ్యవసాయము చేసెడివారు. దాదాపు 4 లేక 5 సంవత్సరములైన తరువాత తిరిగి అదే ప్రదేశమునకు వచ్చేడివారు. ఆ సమయానికి ఆ భూమి మరల సారవంతమగుచుండెడిది. ఈ విధముగా పంట భూమిని మార్చుచూ (Shifting cultivation) అందురు. అడవులను కాల్చి అచట వ్యవసాయము చేయుటను పోడు వ్యవసాయము అనియునూ, ఆ భూములను పోడుభూములనియునూ అందురు.

**స్థిర వ్యవసాయము**

మారక వ్యవసాయమువలన అటవీ సంపదకు కలుగుచున్న అపార నష్టమును గ్రహించిన ప్రభుత్వములు అడవులను కాల్చు పద్ధతిని నిషేధించిరి. అడవులు పలుచనగుటచే వాటిల్లుతున్న నష్టములను గ్రహించిన గిరిజనులు కూడా మారక వ్యవసాయ పద్ధతులను క్రమముగా విడిచిపెట్టి, స్థిర వ్యవసాయ (Settled cultivation) పద్ధతులను చేబట్టుటకు అలవాటుపడిరి.

**భూమిని అంచెలుగా చదును చేయుట**

కొండవాలు ప్రాంతాలలో చదును భూమి ఉండకపోవుటచే భూమిని అంచెలుగా చదునుచేసి ఒక్కొక్క తలములో (అంతస్థు) ఒక్కొక్క వ్యవసాయ క్షేత్రమును ఏర్పాటుచేయు నైపుణ్యమును గిరిజనులు సంపాదించుకొనిరి. కొండవాగులనుండి ప్రవహించే నీరు మొదట ఎత్తైన భూమిని తరువాత దాని దిగువన ఉన్న అంతస్థులను తడుపుతుంది. అలా నీరు ప్రవహించేటప్పుడు పొలములోని మట్టి, భూసారము కొట్టుకొనిపోకుండా ఉండుటకు ప్రతీ అంతస్థు చుట్టూ రాళ్ళతో గట్టు కడతారు. కొండవాగుల నీరు సంవత్సరము పొడుగునా ఉంటుంది. పై అంతస్థు భూమిలో తక్కువ నీటిమట్టము, క్రింది అంతస్థులలో ఎక్కువ నీటిమట్టము ఉండునట్లు ప్రతీ అంతస్థులోను తూములు ఏర్పాటు చేసుకొంటారు. ఆ విధముగా పై అంతస్థు భూములు మెట్టపంటలకు, దిగువ భూములు పల్లపు పంటలకు అనుకూలముగా ఉంటాయి. సేద్యపు నీరు పుష్కలముగా లభించే దిగువ భూములను 'గరువులు' అంటారు. భూముల యాజమాన్యము గిరిజన కుటుంబాలలో వంశపారంపర్యముగా ఉంటుంది.

**గిరిజనుల వ్యవసాయ పంటలు**

**ధాన్యాలు :**

గిరిజనులు పండించే పంటలలో ముఖ్యమైనది వరి ధాన్యము. ఇది తక్కువ కాలములో పంటకు వస్తుంది. పల్లపు భూములలో పండిస్తారు. పంటకు నష్టము కలిగించే కీటకములు, తెగుళ్ళను తట్టుకొని ఎక్కువ దిగిబడిని ఇస్తుంది. కృత్రిమ ఎఱువుల అవసరము లేదు. గింజ సన్నముగా, పొడవుగా ఉంటుంది.

'పల్లబాటలు' అనే స్థానిక రకము ధాన్యపు గింజలు పొట్టిగా ఉంటాయి; ఇవి కూడా తెగుళ్ళకు లోనుకావు. 'పాయక', 'బల్లు' అను రకాలు మంచి దిగుబడిని ఇస్తాయి.

ఎటువంటి కృత్రిమ ఎఱువుల అవసరము లేకుండానే మంచి పంటఫలమును ఇచ్చు 'ఎఱ్ఱగోసలు' అనే ఇంకొక వరి రకమును కూడా పండిస్తారు. దీని గింజలు కొంచెము ఎఱ్ఱగా ఉంటాయి. 'ఇసుక రవ్వలు' అనే వేరొక వరి వంగడము 6 నెలలలో పంటకు వస్తుంది; దీనికి పరిమిత ప్రమాణములో సేద్యపు నీరు సరిపోతుంది. 'వెలుగు ధాన్యము' అనే వంగడమును కూడా ఎక్కువకాలపు పంటగా పండిస్తారు. 'బట్టధాన్యము' అనే రకపు ధాన్యపుగింజ చివర చిన్న తోకవంటి ఆకృతి ఉంటుంది.

వరి పంటను కొందరు మొదట నారుజల్లి, తర్వాత పొలములో ఊడ్చుతారు. మరికొందరు తిన్నగా పొలములోనే విత్తనాలు జల్లుతారు.

**చిఱుధాన్యాలు :**

'కొఱ్ఱలు' చిఱుధాన్యాలలో అతి ముఖ్యమైన పంట. తక్కువ కాలములో ఎక్కువ దిగుబడిని ఇచ్చే ఈ కొఱ్ఱల గింజలు చాలా రుచికరంగా ఉంటాయి. 'బోడికొఱ్ఱలు', 'కోయకొఱ్ఱలు' అనే స్థానిక రకాలు కూడా ఎక్కువగా పండించబడుచున్నాయి.

గిరిజనులకు అందరికీ రుచికరఆహారమైన అంబలికోసం 'వరిగెలు' సేద్యం చేస్తారు. దీనికి చిన్న గింజలుకల పెద్ద కంకులు కాస్తాయి. రాగులతోపాటు దీనిని మిశ్రమపంటగా పండిస్తారు. ఇది ఎక్కువకాలపు పంట; కానీ కొఱ్ఱలకంటే తక్కువ ఫలాన్ని ఇస్తుంది. గింజలు నల్లగా ఉంటాయి.

రాగులు, చోళ్ళు, తైదులు అనే పేర్లుగల చిఱుధాన్యములలో దాదాపు 20 రకాలు గలవు. 'పెద్దరాగులు', 'బుడిరాగులు', 'చిండిముండియ', 'గరువుచోళ్ళు' ముఖ్యమైనవి. పెద్దరాగులు ఎక్కువకాలపు పంట. ఈ రకము అతివృష్టిని తట్టుకోగలదు; ఎక్కువ దిగుబడిని కూడా ఇస్తుంది. బుడిరాగి తక్కువకాలపు పంట. సాధారణముగా దీనిని మినుములతో కలిపి మిశ్రమపంటగా పండిస్తారు. చిండిముండియ తక్కువకాలపు పంట. గరువుచోళ్ళు పేరుకుతగ్గట్టుగా గరువులలో పండుతుంది.

నాలుగు ముఖ్య రకాలైన జొన్నపంటలను పండిస్తారు. మొదటిరకం 'కాకిజొన్న'. దీని గింజలు ఎఱ్ఱగా ఉంటాయి; కంకులు గుత్తులు గుత్తులుగా కాస్తాయి. తెల్ల కంకులు కాసే జొన్న రకానిని 'తెల్లజొన్న' అంటారు.

'చిన్నజొన్నలు' అనబడే రకము ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. 'కంగుజొన్న' అనే ఇంకొక జొన్నపంటను కూడా పండిస్తారు.

**పప్పుధాన్యాలు :**

పప్పుధాన్యాలలో ముఖ్యమైనది కందిపంట. 'పెద్ద కందులు', 'సిరికందులు', 'బొడ్డెకందులు', 'బీరికందులు', 'జుడుంకందులు' అని ఐదు రకాల కందిపంటలు సాగులో ఉన్నాయి. వీటిలో పెద్దకందుల రకం ఎక్కువకాలపు పంట. చిన్న కందులు తక్కువకాలపు పంట. బొడ్డెకందుల రకము ఎక్కువ పంట దిగుబడిని ఇవ్వడమే కాక, తెగుళ్ళను నిరోధించుకొనే శక్తి గలవి. సంక్రాంతి పండుగలో గిరిజనులు వండే కిచిడీలో వాడేవి జుడుంకందులు.

'నల్లమినుములు', 'తెల్లమినుములు' అని రెండు రకముల మినప పంటలు గిరిజనుల వ్యవసాయములో ఉన్నాయి.

పెసలలో 'పచ్చపెసలు', 'నల్లపెసలు', 'జురీలు' అని మూడు రకాలు కలవు. పచ్చపెసలను వరిధాన్యముతో కలిపి మిశ్రమ పంటగా పండిస్తారు. ధాన్యపు విత్తనాలను జల్లడానికి 10-15 రోజులముందు వీటిని నాటుతారు. జురీలు ఎక్కువ దిగుబడిని ఇస్తాయి. నల్లపెసలను కొండవాలు మెట్టుభూములలో పండిస్తారు.

శనగలను మెట్టుభూములలో పండిస్తారు. బొబ్బర్లు కూడా మెట్టుభూములలోనే సాగుచేయబడుతుంది. ఉలవలను పశుగ్రాసముగా పెంచుతారు; కొంతమంది దీనితో దోశలు కూడా చేస్తారు. ఉలవలనే కుత్తి అనికూడా అంటారు. 'నల్ల ఉలవలు', 'గుఱ్ఱం ఉలవలు' అను రెండు రకాలు ముఖ్యమైనవి.

**నూనెగింజలు :**

నూనెగింజలలో ముఖ్యమైనది వేఱుశనగ. వేఱు శనగలలో 'గుంటశనగలు', 'పేరి శనగలు', 'తెల్లశనగలు',

'ఎఱ్ఱశనగలు' అని నాలుగు స్థానిక రకాలు సేద్యములో ఉన్నాయి. నువ్వులు, ఆముదము, ఆవాలను కూడ నూనెగింజ పంటలుగా పండిస్తారు.

**వ్యాపార పంటలు :**

అడవిదుంపలు. యెల్లగడ్డలు, పసుపు, అడవిపసుపు, నీరుల్లిపాయలు, వెల్లుల్లిపాయలు, ముల్లంగి దుంపలు, చిలగడ దుంపలు, అల్లము మొదలగునవి వ్యాపార పంటలుగ పండిస్తారు. కొందరు పొగాకు సేద్యము కూడా చేస్తారు. ప్రత్తి కూడా గిరిజనుల వ్యవసాయములో ప్రధానమైనదే.

మిరప, చెరుకు, రకరకాల చిక్కుళ్ళు పండించి సమీప సంతలలో అమ్ముతారు. గోగునార, జనపనార, సీసల్ నార, కిట్టనార మొదలగు నారలనిచ్చే పంటలను వ్యాపారము కొరకు పండిస్తారు.

కూరగాయలు, ఆకుకూరలు: కూరగాయలను పంటపొలాలలోను, ఇంటివద్దను పండిస్తారు. తీయగుమ్మడి, బూడిదగుమ్మడి, ఆనప, బీర, కాకర, ఆగాకర, దొండ, దోస, నేతిబీర మొదలగు పాదులను పెంచుతారు.

వంగ, తెల్లవంగ, నీటివంగ అనే మూడు రకాల వంగపంటలను, పెద్దబెండ, ఎఱ్ఱబెండ అనే బెండ రకాలను పండిస్తారు.

ముళ్ళతోటకూర, పెరుగుతోటకూర, చిలకతోటకూర, గోంగూర, బచ్చలికూర గిరిజనులు పెంచే ఆకుకూరలు. చిక్కుడు, సోయాచిక్కుడు, గోరుచిక్కుడు వంటి పాదులను పెంచుతారు.

చాలా రకముల మిరపకాయలను పండిస్తారు. వాటిలో ముఖ్యమైనవి పొడుగుమిరప, చీమమిరప, బోడిమిర్చి, చంటిమిర్చి. వీటిలో చీమమిరప కాయలలో గింజలు తక్కువగా ఉంటాయి, కానీ ఎక్కువ కారమైనది. బోడిమిర్చికాయలు పెద్దవి, ఎక్కువ గింజలు కలవి; తెగుళ్ళను తట్టుకొని మంచి దిగుబడిని ఇస్తుంది.

బోడల్లము, చిరు అల్లము అని రెండు రకాల అల్లములను సేద్యముచేస్తారు. కేబేజ్, ముల్లంగి, టమాటాలను కూడా పండిస్తారు.

**గిరిజన వ్యవసాయ వైశిష్ట్యము**

గిరిజనుల వ్యవసాయ పద్ధతులు ఇతరుల పద్ధతులవలెగాక పర్యావరణ హితమైన వైశిష్ట్యమును కలిగియున్నవి.

**సేంద్రియ వ్యవసాయము :**

గిరిజనులు వ్యవసాయములో పూర్తిగా సేంద్రియ పద్ధతులనే అవలంబిస్తారు; గెత్తము మొదలగు ఎఱువులు సేంద్రియమైనవే. పొలముచుట్టూ కట్టెడి మొక్కల కంచెవలన పంటలను పాడుచేయు కీటకములు ప్రవేశించవు; అంటే రసాయన కీటకసంహార మందులను వాడనేవాడరు.

ప్రభుత్వ వ్యవసాయ శాఖ తొలుతలో కృత్రిమ ఎఱువులను ప్రవేశ పెట్టిననూ క్రమముగా గిరిజనులు సేంద్రియ పద్ధతులవైపే మొగ్గుచూపిరి. కేవలము 2% సాగుభూమిలో మాత్రమే రసాయన ఎఱువుల వాడకము గలదు. వ్యాపార పంట అగు జీడితోటలలో కృత్రిమ ఎఱువుల వాడకము కొనసాగుచున్నది.

ఇంతకుముందే చెప్పిన విధముగా పొలము గట్లు కట్టుటవలన భూసారము, మట్టి కొట్టుకొనిపోవు.

**విత్తన వైవిధ్యము :**

విత్తనాల వైవిధ్యమును కాపాడుటలో గిరిజనులు సలిపిన కృషి గణనీయము. దీని కొఱకు కొన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు చేపట్టి అమలుచేయుచున్న 'విత్తనమిత్ర' కార్యక్రమములు విజయవంతమైనవి. ప్రతీ

సంవత్సరము గిరిజనులు కొన్ని నగరములలో నిర్వహించుచున్న ప్రదర్శనలవలన నగరవాసులలో విత్తన వైవిధ్యము పట్ల చక్కని అవగాహన ఏర్పడి, ఆయా ధాన్య, చిఱుధాన్యములను భుజించుటకు మక్కువ చూపుచున్నారు.

**ముగింపు**

వన్యమృగ వేటతోను, జీవనాధారము, మారక వ్యవసాయము, స్థిర వ్యవసాయము, భూమిని అంచెలుగా చదును చేయుట, గిరిజనుల వ్యవసాయ పంటలు, ధాన్యము, కొఱ్ఱలు, జొన్నలు, రాగులు, కందులు, మినుములు, పెసలు, వేరుశనగ, నువ్వులు ఆముదాలు మొదలగున్నవి.

**ఉపయుక్త గ్రంథాలు**

1. నదీంహస్సైన్, భారతీయ గిరిజనులు
2. డా. మురళీ కృష్ణ, తూర్పు గోదావరి జిల్లా గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన.
3. డా. జర్రా అప్పారావు, విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన
4. డా. మునిరత్నం రెడ్డి, సామాజిక మానవశాస్త్రం (తెలుగు అకాడమీ ప్రచురణ)
5. ఆదివాసీ పదకోశం, సమత-ధాత్రి రీసోర్స్ సెంటర్ ఫర్ ఓమన్ అండ్ చిల్డ్రన్
6. డా. ఎ. చంద్రశేఖరరావు, 'సవర గ్రామర్'.
7. వెంకటరావు. టి, సవరల గిరిజన సరళి
8. సుగాలి సంస్కృతి, భాషా సాహిత్యాలు, సిద్ధాంత గ్రంథం - ఆచార్య ఎం. గోనానాయక్
9. నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం, జీవన చిత్రణ - ఆచార్య సూర్యాధనంజయ్

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు" - శ్రీశ్రీ ఖడ్గసృష్టి - ఒక పరిశీలన



**మాచిరాజు దుర్గ**
తెలుగు ఉపాధ్యాయిని, అన్నవరపు వారి ఉన్నత పాఠశాల, బాపట్ల.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం :**

తెలుగు సాహిత్యంలో మహాకవిగా ప్రసిద్ధి చెందిన శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీగారు) రచించిన ప్రముఖ కవితా సంకలనం "ఖడ్గసృష్టి" ఇది 1996లో ప్రచురితమైనది. మహాప్రస్థానం తర్వాత ఆయన సాహిత్య జీవితంలో అత్యంత ప్రాచుర్యం పొందిన పుస్తకం ఇది. ఇందులో అధివాస్తవికత, మార్క్సిజం మరియు సమకాలీన సామాజిక అంశాల నేపథ్యంలో రాసిన ఎన్నో అద్భుతమైన కవితలు ఉన్నాయి. "మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం" అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ గారు. తెలుగు కవిత్వాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి శ్రీశ్రీ. హిమము అంటే మంచు. సమూహములతో - గుంపు రాశి శ్రీశ్రీ ఎంతోమంది మహానుభావులను హిమసమూహముతో పోల్చాడు.

**కీలక పదాలు :**

విప్లవ భావజాలం, సామాజిక చైతన్యం, శ్రమజీవుల జీవితం, వర్గ పోరాటం, సమానత్వం, యదార్థవాదం, కవి బాధ్యత, ఆలోచనా స్వేచ్ఛ, ప్రజా సాహిత్యం, విప్లవాత్మక దృక్పథం, కవిత్వం ఒక ఆయుధం (ఖడ్గం) అనే భావన, కొత్త ప్రపంచ నిర్మాణం, ఆధునికత - నూతన భావాలు, మనవతా దృక్పథం, వ్యక్తి - సమాజ సంబంధం, రాజకీ చైతన్యం.

**ప్రవేశిక :**

మహాకవి శ్రీశ్రీ రచించిన 'ఖడ్గసృష్టి'లో ఏవి తల్లీ - అనే కవితలో సమాజంలోని పీడితుల, శ్రమజీవుల బాధలను తల్లి ముందు ప్రశ్నల రూపంలో వ్యక్తపరుస్తాడు. 'ఏవి తల్లీ'? అనే పదాన్ని పదే పదే ఉపయోగిస్తూ సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయం, ఆకలి, కష్టాలు గురించి ఆవేదన వ్యక్తం చేస్తాడు. ఈ కవితలో "తల్లి" అనే ప్రతీక ద్వారా దేశం లేదా సమాజంను ఉద్దేశించి మాట్లాడినట్లు భావించవచ్చు.

**విషయ వివరణ :**

మహాకవి శ్రీశ్రీ రచించిన 'ఖడ్గసృష్టి' ఓ అద్భుత రచన. భారతదేశంలో జన్మించి వివిధ రంగాలలో సేవలందించిన మహానుభావులనెందరినో శ్రీశ్రీ గొప్పగా కీర్తించాడు.

'మనవతులగు మహారాజ్ఞులు' నేడు ఎక్కడ ఉన్నారమ్మా అంటాడు.

బౌద్ధమతం స్వీకరించి ఎన్నో మంచి పనులు చేసిన చక్రవర్తి 'అశోకుడు' ఎక్కడమ్మా.

అద్వైత సిద్ధాంతాన్ని స్థాపించి అందరూ సమానమనే ధర్మాన్ని వ్యాప్తి చేసిన 'జగద్గురు శంకరుండు' ఎక్కడమ్మా అని ఆవేదన చెందుతాడు శ్రీశ్రీ.

కొంతమంది రాజుల హయాంలో ఈ దేశం స్వర్ణయుగాలను కూడా చూసింది. ప్రజలు సుఖసంతోషాలతో జీవించారు. దేశంలో శాంతి భద్రతలు, సమానత్వము, సౌభ్రాతృత్వము వెల్లివిరిసినవి. ఆ రోజులు, ఆ పాలకులు ఇప్పుడు కనపడరేమి అంటూ బరువెక్కిన హృదయంతో ప్రశ్నిస్తాడు శ్రీశ్రీ. మహాకవి కాళిదాసు రచనల్లో ఎక్కువగా వర్ణించబడిన ఉజ్జయిని నగరం ఈ రోజున ఏదమ్మా? అని ప్రశ్నిస్తాడు.

> చక్రవర్తి అశోకుడెచ్చట?
> జగద్గురు శంకరుడెచ్చట?
> ......................................
> కాళిదాసు మహాకవీంద్రుని
> కవన వాహినిఓ కరంగిన
> ఉజ్జయిని నేడెక్కడమ్మా
> ఉంది? చూపించు?

**వివరణ :**

రుద్రమదేవి యొక్క పరాక్రమ విశేషాలను శ్రీశ్రీ గుర్తు చేస్తాడు. ఆమె యొక్క వీరత్వాన్ని, దైర్యసాహసాలను యుద్ధ ప్రతిభను ప్రశంసిస్తాడు. ఖడ్గ తిక్కన "కదన కాహళ కహకహ ధ్వనులను" గుర్తు చేసుకుంటాడు. ఆ రోజున అలాంటి వారేరి అని ప్రశ్నిస్తాడు.

> రుద్రమాంబ భద్రకాళీ
> లోచనోజ్జల రోజులేవి?
> ఖడ్గ తిక్కన కదన కాహళ
> కహ కహ ధ్వను లెక్కడమ్మా?

**వివరణ :**

"శ్రీకృష్ణదేవరాయల" బాహు జాగ్రద్భాడబాగ్నులు... అంటూ కృష్ణదేవరాయల యొక్క శక్తి సామర్థ్యాలను కీర్తిస్తాడు. మహాభారతంలో అభిమన్యుడిలాగా పోరాట పటిమ గలిగిన బాలచంద్రుణ్ణి, ప్రజలందరిని సమానంగా చూచి 'చాపకూడు' ఏర్పాటు చేసిన గొప్ప మానవతావాది బ్రహ్మనీయుణ్ణి కీర్తిస్తాడు శ్రీశ్రీ. ఈ రోజున అలాంటి వారేరమ్మా కానరారు అంటూ బాధపడతాడు.

> ఎక్కడమ్మా కృష్ణరాయని
> బాహు జాగ్రద్భాడబాగ్నులు?

బాలచంద్రుని బ్రహ్మనాయని
ప్రాణవాయువు లేమి తల్లీ?

ఆనాటి కళాఖండాలు, అలాంటి వీరవనితలు ఈ కాలంలో ఎక్కడమ్మా అని ప్రశ్నిస్తాడు. షాజహాను అంతఃపురంలోని సింహాసనం ఎక్కడుంది, కోహినూర్ డైమండ్ ఎక్కడ ఉన్నదని అలాంటి విలువైన వస్తువులు ఎక్కడికి పోయాయని కవి ప్రశ్నిస్తున్నాడు.

షాజహానంతఃపురంలో
షడ్పది సింగాన మెక్కడ?
ఝాన్సీలక్ష్మీదేవి ఎక్కడ
సైంధవము నేడు ఏదీ తల్లీ!

**ఉపసంహారం :**

మహాకవి శ్రీశ్రీ సాహిత్యానికి ఉన్న అసలు లక్ష్యాన్ని స్పష్టముగా 'ఖడ్గసృష్టి' ద్వారా తెలియజేశారు. కవిత్వం కేవలం అలంకారమో, వినోదమో కాదు; అది సమాజంలోని అన్యాయాలను నిర్మూలించడానికి ఉపయోగపడే శక్తివంతమైన ఆయుధమని ఆయన ప్రతిపాదించారు. శ్రమజీవుల బాధలను ప్రతిబింబిస్తూ, సమానత్వం మరియు న్యాయంకోసం పోరాడే ధైర్యాన్ని కలిగించే సాధనంగా కవిత్వాన్ని రూపుదిద్దాలని సూచించారు. ఖడ్గసృష్టి కావ్యానికి 1966లో సోవియట్ భూమి నెహ్రూ అవార్డు, 1973లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1979లో శ్రీ రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి మొదటి అవార్డు అందుకున్నారు శ్రీశ్రీ. తెలుగు కవిత్వాన్ని ఖండించి, దీవించి, ఊగించి, శాసించి రక్షించిన మహాకవి శ్రీశ్రీ అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. నేటితరానికి సమాజపు పోకడలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'ఖడ్గసృష్టి' నేటి యువతకు మార్గనిర్దేశకత్వం చూపించే దిక్సూచిగా నిలుస్తుంది అనుటలో ఏమాత్ర సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**


1. శ్రీశ్రీ వ్యాసాలు (ఖడ్గసృష్టి సంకలనం)
2. శ్రీశ్రీ మహాప్రస్థానం
3. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య నాగభూషణం
4. తెలుగు సాహిత్య విమర్శ - విశ్వనాథ సత్యనారాయణ
5. ప్రజా సాహిత్య ఉద్యమ గ్రంథాలు
6. శ్రీశ్రీ సాహిత్య సంపుటాలు
7. తెలుగు అకాడమీ ప్రచురణలు


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** https://www.bhavaveena.com/

# ప్రసార మాధ్యమాల ప్రభావంతో తెలుగు భాషలో వచ్చిన మార్పులు



**చల్లపురం సిందూజ**
తెలుగు సాహిత్య పరిశోధకురాలు, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**సారాంశం :**

మానవ సమాజంలో భావవ్యక్తీకరణకు ప్రధాన సాధనమైన భాష కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఉంటుంది. సమాజంలో సంభవించే సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక మార్పులు భాషను కూడా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా ప్రసార మాధ్యమాల విస్తరణతో తెలుగు భాషలో పదజాలం, వాక్య నిర్మాణం, ఉచ్చారణ, శైలి, మాండలిక ప్రయోగాలు, అన్యభాషా పదాల వినియోగం వంటి అంశాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. రేడియో, టెలివిజన్, వార్తా ఛానళ్లు వంటి మాధ్యమాలు సమాచార ప్రసారంతో పాటు భాషా వికాసానికి కూడా దోహదపడ్డాయి. ఈ వ్యాసంలో భాష స్వరూపం, తెలుగు భాష పరిణామం, ప్రసార మాధ్యమాల్లో వార్తా భాష లక్షణాలు, వివిధ టెలివిజన్ ఛానళ్ల భాషా ప్రయోగాలు, వాటి ప్రభావం వంటి అంశాలను విశ్లేషించడం జరిగింది.

**కీలక పదాలు :**

తెలుగు భాష, ప్రసార మాధ్యమాలు, టెలివిజన్ వార్తలు, ప్రామాణిక భాష, మాండలిక భాష, భాషా పరిణామం.

**పరిచయం :**

భాష మానవుని భావాలను, ఆలోచనలను, అనుభూతులను, అనుభవాలను వ్యక్తీకరించే అత్యంత శక్తివంతమైన సామాజిక సాధనం. మానవ నాగరికత నిర్మాణంలో, సమాజ వికాసంలో, సంస్కృతి పరిరక్షణలో భాష కీలక పాత్ర పోషిస్తుంది. మానవ జీవితంలో అవసరాలు విస్తరించిన కొద్దీ కొత్త భావాలు, కొత్త పదజాలం, కొత్త భాషా శైలులు ఏర్పడుతూ భాష మరింత అభివృద్ధి చెందుతుంది. భాష ప్రధానంగా వాగ్రూపం మరియు లిఖితరూపం అనే రెండు రూపాల్లో అభివృద్ధి చెందింది. కాలక్రమేణా ముద్రణా మాధ్యమాలు, రేడియో, టెలివిజన్, అంతర్జాలం వంటి

ప్రసార మాధ్యమాల ఆవిర్భావంతో భాషా వినియోగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ పరిణామాలు తెలుగు భాష స్వరూపాన్ని ప్రభావితం చేయడంతో పాటు ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా భాషను మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దాయి. ఈ నేపథ్యంలో ప్రసార మాధ్యమాల ప్రభావంతో తెలుగు భాషలో వచ్చిన మార్పులను విశ్లేషించడం ఈ పరిశోధన వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**భాష స్వరూపం, పరిణామం :**

తెలుగు భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన ప్రాచీన, సమృద్ధమైన భాషగా విశిష్ట స్థానాన్ని సంపాదించింది. శాసనాలు, సాహిత్యం, జానపద సంప్రదాయాల ద్వారా తెలుగు భాష క్రమంగా అభివృద్ధి చెందింది. నన్నయ భట్టారకుడు ప్రారంభించిన కావ్యయుగం నుండి తిక్కన, ఎర్రప్రగడ, శ్రీనాథుడు, పోతన వంటి మహాకవుల రచనల ద్వారా తెలుగు భాష సాహిత్యపరంగా పరిపుష్టి చెందింది. అనంతర కాలంలో ప్రబంధ యుగం, భక్తి యుగం, ఆధునిక యుగం వంటి అనేక దశలను అధిగమిస్తూ తెలుగు భాష తన పదసంపదను, శైలిని, భావవ్యక్తీకరణ సామర్థ్యాన్ని విస్తరించుకుంది. ప్రతి యుగం సామాజిక అవసరాలకు అనుగుణంగా తెలుగు భాష కొత్త రూపాలను సంతరించుకొని ప్రజల జీవన విధానంతో మమేకమైంది తెలుగు భాష.

ఆధునిక కాలంలో తెలుగు భాష వికాసానికి వ్యావహారిక భాషోద్యమం, గ్రాంథిక-వ్యావహారిక భాషా వివాదాలు, అధికార భాషా ఉద్యమాలు, విద్యా విస్తరణ, ముద్రణా రంగం, ప్రసార మాధ్యమాల అభివృద్ధి వంటి అనేక అంశాలు దోహదపడ్డాయి. ముఖ్యంగా ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషను ప్రోత్సహించే క్రమంలో వ్యావహారిక తెలుగు ప్రాధాన్యం పెరిగింది. అనంతరం రేడియో, టెలివిజన్, వార్తా పత్రికలు, డిజిటల్ మాధ్యమాల ద్వారా తెలుగు భాష మరింత విస్తృతంగా ప్రజల్లో వ్యాపించింది.

**ప్రసార మాధ్యమాలు – భాషా వికాసం :**

వార్తలు, విద్య, విజ్ఞానం, వినోదం, సామాజిక చైతన్యం వంటి అనేక అంశాలను ప్రజలకు వేగంగా చేరవేయడంలో రేడియో, టెలివిజన్, వార్తాపత్రికలు, డిజిటల్ మాధ్యమాలు విశేష పాత్ర పోషిస్తున్నాయి. ఈ మాధ్యమాల ప్రధాన లక్ష్యం సమాచారాన్ని తక్కువ సమయంలో ఎక్కువ మంది ప్రజలకు స్పష్టంగా, సమర్థవంతంగా చేరవేయడం. ఈ కారణంగా ప్రసార మాధ్యమాల్లో ఉపయోగించే భాష సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించబడుతుంది. క్లిష్టమైన వ్యాకరణ నిర్మాణాలు, దీర్ఘ సమాసాలు, సంక్లిష్ట పదజాలానికి బదులుగా సరళమైన, వ్యావహారికమైన భాషను ఉపయోగించడం ద్వారా సమాచార ప్రసారం మరింత సులభంగా మారింది. టెలివిజన్ వార్తలు ఒకేసారి వినిపించబడే మాధ్యమం కావడంతో ప్రేక్షకుడికి మళ్లీ చదివే అవకాశం ఉండదు. అందువల్ల వార్తా రచయితలు చిన్న వాక్యాలు, సరళమైన పదజాలం, స్పష్టమైన భావవ్యక్తీకరణను అనుసరిస్తారు. ప్రసార మాధ్యమాల అభివృద్ధితో తెలుగు భాషలో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

ఈ విధంగా ప్రసార మాధ్యమాలు తెలుగు భాషా వికాసానికి, పదసంపద విస్తరణకు, భాషా శైలి ఆధునీకరణకు మరియు ప్రజల్లో భాషాపట్ల అవగాహన పెంపొందించడానికి విశేషంగా దోహదపడ్డాయని చెప్పవచ్చు.

**వార్తా మాధ్యమాల్లో తెలుగు భాషా మార్పులు :**

టెలివిజన్ ఆవిర్భావం తెలుగు వార్తా ప్రసార రంగంలో ఒక నూతన యుగానికి నాంది పలికింది. ప్రారంభ దశలో రేడియో, దూరదర్శన్ వంటి ప్రభుత్వ ప్రసార మాధ్యమాలలో వార్తలను ప్రధానంగా గ్రాంథిక తెలుగులో ప్రసారం చేసేవారు. ఈ భాష వ్యాకరణబద్ధంగా, సాహిత్యపరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ, సాధారణ ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా ఉండేది కాదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రాంథిక భాషలో ప్రసారమయ్యే

వార్తలను సులభంగా గ్రహించలేకపోయేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రసార సంస్థలు కాలానుగుణంగా వార్తా భాషలో మార్పులు చేపట్టాయి.

ప్రైవేట్ టెలివిజన్ వార్తా ఛానళ్ల ఆవిర్భావంతో తెలుగు వార్తా భాషలో వ్యావహారికతకు అధిక ప్రాధాన్యం లభించింది. వార్తలు అన్ని వర్గాల ప్రేక్షకులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలనే ఉద్దేశంతో గ్రాంథిక పదజాలానికి బదులుగా నిత్యజీవితంలో ప్రజలు ఉపయోగించే వ్యావహారిక పదాలను వినియోగించడం ప్రారంభమైంది. క్లిష్టమైన సమాసాలు, అలంకారిక భాషకు బదులుగా సరళమైన వాక్య నిర్మాణం ప్రాధాన్యం పొందింది. దీనివల్ల వార్తలు ప్రజలకు మరింత చేరువయ్యాయి మరియు వార్తా ప్రసారాల ప్రభావం కూడా పెరిగింది.

ప్రసార మాధ్యమాల భాషలో ప్రధానంగా మూడు లక్షణాలు కనిపిస్తాయి. అవి వ్యావహారిక భాషకు ప్రాధాన్యం ఇవ్వటం, చిన్న వాక్యాల వినియోగం, అన్యభాషా పదాల ప్రవేశం.

**వ్యావహారిక భాషకు ప్రాధాన్యం :**

వ్యావహారిక భాషకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల తెలుగు భాషలో ప్రజాస్వామ్య ధోరణి మరింత బలపడింది. వార్తా ఛానళ్లు ప్రాంతీయ పదాలను, సందర్భానుసారంగా మాండలిక ప్రయోగాలను కూడా ఉపయోగించడం ప్రారంభించాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల భాషా ప్రత్యేకతలు వార్తా ప్రసారాల్లో ప్రతిబింబించడం ద్వారా ప్రాంతీయ భాషా వైవిధ్యానికి గుర్తింపు లభించింది. అందువల్ల ఆధునిక తెలుగు వార్తా మాధ్యమాల విజయానికి వ్యావహారిక భాష ప్రధాన ఆధారంగా నిలిచిందని చెప్పవచ్చు. ప్రేక్షకులందరికీ సులభంగా అర్థమయ్యే భాషను ఉపయోగించడం వార్తా ఛానళ్ల ముఖ్య లక్ష్యమైంది.

**చిన్న వాక్యాల వినియోగం :**

టెలివిజన్ వార్తా ప్రసారాల్లో చిన్న వాక్యాల వినియోగం ఒక ముఖ్యమైన భాషా లక్షణంగా అభివృద్ధి చెందింది. ముద్రిత పత్రికల మాదిరిగా టెలివిజన్ వార్తలను ప్రేక్షకులు మళ్లీ చదివే అవకాశం ఉండదు. వార్తలు ఒక్కసారి మాత్రమే వినిపిస్తాయి. అందువల్ల వార్తలను వినే సమయంలోనే ప్రేక్షకుడు పూర్తి భావాన్ని గ్రహించగలిగేలా వాక్య నిర్మాణం ఉండాలి. ఈ కారణంగా వార్తా రచయితలు పొడవైన, క్లిష్టమైన వాక్యాల కంటే చిన్న, సరళమైన, స్పష్టమైన వాక్యాలను ఉపయోగించడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఈ విధమైన రచనా శైలి వార్తల విశ్వసనీయతను పెంచడమే కాకుండా ప్రేక్షకుల ఆసక్తిని కూడా నిలబెడుతుంది.

చిన్న వాక్యాల వినియోగం వల్ల వార్తా భాష మరింత సహజంగా, స్పష్టంగా, సులభగ్రాహ్యంగా మారింది. ముఖ్యంగా అత్యవసర వార్తలు, ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, రాజకీయ పరిణామాలు, క్రీడా ఫలితాలు వంటి సందర్భాల్లో సంక్షిప్తమైన వాక్యాలు సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేస్తాయి. వార్తా వాచకుడి ఉచ్చారణ కూడా చిన్న వాక్యాల వల్ల స్పష్టంగా వినిపిస్తుంది. ప్రేక్షకులు ఎటువంటి అయోమయం లేకుండా వార్తల సారాంశాన్ని వెంటనే అర్థం చేసుకోగలుగుతారు. ఈ విధంగా వాక్య నిర్మాణం టెలివిజన్ వార్తా భాషకు ప్రత్యేక లక్షణంగా మారి తెలుగు వార్తా రచనలో సరళత, నిరాడంబరత, సమర్థవంతమైన సమాచార ప్రసారానికి దోహదపడింది.

**అన్యభాషా పదాల ప్రవేశం :**

ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, సమాచార విప్లవం ప్రభావంతో తెలుగు భాషలో అన్యభాషా పదాల వినియోగం గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఆంగ్ల భాష ప్రపంచవ్యాప్తంగా సమాచార, విద్య, సాంకేతిక రంగాల్లో ప్రాముఖ్యతను సంతరించుకోవడంతో అనేక ఆంగ్ల పదాలు తెలుగు దైనందిన వ్యవహార భాషలో స్థిరపడ్డాయి. ''పార్క్'', ''లాక్'', ''డోర్'', ''సర్జరీ'', ''బ్యాంక్'', ''కంప్యూటర్'', ''మొబైల్'', ''ఇంటర్నెట్'' వంటి పదాలు నేడు ప్రజల

నిత్యజీవితంలో సహజమైన తెలుగు పదాల మాదిరిగానే ఉపయోగించబడుతున్నాయి. వీటికి సమానార్థకమైన తెలుగు పదాలు ఉన్నప్పటికీ ప్రజలలో ఎక్కువగా ప్రచారంలో ఉన్న ఆంగ్ల పదాలనే వార్తా మాధ్యమాలు కూడా వినియోగించడం ప్రారంభించాయి.

వార్తా మాధ్యమాల ప్రధాన లక్ష్యం సమాచారాన్ని సులభంగా, స్పష్టంగా ప్రజలకు చేరవేయడం కావడంతో ప్రజలకు ఇప్పటికే పరిచయమైన అన్యభాషా పదాలను అవసరమైన సందర్భాల్లో స్వీకరించడం సహజ పరిణామంగా మారింది. ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక, వైద్య, క్రీడా, ఆర్థిక రంగాలకు సంబంధించిన వార్తల్లో ఆంగ్ల పదాల వినియోగం ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఈ ధోరణి ఒకవైపు ఆధునిక భావాలను త్వరగా వ్యక్తీకరించడానికి దోహద పడుతున్నప్పటికీ మరోవైపు స్వచ్ఛమైన తెలుగు పదాల వినియోగం తగ్గిపోతుందనే ఆందోళనను కూడా కలిగిస్తోంది. అందువల్ల వార్తా మాధ్యమాలు ప్రజలకు సుపరిచితమైన పదాలను ఉపయోగిస్తూనే సాధ్యమైనంత వరకు తెలుగు పారిభాషిక పదాలను ప్రోత్సహించడం ద్వారా భాషా స్వరూపాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

**వివిధ టెలివిజన్ ఛానళ్ల భాషా ప్రయోగాలు :**

తెలుగు టెలివిజన్ వార్తా రంగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ వివిధ వార్తా ఛానళ్లు తమ లక్ష్య ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకమైన భాషా శైలిని అవలంబించాయి. వార్తల స్వభావం, ప్రసార విధానం, ప్రాంతీయ అవసరాలు, ప్రేక్షకుల అభిరుచులు, సామాజిక పరిస్థితులను అనుసరించి ప్రతి ఛానల్ తనదైన భాషా ప్రయోగాలను అభివృద్ధి చేసుకుంది. ఫలితంగా ప్రామాణిక తెలుగు, వ్యావహారిక తెలుగు, ప్రాంతీయ మాండలికాలు, అన్యభాషా పదాలు, కొత్త పారిభాషిక పదజాలం వంటి అనేక భాషా లక్షణాలు టెలివిజన్ వార్తా ప్రసారాల్లో కనిపిస్తున్నాయి. ఈ భాషా వైవిధ్యం తెలుగు వార్తా భాషను తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

ఈటీవీ - ఈటీవీ తెలుగు వార్తా ప్రసార రంగంలో భాషా ప్రామాణికతకు, అచ్చ తెలుగు పదాల వినియోగానికి విశేష ప్రాధాన్యం ఇచ్చిన ఛానల్‌గా గుర్తింపు పొందింది. ముఖ్యంగా ఆంగ్ల పదాలకు బదులుగా తెలుగు పదాలను ఉపయోగించే ప్రయత్నం చేయడం ఈటీవీ ప్రత్యేకతగా నిలిచింది. "చరవాణి", "అంతర్జాలం", "దస్త్రం", "దైనందిని", "శిష్టాచారం" వంటి పదాలను వార్తా ప్రసారాల ద్వారా విస్తృతంగా ప్రజల్లో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది. అదే విధంగా వార్తా శీర్షికలు, ప్రత్యేక కార్యక్రమాల పేర్లు, ప్రకటనలు, వార్తా కథనాల్లో కూడా వీలైనంత వరకు స్వచ్ఛమైన తెలుగు పదజాలాన్నే ఉపయోగించడం ద్వారా తెలుగు భాషా పరిరక్షణకు ఈటీవీ కృషి చేసింది.

ఈటీవీ వార్తా భాషలో సరళత, స్పష్టత, ప్రామాణికత అనే లక్షణాలు ప్రధానంగా కనిపిస్తాయి. ప్రేక్షకులందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా వార్తలను రూపొందించడంతో పాటు భాషా ప్రమాణాలను కూడా కాపాడేందుకు ఈటీవీ ప్రత్యేక శ్రద్ధ చూపింది. "తాజా వార్తలు", "ప్రశ్నోత్తరాలు" వంటి శీర్షికలను కూడా స్వచ్ఛమైన తెలుగు భాషలో రూపొందించడం ద్వారా తెలుగు పదసంపదను ప్రజలకు మరింత చేరువ చేసింది. ఈ విధంగా ఈటీవీ తెలుగు వార్తా ప్రసారాల్లో భాషా స్వచ్ఛత, ప్రామాణికత, పదసంపద విస్తరణకు దోహదపడిన ప్రముఖ వార్తా ఛానల్‌గా నిలిచింది.

టీవీ9 - టీవీ9 తెలుగు వార్తా రంగంలో ఆధునిక వార్తా ప్రసార శైలికి నాంది పలికిన ప్రముఖ ఛానళ్లలో ఒకటి. ఈ ఛానల్ ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకొని వేగవంతమైన, ఆకర్షణీయమైన, చైతన్యవంతమైన భాషను అవలంబించింది. సంప్రదాయ వార్తా భాషకు భిన్నంగా తెలుగు-ఆంగ్ల మిశ్రమ పదజాలాన్ని విస్తృతంగా ఉపయోగించడం టీవీ9 ప్రత్యేకతగా నిలిచింది. వార్తా శీర్షికల్లో కొత్త పదబంధాలు, సందర్భానుసారంగా ఆంగ్ల పదాల వినియోగం, సంక్షిప్తమైన వాక్య నిర్మాణం, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే శైలి ప్రధానంగా కనిపిస్తాయి.

అంతేకాకుండా, సినిమా సంభాషణలను తలపించే పదప్రయోగాలు, భావోద్వేగాన్ని పెంచే శీర్షికలు, వేగవంతమైన వ్యాఖ్యాన శైలి ద్వారా వార్తలను మరింత ఆసక్తికరంగా ప్రజలకు అందించే ప్రయత్నం చేసింది. టీవీ9 అనుసరించిన ఈ భాషా శైలి ఆధునిక ప్రేక్షకులను ముఖ్యంగా యువతను వార్తల వైపు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించింది. ఒకవైపు వార్తా ప్రసారాలను ప్రజాదరణ పొందేలా చేసినప్పటికీ మరోవైపు తెలుగు భాషా స్వచ్ఛత, ప్రామాణికత, వ్యాకరణ పరిరక్షణ వంటి అంశాలపై చర్చలకు కూడా దారితీసింది. అయినప్పటికీ ఆధునిక తెలుగు వార్తా భాషలో కొత్త పదప్రయోగాలు, ఆకర్షణీయమైన వార్తా శీర్షికలు, సమకాలీన భాషా శైలిని ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో టీవీ9 తనదైన ముద్రను వేసిందని చెప్పవచ్చు.

**తెలంగాణ ఛానళ్లు :**

గతంలో తెలుగు వార్తా మాధ్యమాల్లో ప్రధానంగా ప్రామాణిక భాషకే ప్రాధాన్యం ఉండేది. అయితే ఈ ప్రాంతీయ ఛానళ్లు తెలంగాణ ప్రజల దైనందిన జీవితంలో వినిపించే మాండలికాన్ని వార్తా భాషలో ప్రవేశపెట్టి ఒక కొత్త ధోరణికి శ్రీకారం చుట్టాయి. ప్రజలు మాట్లాడే భాషలోనే వార్తలను అందించడం వల్ల ప్రేక్షకులకు వార్తలు మరింత సహజంగా, సన్నిహితంగా అనిపించాయి. "చేసింద్రు", "చెప్పింద్రు", "వచ్చింద్రు", "పోయింద్రు" వంటి తెలంగాణ మాండలిక పదప్రయోగాలను వార్తల్లో వినియోగించడం ద్వారా ప్రాంతీయ భాషకు గౌరవం తీసుకువచ్చాయి. ముఖ్యంగా వి6 ఛానల్ ప్రసారం చేసిన "తీన్మార్ వార్తలు" కార్యక్రమం తెలంగాణ యాసను, స్థానిక పదజాలాన్ని ప్రజాదరణ పొందేలా చేసి వార్తా ప్రసారాల్లో మాండలిక భాషకు ప్రత్యేక గుర్తింపును కల్పించింది.

తెలంగాణ ప్రాంతీయ ఛానళ్ల భాషా ప్రయోగాలు కేవలం వార్తల ప్రసారానికే పరిమితం కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, స్థానిక భావవ్యక్తీకరణను కూడా ప్రతిబింబించాయి. ఈ ఛానళ్లు తెలంగాణ మాండలికాన్ని సహజంగా వినియోగించడం ద్వారా స్థానిక ప్రజల్లో భాష పట్ల ఆత్మగౌరవాన్ని పెంపొందించాయి. అదే సమయంలో ప్రామాణిక తెలుగు భాషతో పాటు ప్రాంతీయ మాండలికాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని సమాజానికి తెలియజేశాయి. అందువల్ల వి6, T-News వంటి తెలంగాణ ప్రాంతీయ ఛానళ్లు వార్తా ప్రసారాల్లో తెలంగాణ మాండలికానికి స్థానం కల్పించి తెలుగు భాష వైవిధ్యాన్ని పరిరక్షించడంలో మరియు ప్రాంతీయ భాషా సంస్కృతిని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశాయని చెప్పవచ్చు.

**భాషా శైలిలో వచ్చిన మార్పులు :**

ప్రసార మాధ్యమాల అభివృద్ధితో తెలుగు వార్తా భాషలో అనేక శైలీ పరమైన మార్పులు చోటుచేసుకున్నాయి. సమాచారాన్ని వేగంగా, స్పష్టంగా, ప్రభావవంతంగా ప్రజలకు చేరవేయాలనే అవసరం కారణంగా వార్తా భాష సంప్రదాయ గ్రాంథిక శైలికి భిన్నంగా రూపుదిద్దుకుంది. ఈ మార్పులు భాషను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ఆధునిక సమాచార అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాయి. మొదటిగా సరళమైన వాక్య నిర్మాణం వార్తా భాషలో ప్రధాన లక్షణంగా మారింది. టెలివిజన్ వార్తలు ఒకసారి మాత్రమే ప్రసారమవుతాయి కాబట్టి ప్రేక్షకుడు వెంటనే అర్థం చేసుకునే విధంగా చిన్న, స్పష్టమైన వాక్యాలను ఉపయోగించడం ప్రారంభమైంది. అలాగే మాట్లాడే భాషకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల గ్రాంథిక శైలికి బదులుగా వ్యావహారిక తెలుగు విస్తృతంగా వినియోగంలోకి వచ్చింది. దీనివల్ల వార్తలు అన్ని వర్గాల ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా మారాయి.

అదేవిధంగా ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక అభివృద్ధి ప్రభావంతో ఆంగ్ల పదాల మిశ్రమ వినియోగం వార్తా భాషలో సాధారణమైంది. మరోవైపు కొత్త భావాలకు అనుగుణంగా కొత్త పారిభాషిక పదాల సృష్టి కూడా చోటుచేసుకుంది. "చరవాణి", "అంతర్జాలం", "దస్త్రం" వంటి తెలుగు పదాలను ప్రసార మాధ్యమాలు ప్రాచుర్యంలోకి తీసుకువచ్చాయి. అదనంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడానికి వార్తా శీర్షికల్లో ఆకర్షణీయమైన పదబంధాలు ఉపయోగించడం ఒక

ప్రత్యేక శైలిగా మారింది. కొన్నిచానళ్లు సంక్షిప్తమైన, ప్రభావవంతమైన, సందర్భోచితమైన శీర్షికలను ఉపయోగించగా మరికొన్ని సంచలనాత్మకమైన పదప్రయోగాలను కూడా అనుసరించాయి. అలాగే వార్తల ప్రభావాన్ని పెంచడానికి అలంకారాల వినియోగం, ఉపమానాలు, రూపకాలు, అనుప్రాస వంటి భాషా అలంకారాలను సందర్భానుసారంగా వినియోగించడం కనిపిస్తుంది.

**ప్రసార మాధ్యమాల ప్రభావం :**

ప్రసార మాధ్యమాలు తెలుగు భాష వికాసంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించాయి. రేడియో,టెలివిజన్, వార్తాపత్రికలు, డిజిటల్ మీడియా వంటి ప్రసార సాధనాల ద్వారా తెలుగు భాష విస్తృత ప్రజాదరణ పొందింది. ఒకప్పుడు ప్రాంతీయంగా మాత్రమే పరిమితమైన తెలుగు భాష నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే మాధ్యమంగా అభివృద్ధి చెందింది. ప్రజలు మాట్లాడే భాష కూడా వార్తా భాషగా గుర్తింపు పొందింది. అదేవిధంగా ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాలకు సంబంధించిన భావాలను తెలుగులో వ్యక్తీకరించడానికి అనేక కొత్త పారిభాషిక పదాలు రూపొందించబడ్డాయి.

మరోవైపు ప్రసార మాధ్యమాలు ప్రాంతీయ భాషా వైవిధ్యానికి కూడా ప్రాధాన్యం కల్పించాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతీయ చానళ్లు తెలంగాణ మాండలికాన్ని వార్తా భాషలో వినియోగించడం ద్వారా ప్రాంతీయ యాసలకు, స్థానిక పదజాలానికి గౌరవాన్ని తీసుకువచ్చాయి. ఈ క్రమంలో తెలుగు భాష కూడా ఆధునిక అవసరాలకు అనుగుణంగా తన పదసంపదను, శైలిని, భావవ్యక్తీకరణను విస్తరించుకొని మరింత సమర్థవంతమైన సమాచార భాషగా అభివృద్ధి చెందింది.

ప్రసార మాధ్యమాలు తెలుగు భాష అభివృద్ధికి విశేషంగా దోహదపడినప్పటికీ వాటి ప్రభావంతో కొన్ని ప్రతికూల ధోరణులు కూడా ఏర్పడ్డాయి. అనేక సందర్భాల్లో తెలుగు పదాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటికి బదులుగా ఆంగ్ల పదాలను ఉపయోగించడం సాధారణంగా మారింది. ఫలితంగా తెలుగు పదసంపద వినియోగం తగ్గిపోవడంతో పాటు యువతలో మిశ్రమ భాష వాడకం పెరుగుతోంది. ఈ ధోరణి భాషా స్వచ్ఛతను కొంతవరకు దెబ్బతీస్తోందని భాషా పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా అన్యభాషా పదాలను అవసరానికి మించి ఉపయోగించడం వల్ల తెలుగు వాక్య నిర్మాణంపై కూడా ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితి భాషా ప్రమాణాలను క్రమంగా బలహీనపరిచే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రసార మాధ్యమాల్లో మరో ముఖ్యమైన మార్పు సంచలనాత్మక శీర్షికల పెరుగుదల. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడానికి అనేక వార్తా ఛానళ్లు భావోద్వేగాలను రెచ్చగొట్టే, ఉత్కంఠను పెంచే శీర్షికలను ఉపయోగిస్తున్నాయి. కొన్నిసార్లు వార్తలోని అసలు విషయాన్ని కంటే శీర్షికనే ఎక్కువ సంచలనాత్మకంగా రూపొందించడం కనిపిస్తుంది. ఈ విధమైన శైలి కొంతమంది ప్రేక్షకులను ఆకర్షించినప్పటికీ, భాషా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఇంకొక ముఖ్యమైన ప్రతికూల అంశం స్వచ్ఛమైన తెలుగు పదాల వినియోగం తగ్గిపోవడం. తెలుగు భాషలో సమానార్థక పదాలు ఉన్నప్పటికీ, అనేక వార్తా మాధ్యమాలు ఆంగ్ల పదాలను నేరుగా ఉపయోగించడం వల్ల స్వదేశీ పదాలు క్రమంగా వాడుకలో నుంచి దూరమవుతున్నాయి. ఈటీవీ వంటి కొన్ని ఛానళ్లు తెలుగు పారిభాషిక పదాలను ప్రోత్సహించినప్పటికీ, చాలా వార్తా ఛానళ్లు ప్రజలకు సుపరిచితమైన ఆంగ్ల పదాలనే ఎక్కువగా వినియోగిస్తున్నాయి. అందువల్ల ఆధునిక అవసరాలకు అనుగుణంగా భాషను అభివృద్ధి చేస్తూనే ప్రామాణిక తెలుగు పదాల వినియోగాన్ని ప్రోత్సహించడం, సమాచార నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రసార మాధ్యమాల బాధ్యతగా భావించాలి.

**ముగింపు :**

భాష సమాజానికి ప్రతిబింబం. సమాజంలో వచ్చిన మార్పులను భాష స్వీకరించినట్లే, ప్రసార మాధ్యమాలు

కూడా తెలుగు భాషను కొత్త దిశలో నడిపించాయి. ఒకవైపు వ్యావహారిక భాషను ప్రజలకు చేరువ చేసి సమాచార ప్రసారాన్ని సులభతరం చేశాయి. మరోవైపు ఆంగ్ల పదాల మిశ్రమం, సంచలనాత్మక భాషా ప్రయోగాలు వంటి సవాళ్లను కూడా తీసుకొచ్చాయి. అయినప్పటికీ తెలుగు భాష అభివృద్ధిలో ప్రసార మాధ్యమాల పాత్ర విశేషమైనది. భవిష్యత్తులో ఆధునిక అవసరాలకు అనుగుణంగా స్వచ్ఛమైన, సులభమైన, ప్రామాణికమైన తెలుగు భాషను ప్రోత్సహించడం ప్రసార మాధ్యమాల బాధ్యతగా నిలవాల్సిన అవసరం ఉంది.

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. అనంతరామశాస్త్రి నేతి, ఆధునిక తెలుగు భాషాశాస్త్ర విజ్ఞానం.
2. భద్రిరాజు కృష్ణమూర్తి, తెలుగు భాషా చరిత్ర , పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం -- హైదరాబాద్.
3. వెలమల సిమ్మన్న , తెలుగు భాషా చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ , విజయవాడ
4. దుర్గం రవీందర్ , తెలుగు జర్నలిజం , పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం -- హైదరాబాద్.
5. టీవీ9, ఈటీవీ, వీ6 మీడియా కథనాలు.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఆహ్వాన పత్రిక – కథా సమీక్ష



గుండు సరిత

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**పరిచయం:**

ఇల్లిందల సరస్వతీ దేవి రచించిన తులసీదళాలు కథా సంపుటిలోనిది ఆహ్వానపత్రిక కథ. తులసీదళాలు కథాసంపుటి 1994లో ప్రచురించబడింది. ఈ సంపుటిలో 108 కథలు ఉన్నాయి. ఈ కథలోని సంఘటన 1935వ సంవత్సరంలో జరిగినట్లు తెలియజేశారు రచయిత్రి.

**కథ సంక్షిప్తరూపం:**

రెండు పెళ్ళిళ్ళు చేసుకొని ఇద్దరు భార్యలను క్షోభకు గురిచేసి ముచ్చటగా మూడవ పెళ్ళి చేసుకోవడానికి సిద్ధమై మొదటి భార్యకు మళ్ళీ భార్యస్థానాన్ని పూరించమని అగ్నిసాక్షిగా పెళ్ళి చేసుకున్న భార్యగా బాధ్యత వహించమని సంసారాన్ని చక్కదిద్దుకొమ్మని మనోరంజన్ వినయమణికి ఉత్తరం రాయగా, చిన్న పొరపాటు జరిగిందని భార్యను చెట్టుకు కట్టేసి కొట్టి తల్లి సహాయంతో ఒంటినిండా వాతలుపెట్టి అవి ఎవరికీ కనిపించకుండా మీద తాటాకులు కప్పి కాళ్ళతో తన్నుకుంటూ పోయిన భర్త బారి నుండి రక్షించటానికి చుట్టుపక్కలవారు వినయమణి తల్లిదండ్రులకు టెలిగ్రాం ఇస్తే వారు వచ్చి పోలీసుల సహాయంతో కూతుర్ని తీసుకెళ్ళి చదివిస్తే చదువుకొని ప్రయోజకురాలై ఉపాధ్యాయ వృత్తిని చేసుకుంటూ బ్రతుకుతున్న వినయమణి తనను తల్లిదండ్రులు తీసుకెళుతుంటే కిటికీలో నుండి చూస్తూ ఏమీ చేయలేని భర్త మళ్ళీ తన జీవితంలోకి ఆహ్వానిస్తూ రాసిన ఉత్తరానికి బదులు ఇవ్వడం కూడా ఇష్టం లేదని విద్యార్థులనే తన పిల్లలుగా భావించి వారిని తీర్చిదిద్దడానికే బ్రతుకుతాననే నిర్ణయాన్ని తీసుకుంది.

**కథా విశ్లేషణ:**

వాస్తవ సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని రచనలు చేశానని తెలియజేసిన రచయిత్రిగారు ఈ కథలోని సంఘటన 1935వ సంవత్సరంలో జరిగినట్లుగా తెలియజేశారు.

సమాజంలోని మహిళల స్థితిగతులను, పితృస్వామ్య వ్యవస్థలోని లోపాలను ఒక మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ ఎలా చైతన్యవంతంగా ఎదగగలిగిందో ఈ కథలో అద్భుతంగా చిత్రించారు రచయిత్రి. వినయమణి అనే ఒక ఉపాధ్యాయురాలి పాత్ర ద్వారా సమాజం విధించే కట్టుబాట్లను, అత్త, భర్త పేరిట జరిగే హింసను ఎదిరించి స్వతంత్ర జీవనాన్ని ఎలా సాగించవచ్చో ఈ కథ నిరూపిస్తుంది.

**వినయమణికి ఉత్తరం అందడం:**

వినయమణి ఒక హైస్కూలు టీచరుగా పని చేస్తూ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతుంటుంది. శీతాకాలం ఎండలో కూర్చొని విద్యార్థుల పరీక్షపత్రాలు దిద్దుకుంటున్న సమయంలో ఆమెకు తన తమ్ముడు వెంకట రమణ ద్వారా ఒక ఉత్తరం అందుతుంది. ఆ ఉత్తరం చదవగానే ఆమెకు తన గత జీవితపు చేదు జ్ఞాపకాలు గుర్తుకువచ్చాయి.

**వినయమణి గతజీవితపు చేదు జ్ఞాపకాలు:**

1935వ సంవత్సరంలో వినయమణికి మనోరంజన్‌తో వివాహం జరుగుతుంది. కానీ ఆ వివాహం ఆమె జీవితానికి దు:ఖాన్నే మిగిల్చింది. ఒక చిన్న పొరపాటు జరిగిందనే నెపంతో, మనోరంజన్ ఆమెను పెరట్లోని చెట్టుకు కట్టేసి కదలకుండా గట్టిగా పట్టుకోగా, అతని తల్లి పొయ్యిలో ఇనుపచువ్వను కాల్చి వినయమణి ఒంటినిండా వాతలు పెడుతుంది. ఆమె అరుపులు, కేకలు ఇరుగు పొరుగు వారికి వినపడకుండా ఉండటానికి ఒంటి మీద అరటి ఆకులు కప్పి, కేకలు ఇరుగు పొరుగు వారికి వినపడకుండా ఉండటానికి ఒంటి మీద అరటి ఆకులు కప్పి మనోరంజన్ లోపలికి వెళ్ళి తలుపులు వేసుకుంటాడు.

**పొరుగువారి సహాయం:**

వినయమణి ఇంటి పొరుగువారు ఈ దారుణాన్ని భరించలేక వినయమణి తల్లిదండ్రులకు అర్జెంట్ టెలిగ్రామ్ ఇవ్వడంతో వారు పోలీసుసహాయంతో వచ్చి ఆ స్థితిలో ఉన్న ఆమెను రక్షించి తమ ఇంటికి తీసుకెళతారు.

**తల్లిదండ్రులు దారి చూపించడం:**

వినయమణి తల్లిదండ్రులు పరువు కోసం కోర్టుల చుట్టూ తిరగలేదు, కానీ వినయమణికి భవిష్యత్తులో ఆర్థిక భద్రతను అందించాలనే ఉద్దేశంతో ఆమెకు ముందుగా తమ ఇంట్లోనే ఒక ప్రత్యేకంగా గది కట్టించి చదువుకొనేటట్లు ఏర్పాటు చేస్తారు. చదువుకొని ఏదైనా ఉద్యోగం సంపాదిస్తే ఆర్థికంగా భద్రత వస్తుంది. తన కాళ్ళ మీద తాను నిలబడుతుంది. అప్పుడు తామున్నా లేకున్నా తన జీవితాన్ని తానే సరిదిద్దుకోగలదు అనే భరోసాతో ఆమెకు చదువు చెప్పించారు.

**వినయమణి తన జీవితాన్ని తాను తీర్చిదిద్దుకోవడం:**

తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతో తన భవిష్యత్ ప్రణాళికను తానే నిర్మించుకుంది. భర్త తీసుకెళ్ళడం లేదని కాని, రావడం లేదని కాని లేక మరో వివాహం గురించి కాని ఆమె ఆలోచించలేదు. నిరాశ నిస్పృహలతో కృంగిపోలేదు. తన దృష్టిని అంతా చదువు మీద లగ్నం చేసింది. పట్టుదలతో చదివి ఉద్యోగం సంపాదించుకొని తన జీవనమార్గాన్ని తానే నిర్ధేశించుకుంది.

**మనోరంజన్ లేఖ రాయడానికి కారణం:**

పద్దెనిమిది సంవత్సరాల తర్వాత మనోరంజన్ వినయమణికి లేఖ రాస్తాడు. అతని తల్లి బలవంతం మీద నంగి మాటల పిల్లను రెండవ వివాహం చేసుకుంటాడు. ఐదుగురు పిల్లలకు తండ్రి అవుతాడు. రెండవ భార్యకు నాలుగు రోజులు జ్వరం వచ్చి కంటిచూపు పోవడమే కాకుండా ముఖం వికృతమవుతుంది. ఆమె ఇల్లు చూసుకోలేకపోవడం, తల్లి ముసలిదైపోవడంతో సంపాదన పరుడైనప్పటికి, మనోరంజన్ నిస్సహాయుడిగా మారిపోతాడు. వినయమణి వస్తే వండిపెడుతుందనే స్వార్థంతోనే వినయమణిని తిరిగి రమ్మంటూ లేఖ రాస్తాడు.

**మనోరంజన్ రాసిన లేఖలో ప్రతిబింబించిన పురుషాధిక్య భావజాలం:**

తాను అగ్నిసాక్షిగా మంగళసూత్రం కట్టిన భర్తనని కాబట్టి సంసారాన్ని చక్కదిద్దే బాధ్యత భార్యగా వినయమణిదేనని వాదిస్తాడు. ఉపాధ్యాయులను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పోల్చారని తప్పులను దిద్దడమే గురువుల బాధ్యత అని కాబట్టి సంసారాన్ని చక్కదిద్దాలని నీతులు చెప్తాడు.

తాను కోపంతో వెళ్ళిపోమన్నా వెళ్ళిపోవాలా అని ప్రశ్నిస్తూ తమ మధ్య గల సంబంధం అగ్నిసాక్షిగా జరిగిందని దాని కంటే చట్టం గొప్ప కాదని వాదిస్తాడు.

వినయమణిని శిక్షించింది తానే అయినా అతనే బాధితుడని ఆమె తనకు అన్యాయం చేసి వెళ్ళిపోయిందనే భావన ఉత్తరాలలో కనిపించేటట్లు దీనంగా రాస్తాడు.

**వినయమణి ఆలోచనా విధానం:**

అత్తగారింట్లో ఉంటే ఒక్కరోజు కూడా ప్రేమగా మాట్లాడని వ్యక్తి, క్రూరంగా హింసించి తనపై నిందలు వేసిన వ్యక్తి, తాను వెళ్ళి పోతుంటే ఏమీ పట్టనట్లున్న శాడిస్టుభర్త మనోరంజన్ రాసిన స్వార్థపూరితమైన లేఖను చదివి ఎటువంటి భయాందోళనలకు గురికాలేదు. సరికదా అతడు పంపిన ఉత్తరాలను ఎప్పటికప్పుడు పొయ్యిలో వేసి నీళ్ళు కాచుకుంటుంది. తర్వాత పంపిన ఉత్తరాలను కనీసం తీసుకోవడానికి కూడా ఇష్టపడలేదు. నీవు రాకపోతే మళ్ళీ పెళ్ళి చేసుకుంటానని రెచ్చగొట్టినా, నీవేమైనా పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నావా అని రెచ్చగొట్టేటట్లు ఉత్తరాలు రాసినా ఆమె ఏ విధంగాను స్పందించలేదు. సంఘసంస్కర్తగా చెలామణి ఐన పెద్దమనిషి, కోడలును చిత్రహింసలు పెట్టి కొడుకు, కోడలును విడదీసి మనుమడి చావుకు బాధ్యురాలైన సంఘటనను గుర్తు చేసుకొని తనకు పిల్లలు లేకపోవడమే మంచిది అయిందని తన మనసుకు తృప్తి పడింది. ఒకవేళ పిల్లలుంటే పిల్లల కోసం తప్పని పరిస్థితులలో దుర్మార్గుడైన భర్త దగ్గరకు చేరుకోవాలి. అతను పెట్టే చిత్రహింసలు అనుభవించాలి. వాటి ప్రభావం పిల్లల మీద పడి వారు మానసికంగా బలహీనులవుతారు. కనుకనే ఆమె పిల్లలు లేనందుకు అదృష్టవంతురాలనుకుంది.

పాఠశాలలో చదువుకొనే విద్యార్థులందరూ తన పిల్లలేనని వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నిర్ణయించుకుంది.

**ముగింపు:**

మనోరంజన్ తల్లి ఎక్కువ కట్నానికి ఆశపడి నంగిమాటల పిల్లను పెళ్ళి చేస్తే మనోరంజన్ ఆమె కళ్ళు కూడా పోయాయని ఆమెతో పుట్టిన ఐదుగురు పిల్లలను బోర్డింగ్ స్కూల్‌లో వేసి మరో వివాహానికి సిద్ధమయ్యాడని తెలిసి అలాంటి వాళ్ళకు మళ్ళీ పిల్లనివ్వడానికి తల్లిదండ్రులు ఎందుకు ముందుకొస్తున్నారు. వారిలో మార్పు రాకపోతే ఆడపిల్లల్లో మార్పు వచ్చిందనుకోవటం పొరపాటు అవుతుందని వినయమణితో చెప్పించటం ద్వారా తల్లిదండ్రులు రెండవ, మూడవ పెళ్ళి వాడికి పిల్లనివ్వకూడదని రచయిత్రి ఈ కథ ద్వారా హెచ్చరించారు.

"కంటతడిపెట్టని ఆడపిల్ల ఒక్కరైనా ఉంటే అది ఎంతో అదృష్టమనుకోవాలి. ఈ కాలంలో అని ఆడపిల్లల దుస్థితిని వినయమణితో చెప్పించారు రచయిత్రి. రచయిత్రి కేవలం వినయమణి సాధించిన చైతన్యాన్ని మాత్రమే కాకుండా చైతన్యం లేని ఇతర మహిళల దుస్థితిని కూడా కథలో సమాంతరంగా చర్చించారు.

భార్య అంటే బానిస అనే ధోరణిపై ఈ కథ ఒక బలమైన తిరుగుబాటు అని చెప్పవచ్చు.

**రిఫరెన్సు గ్రంథం :**

ఇల్లిందల సరస్వతి గారు రచించిన తులసీదళాలు.

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# 'నేమాని భైరవకవి' హరివంశము ఉత్తరభాగము పీఠిక - విశ్లేషణ

కప్పల అజయ్
పరిశోధక విద్యార్థి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E-mail : Ajjukappala271@mail.com, Cell No : 8186858843.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహిత్య ప్రపంచంలో నన్నయ నుంచి నేటి వరకు వివిధ గ్రంథాలకు రచయితలు ముందుమాటలు రాస్తున్నారు. ప్రాచీన సాహిత్యంలో పీఠకని అవతారికలు, షష్ఠ్యంత్యాలు అనే పేర్లతో పిలిచేవారు. నేడు దీనిని ముందుమాట, ఆముఖం, ప్రవేశిక మొదలైన పేర్లతో పిలుస్తున్నారు. కాలానుగుణంగా వాంగ్మయంలో మార్పులు రావడం వల్ల నూతన ప్రక్రియలతో కొత్త పుంతలు తొక్కుతున్నాయి.

ప్రాచీన గ్రంథాలకి పీఠక రాసిన వాళ్లలో ప్రముఖంగా వేదం వెంకటరాయ శాస్త్రి శృంగార నైషధానికి సర్వంకశ వ్యాఖ్య రాయడం జరిగింది. అలాగే మానవల్లి రామకృష్ణ కవి నన్నెచోడు రాసిన కుమారసంభవంను కాలగర్భంలో కలిసిపోనీయకుండా వెలికి తీసి, విశ్లేషించి పీఠిక రాశారు. వీరితోపాటు వేటూరి ప్రభాకర శాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ మొదలైనవారు ఉన్నారు. వీరికోవలోకి చెందినవారు పాకాల యశోదారెడ్డి. తెలుగులో హరివంశములుపై పరిశోధన చేస్తున్నప్పుడు వివిధ హరివంశాల సేకరణ కోసం కాకినాడ వెళ్లారు. అక్కడ సాహిత్య పరిషత్‌లో భద్రపరిచిన నేమాని భైరవకవి రచించిన హరివంశము ఉత్తర భాగము వ్రాతప్రతిని సంపాదించారు. ఆ అముద్రిత గ్రంథ ప్రాముఖ్యాన్ని గుర్తించిన ఆచార్య దివాకర్ల వెంకటావధాని, దానిని పరిష్కరించి ముద్రణ రూపంలో తీసుకురావాలని ఆమెను ప్రోత్సహించారు. అందువల్ల 1973వ సంవత్సరంలో శాస్త్రీయంగా పరిష్కరించి, విమర్శనాత్మక పీఠికను రచించి, సాహితీ లోకానికి అందించారు. వారు అందించిన విధానంలో ఎలాంటి విమర్శ కోణం ఉందో విషయ విశ్లేషణ చేయడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశం.

**Keywords :**

పీఠిక, సాహిత్యం, విశ్లేషణ, హరివంశం, ఉత్తరభాగం, రససౌందర్యం, భావగాంభీర్యం, వేదాంతం, విమర్శ,

సంస్కృతం, అముద్రితం, తెలుగు కవులు, భారతీయ సాహిత్యం, సంధి, సమాసాలు, కవితాశైలి, తాత్విక జ్ఞానం, యజ్ఞం, సంప్రదాయం, రమణీయత, అంధకాసురుడు, సత్యభామ, శ్రీకృష్ణుడు, పదప్రయోగం, భావవ్యక్తీకరణ, కవిత్వప్రతిభ, చమత్కారం, ఛందస్సు, రూపకార్థం, వ్యవహారిక పదాలు, భాష, అనువాద నైపుణ్యం.

**విషయ విశ్లేషణ :**

మహాభారతానికి ఖిలాపర్వంగా పరిగణించబడే హరివంశం భారతీయ సాహిత్యంలో విశిష్ట స్థానం పొందిన గ్రంథం. దీనిని సంస్కృతంలో వేదవ్యాసుడు రచించగా, అనంతరం అనేకమంది తెలుగు కవులు తమ తమ సాహిత్య దృష్టి, కవితా శైలి, అనువాద పద్ధతులకు అనుగుణంగా ఆంధ్రీకరించారు. వారిలో ఎర్రన, నాచన సోమన, తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు, తిమ్మరాజు, గోళికల్లు వెంకటరమణకవి, నేమాని భైరవకవి, మల్లాది నారాయణ శాస్త్రి, విశ్వనాథ నరసింహకవి మొదలైనవారు ఉన్నారు. వీరితోపాటు హరివంశాన్ని వచనరూపంలో అనువదించినవారు కూడా ఉన్నారు. ఒకే గ్రంథాన్ని ఇంతమంది కవులు పునఃపునః రచించడం, అనువదించడం వల్ల హరివంశం పొందిన సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం స్పష్టమవుతుంది.

తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు హరివంశాన్ని ద్విపద ఛందస్సులో రచిస్తూ సంస్కృత మూలంలోని భావగాంభీర్యాన్ని, రససౌందర్యాన్ని సాధ్యమైనంత మేరకు యథాతథంగా ఆవిష్కరించేందుకు కృషి చేశారు. ఇందుకు వారి వేదాంతపాండిత్యం, తాత్విక జ్ఞానం ప్రధాన కారణమని భావించవచ్చు. ఈ విషయాన్ని తాళ్ళపాక చిన్నన్న అష్టమహిషీకల్యాణములో ప్రశంసిస్తూ ఇలా పేర్కొన్నాడు---

"...........తిరుమాలాచార్య వర్యుండు
వేదాంత విద్యాప్రవీణ్నుఁడై యాంధ్ర
వేదాంత మొనరించె ద్విపదరూపమున
హరివంశ కావ్యమాయతరసస్ఫూర్తి
హరివంశమిగు రొత్తననువొందఁజేసి॥" నే.భై. హ. ఉ. పుట. సం. 01

శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు పరిష్కరించిన ఎర్రప్రగడ హరివంశం పీఠికలో ఒక కొత్త అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భైరవకవి ఎర్రనను మాత్రమే అనుసరించి రాయలేదని, ఉత్తర భారతదేశంలో ప్రాచుర్యంలో ఉన్న మరో సంస్కృత హరివంశ ప్రతిని ఆధారంగా తీసుకొని రచించి ఉండవచ్చని ఆయన సందేహాన్ని వ్యక్తం చేశారు.

అలాగే, నేమాని భైరవావధాని ఒక వైదిక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కవి. ఈయన తండ్రి పేరు సూర్యనారాయణ సోమయాజి. వారి తాతగారు వేంకటభట్టారకులు. ఈయన నియోగి శాఖకు చెందినవాడు. కళ్యాణి గౌరీ ఉపాసకుడుగా తెలుస్తోంది. ఇతనిది తుందిస గోత్రం. వీరి పేర్లలోని బిరుదులను బట్టి, ఈ కుటుంబం వేదసాహిత్యంతో పాటు యజ్ఞయాగాది సంప్రదాయాలలో ప్రసిద్ధి చెందిందని తెలుస్తుంది.

ఈ కవి రచించిన హరివంశము ఉత్తరభాగము ప్రస్తుతం మూడు ఆశ్వాసాలు మాత్రమే లభిస్తున్నాయని చెప్పవచ్చు. ఈ గ్రంథం పేరు "హరివంశము ఉత్తరభాగము -- పంచమాశ్వాసము" అని మాత్రమే ఉంది. కవి ఇలా పేరు పెట్టడానికి గల కారణాలు మాత్రం కాస్త సందేహాస్పదంగా ఉన్నాయి. దీనికంటే ముందు నాలుగు ఆశ్వాసాలు రచించి కాలగర్భంలో కలిసిపోయాయా, లేదా అసలు రాయలేదా అనే సందేహాలు ఉన్నాయి. అయినప్పటికీ, ఈ రచన ప్రారంభంలో ప్రార్థన, మంగళాచరణాదులు ఉండటం వల్ల ఇది స్వతంత్ర రచనే అని అభిప్రాయపడవచ్చు. ఉదాహరణగా ఈ క్రింది పద్యాన్ని పరిశీలిస్తే...

"శ్రీ రమణీయ కౌస్తుభశుచి ప్రభలందున బింబితాంగియై
శ్రీ రమణీలలామ తనచెక్కిలిఁ జేయిఘటింపఁగాంచి య
త్తోరపు టల్కఁదీర్చుతతిఁ దొయ్యలిపాదములంటియంటి వే
మాఱును మారుకేళి బతిమాలెడు వెన్నుఁడు మమ్ము బ్రోవుతన్". నే.భై. హ. ఉ. పుట. సం. 05

కోటగిరి వంశీయుడైన శ్రీనివాస భూపతి గారికి సంస్కృత హరివంశం గురించి బాగా పరిచయం ఉందని తెలుస్తుంది ఎర్రా ప్రెగడ అనువదించిన తెలుగు హరివంశంలో మూల సంస్కృత గ్రంథంలోని కొన్ని భాగాలు, ఉపకథలు లేకపోవడం గమనించి వాటిని పూరించాలని భైరవకవిని కోరాడు. అందువల్ల లోపించిన ఈ భాగాలను మాత్రమే రచించాడు తను రాసిన 'హరివంశం' అని తెలిసినప్పటికీ మొత్తం అనువాదం కాదు అని తెలుస్తుంది.

రచయితకు లభించిన మూల హరివంశ ప్రతులను మూడు రకాలుగా విభజించారు.

I. తెలుగు హరివంశ ప్రతి: పూర్వ భాగం ఉత్తర భాగంగా విభజించిన తాళపత్రపతి

II. ఉత్తర భారతీయ సంస్కృత ప్రతులు: నీలకంఠ దీక్షితుల భావదీపిక వ్యాఖ్యతో చిత్రకాల ప్రచురణ.

i) గీతాప్రెస్, గోరఖ్పూర్ హిందీ టీకా ప్రతి

ii) చేకందా (కాశి) సంస్కృత ప్రతి

III. తెలుగు లిపిలోని పురాణం హయగ్రీవశాస్త్రుల ఆంధ్రదేశపు ప్రతి.

ఈ రచనలో మూడు ఆశ్వాసాలలో ఉన్న కథలను ఒకసారి చూసినట్లయితే పంచమాశ్వాసములో పారిజాతపహరణము కథ గురించి వర్ణించబడి ఉన్నది. దీనిలో కృష్ణుడు, రుక్మిణి, సత్యభామల మధ్య ప్రేమ, శృంగారం, రసం గురించి ఎంతో అద్భుతంగా వివరించబడి ఉన్నాయి. షష్ఠమాశ్వాసములో అంధకాసుర వృత్తాంతం, నికుంభాసురవధ, జల చాళుక్య క్రీడలు వర్ణించబడ్డాయి. అలాగే సప్తమాశ్వాసములో భానుమతిహరణము, మొదలైన వాటిని గమనించవచ్చు.

యశోదారెడ్డిగారు భైరవకవి కవిత్వాన్ని ఎర్రాప్రగడ రచనతో పోల్చి గుణదోషాలు నిర్ణయించకుండా ఆయన స్వతంత్ర అనువాద విధానాన్ని పరిశీలించాలని భావించారు. సంస్కృత మూల గ్రంథానికి అత్యంత విధేయంగా అనువదించిన తెలుగు కవులలో ఈయన ఒకరు అని తెలిపారు. ఉదాహరణకు

"కథ మేక రసస్త్స్యా గంధోయమితి తత్త్వలు ।
కిం త్విదం స్యాదితి చ సా వివేక్షంతీ సమంతతః ।
దదృశే కేశవం దేవీ సహసా లోకభావనమ్ ॥ నే.భై. హ. ఉ. పుట. సం. 30

ఈ పద్యంలో ప్రణయ కోపంతో ఉన్న సత్యభామ వద్దకు శ్రీకృష్ణుడు వెళ్లిన సందర్భంలోనిది. ఇందులో మూలవిధేయ అనువాదశైలిని అనుసరించారని తెలుస్తోంది. మూల గ్రంథాన్ని అనుసరించినప్పటికీ కొన్నిచోట్ల మూలంలోని సంక్షిప్త భావాన్ని విపులీకరించి వర్ణించాడు. ఉదాహరణకు సంస్కృత హరివంశమున నారదుడు వచ్చి కృష్ణుడికి పారిజాత పుష్పము ఇచ్చిన సందర్భంలో

"తరోఃపుష్పం దదౌ కృష్ణాయ భారత" (వి. ప. ఆ. 65,14)

అని మాత్రమే ఉంది. కానీ దీన్ని విస్తరించి ఇలా చెప్పాడు.

ధీరవిచారు డైనముని దివ్యలతాంతము నిచ్చె నిర్జితా
వారిత దైత్యవంశసమవర్తికిఁ బాలితసత్యమూర్తికిన్

వారణరాజళోకహృతవర్ధితసద్గుణసంఘవ ర్తికిన్
శారదవారిదాభ్రగజసన్నిభకీర్తికిఁ గృష్ణమూర్తి కిన్

నే.భై. హ. ఉ. పుట. సం. 38

అని కృష్ణునికి ఉన్న విశేషణాల గురుంచి విస్తృతంగా చెప్పాడు.

అలాగే ఈయన రచనలో స్వతంత్ర కవితా సృష్టి చాలా తక్కువగా కనిపిస్తుంది. పద ప్రయోగంలో, భావవ్యక్తీకరణలోను కొత్తదనాన్ని ప్రదర్శించినట్టు ఎక్కువగా కనిపించడం లేదని చెప్పవచ్చు. అయినప్పటికీ కొన్నిచోట్ల తన కవిత్వ ప్రతిభను చూపిస్తూ అలంకారోక్తులు, చమత్కారమైన పదప్రయోగాలు చేశాడు.

“సౌందర్యము గుత్తగొనగజాలి” ఇందులో “గుత్తగొనుట” అనే పదాన్ని చమత్కారంగా ఉపయోగించాడు. సాధారణంగా గుత్తకు తీసుకోవడం (contract) అనే అర్థం ఉంది. అయితే కవి దీనిని ఆమె సౌందర్యమంతా తన ఆధీనంలో ఉన్నట్లు, సౌందర్యానికి ఏకైక అధికారిని అయినట్లు, రూపకార్థంలో ప్రయోగించి కవితా చమత్కారాన్ని సృష్టించాడు. వీటితోపాటు కొన్నిచోట్ల ఛందస్సులో గణభంగం కనిపిస్తుంది. దీనికి కారణంగా కవి దీర్ఘాక్షరాలను హ్రస్వాలుగా లేదా హ్రస్వాక్షరాలను దీర్ఘాక్షరాలుగా పరిగణించినట్లు అనిపిస్తుంది. వీటిని ఇంకా వీటిని పూర్తి స్థాయిలో సవరించి విషయ నిర్ధారణ చేయవలసి ఉంది. ఇంకా ప్రాస, ల-ళ, ర-ఱ, ప్రాసమైత్రులు, వివిధ సంధి ప్రయోగాలు, వ్యవహారిక పదాలను ఉపయోగించారు. ఇవి ఆయన భాషను సహజంగా, శ్రావ్యంగా సులభ గ్రాహ్యంగా తీర్చిదిద్దినట్లు కనిపిస్తున్నాయి.

**ముగింపు :**

మొత్తంగా పరిశీలించినప్పుడు, నేమాని భైరవకవి 17వ శతాబ్దానికి చెందినవారని భావించినప్పటికీ, ఆయన ఖచ్చితమైన కాలాన్ని రచయిత అందులో పేర్కొనలేదు. భూపతి శ్రీనివాసమూర్తి ప్రోత్సాహంతో హరివంశం ఉత్తర భాగంలోని మిగిలిన అంశాలను పూర్తి చేసినట్లు తెలుస్తుంది. హరివంశాన్ని అనేక మంది కవులు రచించినప్పటికీ, ఈయన రచనలో ప్రత్యేక మాధుర్యం, స్వతంత్ర అనువాద పద్ధతి, భావసౌందర్యంతో విశిష్ట స్థానాన్ని సంపాదించింది.

అయితే, కేవలం మూడు ఆశ్వాసాలనే రచించడానికి గల కారణాలను మరింత పరిశోధన ద్వారా తెలుసుకోవలసిన అవసరం ఉంది. అలాగే, కొన్ని సంధి--సమాస ప్రయోగాల్లో కనిపించే లోపాలకు గల కారణాలను కూడా లోతుగా అధ్యయనం చేయాలి. సంస్కృత మూలాన్ని అనుసరిస్తూనే స్వతంత్ర అనువాద నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, వివిధ సాహిత్య అంశాలను సమన్వయం చేసిన తీరు ప్రశంసనీయం. ఈ గ్రంథానికి రచయిత సమకూర్చిన సుమారు 50 పేజీల పీఠిక విమర్శాత్మక దృష్టితో కూడిన విలువైన పరిశోధనా వ్యాసంగా నిలుస్తుంది. అందువల్ల, కవి హరివంశం ఉత్తరభాగం కేవలం ఒక అనువాద గ్రంథమే కాక, మహావిష్ణువు వైభవాన్ని, తెలుగు కవిత్వ సౌందర్యాన్ని, సాహిత్య సంప్రదాయాన్ని భావి తరాలకు అందించే విలువైన గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు

**ఉపయుక్త గ్రంథాలు :**


1. నేమాని భైరవకవి. హరివంశం ఉత్తరభాగం. పీఠిక: పాకాల యశోదా రెడ్డి. 1973.
2. వేదం వెంకటరాయ శాస్త్రి. శృంగార నైషధ సర్వంకష వ్యాఖ్య. 1913.
3. మానవల్లి రామకృష్ణ కవి. కుమారసంభవం: పీఠిక. 1909.
4. రామారావు, ఎస్. వి. తెలుగులో సాహిత్య విమర్శ. పసిడి ప్రచురణలు, 1974.
5. పింగళి లక్ష్మీకాంతం. ఆంధ్ర సాహిత్య చరిత్ర. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2005.
6. సురవరం ప్రతాపరెడ్డి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. సురవరము ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి, 1982. ★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణలో బాలగేయ సాహిత్యం సమగ్ర పరిశీలన (2011-2020)



**శేఖి సతీష్**
పరిశోధక విద్యార్థి, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్,
చరవాణి -7286935798, ఈమెయిల్ : satishshekhi07@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**ఉపోద్ఘాతం :**

బాలగేయ సాహిత్యం అనేది చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన గేయరూప సాహిత్యం. ఇది లయబద్ధత, సరళత, వినోదాత్మకత వంటి లక్షణాలతో కూడి, పిల్లల మానసిక స్థాయికి అనుగుణంగా రచించబడుతుంది. ఈ గేయాలు సాధారణంగా పాడుకోవడానికి అనుకూలంగా ఉండి, భాషా అభ్యాసం, సృజనాత్మకత, భావవ్యక్తీకరణ అభివృద్ధికి దోహదపడతాయి.

**బాలగేయాల ముఖ్య లక్షణాలు :**

- సరళమైన పదజాలం మరియు స్పష్టమైన భావవ్యక్తీకరణ
- లయ, ఛందస్సు, పునరావృతం
- వినోదంతో పాటు విద్యా లక్ష్యాలు
- నైతిక, సామాజిక విలువల బోధన
- ఊహాశక్తి, సృజనాత్మకత పెంపు

బాలగేయాలు కేవలం పాటలుగా మాత్రమే కాకుండా, పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకమైన విద్యాసాధనాలుగా పరిగణించబడతాయి. ఇవి చిన్నారుల్లో భాషా నైపుణ్యం, స్మరణశక్తి, శ్రవణ సామర్థ్యం, సామాజిక అవగాహన పెంపొందిస్తాయి.

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బాలగేయ సాహిత్య ప్రాముఖ్యత :**

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాహిత్య రంగంలో, ముఖ్యంగా బాలసాహిత్యంలో, గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మార్పులు బాలగేయ సాహిత్య ప్రాధాన్యాన్ని మరింత పెంచాయి.

**1. ప్రాంతీయ భాషా ప్రాధాన్యం పెరుగుదల**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత స్థానిక మాండలిక భాషకు గౌరవ స్థానం లభించింది. బాలగేయాల్లో తెలంగాణ యాస, నుడికారాలు విస్తృతంగా వినియోగించబడ్డాయి. దీనివల్ల పిల్లలు తమ మాతృభాషను సహజంగా గ్రహించే అవకాశం పెరిగింది.

**2. పాఠ్యపుస్తకాల రూపకల్పనలో మార్పులు**

రాష్ట్ర విభజన అనంతరం రూపొందించిన పాఠ్యపుస్తకాలలో తెలంగాణ సంస్కృతి, భాష, జీవన విధానం ప్రతిబింబించే బాలగేయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీనివల్ల గేయాలు విద్యా ప్రక్రియలో ముఖ్య భాగంగా మారాయి.

**3. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబం**

బతుకమ్మ, బోనాలు వంటి పండుగలు, గ్రామీణ జీవనశైలి, స్థానిక సంప్రదాయాలు బాలగేయాల్లో విస్తృతంగా ప్రతిఫలించాయి. ఇది పిల్లలలో సాంస్కృతిక అవగాహన, ప్రాంతీయ గౌరవ భావాన్ని పెంచింది.

**4. జానపద సంపద పునరుద్ధరణ**

తెలంగాణ జానపద గేయ సంపదను బాలగేయాల రూపంలో పునరుద్ధరించడం జరిగింది. లాలిపాటలు, ఆటపాటలు వంటి సంప్రదాయ గేయాలు పాఠ్యపుస్తకాలలో, పాఠశాల కార్యకలాపాల్లో భాగమయ్యాయి.

**చారిత్రక నేపథ్యం :**

తెలంగాణలో బాలగేయ సాహిత్యం ఒకరోజులో ఏర్పడిన ప్రక్రియ కాదు; ఇది దీర్ఘకాలిక సాంస్కృతిక, జానపద సంప్రదాయాల ఫలితంగా అభివృద్ధి చెందింది. 2011కు ముందు కాలంలో తెలంగాణ బాలగేయ సాహిత్యం ప్రధానంగా జానపద ఆధారితమైనది, పాఠశాల విద్యలో పరిమిత స్థాయిలో ఉన్నది, మరియు ప్రాంతీయ భాషా స్వరూపాన్ని కలిగి ఉన్నప్పటికీ, ప్రామాణిక సాహిత్యంగా పెద్దగా గుర్తింపు పొందలేదు.

**1. జానపద మూలాలు**

తెలంగాణ బాలగేయాల మూలాలు గ్రామీణ జీవన విధానంలో బలంగా పాతుకుపోయాయి. ముఖ్యంగా:

లాలిపాటలు - తల్లులు పిల్లలకు పాడే పాటలు

ఆటపాటలు - పిల్లలు ఆటల సమయంలో పాడే గేయాలు

సాంప్రదాయ గేయాలు - పండుగలు, సంబరాల సందర్భంలో పాడే పాటలు

ఈ గేయాలు మౌఖికంగా తరతరాలకు సంక్రమించాయి.రచయితల పేర్లు తెలియని ప్రజా సాహిత్యంగా నిలిచాయి.పిల్లల భావోద్వేగ వికాసంలో సహజంగా భాగమయ్యాయి.

**2. పాఠశాల విద్యలో స్థితి**

2011కు ముందు తెలంగాణ ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భాగంగా ఉండటం వల్ల పాఠ్యపుస్తకాలు రాష్ట్ర స్థాయిలో ఒకే విధంగా ఉండేవి ప్రధానంగా సాంప్రదాయ తెలుగు (కోస్తా/ఆంధ్ర భాషా ప్రభావం) ఎక్కువగా ఉండేది. తెలంగాణ మాండలికం, స్థానిక గేయాలకు తక్కువ ప్రాధాన్యం లభించేది దీని వల్ల తెలంగాణ బాలగేయాలు పాఠ్యపుస్తకాలలో చాలా పరిమితంగా మాత్రమే కనిపించేవి.పిల్లలు తమ ప్రాంతీయ భాషలో ఉన్న గేయాలను అధికారికంగా నేర్చుకునే అవకాశం తగ్గింది.

**3. సాహిత్య ప్రచురణ స్థితి**

ఈ కాలంలో బాలగేయ సాహిత్యం స్వతంత్ర పుస్తకాల రూపంలో చాలా తక్కువగా ప్రచురించబడింది. ప్రధానంగా ఉపాధ్యాయులు లేదా స్థానిక రచయితల వ్యక్తిగత ప్రయత్నాలకే పరిమితమైంది.పెద్ద ప్రచురణ సంస్థల దృష్టిని పెద్దగా ఆకర్షించలేదు.

**4. భాషా స్వరూపం**

తెలంగాణ బాలగేయాలు భాషాపరంగా ప్రత్యేకతను కలిగి ఉన్నాయి.

స్థానిక మాండలిక పదజాలం
వ్యవహారిక వ్యక్తీకరణలు
జానపద ఛందస్సు, లయ

కానీ, ఈ భాషను "ప్రామాణిక తెలుగు"గా అంగీకరించని దృక్పథం వల్ల సాహిత్యరంగంలో ప్రాధాన్యం తగ్గింది.పాఠ్యపుస్తకాలలో చేర్పు తగ్గింది

**5. సాంస్కృతిక ప్రతిబింబం**

2011కు ముందు బాలగేయాలు ప్రధానంగా ప్రతిబింబించిన అంశాలు:

గ్రామీణ జీవనం
వ్యవసాయం
ప్రకృతి (వాన, పంటలు, జంతువులు)
కుటుంబ సంబంధాలు

ఇవి పిల్లలకు సహజమైన పరిసరాలను పరిచయం చేశాయి.

**6. ప్రభావిత కారకాలు**

ఈ కాలంలో బాలగేయ సాహిత్య అభివృద్ధిని ప్రభావితం చేసిన ముఖ్య అంశాలు:

**1. రాష్ట్ర రాజకీయ పరిస్థితి**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ, అది బాలసాహిత్యంలో విస్తృతంగా ప్రతిబింబించలేదు.

**2. విద్యా విధానం**

కేంద్రీకృత పాఠ్య విధానం వల్ల ప్రాంతీయతకు తక్కువ స్థానం.

**3. మీడియా పరిమితి**

డిజిటల్ మీడియా విస్తృతంగా అందుబాటులో లేకపోవడం వల్ల గేయాల ప్రాచుర్యం పరిమితమైంది.

**వస్తు వైవిధ్యం :**

2011-2020 కాలంలో తెలంగాణ బాలగేయ సాహిత్యం విషయపరంగా విశేషమైన వైవిధ్యాన్ని సంతరించుకుంది. ఈ దశలో గేయాలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, పిల్లలలో సామాజిక అవగాహన, సాంస్కృతిక చైతన్యం, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమ వంటి విలువలను పెంపొందించే సాధనాలుగా మారాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ అంశాలు మరింత స్పష్టంగా ప్రతిబింబించాయి.

1. ప్రకృతి అంశం
2. ప్రకృతి తెలంగాణ బాలగేయాల్లో అత్యంత ప్రాధాన్యమైన అంశంగా నిలిచింది. చిన్నారులకు పరిసరాల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ప్రకృతి ఆధారిత గేయాలు విస్తృతంగా రచించబడ్డాయి.

**ప్రధాన అంశాలు :**

వర్షం, మేఘాలు, ఇంద్రధనుస్సు

చెట్లు, పూలు, పంటలు
పక్షులు, జంతువులు

ఈ గేయాలు పిల్లల్లో ప్రకృతి ప్రేమ, పర్యావరణ పరిరక్షణ భావం, పరిశీలనా నైపుణ్యం పెంపొందించాయి.

**2. దేశభక్తి అంశం**

ఈ కాలంలో బాలగేయాల్లో దేశభక్తి భావం కూడా ముఖ్యమైన స్థానాన్ని సంపాదించింది. ముఖ్యంగా పాఠశాలలలో జాతీయ పండుగల సందర్భంగా ఈ గేయాలు విస్తృతంగా వినిపించబడ్డాయి.

**ప్రధాన లక్షణాలు :**

జాతీయ పతాకం గౌరవం
స్వాతంత్ర్య సమరయోధుల ప్రస్తావన
దేశ ఐక్యత

అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రాంతీయ దేశభక్తి కూడా గేయాల్లో ప్రతిఫలించింది.

**ప్రభావం :**

పిల్లల్లో దేశభక్తి పెంపు
బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం

**3. తెలంగాణ సంస్కృతి**

2014 తర్వాత బాలగేయాల్లో తెలంగాణ సంస్కృతి ప్రధాన అంశంగా మారింది. ఈ గేయాలు ప్రాంతీయ ప్రత్యేకతను పిల్లలకు పరిచయం చేశాయి.

**ప్రధాన అంశాలు :**

బతుకమ్మ, బోనాలు వంటి పండుగలు
గ్రామీణ జీవనశైలి
స్థానిక ఆచారాలు, సంప్రదాయాలు

ఈ గేయాలు తెలంగాణ మాండలిక భాషలో రచించబడ్డాయి.జానపద లయను అనుసరించాయి

**ప్రభావం :**

ప్రాంతీయ గుర్తింపు పెంపు
సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ

**4. సామాజిక స్పృహ**

2011--2020 మధ్య బాలగేయాల్లో సామాజిక అంశాలు కూడా విస్తృతంగా ప్రతిబింబించాయి. ఇవి పిల్లలలో సమాజంపై అవగాహన పెంచే దిశగా ఉన్నాయి.

**ప్రధాన అంశాలు:**

పరిశుభ్రత
విద్య ప్రాముఖ్యత
లింగ సమానత్వం
పర్యావరణ పరిరక్షణ
బాల కార్మిక వ్యతిరేక భావనలు

**ఉదాహరణాత్మక భావన :**

"పాఠశాలకు వెల్దాం... చదువు నేర్చుకుందాం..." వంటి గేయాలు విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తాయి.

**ప్రభావం :**

బాధ్యతాయుత సామాజిక దృక్పథం

విలువల ఆధారిత జీవనశైలి

**భాషా విశేషాలు :**

2011-2020 కాలంలో తెలంగాణ బాలగేయ సాహిత్యంలో అత్యంత ముఖ్యమైన మార్పు భాషా స్వరూపంలో వచ్చిన స్థానికత. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బాలగేయాల్లో తెలంగాణ యాస, నుడికారాలు, జానపద భాషా శైలి విస్తృతంగా వినియోగించబడటం గమనార్హం. ఇది కేవలం భాషా మార్పు మాత్రమే కాదు, ఒక సాంస్కృతిక పునరుద్ధరణ ప్రక్రియగా చూడవచ్చు.

**1. తెలంగాణ యాస ప్రతిబింబం**

తెలంగాణ యాస అనేది సహజమైన, సంభాషణాత్మక, జీవంతో నిండిన భాషా రూపం. ఈ యాస బాలగేయాల్లో విస్తృతంగా ఉపయోగించబడింది.

**ప్రత్యేక లక్షణాలు :**

మాటల సరళీకరణ

ఉచ్చారణలో మృదుత్వం

స్థానిక ధ్వనుల వినియోగం

**ప్రభావం :**

పిల్లలు సహజంగా భాషను అర్థం చేసుకోవడం

భాషా భయం తగ్గడం

మాతృభాష పట్ల అనుబంధం పెరగడం

**2. నుడికారాల వినియోగం**

తెలంగాణ నుడికారాలు భావప్రకటనలో ప్రత్యేకతను కలిగిస్తాయి. బాలగేయాల్లో ఇవి సరళంగా, వినోదాత్మకంగా ఉపయోగించబడ్డాయి.

ఈ నుడికారాలు భావాన్ని స్పష్టంగా వ్యక్తపరుస్తాయి,గేయాలకు సౌందర్యాన్ని అందిస్తాయి ,పిల్లల ఊహాశక్తిని పెంచుతాయి.

**3. జానపద భాషా శైలి**

బాలగేయాల్లో జానపద శైలి ప్రధానంగా కనిపిస్తుంది. ఇది తెలంగాణ భాషా సాంప్రదాయానికి ప్రతీక.

**లక్షణాలు :**

పునరావృత పదాలు

లయబద్ధత

సరళమైన వాక్య నిర్మాణం

ఈ విధమైన నిర్మాణం పిల్లలకు సులభంగా గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది అలాగే గేయాలపై ఆసక్తి పెంచుతుంది.

**4. సంభాషణాత్మక శైలి**

తెలంగాణ బాలగేయలలో సంభాషణలు వంటివి ఎక్కువగా కనిపిస్తుంది.

ఈ శైలి గేయాలను సజీవంగా మారుస్తుంది, పిల్లలతో ప్రత్యక్ష సంభాషణలా అనిపిస్తుంది.

**5. స్థానిక పదజాలం వినియోగం**

తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన పదాలు బాలగేయాల్లో విస్తృతంగా ఉపయోగించబడ్డాయి.

ఈ పదజాలం ప్రాంతీయతను ప్రతిబింబిస్తుంది మరియు పిల్లలకు తమ పరిసరాలపై అవగాహన పెంచుతుంది.

**6. ప్రామాణిక తెలుగు vs తెలంగాణ భాష**

**2011 కు ముందు :**

ప్రామాణిక తెలుగు ప్రాధాన్యం ఎక్కువ
తెలంగాణ భాషకు పరిమిత స్థానం

**2011 తర్వాత :**

తెలంగాణ యాసకు గౌరవ స్థానం
పాఠ్యపుస్తకాలలో కూడా చేర్పు

ఈ మార్పు వల్ల భాష ప్రజాస్వామ్యం పెరిగింది ,ప్రాంతీయ గుర్తింపు బలపడింది.

**7. బాలలపై ప్రభావం**

తెలంగాణ యాస, నుడికారాల వినియోగం వల్ల పిల్లలలో భాషా అవగాహన పెంపు ,స్వీయ వ్యక్తీకరణ సామర్థ్యం అభివృద్ధి,సాంస్కృతిక గౌరవ భావం పెరిగాయి.

**ముగింపు :**

ఈ పరిశోధనలో 2011-2020 కాలంలో తెలంగాణ బాలగేయ సాహిత్యాన్ని వివిధ కోణాల్లో సమగ్రంగా పరిశీలించినప్పుడు, ఇది ఒక పరిణామాత్మక దశగా స్పష్టమవుతుంది. ఈ కాలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం (2014)తో ముడిపడి ఉండటంతో, బాలగేయాల్లో ప్రాంతీయ చైతన్యం, భాషా స్వాతంత్ర్యం, సాంస్కృతిక ప్రతిబింబం గణనీయంగా పెరిగాయి.

**ఈ అధ్యయనం ద్వారా వెలుగులోకి వచ్చిన ముఖ్యాంశాలు :**

- చారిత్రకంగా, 2011కు ముందు బాలగేయాలు జానపద ఆధారంగా ఉన్నప్పటికీ, సంస్థాగత మద్దతు తక్కువగా ఉండేది.
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో, విద్యా విధానాల్లో బాలగేయాలకు ప్రాధాన్యం పెరిగింది.
- వస్తువైవిధ్యం దృష్ట్యా, ప్రకృతి, దేశభక్తి, తెలంగాణ సంస్కృతి, సామాజిక స్పృహ వంటి అంశాలు సమతుల్యంగా ప్రతిబింబించాయి.
- భాషాపరంగా, తెలంగాణ యాస, నుడికారాలు ప్రధాన స్థానాన్ని పొందాయి; ఇది భాషా ప్రజాస్వామ్యానికి దారితీసింది.
- రచయితల పరంగా, వ్యక్తిగత కవుల కంటే ఉపాధ్యాయులు, పాఠ్యపుస్తక రచయితలు, జానపద కవుల సమూహ కృషి ముఖ్యంగా నిలిచింది.

- మొత్తంగా చూస్తే, ఈ దశలో తెలంగాణ బాలగేయ సాహిత్యం
- సంప్రదాయం మరియు ఆధునికత మధ్య ఒక సమన్వయాన్ని సాధించింది
- విద్యా వ్యవస్థలో అంతర్భాగమైంది
- పిల్లలలో సృజనాత్మకత, భాషా నైపుణ్యం, సామాజిక అవగాహన పెంపుకు దోహదపడింది

**అయితే, ఇంకా పరిశోధనకు అవకాశాలు ఉన్నాయి :**

- జిల్లాల వారీ బాలగేయాల విశ్లేషణ
- జానపద గేయాల డాక్యుమెంటేషన్
- బాలలపై ప్రభావంపై ప్రాయోగిక అధ్యయనాలు

ఈ పరిశోధన తెలంగాణ బాలగేయ సాహిత్య అభివృద్ధిని అర్థం చేసుకోవడానికి ఒక ప్రాథమిక ఆధారంగా నిలుస్తుంది.

**గ్రంథసూచి :**

1. తెలంగాణ సాహిత్య చరిత్ర - తెలుగు అకాడమీ, హైదరాబాద్
2. బాలసాహిత్యం - సిద్ధాంతం మరియు అభివృద్ధి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
3. తెలంగాణ జానపద సాహిత్యం - పరిశోధన గ్రంథం
4. ఆధునిక తెలుగు బాలసాహిత్యం విమర్శనాత్మక అధ్యయనం

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# అనంతపురం జిల్లా దశాబ్ది కథలు – వ్యవసాయ చిత్రణ



మఠం బసవరాజ
పరిశోధక విద్యార్థి, తెలుగు & అనువాద విభాగం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
చరవాణి : 9989851665.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.P.P) : 01-08-2026

## ఉపోద్ఘాతం

అనంతపురం జిల్లా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది. ఇక్కడ రైతాంగాన్ని గురించి చెప్పాలనుకున్నప్పుడు వ్యవసాయసంక్షోభాన్ని గురించి చర్చించుకోవటం, ఏమాత్రం సమగ్రదృశ్యాన్ని కళ్లముందు నిలపదు. గత రెండున్నర దశాబ్దాలుగా జిల్లాలో సంభవించిన భౌగోళిక పరిణామాల్ని, వ్యవసాయక పరిణామాల్ని, సామాజిక జీవన భీభత్సవాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడు మాత్రమే వర్తమానం సంక్షోభ సమగ్రరూపం మనకు అర్థమవుతుంది.

ఈ జిల్లాలో ఇప్పుడు ఒకే ఒక పంట, వేరుశనగ పంటగా మారటం యాదృచ్ఛికం మాత్రం కాదు. జాతీయ, అంతర్జాతీయ అవసరాలను తీర్చడానికి ఏకపంట వ్యవసాయంగా వేరుశనగ మారటం వెనుక ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రధాన కారణం. రైతులు ఐచ్ఛికంగా వేరుశనగను ఏకైక పంటగా మార్చుకోలేదు. తమకు తెలియకుండానే ఇక్కడి రైతాంగం ఈ ఉచ్చులోకి ఈడ్వబడింది. యిలా జరగడానికి గల ఆర్థిక పరిణామాలను ప్రాకృతిక పరిణామాలను జాగ్రత్తగా విశ్లేషించుకోవాల్సి ఉంది.

ఈ జిల్లాకు కరువులు కొత్తవి కావు, పంటనష్టం కొత్తది కాదు. తరతరాలుగా అనావృష్టిని అనుభవిస్తున్న జిల్లా ఇది. 130 సంవత్సరాల కాలంలో 63 కరువులను అనుభవించిన జిల్లా యిది. గత పదిహేనేళ్లలో ఆరు కరువులను అనుభవించింది. కరువులతో రైతాంగం గుండెలు కర్కశంగా రాటుదేలిన జిల్లా యిది. ఎంత దారిద్ర్యం నెత్తిమీద విలయతాండవం చేస్తున్నా, దాన్ని అక్కున చేర్చుకొని జీవితాన్ని నెట్టుకొచ్చిన రైతాంగ చరిత్ర ఇక్కడే వుంది. అందువల్లనే ఇక్కడి ఏ ఒక్క రైతూ నాలుగేళ్ల క్రితం వరకూ కూడా ఆత్మహత్యలకు పాల్పడలేదు. ఎక్కడెక్కడో పత్తిరైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న వార్తలు వినవస్తున్నా యీ మాత్రానికే ఆత్మహత్యలా అని నివ్వెరపోయిన రైతాంగం యిక్కడ ఉంది. నిజానికి ఇప్పుడు ఇక్కడ జరుగుతున్నది రైతాంగం ఆత్మహత్యలు కానేకాదు ఇవి నూటికి

నూరుపాళ్లు హత్యలే. ప్రభుత్వం తన ఆర్థిక విధానాల బలిపీఠం మీద ప్రపంచ బ్యాంకుల సరళీకృత గొడ్డళ్లతో నిలువునా నరికేస్తున్న హత్యలే ఇవి. ఇక్కడ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు నిరుపేదలు అనుకుంటే చాలా పొరపాటు 30, 40 ఎకరాల వరకు భూములు కల మధ్యతరగతి, సంపన్న మధ్య తరగతి రైతాంగం ఆత్మహత్యలే ఇక్కడ ఎక్కువ.

ఈ జిల్లా గ్రామీణ వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా ఛిద్రమైపోయింది. మూడు లక్షలమందికి పైగా గ్రామీణులు వలస వెళ్లారు. గ్రామాల్లో పెళ్లి పందిళ్లు కనుమరుగయ్యాయి. గ్రామీణ విద్యార్థులు విద్యకు పూర్తిగా దూరమైపోయారు. బోరుబావులు ఇంకిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. రైతుల కష్టాన్ని వ్యాపారులు అతి చౌకగా దోచుకుంటున్నారు. మేత లేక పశువులను కసాయివాళ్లకు అమ్ముకుంటున్నారు. ముసురుతున్న దారిద్ర్యంతో వేగలేక తిండికోసం పేగు తెంచుకు పుట్టిన బిడ్డల్ని అమ్ముకుంటున్నారు. రోషంగా బ్రతికిన రైతుమహిళలు కూటికోసం వ్యభిచార రొచ్చులోకి దిగిపోతున్నారు. కొందరు రైతులు ఆత్మహత్మలకు పాల్పడుతుంటే, మరికొందరు ఆకలి చావులకు గురౌతున్నారు. ఈ కారణాలన్నీ ఒక కోణం అయితే మరోకోణం ముఠాకక్షలు, ఫ్యాక్షనిజం. ఇవి జనజీవితంలో సృష్టిస్తున్న అలజడి, సంక్షోభం అంతాఇంతా కాదు. ఇలాంటి జుగుప్సాకరమైన, భయంకరమైన దృశ్యాల్ని చూసిన సాహిత్యకారుల, మేధావుల హృదయాలు ముక్కలయ్యాయి. అందుకే తమ కథల ద్వారా, వ్యాసాల ద్వారా, కవితల ద్వారా, నవలల ద్వారా ఆ శకలాలను సభ్యసమాజం మీదకు వివిధ ప్రక్రియల్లో అందిస్తున్నారు.

అయితే నేను ప్రధానంగా నా వ్యాసాన్ని కథా సాహిత్యానికి మాత్రమే పరిమితం చేసుకున్నాను.

1976 నుండి ఈ జిల్లా రచయితలు తమ కథలను కాలక్షేప లక్షణంతో కాకుండా సాహిత్యాన్ని సామాజికవిమర్శకు ఆయుధంగా, నూతన సమాజనిర్మాణానికి ఇటుకగా ఉపయోగించుకున్నారు. రచయితలందరూ గ్రామీణ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లు కావటం వల్ల వీళ్ల కథల్లో గ్రామీణ మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల జీవితం ప్రధానంగా చోటు చేసుకుంది. ఇక్కడి కరువు, తాగునీటిసమస్య, సాగునీటి సమస్య, పంటలు పండకపోవడం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడం, దళారీల దోపిడీ మొదలైన వాటిని కథావస్తువులుగా స్వీకరించారు. ఈ జిల్లా రచయితలు - సింగమనేని నారాయణ, శాంతినారాయణ. బండినారాయణ స్వామి, ఎస్.వి. ప్రసాద్, చిలుకూరి దేవపుత్ర, సడ్లపల్లె చిదంబరరెడ్డి. జి. నిర్మలారాణి, ఎ.జయలక్ష్మిరాజు, డా॥ ఎం.కె. దేవకి, జి.ఆర్. మహర్షి, జూటూరు షరీఫ్, షెహనాజ్, హిదయతుల్లా, భాషా, చిలుకూరి దీవెన, జి. వెంకటకృష్ణ, ప్రగతి, మొదలైన రచయితలు, రచయిత్రులు, గ్రామీణజీవితాన్ని, రైతాంగపరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా, ఆలోచింపజేసే విధంగా తమ కథల్లో చిత్రించారు.

అనంతపురం జిల్లా ప్రజలను నమ్మించి మోసం చేస్తూ ఇక్కడి దారిద్రాన్ని, కరువును చూడలేని, రైతుల గోడును వినలేని కథ సడ్లపల్లె చిదంబరరెడ్డి గారి “వరుణనీతి”. ఏవో పూజలు, పురాణ పఠనాలు, అరుపులు, కేకల్తో తిరుగాడే ప్రజలు చూసి ఆప్రాంతం వరుణుడికి వింతగా తోచింది. అదే విషయాన్ని తన వెనకాలే వస్తున్న మబ్బు సేవకుణ్ణి అడిగాడు. దానికా మబ్బు సేవకుడు వినయంగా వరుణుడి ముందు వంగి నిలబడి “ఆర్యా! ఇది రాయలసీమ ముఖ్యంగా అరుపులు, కేకలతో కరువు కంపుకొడుతున్న దాన్ని అనంతపురం జిల్లా అంటారు. అదిగో అక్కడ కట్టెల మీద నెయ్యి పోసి అగ్గివేసి దాని చుట్టూ చేరి సంస్కృత మంత్రాలతో ఎవర్నో తిడుతున్నట్లున్నారు. ఇదిగో ఇక్కడ ఆడవారంతా నగ్నంగా వట్టి చెరువులో చేరి బూతు కూతలు కూస్తున్నారు. ఆ గుంపేమో చావిడిలో చేరి విరాట పర్వం వింటున్నది. వీరేమో కప్పలను కట్టెలకు కట్టుకొని ఇల్లిల్లూ తిరిగి అడుక్కు తింటున్నారు. ఆ బళ్లమీదయితే పాత విసర్రాళ్లు, పగిలిన రోకళ్లు మోసుకెళ్లి ఊరిపొలిమేర దాటిస్తున్నారు. అక్కడ గాడిదలకు పెళ్లిచేస్తున్నారు. ఇక్కడ బొడ్రాయికి వెయ్యిన్నూటొక్క బిందె నీళ్లు పోస్తున్నారు. గంగమ్మ తల్లికి దీపాలు మోస్తున్నారు. మరాటొన్లో

అయితే కరువు జిల్లాగా ప్రకటించాలని ప్రతిపక్షీయులు ప్రదర్శనలిస్తున్నారు.'' అంటూ గుక్కతిప్పుకోకుండా వివరిస్తున్నాడు (పుట-94). ప్రపంచమంతా ఒక గ్రామంలా మారిపోయి అభివృద్ధి చెందిన ఆధునికయుగంలో అనంతపురం మాత్రం ఆకలికేకలతో, మూఢనమ్మకాలతో, మూఢ ఆచారాలతో మగ్గిపోతోంది. ఇక్కడ ఇంతటి దారుణమైన పరిస్థితులు దాపురించడానికి ప్రధానం కారణం పాలకుల మోసాలే. పాలకులు దేశంలోని అన్ని ప్రాంతాలకు నీటి వసతులు కల్పించారు గానీ అనంతపురం జిల్లాకు మాత్రం ఆ సౌకర్యం కల్పించకుండా ప్రజలను ఇంకా అజ్ఞానంలోకి నెట్టుతూ తప్పంతా ప్రకృతిదేనని చెపుతూ ప్రజలను భయంకరమైన ఆటవికపద్ధతులకు పురిగొల్పుతున్నారని రచయిత తన ఆవేదనను వ్యక్తపరిచాడు.

'వరుణనీతి' కథలో తీవ్ర వర్షాభావం వల్ల జిల్లాలోని రైతులు కరువుతో అల్లాడిపోతున్న తీరును చిత్రితం. తనకు చాలా విశ్వాస పాత్రమైన నైరుతి ఋతుమేఘం అంతటి పని చేసిందంటే వరుణుడు నమ్మలేకపోయాడు. అయినా తప్పు తప్పే! శిక్షించక తప్పదని తన ఆయుధం తీశాడు. వరణుడి చేయి ఆయుధం మీద పడితేనే నైఋతిమేఘం కంపించిపోతూ "ప్రభూ! నేను తమ ఆజ్ఞను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించలేదు. ఎందుకంటే, ఓ రోజలా జిల్లాలో తిరుగుతున్న నాకు ఈసారి వానలు కురిసే ఛాయలు లేవు. విత్తనాల గింజలెందుకు మగ్గిపోవాలి? సంతలో అమ్ముకొని సరుకులు కొందామని చాలా మంది రైతులనుకోవడం వినిపించింది. వారలా అమ్ముకొని కొంతయినా సుఖించారంటే మీ మనస్సుకు బాధ కలుగుతుందని గ్రహించి, అదునుగా పదును వాన కురిసాను. ఉన్న గింజలు నేలలో పారబోయించి వాళ్లను రెంటికీ చెడ్డ రేవళ్లను చేశాను'' అన్నాడు (పుట-96) ఈ ప్రాంత రైతులపై ప్రకృతి పనిగట్టుకొని నాశనం చేస్తున్నట్లుగా అనిపిస్తోంది. లేకపోతే అదునుకు పదునై రైతులను పులకరింపజేసి, అప్పులు చేయించి, నగలన్నీ కుదవ బెట్టించి, విత్తనాలను భూమిలో వేయించిన తర్వాత తన తడాఖా చూపించి రైతులను కష్టాలపాలు చేస్తోందని రచయిత ప్రకృతి చేసే మోసాలను ఈ కథలో చిత్రించాడు.

శాంతినారాయణ "తాలు గింజలు'' కథలో పంటనాశనం అవుతున్న విధాన్ని చిత్రించాడు. "మార్గశిరమాసమొచ్చింది. తుఫానుతో నాలుగు రోజులు జడివాన పట్టుకుంది. చోన్లోపీకి వొదికి వేసిన శెనగకట్టె అంతా వానజల్లుకు తడిసి నల్లగయి కుళ్లిపోయింది. పశువులు మేత అన్యాయమయింది. వాన తెరపి ఇచ్చిన మరుసటిరోజే రైతులంతా ఆదరాబాదరా శెనక్కాయలు పెరికించసాగినారు. లేకుంటే కాయలన్నీ తేమకు బూజుపట్టి గబ్బయిపోతాయి.

శెనక్కాయలన్నీ సగం లొత్తలు. మధ్యలో బొత్తిగా వర్షం లేక ఒక్కకాయ కూడా సరిగా పూరలేదు. వచ్చే పంటకు విత్తనానికి పనికొచ్చే రకంగా లేవు. చూస్తూ చూస్తూ పంటను వదలుకోలేక. డబ్బాకాయలకు నాలుగురూపాయలిచ్చి పెరికించలేక చెన్నప్ప కుళ్లిపోయినాడు. చిన్న చిన్న పిల్లనాయాళ్ల చేతుల్లో సాయంకాలాని కల్లా ఇరువై, ముప్పై రూపాయలు మెదిలాడుతూ వుంటే చూస్తూ నీళ్లు నములుకున్నాడు. తన సంసారాన్నీ, కొడుకుల్నీ విషవలయంగా చుట్టుకున్న వ్యవసాయాన్నీ మనస్సులో అనుకొని బరువుగా నిటూర్చినాడు చెన్నప్ప (పుట-92) ఈ ప్రాంత రైతులపై ప్రకృతి పగబట్టింది. అడపాదడపా కురిసిన వర్షానికి భూమిలో విత్తనాలు విత్తి గుత్తులు గుత్తులుగా పండుతాయనుకుంటే దీనికి బదులు కరువు కత్తులు మొలిచి రైతుల కుత్తుకలు తెగిపడేలా ప్రకృతి చేస్తోంది. రైతులకే కాకుండా పశువులకు కూడా మేత లేకుండా నోటిపై కొడుతున్నది. ఈ విధంగా అతివృష్టి, అనావృష్టితో ఏటా పంట నాశనమవుతుంటే రైతన్నలు తల్లడిల్లిపోతున్నారని రచయిత శాంతినారాయణ రైతుల బాధలను ఈ కథలో చిత్రించాడు.

ప్రకృతి, పాలకులు, మోసం చేసినా వ్యవసాయం మీద మమకారంతో అప్పులు చేసి, అవస్థలు పడి, అన్ని విధాలుగా చెడిపోయిన రైతన్నల కథే సడ్లపల్లె చిదంబరరెడ్డి గారి "సుడిగుండం''. బండి ఎక్కిబోయిన గంగిరెడ్డి 'బట్టల బజారు' అంటూనే ఉలిక్కిపడి దిగేసి "వద్దులే నాకీ సందులో పనుందం'' టూ ముందుకు సాగిపోయాడు.

బట్టల బజార్లో పెద్దకూతురి పెళ్లికని తెచ్చిన బట్టలు అప్పు అయిదువేలూ ఇంకా తీర్చలేదు మరి. రెండు లక్షల విలువ చేసే అయిదెకరాల ఆస్థి ఉండి, దేశానికి వెన్నెముక అనే బిరుదు ఉండి ఒక బట్టల కొట్టు ముందు ధైర్యంగా పోలేక దొంగలా సందుల్లో తిరగాల్సిన దుస్థితికి రాయలసీమ రైతే మచ్చుతునక. (పుట-87) ఈ జిల్లా రైతులు ఎంతగొప్ప వంశంలో పుట్టిన వారైనప్పటికీ, లక్షలకు విలువ చేసే ఆస్తులున్నప్పటికీ, ఎంతగొప్ప బిరుదులున్నప్పటికీ భూమినే నమ్ముకొని బ్రతకడం వల్ల అప్పులపాలై, ఆ అప్పులవాళ్లు ఇంటి దగ్గర కొస్తే, ఇంటిలో దొంగలా దాక్కొని భార్య చేత లేడనిపిస్తున్న పరిస్థితులు ఇక్కడి రైతులకు దాపురించాయని వీటన్నిటికీ కారణం ప్రకృతిశాపం, పాలకుల నిర్లక్ష్యం, దళారులదోపిడీ లేనని రచయిత ఈ కథలో చిత్రించారు.

ఈ జిల్లాలోని రైతులను ప్రకృతి, పాలకులు ఎన్ని విధాలుగా మోసం చేసినప్పటికీ, పంటలు పండక అప్పుల పాలైనప్పటికీ, వర్షాలు వచ్చినా, రాకపోయినా కూడా భూమిపై మమకారంతో భూమిని వదులుకోలేని బడుగు రైతుల జీవిత కథే శాంతినారాయణ గారి 'మట్టిమనుషులు'. 'అదేనంట ఇదుగో పండుతాది అదుగో పండుతాదని అనుకుంటా' యాటా యాటా అప్పుదెచ్చి సెనిగిత్తనాలు బూమిలేకి ఇత్తగిల్చడమే సరిపొయ్యింది. అది పండిందిలే, బాకీలు తీరిందిలే.

ఇత్తనం గింజలు ఇత్తనం గింజలని యానాడన్నా పిల్లలు నాలుగిత్తనాలు నోట్లో యేసుకుంటారా? దినమూ పండుకారమేగానీ, యానాడన్నా నాలుగు సెనిగిత్తనాలేసి పూరిబిండి నూరింది సూసినావా? ఈ పొద్దు సన్నపిల్లోల్లు బ్రెమిస్తే నాలుగే నాలుగు ఇత్తనాలేసి నూరుతాండా అంతలేకే కొంపలు మునిగిపోయినాయా? పండని భూమిని నమ్ముకొని ఈ గొడ్డుబతుకు యాల బతకల్ల? యేదో పెద్దోడు బేల్దారి పనికిపోతాండాడు. కాబట్టి సరిపాయ ల్యాకుంటే సన్నపిల్లోల్లు ఎండిపోవాల్సిందే కదా? ఆ ముద్దుల కొడుకు సదువుకొని వుద్యోగం యెలగబెడతాడని సూత్తాండావు సదువుకొని వొత్తానే వుద్దోగాలు వొత్తాయా? వాన్ని రొండిటికీ సెడిన రేవడి సేత్తాండావు. వాడు పెద్దోనితోపాటు బేల్దారి పనికిపోతే సంసారం లచ్చనంగా జరగదా? బేల్దారి పని వుద్యోగం కాదా? కొడుకు గవర్మెంటు వుద్యోగమే చెయ్యల్లని పులిని చూసి నక్కవాత పెట్టుకుంటే అయితాదా? మంచి మంచోల్లే వుద్దోగాలు సంపాదిచ్చుకోలేక అవస్తపడతాండారు. అట్లా తప్పుడు మనశాతనయితాదా? వూరకనే యాల బాకీలు చేసి ఇంటందర్నీ బాదపెట్టల్లా''! అక్కసంతా వెల్లబోసుకుంది వెంకటమ్మ (పుట-175). ఈజిల్లాలోని రైతులు తినీ తినక, అప్పులు చేసి వేరుశనగ విత్తనాలను సిద్ధం చేసుకుని, వర్షంకోసం ఎదురు చూడాలి. జూలైనెలలో వచ్చిన కాస్తో కూస్తో వర్షానికి విత్తనాలు భూమిలో వేస్తే సకాలంలో వర్షాలు రాక విత్తనం వేసిన తర్వాత ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో నైరుతి ఋతుపవనాలు బలహీనమై వొరుపు వల్ల పంటలు వాడిపోయి చాలా సంవత్సరాలలో పంట కరువు వస్తుంది. మరికొన్ని సంవత్సరాలలో జులై నెలలో విత్తన సమయంలో వర్షాలు పడక విత్తనం వేయడం అదునులో జరగక పంట దెబ్బతిని కరువు ఏర్పడుతుంది. ఇంకా కొన్ని సంవత్సరాలలో కాయలు వూరే సమయంలో అంటే అక్టోబరులో వర్షాలు తక్కువై పంటలు తక్కువ కావడమూ మరియు నాసిరకం కాయలు పండడమూ జరుగుతుంది. మరికొన్ని సంవత్సరాలలో అకాల అధిక వర్షాల వల్ల పంటలు పుష్టిగా పచ్చగా కనపడినప్పటికీ కాయలు వూరక కరువువస్తుంది. ఈ విధమైన కరువులు వచ్చినప్పుడు తిండికి, గడ్డికి లోటు ఏర్పడుతుంది. రైతులు పాత అప్పులు తీర్చలేరు. కొత్త అప్పులు దొరకవు. జీవితం అగమ్యగోచరమవుతుంది. ఇంతటి పతనావస్థకు నెట్టే వ్యవసాయం కన్నా కూలీగా జీవించడమే నయమనే మధ్యతరగతి రైతుల మనోవేదనను రచయిత శాంతినారాయణ ఈ కథలో చిత్రించాడు.

జి. నిర్మలారాణి కథ ''కాటేసిన కరువు''లో ప్రతి సంవత్సరం లాగే, ఆ సంవత్సరం కూడా వర్షాలు రాక చెనిక్కాయ పంట ఎండిపోయింది. పెద్దిరెడ్డి అప్పుతీర్చను పొలం అమ్మకానికి పెట్టి, అనంతపురం వెళ్లిన నాగప్ప తండ్రి చంద్రన్న, కాలుచెయ్యి, నోటిమాట కూడ పడిపోయిన స్థితిలో ఇల్లుచేరాడు. దాంతో చెనక్కాయ పంట మాదిరిగా వాళ్ల బ్రతుకులూ

బూడిదయ్యాయి. ఆప్యాయంగా కొసరి కొసరి అన్నం తినిపించే తల్లి ''ఆకలి ఆకలే'' అని పిల్లలేడుస్తుంటే -

''ఎప్పుడూ తిండి, తిండి. నన్ను చంపకతినండి'' అని రెండు అంటించి, ఆ తర్వాత పిల్లలిద్దర్నీ కౌగిలించుకొని బోరున ఏడ్చేది. ''బ్యాంకుల నుండి నోటీసు లందినాయి. వడ్డీకిచ్చినోళ్లు, హెచ్చరికలు చేస్తుండారు. చేతిలో చిల్లిగవ్వలేదు. ''ఏం చెయ్యల్ల?'' నిస్సహాయంగా ఇరుగుపొరుగు దగ్గర ఏడ్చేది (పుట-34). ఈ జిల్లా రైతులు వరుస కరువుల వాతకు గురికాబడి అప్పుల్లో మునిగిపోయారు. వ్యవసాయరంగం సంక్షోభ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఈ ప్రాంత శీతోష్ణస్థితి, భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో వేరుశనగ ఏకపంట విధానం చోటు చేసుకుంది. వర్షాధార పంట వేరుశనగ తప్ప ఇక్కడి రైతాంగానికి ప్రత్యామ్నాయం లేదు. తక్కువ వర్షాభావపరిస్థితులు ఇక్కడి వ్యవసాయస్వరూపాన్నే మార్చివేశాయి. అదునుకు తగిన పదును లేక మొలకెత్తిన విత్తనం మొగ్గదశలోనే ఎండిపోతోంది. పంట పెట్టుబడుల కోసం అప్పులిచ్చిన రుణదాతల, బ్యాంకుల ఒత్తిడి అధికం కావడం, భార్యాపిల్లల ఆకలి ఆర్తనాదాలు, దారిద్ర్యం రైతులను ఊపిరి తీసుకోనివ్వడం లేదని రచయిత్రి ఈ కథలో ఈ ప్రాంత రైతు స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చిత్రించారు.

ఒకప్పుడు గొప్ప రైతులుగా నలుగురిని ఆదుకుంటూ బ్రతికిన కుటుంబాలు నేడు వర్షాలు రాక, సాగునీటిసౌకర్యం లేక, పంటలు పండక, కరువు, దారిద్ర్యాలతో తినడానికి తిండిలేక బాగా చదువుకునే తమ పిల్లలకు ఫీజులు కూడా కట్టే శక్తిలేక, బిడ్డలను చదువు నుండి తప్పిస్తున్నారని తెలిపే కథ చిలుకూరి దీవెన రచించిన ''విషయసంధ్య''.''మరయితే నీచదువు?'' అంది - జ్యోతి. సీతకళ్లనిండా నీళ్లతో తల అడ్డంగా ఊపింది. ''చదువంటే ప్రాణమిచ్చే నువ్వుకూడా చదువు మానేయాలా?'' అన్నాను దిగులుగా ''తప్పదే!'' అంది జలజలా కన్నీళ్లు కారుస్తూ (పుట-100) కరువుతో ఈ జిల్లా రైతుల, చదువుకునే పిల్లల జీవితాలు చిద్రమవుతున్న విధాన్ని, ఇక్కడి విషమపరిస్థితులను రచయిత్రి దీవెన యీ కథలో చిత్రించింది.

దాముగట్ల హిదయతుల్లా ''వలసెల్లి పొతాండా!'' కథలో కరువువల్ల రైతులు తమ బిడ్డల్లాంటి పశువుల్ని మేతలేక కబేళాలకు అమ్ముతున్న భయానకదృశ్యాల్ని కళ్లముందుంచారు. ''మానాయన పసులనన్నీటిన్నీ కొట్టంలోనుంచి బయిటికి దోలేకి బాతాంటే మాయమ్మయ్య వొక్కసారికి గట్టిగా యేడసబట్టె. 'అయ్యో యిన్నాల్లూ వొగ తల్లులూ పిల్లలాకట్లుంటిమే యిబ్బుడు కసాయోల్లకి కట్టబెడతాండావే దాండ్లని యింగేమప్పాజేసేదీ బగమంతా మాకోసరమయితే వొద్దులే ఆనోరులేని జీవాలకైనా కనికరించి నాలుగు సినుకులు రాలనిచ్చి నాలుగ్గడ్డిపాసలన్నా మొల పిచ్చక పాయాదేవుడు' అని శానా పొద్దేడిశ మాయమ్మ. 'నేనింగేమి సేయల్లే? మన కూడు కోసరమడుక్కుందునా? దీండ్లకి మ్యాతయెయ్యక సంపేకన్నా వొగసారికి మన కండ్లముందు ల్యాకుండా జేసుకుంటేనన్నా మనకింత నిదానముయితాది అని యల్లబారె మా నాయన తనన్న ఆ మాటల్లో యెంతబాదుందో యెంత సంగటముందో రైతుకు దప్పా యింగెవునికి అర్తమయితాది? (పుట-45). జిల్లాలో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో కరువు కర్కశమైన పనులను చేయిస్తోంది. గ్రామాల్లో ఒకప్పుడు పదిమందికి పట్టెడన్నం పెట్టిన రైతులు అదే పట్టెడన్నం కోసం దారులు వెతుక్కుంటున్నారు. ఎంత దారుణం! ఏళ్ల తరబడి తమకు సేవలు చేసిన అమాయకపశువులకు మేత లేక కటికపాలు చేస్తూ కలకలం చెందుతున్నారని రైతన్నల మనోవేదనను రచయిత ఈ కథలో చిత్రించాడు.

ఈ జిల్లా మీద ప్రకృతి, పాలకులు ఒక్కసారిగా పగబట్టడంతో కరువులేర్పడి ప్రజలకు తినడానికి తిండిలేక నైరాశ్యంతో జీవమున్న శవాల్లాగా, చచ్చిన దూడ చర్మంతో చేసిన చేటపెయ్యల్లాగా బ్రతుకుతున్నారని తెలిపే కథ జి. భాషా రచించిన ''చేటపెయ్య''. ''నీళ్లు తాగుతావా మామా'' మెల్లిగా కండ్లు తెరిచి చూచినాడు. మిడిగుడ్లు చేటపెయ్యకండ్లు మళ్లీ ఆకాశం వైపుకి చూస్తున్నాడు. ''నీళ్లుతాగుతావా మామా'' మళ్లీ అడిగినా, ''అయప్పకి వానంటేనే యిష్టం'' ఎవరో అంటున్నారు. ''యింత వానొచ్చింటే యీదురు గాలి తన్ను కొనిపోయిందిమా మొగాల్మిందయింత

దుమ్ముకొట్టి, నాలుగు చుక్కలుమిసి, ఎండకాస్తా వుంది. జనాలు మెల్లి మెల్లిగా ఎల్లిపోతుండారు. "గట్టిపానం ముసిలోడిది" ఒకాయన అంటూపోయినాడు (పుట-881) గత పది సంవత్సరాలుగా ఈ జిల్లాలో సరియైన వర్షపాతం లేక వరస కరువులు సంభవించాయి తిండిలేక, తుండులేక వర్షంకోసం చూసి చూసి, వర్షాన్నే తలచుకుంటూ మతిస్థిమితం లేని మనుష్యులుగా భూమిపుత్రులు మారిపోతున్నారు. ఇంతకంటే దౌర్భాగమైన, భయంకరమైన పరిస్థితులు దేశంలో ఏ జిల్లాలోనైనా ఉన్నాయా? అని రచయిత పాలకులను, సమాజాన్ని ప్రశ్నిస్తున్నాడు.

**ముగింపు**

అనంతపురం జిల్లాలో కరువు ఫ్యాక్షనిజం వల్ల అనేక దుష్ఫలితాలు సంభవించాయి ఇవన్నీ పోయి ఈ జిల్లా సస్యశ్యామలం కావాలంటే హంద్రీ-నీవా సుజలస్రవంతి ద్వారా మాత్రమే సాధ్యమౌతుంది. 40 టి.యం.సిల నీటిసామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు వల్ల 3.5 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. అదే విధంగా తుంగభద్ర ఎగువ కాలువ రెండో దశలో వివిధపనులను చేపట్టటం జరిగింది. మొదటి దశలో ప్రధాన కాలువ చేపట్టగా, రెండోదశలో పి.ఎ.బి.ఆర్. ధర్మవరం కాలువ తదితర నిర్మాణాలు జరుగుతున్నాయి. పి.ఎ.బి.ఆర్కు తప్పనిసరిగా 10 టి.ఎం.సిల నీటి కేటాయించాలి. ఏవైనా అవాంతరాలు వుంటే ప్రభుత్వమే అవగాహన కల్పించి ఒప్పించాలి. దీనికి అదనంగా ప్రభుత్వం పైసాకూడా వ్యయం చేయనవసరం లేదు కాకపోతే పరిపాలనాపరమైన చర్యలు మాత్రమే తీసుకోవాల్సి వుంటుంది. 10 టి.ఎం.సిల నీటిని వాడుకునే విధంగా పి.ఎ.బి.ఆర్. ధర్మవరం కాలువ నిర్మించి వాటి గురించి తమకు తెలీదని ప్రభుత్వమే అంటూ తప్పుకోవడం పద్ధతికాదు. ప్రభుత్వం నిధులు ఇచ్చి వుండటం వల్లనే నిర్మాణం సాధ్యమైంది. జలాశయ నిర్మాణం పూర్తికావడం వల్ల నీటిని శాశ్వతంగా కేటాయించాలి. పి.ఎ.బి.ఆర్ ప్రాజెక్టు ద్వారా 23 చెరువులకు నీరందించవచ్చు తద్వారా 8 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. భూగర్భజలాలు కూడా మెరుగుపడతాయి. ఈ విధమైన ప్రణాళిక చేపట్టినపుడే 38 లక్షల మంది వున్న జిల్లాలో కనీసం 20 లక్షల మందికైనా ఉపాధి లభించి జిల్లా మెరుగుపడగలుగుతుంది. తుంగభద్ర వరదకాలువగానీ, తుంగభద్ర నుండి 10 టి.ఎం.సిల నీటి కేటాయింపులు గాని, హంద్రీ - నీవా గాని అసాధ్యమేమి కాదు. పాలకులు ఆయకట్టు భూమిని స్థిరీకరణ గావించి ప్రజల పట్ల, కరువు జిల్లా పట్ల చిత్తశుద్ధితో పథకాలు ఆచరణకు పూనుకుని జిల్లాను సస్యశ్యామలం చేసి ప్రగతిపథంలో నడిపించడం తక్షణ కర్తవ్యం.

**ఆధార గ్రంథాలు**


1. చంద్రశేఖరరెడ్డి, రాచపాళెం నారాయణ, శాంతి (సంపాదకులు) : 'వొరవు' (కవితా సంకలనం) జిల్లా రచయితల సంఘం అనంతపురం అక్టోబర్-2003 సం॥
2. భూమన్ : రాయలసీమముఖచిత్రం సీమసాహితి
3. భూమన్ : రాయలసీమ ఫ్యాక్షనిజం, ప్రజాసాహితి, జూన్ 2006.
4. ఇమామ్ (సంపాదకులు) : సాంప్రదాయక నీటి వనరులు కదలిక - అనంతపురం.
5. ఇమామ్ (సంపాదకులు) : కదలిక మాసపత్రిక మే-2004 సం॥
6. సీతంరాజు రామమోహనరావు (సంకలనము) : అనంతపురం జిల్లా సమాచారం
7. చంద్రశేఖరరెడ్డి, రాచపాళెం(సం) : అనంతదర్శిని
8. నారాయణ, సింగమనేని నారాయణ, శాంతి (సంపాదకులు) : ఇనుపగజ్జెల తల్లి (కథల సంపుటి) అనంతపురం జిల్లా రచయితల సంఘం


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# వీణారెడ్డి కథలు మానవీయ విలువలు



**కులపెద్ది రాజు**
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
ఫోన్ : 8247070862.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంక్షిప్తి :**

వీణారెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కథారచయిత్రి నేటి వనపర్తి జిల్లా కల్వరాల గ్రామంలో 3.8.1955లో జన్మించింది. ఈమె సాధారణ గృహిణి అయినప్పటికీ సామాజిక స్పృహ కలిగిన కథలు, వ్యాసాలు రాశారు. 1975 నుండి కథలు రాస్తున్నప్పటికీ అన్ని గ్రంథ రూపానికి నోచుకోలేదు. 1982-1999 మధ్యలో రాసిన వాటిలో 21 కథలను 'కథావిపంచి-1' (జీవన్మృణులు) 2019లో మరో 24 కథలను 'కథా విపంచి-2' (నిశాంత కాంతులు) 2020లో సంపుటాలుగా ముద్రించింది.

ఈ కథలలో సమకాలీన, సర్వకాలీన సమాజ సమస్యలు ప్రధానంగా కనిపిస్తాయి. గ్రామీణ జీవన విధానం, పట్టణ సంస్కృతి, వరకట్న సమస్యలు, మారుతున్న సమాజం వంటి పలు అంశాలు ఈమె కథా వస్తువులు. కథలన్నీ కూడా మానవీయ విలువల గొప్పతనం గురించి వివరిస్తూ సమాజ శ్రేయస్సు కాంక్షించేవి. వీణారెడ్డి కథలలో ఉన్న మానవత్వాన్ని ఈ వ్యాసంలో విశ్లేషించాను.

**కీలక పదాలు :**

వీణారెడ్డి, కథ, మానవత్వం, విలువలు, సమాజం.

**ఉపోద్ఘాతం :**

20వ శతాబ్దం మొదట్లో తెలుగు సాహిత్యంలోకి సంఘసంస్కరణ దృష్టితో కథ ప్రవేశించింది. బండారు అచ్చమాంబ 'స్త్రీ విద్య', గురజాడ అప్పారావు 'దిద్దుబాటు' కథలతో మరికొంత మంది రచయితలు కథలు రాశారు. తరువాత కాలంలో చాలామంది రచయితలు జాతీయోద్యమ, అభ్యుదయ, విప్లవ, స్త్రీవాద, దళిత, బహుజన, మైనార్టీ వాద సాహిత్య ఉద్యమాలలో తమ కథలు రాస్తూ వచ్చారు. వచన సాహిత్యంలో నవల వ్యాపార ధోరణి అవలంబించుకున్న

కథ మాత్రం సామాజిక సమస్యలను విడిపోలేదు. కార్మిక కర్షక జీవితాలను కథలుగా ప్రతిబింబించాయి. గ్రామీణ పట్టణ సంస్కృతులను వివరించాయి. కుటుంబ సంబంధాలపై లోతుగా చర్చిస్తున్నాయి.

వర్తమాన కాలంలో చాలామంది రచయితలు కుటుంబ, సమాజ, రాజకీయ, సాంస్కృతిక పలు అంశాలను వస్తువుగా తీసికొని కథలు రాస్తున్నారు. వీరి వరసలో వీణారెడ్డి ఒకరు. ఈమె తన కథలలో అంతరించిపోతున్న మానవ విలువలను పునరుద్ధరించే ప్రయత్నం చేసింది. ఏ ఇతివృత్తం తీసుకొని కథ ప్రారంభించినను అంతిమంగా మానవత్వ వికాసంతో కథ ముగుస్తుంది. ఈమె కథలలోని మానవత్వాన్ని పలు కోణాల నుండి విశ్లేషించడం ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

**వీణారెడ్డి కథలు విశ్లేషణ**

"ప్రాచీన సాహిత్య ప్రక్రియల్లా రాజుల కోసం, ఉన్నత వర్గాల కోసం మాత్రమే కాదు పండితుల కోసం అంతకంటే కాదు. మధ్య తరగతి దిగువ మధ్య తరగతి చదువరుల కోసం. అందుకే కథలో పండిత ప్రకర్ష అక్కర్లేదు. సామాన్య మానవుడు నాయకుడుగా అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ వస్తువులుగా ఉండాలి. భాషా సామాన్యంగానే ఉండాలి. సామాజిక మార్పుకు దోహదం చేసేదిగా ఉండాలి. ఇవన్నీ ఉన్న కథే మంచి కథ అవుతుంది". (మల్లయ్య కాలువ, 110 ఏళ్ల తెలుగు కథా విభిన్న ధోరణలు, పుట:18) అని కాలువ మల్లయ్య అభిప్రాయ పడ్డట్లుగా వీణారెడ్డి కథలు ఉంటాయి. పాఠకులు సులువుగా చదివే విధంగా కథలు రాసింది. సమాజంలో అంతరించిపోతున్న మానవత విలువల పునరుద్ధరణ కోసమే ఈ కథలు.

'ఓ ఆకలి కథ'! రంగడు ఒక దొంగ. వారం రోజులుగా దొంగతనం చేయకపోవడంతో ఆకలితో విలవిలాడు తుంటాడు. ఈరోజు ఎలాగైనా దొంగతనం చేసి కడుపు నింపుకోవాలని ఎవరైనా అడ్డు వస్తే ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడొద్దని నిర్ణయించుకుంటాడు. అలా ఒక ఇంటి తలుపు కొడతాడు. తలుపులు తెరుచుకుంటాయి. ఎదురుగా నాలుగు సంవత్సరాల పాప ఏడుస్తూ కనిపిస్తుంది. ఈ హఠాత్తు పరిణామానికి రంగ బిత్తర పోతాడు. పాప అతని చేయి పట్టుకొని లోపలికి తీసుకువెళ్తుంది. అక్కడ పాప తల్లి ఫిట్స్ వచ్చి పడిపోయి గిలగిలా లాడుతుంది. రంగ వచ్చిన పని మర్చిపోయి ఆమెను హాస్పిటల్ కి తీసుకువెళ్లి వైద్యం చేపిస్తాడు. ఆ ఇల్లాలు కృతజ్ఞతా పూర్వకంగా అన్నా! నువ్వు చేసిన మేలు జీవితాంతం మరువలేను అని రెండు చేతులు జోడిస్తుంది. ఈ సంఘటన తర్వాత రంగ మంచి మనిషిగా మారుతాడు. ఇది కథ.

ఈ కథలో దొంగతనం చేయడానికి వచ్చిన రంగ ఆ ఇంట్లో పరిస్థితిని చూసి చేయలేక పోతాడు ఆ ఇల్లాలు ఆ స్థితిలో ఉన్నప్పుడు ఇతనికి దొంగతనం చేయడం సులువైన పని కానీ ఇతనిలో దాగి ఉన్న మానవత్వం ఆ పని చేయనివ్వలేదు. అవసరమైతే ప్రాణాలు తీయడానికి వెనకాడని వాడు ప్రాణం పోశాడు. ఇల్లాలు రెండు చేతులతో నమస్కరించడంతో అతడు చలించిపోయాడు. అంతకు మునుపు ఎవ్వరూ అతన్ని గౌరవభావంతో చూడలేదు. కారణం అతను దొంగ. ఇప్పుడు ఆమె కృతజ్ఞత పూర్వక మర్యాద ఇవ్వడంతో అతను మంచి మనిషిగా మారాలని అనుకుంటాడు. అందుకే రచయిత్రి కథ చివరిలో "బద్ధు రాక్షసత్వాన్ని నిరూపించే దారుణమైన ఆ ఆకలి నాకొద్దు! నాలోని మానవతను చాటే ఆకలే నాకెప్పుడూ కావాలి" (కథ విపంచి-1, పుట.64) అని రాసింది. ఎంతటి నరరూప రాక్షసులైన కొన్ని సంఘటనల ద్వారా మారుతారని కథ తెలియజేసింది. ఈ కథకు 'వనపర్తి సాహిత్య వేదిక' కథల పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది.

బాహ్య సౌందర్యం కోసం జనులు ప్రాకులాడుతుంటారు. ఎన్నో సోకులకు పోతారు. దీనికంటే మనిషిలో ఉన్న మానవత్వం అనే అంతఃసౌందర్యం విలువ ఎంతో గొప్పదని తెలియజేయు కథ 'అజరామం'. ఈ కథలో పావని కళాధర్‌లు దంపతులు. పావని తన అందమైన రూపాన్ని నిలువుటద్దంలో చూసుకోవాలని భర్తను కోరుతుంది.

అతను పుట్టిన రోజు కానుకగా కొనిస్తానని అంటాడు. ఒకరోజు పక్కింట్లో మంటలు అంటుకుంటాయి. అందులో ఒక పసి బాలుడు చిక్కుకోగా పావని ధైర్యం చేసి కాపాడుతుంది. ఈ క్రమంలో ఆమె మొహం కాలిపోతుంది. హాస్పిటల్ నుండి కోలుకొని ఇంటికి వచ్చిన పావని భర్త తెచ్చిన అద్దంలో తన కాలిన వికృత రూపాన్ని చూసి బోరున విలపిస్తుంది.

ఈ కథలో పక్కింట్లో మంటలు అంటుకుంటే నాకెందుకు అని పావని ఊరుకోలేదు. ఆమెలో ఉన్న మానవత్వం ప్రాణాలకు తెగించి బాలుడిని కాపాడేలా చేసింది. ఈ ప్రయత్నంలో తన శరీరం కాలిపోయి బాధపడుతుంటే ఆమె భర్త కళాధర్ ఈ విధంగా ధైర్యం చెప్తాడు. "పసిపాప ప్రాణం కాపాడేందుకు నువ్వు చూపిన సాహసం..., చేసిన త్యాగం... దానివల్ల జరిగిన మంచి... ఆ మానవత్వం... అదే అదే అజరామంగా నిలిచేది. అందులానే ఇమిడి ఉంది. నిజమైన అందం" (కథా విపంచి-1, పుట.118). ఈ కథలో పావని చేసిన పనికి అండగా నిలబడ్డ కళాధర్ కూడా మానవతామూర్తిగా కనిపిస్తాడు.

పై కథ లాంటిదే మరో కథ 'మట్టి మనిషి'. ముత్యాలు భూస్వామి రఘుపతిరావు వద్ద పాలేరుగా పనిచేస్తుంటాడు. వ్యవసాయ పనులు చేయడం వల్ల అతని బట్టలు, అతడు మురికిగా ఉండడం సహజం. కానీ! రఘుపతిరావు ఎప్పుడు ముత్యాలను నువ్వు మురికి వాడివని అసహ్యించుకుంటాడు. అప్పుడప్పుడు కొడుతుంటాడు. ఒకరోజు ముత్యాలు, రఘుపతిరావు కొడుకులిద్దరూ బావి పక్కన ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అందులో పడతారు. గమనించిన ముత్యాలు బావిలోకి దూకి యజమాని కొడుకును ముందుగా కాపాడి తర్వాత తన కొడుకును కోసం చూడగా ఆ పిల్లవాడు అప్పటికే చనిపోతాడు. విషయం తెలుసుకున్న రఘుపతిరావు ముత్యాలను కృతజ్ఞతగా హత్తుకుంటాడు.

ఈ కథలో ముత్యాలును ఎప్పుడూ రఘుపతిరావు తిడతాడు కొడతాడు. ఈ విషయం మనసులో ఉంచుకొని ముత్యాలు యజమాని కొడుకును అలా వదిలేసే అవకాశం ఉన్నప్పటికీ మానవతా ఉన్న మనిషిగా ఆ పని చేయలేదు. పైగా తనకు నలుగురు కుమారులున్నారు ఒకడు చనిపోయిన ఇంకా ముగ్గురు ఉంటారు. కానీ యజమానికి ఒక్కడే కొడుకు అతను చనిపోతే వంశం అంతరిస్తుందని ముత్యాలు ధర్మరాజు వంటి ఆలోచనతో ముందుగా అతన్ని కాపాడి తన బిడ్డను పోగొట్టుకున్నాడు. ముత్యాలును ఎప్పుడు తక్కువగా చూసే రఘుపతిరావు తన కొడుకుకు ప్రాణభిక్షపెట్టడంతో చులకన భావం పోయి మనస్ఫూర్తిగా ఆలింగనం చేసుకున్నాడు. రఘుపతిరావు ఇక్కడ ముత్యాలలోని బాహ్య రూపం చూడక మానవత్వం అనే అతని అంతఃరూపాన్ని దర్శించాడు.

'ఒరులేయని యొనరించిన' వరకట్న సమస్యను ప్రధాన ఇతివృత్తంగా రాసిన కథ ఇది. ఇందులో అచ్యుత రామయ్యకు నలుగురు ఆడపిల్లలు, ఒక కొడుకు. ఆడపిల్లలకు కట్న కానుకలు ఇచ్చి పెళ్లిళ్లు చేసేసరికి తన ఆస్తిలో చాలా కోల్పోతాడు. మంచి రోజులు వచ్చి అచ్యుత రామయ్య వ్యవసాయం వృద్ధి చెంది ఆర్థికంగా పుంజుకుంటాడు. కొడుకు డాక్టర్ అవుతాడు. తనతో వియ్యం అందుకోవడానికి గొప్ప గొప్ప శ్రీమంతులు లక్షల కట్నాలు ఇస్తామని వస్తారు. అచ్యుత రామయ్య మాత్రం తన కొడుక్కి కట్నం ఆశించకుండా పేదింటి పిల్లతో వివాహం జరిపిస్తాడు.

ఈ కథలో తన కొడుకు డాక్టర్ కాబట్టి నలుగురి ఆడపిల్లలకు ఇచ్చిన కట్నాన్ని కొడుకు ద్వారా పొందే అవకాశం ఉన్న అచ్యుత రామయ్య ఆ పని చేయలేదు. ఎందుకంటే ఆడపిల్లల తండ్రిగా అతను పడ్డ బాధలు మరో పేద తండ్రి అనుభవించవద్దనే మానవత దృక్పథంతో పేదింటి పిల్లను కోడలుగా చేసుకున్నాడు. ఇక్కడ ఇతని కొడుకును కూడా మంచివాడిగా పేర్కొనవచ్చు. డాక్టర్ అయి ఉండి కూడా కారు, బంగ్లాలు అని గొప్పలకు పోకుండా తన తండ్రి ఆజ్ఞ ప్రకారం వివాహం చేసుకున్నాడు. వరకట్నాల వల్ల ఆడపిల్లల తల్లిదండ్రులు ఎంత ఇబ్బంది పడతారో ఈ కథ ద్వారా వీణారెడ్డి పాఠకులకు తెలియజేసింది.

డబ్బు ఉంటే చాలు ఏదైనా చేయవచ్చుననే అభిప్రాయం కొందరికి ఉంటుంది. డబ్బుతో కొనలేనిది ఏదీ లేదనే

భావన వారిది. అలాంటి డబ్బు మదం ఉన్న ఒక వ్యక్తి తన తప్పును ఎలా తెలుసుకున్నాడో 'పిచ్చితల్లి' కథ ద్వారా తెలుస్తుంది. మంగి అనే మతిస్థిమితం లేని మహిళను ఒక మృగాడు గర్భవతి చేస్తాడు. వెంకటేశం అనే వ్యక్తి సేట్ చమన్‌లాల్ వద్ద ఆటోను అద్దెకు తీసుకొని నడిపిస్తుంటాడు. మంగి వెంకటేశం ఆటో ఎక్కి ఆడుతుంది, పాడుతుంది. దిక్కులేని ఆమె ఆలనపాలన వెంకటేశం చూస్తుంటాడు. మంగికి నెలలు నిండి పురిటి నొప్పులు వస్తుంటాయి. గమనించిన వెంకటేశం ఆటోలో ఎక్కించుకొని హాస్పిటల్‌కి బయలుదేరుతుండగా సేట్ భార్యకు కూడా నొప్పులు వస్తుంటాయి. సేట్ వెంకటేశాన్ని ఆటో తీసుకురమ్మంటాడు. వెంకటేశం మంగిని కూడా తీసుకువెళ్దాం అనగా నా భార్యను పిచ్చిదానితో తీసుకువెళ్తావా అని తిడతాడు. చేసేదేమీ లేక మంగిని అక్కడే రోడ్డు పక్కన వదిలేసి వెళ్తాడు. మంగి ప్రసవించి తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు. సేటు భార్య ప్రసవం కష్టమై చనిపోతుంది.

ఇక్కడ దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే అంతరార్థం ఉన్న ఇక్కడ సేటు తన భార్యలాగే సాటి మహిళ నొప్పులతో బాధపడుతుందనే మానవత్వం లేకపోయింది. అందుకే కథ చివర్లో "డబ్బు మదంతో ఆడదాని ప్రసవ వేదనకర్థాన్ని మార్చాను. ఆర్థిక బలంతో మానవత్వాన్ని మార్చాను. అదే... అదే... నేనిక్కడ చేసిన లోపం యెంత తొందరలో ఉన్న అర్జెంటుగా వాహనాన్ని సర్దుకున్నా జేబులో నోట్లన్నీ సర్దుకున్నా ఒక్క మానవతను సర్దుకోలేక పోయాను" (కథా విపంచి-2, పుట.57) అని చమన్‌లాల్ తన తప్పును తెలుసుకుంటాడు. ఇక్కడ విధి దురదృష్ట వశాత్తు తన భార్య చనిపోయిన తనకు మానవత్వం లేకపోవడం వల్లనే ఇలా జరిగింది అని భావిస్తాడు. సాటి మనుషులకు సహాయం చేస్తే మనకు మంచే జరుగుతుందని రచయిత ఈ కథ ద్వారా తెలియజేసింది.

'మనిషిలో మనిషి' సత్యం చదువుకున్న యువకుడు. ఎవరైనా ఆపదలో ఉంటే తన శక్తికి మించి సహాయం చేసే గుణం కలవాడు. ఇతని ప్రవర్తన తన వదినకు చిరాకు తెప్పిస్తుంది. ఎప్పుడూ ఊరి సమస్యలన్ని ఇంటికి తెస్తావని కసురుకుంటుంది. సత్య మాత్రం "నమ్మిన ఆదర్శాల ముందు ప్రాణమైన తృణప్రాయం అంటే గాని స్వార్థానికి లోబడి మనిషికి మనిషికి మధ్యనుండాల్సిన మమతానుబంధాన్ని పణంగా పెట్టడం అమానుషం" (కథావిపంచి-2, పుట.64) అనే వ్యక్తిత్వం కలవాడు.

ఒకరోజు సత్యం హడావిడిగా ఇంటికి వచ్చి వదినతో ముసలి దంపతులకు యాక్సిడెంట్ అయింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు చాలా రక్తం పోయింది. అర్జెంటుగా డబ్బు కావాలని బ్రతిమలాడుతాడు. ఆమె ఇవ్వనని తిట్టి పంపిస్తుంది. సత్యం తన రక్తాన్ని బ్లడ్ బ్యాంక్‌కి అమ్మి వారికి వైద్యం చేయిస్తాడు. చివరికి ఆ దంపతులు సరస్వతీ తల్లిదండ్రులని తెలుస్తుంది. సత్య మంచితనం వల్లనే వాళ్ళు బ్రతికారని తెలుసుకుంటుంది. తోటి వారిని ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే మనకు కూడా ఎదుటివారి నుండి సహాయం అందుతుందని తెలుసుకుంటుంది. ఎదుటివారు ఎలాపోతే మనకు ఎందుకు అనే వారికి ఒక కనువిప్పుగా ఈ కథ ఉంది.

క్షీరధార! కథలో అనసూయ రామచంద్రంలు దంపతులు. రామచంద్రం కటిక పేదరికంలో ఉంటాడు. తన తల్లి అంత్యక్రియలకై నారాయణ అనే వ్యక్తి దగ్గర అప్పు తెస్తాడు. వీరికి చిన్న బాబు ఉంటాడు. అనసూయకి బాబుకు సరిపోయేటంత పాలు లేకపోవడంతో ఆవుపాలు తాగిపిస్తుంటాడు. ఒకరోజు నారాయణ ఇంటికి వచ్చి ఉన్న పళంగా అప్పు తీర్చలేకుంటే ఆవును తోలుకపోతానని గొడవ చేస్తుంటాడు. ఇంతలో ఇంట్లో నుంచి వచ్చిన అనసూయను చూస్తాడు నారాయణ వెంటనే ఆగిపోతాడు. గతంలో ఒక రోజు బస్సు ప్రయాణంలో తన కొడుకు ఏడుస్తుండగా వెంట తెచ్చుకున్న పాలు బొర్లిపోతాయి. అడవిలో బస్సు చెడి ఆగిపోతుంది. ఆకలితో పిల్లవాడు రోదిస్తుండగా అనసూయ తన పాలను తాగిపిస్తుంది. ఈ విషయం గుర్తు చేసుకుని నారాయణ కృతజ్ఞత పూర్వకంగా అప్పుపత్రం చించి వేసి ఆవును కూడా అక్కడే వదిలి వెళ్తాడు.

ఇక్కడ నారాయణ అప్పు ఇచ్చిన వ్యక్తిగా మానవత్వం మరిచి ప్రవర్తించినను అనసూయను చూడగానే గతంలో తాను పొందిన సహాయాన్ని గుర్తు చేసుకుని మానవత్వంతో అప్పు పత్రం చించివేసి మంచి మనిషిగా ప్రవర్తించాడు. రచయిత్రీ ఈ కథలో నారాయణ పాత్ర ద్వారా చివరగా పలికించిన వాక్యాలు అక్షరసత్యాలు. 'నీటిలో పడవ ఉండాలి కానీ పడవలో నీరు ఉండకూడదు. మనిషికి డబ్బు అవసరమే కాని డబ్బు మనిషి కాకూడదు'. మనం ఎవరికైనా మేలు చేస్తే తిరిగి ఏనాటికైనా అది మనకు తిరిగి వస్తుందని ఈ కథ సారాంశం.

గొప్పలకు పోకుండా ఉన్నంతలో హాయిగా బ్రతకాలని 'హృదయనేత్రం' కథలో తెలుస్తుంది. మోసపోయిన మోహినిలో అందం కన్నా గుణమే ప్రధానమని రచయిత్రి తెలియజేసింది. అడవి పువ్వు బిచ్చగత్తె అని ఈసడించిన ఒక దంపతుల కుమారుడిని కుక్కల బారి నుండి ఆ బిచ్చగత్తె రక్షించి మానవత్వానికి హోదాతో సంబంధం లేదని నిరూపిస్తుంది. స్నేహితులకు తాగుడుకు విచ్చలవిడిగా ఖర్చు పెట్టడం కన్నా వ్యవసాయానికి ఖర్చు చేస్తే ఎంతో శ్రేయస్కారం అని 'ఏది మేలు' కథ ద్వారా రచయిత్రి తెలియజేసింది. స్నేహితులతో మత్తుగా తాగి ఒక అమ్మాయిని పాడుచేసిన తన కుమారుడిని కన్నా పేగు అని దాచుకోకుండా మానవత్వంతో ఆ అమ్మాయితో తన కుమారుడికి వివాహం జరిపించిన కథ 'సీతమ్మ మాయమ్మ'. చదువుల పేరుతో పిల్లల్ని ఇబ్బంది పెడితే వాళ్ల మానసిక రుగ్మతకి వెళ్లిపోతారని 'రేపటి పువ్వు' కథ ద్వారా తెలుస్తుంది. మహిళలు తమ ఇంటి పని స్వయంగా చేసుకోవడంతో ఎన్నో యోగాసనాలు ఉన్నాయని స్థూలకాయురాలైన స్నేహితురాలికి మరో స్నేహితురాలు తెలియజేయు కథ 'దూరపు కొండలు'. చెల్లెలు కొడుకు ఎప్పటికైనా సొంత కొడుకు కాడనే అహల్య పాత్ర ద్వారా తెలియజేయునది పరమార్ధం కథ. జంతువులలో లేని జాతి వైరం మనుషుల మధ్య ఎందుకు విరోధం అని సుశీల పాత్ర తెలుసుకున్న కథ దైవ మందిరం. ఆడదానికి ఆడదే శత్రువు అని కస్తూరి తిలకంలో తెలుస్తుంది. రోడ్డు పక్కన వస్తువులు అమ్మేవారు పేదవారైనా నీతికి పేదవారు కారని 'చౌక బేరం' కథ ద్వారా రచయిత్రి పాఠకులకు తెలియజేశారు. 'లక్ష్మీ యోగం' కథలో మూఢవిశ్వాసాలను ఖండించింది. కట్నం కోసం అత్తమామలను ఇబ్బంది పెట్టరాదని సంస్కారము కథలో అల్లుడు తెలుసుకుంటాడు. ఇలా ఏ కథ తీసుకున్న మానవత్వం వికసించడం లేదా సామాజిక చైతన్య సందేశాలను తన కథలో వ్యక్తం చేసింది. రచయిత్రి.

**ముగింపు :**

వీణారెడ్డి కథలు సుదీర్ఘ ంగా కాకుండా మామూలు మోతాదులో రాసింది. ఇవి కథానికలకు సంబంధించినవి. దీర్ఘ సమాసాలు లేకుండా చక్కటి వ్యవహారిక భాషలో పాఠకులు సులువుగా చదివి అర్థం చేసుకునే విధంగా ఈ కథలు ఉన్నాయి. కథ అవసరం మేరకు అక్కడక్కడ వర్ణాలు చేసి కవయిత్రిగా దర్శనమిచ్చింది. జాతీయాలు, సామెతలను కథానుగుణంగా ఉపయోగించింది. కథలు దాదాపు నిత్యజీవితంలో జరిగే సంఘటనల మాదిరి సమాజంగా ఉన్నా... అక్కడక్కడ కొంత కృత్రిమత కనిపిస్తుంది. కుటుంబ సామాజిక ఏ అంశమైన మానవతావికాసం అంతిమ లక్ష్యంగా కథలు  రాశారు. వీణారెడ్డి కథలు సమకాలిన సర్వకాలిన సమాజానికి చక్కని ఉపదేశాలుగా ఉన్నాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. మల్లయ్య కాలువ, నూట పదేళ్ళ తెలుగు కథ - విభిన్న ధోరణులు, 2012, తెలుగు అకాడమి, హైదరాబాదు.
2. సుబ్బయ్య వల్లంపాటి, కథాశిల్పం, 1995, విశాలాంధ్ర, హైదరాబాదు.
3. వీణారెడ్డి కె, కథావిపంచి - 1 (జీవన్మణులు), 2019, చంద్రికా గ్రంథ మండలి, హైదరాబాదు.
4. వీణారెడ్డి కె, కథావిపంచి - 2 (నిశాంతకాంతులు), 2020, చంద్రికా గ్రంథ మండలి, హైదరాబాదు.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

పర్యవేక్షకులు :

# తెలంగాణ గజళ్ళల్లో ప్రణయం



**టి. అనిల్ కుమార్**
జూనియర్ లెక్చరర్, గోపాల్ పేట్,
వనపర్తి జిల్లా. & పరిశోధక విద్యార్థి,
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాద్. ఫోన్ : 9948470211

**డా. ఎస్. రఘు**
పర్యవేక్షకులు

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

గజల్ అంటే "ప్రియురాలితో సరస సల్లాపం" అన్న సినారె మాటలు గుర్తుకు తెస్తూ గజల్ ప్రక్రియలో తొలినాళ్ళలో దాశరథి కృష్ణమాచార్యులు ప్రణయ సంబంధమైన విషయాలలో గజల్స్ ఎక్కువగా రాశారు. వారి తరువాత సినారె ప్రణయంతో పాటు సామాజిక, మానవీయ కోణంలో గజల్స్ రాశారు. ఆ తరువాత తరంవారు అన్ని కోణాలల్లో గజల్స్ రాస్తున్నారు.

"గ్రహణ శక్తిలోని లోపాల వల్ల భ్రమలు ఏర్పడతాయి. భ్రమలు రెండు రకాలు.ఒకటి 'ఇల్యూషన్' రెండవది 'హెల్యూసినేషన్'. ఒక దానిని చూసి మరొకటి అనుకోవడం 'ఇల్యూషన్' ఏమి లేని చోట ఏదో ఉందనుకోవడం 'హెల్యూసినేషన్' 'గజల్' అనే ప్రక్రియ భ్రమ మీద ఆధారపడింది. ఎక్కడో ఉన్న ప్రేయసిని ఎదురుగా ఉన్నట్లు ఊహించుకుంటూ చేసే ఏకపక్ష సంభాష గజల్. ప్రేయసిని సంబోదించడమూ. ఆమె ఎప్పుడో పలికిన మాటలను గుర్తు చేస్తూ వాటికి సమాధానాలు చెప్పటమూ, ఆమె ప్రత్యక్షంగా మాట్లాడుతున్నట్లు లేదా ఆమె అభిప్రాయాలను ఊహించుకొని తమ ప్రతిస్పందనలను తెలపడమూ ఉంటుంది. ఇలా సుదూరాన ఉన్న వ్యక్తిని సంబోదిస్తూ, సంభాషించడాన్ని ఆంగ్ల అలంకారిక పరిభాషలో అపస్ట్రోఫ్ అంటారు. గజల్ కవిది ఉద్దేశ్యపూర్వకమైన 'భ్రమ' కనుక 'సూడో హెల్యూసినేషన్' అనవచ్చు." (శివరామకృష్ణ, పెన్నా, గజల్ సౌందర్య దర్శనం, పుట: 73)

ప్రణయం అనేది ఒక మధురమైన వింతైన అనుభూతుల సమదుర కలయిక. అది ఒక్కసారిగా ఏదైనా సాధించేటట్లు చేస్తుంది. పూర్వం భారతదేశంలోకి వచ్చినటువంటి విదేశీయులు వ్యాపార నిమిత్తం ఎడారులలో ప్రయాణం చేస్తూ వచ్చినటువంటి సైనికులు వారి ప్రేయసిని, వాళ్ళ కుటుంబ సభ్యులను తలుచుకుంటూ ప్రణయ రాగాలు తీస్తూ గజళ్ళను రాసుకున్నారు.

ప్రేమ అనేది ఎందరో యువతి, యువకులకు గుండెలోతు భారాలను, తీయని వలపుల తలపులలో విహరిస్తూ

వారి జీవితాలను తీర్చిదిద్దుకున్న వారు, వారి ప్రేమ సాంగత్యంలో మునిగి జీవితాలను మలుచుకున్నవారు, కోల్పోయిన వారు కూడా ఉన్నారు.

'గుజ్జాల్' అనే మహాకవి ప్రేమ పరమైన విషయాలను ప్రస్తావిస్తూ ఆ జ్ఞాపకాలలో సంచరిస్తూ, విహరించడం వల్ల అతను రాసే కవిత్వానికి 'గజల్' అనే పేరు రావడం జరిగింది.

"గజల్ జ్వలిస్తున్న ఒక అగ్నికణం. అంత్య ప్రసాలంకరణ దానికి జీవం. శ్రోతల్ని అయస్కాంతంలా ఆకర్షించి హృదయాల్ని రంజింపజేయటం గజల్ లక్షణం." (శంకర్, సురారం, సౌగంధిక, పుట: 82)

1. గజల్ కు శీర్షిక ఉండదు.
2. గజల్ ద్విపదలుగా రాయబడుతుంది.
3. ప్రతీ గజల్‌లో కనీసం ఐదు షేర్లు ఉండాలి. అంతకుమించి ఉంటే మత్లా మరియు మక్తాకాక 7,9,11,13,15,17,19,21... ఇలా బేసి సంఖ్యలో షేర్లు ఉండాలి. షేర్ల సంఖ్య అధికంగా ఉన్నప్పుడు కనీసం ప్రతి ఏడు లేదా తొమ్మిది షేర్లకు ఒకటి చొప్పున మత్లాలు ఉండాలి.
4. ప్రతీ షేర్ తనదైన స్వతంత్ర భావాన్ని కలిగి ఉండాలి. అలాకాక తరువాత షేర్లలోనికి కొనసాగుటచే భావం పూర్తైతే అట్టి విషయాన్ని 'ఖితాబంద్' అంటారు.
5. అన్ని షేర్లు ఒకే మీటర్ లేక తాళం (గతిలో) ఉండాలి దీనిని బహర్ (లయ) అంటారు. ఈ లయాత్మకతే గజల్ సామన్య లక్షణం. ఛందో నియమాలకు గతికి భంగం కలుగుతుందనుకున్నప్పుడు కొన్ని పదాలు కొద్దిగా మార్చి కూడా ఉపయోగించవచ్చు. దీనిని 'తక్తీ' అంటారు. 'గతి'కి సరిపోయే విధంగా ఒక మాత్రను తగ్గించడం లేదా పెంచడం అంటే దీర్ఘాన్ని హ్రస్వంగాను, హ్రస్వాన్ని దీర్ఘంగాను చేసుకోవచ్చు.
6. మత్లా మరియు మిగిలిన షేర్లలో మక్తాతో సహా రెండవపాదం (మిస్రాసాని) లో రదీఫ్ అనేది గజల్ లోని భావాలను కలిపి ఉంచుతుంది. రదీఫ్ లేని గజళ్ళను అంత్యప్రాస గజళ్ళు అంటారు.

   గజల్ నిర్మాణంలో అతి కీలకమైన భాగం 'కాఫియా' ఇది ఒక ముడిని విప్పుతుంది. ఒక మెరుపు మెరిపిస్తుంది. కాఫియా గజల్ కు కేంద్ర బిందువు వంటిది. రదీఫ్ లేకుండా గజళ్ళు రాయగలం కాని కాఫియా లేకుండా రాసేవి గజళ్ళు కాదు. అందుకే కాఫియా లేని గజల్ ఉండదు.
7. ఆఖరి షేర్లో (మక్తా) కవినామముద్ర (తఖల్లూస్) ఉండాలి. అయితే ఇది ఐచ్ఛికం. తఖల్లుస్ లేకుండా కూడా గజల్ రాయవచ్చు.

   నిద్రదోచుకున్న దొంగ కలగ మారితే ఎలా?

   కలలున్నవి జీవితాన్ని పూరించేటందుకే (శివరామకృష్ణ,పెన్నా, సల్లాపం, పుట:38)

   "నక్ష్ కాఫిర్ జిన్నె పహలే మీర్!
   మజ్హాబే ఇష్క్ ఎఖ్తియార్ కియా" మీర్ మహాకవి

అంటే పరమనాస్తికుడైన 'మీర్ ఒక మతాన్ని స్వీకరించాడు. అది ప్రేమ మతం' అని భావం. సృష్టిలో ప్రేమయే మహోన్నత మతం. అనేకులు ప్రేమ మార్గమునే అనుసరించి ముక్తినొందారు. 'గజల్' కూడా ఆ మార్గాన్నే సుగమం చేసిన ఒక ప్రత్యేక సాహిత్య ప్రక్రియ. ఒడపు తెలిసిన వారికి ఇది ఓం కార ధనువు." (ఆరాధన - ముందుమాట, శివరామకృష్ణ, పెన్నా, పుట : xii)

అవును ప్రేమ అనేది ఒక మతంగా భావించాడు కాబట్టే షాజహాన్ తన ప్రేయసి కోసం తాజ్ మహల్ ను నిర్మించారు. చరిత్రలో లైలా - మజ్నూ, పార్వతి - దేవదాసు వంటి పిచ్చి ప్రేమికులు కనపడతారు.

పై షేర్‌లో కవి తన ప్రణయాన్ని చెలికి ఎంతో చమత్కారికంగా చెబుతూ నిద్రపోతున్నప్పుడు తన స్వప్నంలోకి రాకుండా తన గుర్తులతో నిద్ర రాకుండా చేసినటువంటి ప్రియురాలు అనుకోకుండా నిద్రపోతే అక్కడ కూడా తన కలలో కనిపిస్తే ఎలా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నాడు కవి. పైగా కలలు అన్నది జీవితాన్ని పూరించుకోవడానికి వస్తూ ఉంటాయి అని హితభోద చేస్తున్నాడు. పై షేర్‌ను గమనిస్తే అబ్దుల్ కలాం “కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి’ అనే మాటలు గుర్తుకు వస్తున్నాయి.

నీ పేరు తలవగానె మాట తడబడుతోంది.
నీ తలపే యుగ యుగాల మద్యం లాగుంది (శివరామకృష్ణ,పెన్నా, సల్లాపం, 41)

పై షేర్ లో కవి ప్రేయసిపై గల ఇష్టాన్ని తెలుపుతూ నాకు ఈ ప్రపంచంలో ఇష్టమైనది అంటూ ఏం లేదు నీపేరు, నీవు తప్ప అంటూ తన ప్రేమను, ఇష్టాన్ని తెలుపుతున్నాడు. నీ నామాన్ని నేను జపించడానికి నా పెదవుల వెంట మాటలు రావడానికి తడపడుతున్నాయి. అందరికి ఎంత మధుపానాన్ని సేవిస్తే మైకం ఎక్కుతుందో అందరికి నాకు తెలియదు కానీ నాకు మాత్రం నీ పేరు, నీ తలపు నాకు యుగయుగాలుగా ఎక్కిరిస్తూ మద్యం లాగా ఉందని ప్రేయసిపై గల అనురాగాన్ని, తొలి వలపు మధురిమలను తెలుపుతున్నాడు. పై షేర్ ను బట్టి చూస్తే ఈ కవి పై ఉర్దూ, ఫారసి కవుల ప్రభావం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రేయసిని తలుచుకునే క్రమంలో మధువును, కురులను మధుశాలను ఉర్దూ, ఫారసిక కవులు ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు.

నీకు నాకు బంధమేదొ తెలియకుంటే చెలియా
అద్దాలు రెండు ముఖాముఖి నిలిపి చూడరాదా (శివరామకృష్ణ,పెన్నా, సల్లాపం, పుట: 73)

పై షేర్ లో తొలివలపు ప్రేయసికి తన ప్రేమను తెలియ పరచడానికి ఇంతకన్న గొప్ప పదాలను ఉపయోగించడేమో అనిపిస్తుంది. ఇన్నాళ్ళ నుంచి ఈ సృష్టిలో ఎందరో మగువలు తారసపడ్డారు కానీ నేను నీకే ఎందుకు వశమయ్యానో నాకు అర్థం కావడం లేదు అంటున్నాడు. అదేవిధంగా నీకు నాకు మధ్య ఉన్న బంధాన్ని తెలియాలంటే రెండు అద్దాలను ముఖముఖిగా నిలిపి చూడు నీకే అర్థమవుతుంది అంటూ తన ప్రేమను ఆత్మలతో మమేకం చేస్తాడు కవి. ఇద్దరు ప్రేమికుల మనస్సులను అద్దంలో చూపడం బాగుంది. ఇక్కడ నీవు నేను వేరు కాము అని మన రెండు ఆత్మలు ఆలింగనం జరిగి ఏకత్వ భావన వచ్చిందని ప్రేమలో గల ఉచ్చస్థితులను తన షేర్ లో తెలుపుతున్నాడు.

ఎడదలో కొలువున్న చెలియా ఎచట చూసిన నీవెగా
ప్రతి అణువులో నీరూపమున్నది లోకమంటే నాకు ప్రాణం (శంకర్, సూరారం, సౌగంధిక, పుట: 18)

పై షేర్‌లో కవి తొలివలపు ప్రణయపు మాధుర్యాలను తెలుపుతూ నా ఎడదలో అణువు అణువునా నిండి ఉన్న నా చెలియా నింగి, నేల, ప్రకృతి అంతా ఎటు చూసిన నీవే కనిపిస్తున్నావు. బహుశా నా ప్రతి అణువులో, ఆత్మలో లీనమయ్యావేమో అంటున్నాడు కవి. అదే విధంగా ఈ సువిశాల భూమండలంలో కూడా నీముద్రలే నాకు నిమిష నిమిషముగా గుర్తుకు వస్తున్నాయి అంటున్నాడు. దీన్ని చదువుతుంటే “అందులేడు డిందులేదన్న సందేహము వలదు” అనే పోతన పద్యం గుర్తుకు వస్తుంది. పై షేర్‌ను చూస్తుంటే ఒకవైపు ప్రేయసికి తెలుపుతున్నట్లుగా, మరోక వైపు భగవంతునికి తెలుపుతున్నట్లుగా ఉండి సూఫీతత్త్వ ఛాయలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ఈలోకాన్ని నేను అమితంగా ప్రేమిస్తున్న అంటే కారణం నీవు ఈ విశాల జగములో ఉన్నందుకే అంటూ ప్రేయసి పై గల ఇష్టాన్ని ఈ లోకం కంటే ఎక్కువగా అని అభివ్యక్తీకరించడం బాగుంది.

సంపదలవి ఎన్నున్నా నా సంపద నీ అనురాగమే
ప్రతిపూవు నా తోటలో నీ స్వప్నమే విరబూయనీ (శంకర్, సూరారం, సౌగంధిక, పుట: 23)

పై షేర్ లో కవి తొలివలపు మధురిమలను ప్రేయసి పై గల అనురాగాన్ని తెలుపుతూ నాకు ఈ లోకంలో ఎన్ని సంపదలున్నా వాటిపై అనురాగం తక్కువే ఎందుకంటే సంపదలు ఎన్ని ఉన్నా గానీ నీ అనురాగంతో సమానం కావు అంటున్నాడు. అదే విధంగా నా తోటలో పరిమళిస్తూ పూసే ప్రతి పువ్వు కూడా నీ అందమైన స్వప్నాన్నె పూవు రూపంలో కలగంటూ నీ అపురూప లావణ్యమైన, సుందరమైన నీ రూపే అవి విరబూయాలని కోరికగా ఉందని వింత భావనను తెలియపరుస్తున్నాడు కవి. ఇక్కడ నీవు లేకుండా ఎన్ని సంపదలున్న నా జీవితంలో వ్యర్థం అనడం అదేవిధంగా ఈ ప్రకృతిలో సహజంగా విరబూసే పూవులు కూడా నీ రూపాన్ని విరబూయాలనే అభూతకల్పనను వ్యక్తపరచడం కొత్తగా ఉంది.

మదిలో కోరికలెన్నిటికో నా చూపులు అద్దం పడుతుంటే
సిగ్గుబరువుతో చెలి కనురుప్పలు వాలిపోవడం బాగుంటుంది. (శివరామకృష్ణ,పెన్నా, శిశిరవల్లకి, పుట:11)

పై షేర్ లో కవి ప్రణయపు మదిరమను ప్రేయసికి తెలిపే సందర్భంలో నామదిలో మెదలిన ఊహాలోకపు ఊయలలోని కోరికలెన్నిటినో నా చూపులు ఆమెకు చేరవేస్తుంటే అవి గమనించిన నా ప్రియురాలు తన పై గల అనురాగాన్ని, మమకారాన్ని అర్థం చేసుకొని నా చెలి కనురెప్పలు అనుమతిస్తూ సిగ్గు బరువుతో వాలిపోతే ఎంత బాగుంటుంది కదా అని తన షేర్ ద్వారా తెలుపుతున్నాడు. ఇక్కడ చెలిపై అనురాగ మాధుర్యాన్ని తెలుపుతున్న ప్రియుడు చెలి కనురెప్పలు అనుమతినిస్తూ సిగ్గుతో వాలిపోవడమే అంగీకారంగా అభివ్యక్తీకరించడం బాగుంది. ఇక్కడ చెలి మనస్సు అనేది కనుచూపులో ఉంది అని ఆ నయనాల సౌందర్యం తనకు మోదంగా భావిస్తున్నాడు కవి.

మత్తు అంటే మనసు ఎంతో మురిసిపోతుంది
మత్తులో ఏ ప్రేమ అయినా పెరిగిపోతుంది (శివరామకృష్ణ,పెన్నా, శిశిరవల్లకి, పుట: 21)

పై షేర్ లోని 'మత్తులో' మత్తు అంటే మైకం అనే అర్థం లో మద్యాన్ని తీసుకోవచ్చు. అదేవిధంగా ప్రేయసి చూపే ఇష్టాన్ని, అనురాగాన్ని కూడా తీసుకోవచ్చు. మత్తు అంటే ప్రతి మనిషికి ఎంతో ఇష్టం దానిని బాధలో అయినా స్వీకరిస్తారు, సంతోషంలోనైనా స్వీకరిస్తారు. అయితే ఇక్కడ చిత్రంగా నేను మత్తులో ఉన్నప్పుడు మాత్రమే నా ప్రేయసి పై గల ప్రేమానురాగాలు పెరిగిపోతాయి అంటున్నాడు కవి. అంటే మత్తులో తన బాధలను మరిచిపోయి ప్రేయసితో గల సంతోషకరమైన సంఘటనలనే నేను గుర్తు చేసుకుంటాను అనే అర్థంలో వాడాడు. మధువును గురించి ఎక్కువగా ఉర్దూ / ఫారసిక కవులు వస్తువులుగా తీసుకొని గజల్స్ రాశారు. ఈ కవిపై కూడా వారి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లుగా అనిపిస్తుంది.

నీ చూపుల తళుకులలో మెరుపైనా దిగదుడుపే
నీ ఆశల వల్లరిలో పందిరైతి ప్రియతమా (శ్యామల, గడ్డం, వాసంత సమీరాలు, పుట: 23)

పై షేర్‌లో కవయిత్రి తనకు ప్రియుడిపై గల అనురాగాన్ని తెలుపుతుంది. నీవు చూసే వలపుల చూపుల ముందర మెరుపైనా గానీ దిగదుడుపుగానే భావిస్తానని నీ చూపులు నన్ను నిలువెల్లా బందీని చేస్తున్నాయని కవయిత్రి తెలుపుతుంది. అదేవిధంగా నీ ఆశల వల్లరిలో (వల్లరి అనగా చిగురించిన లేతకొమ్మ) పందిరైనాను నీ ఆశల కోసం అని కవయిత్రి తన మనస్సులోని ఇష్టాన్ని నిర్మొహమాటంగా తెలియజేస్తుంది. ఇక్కడ చెలిచూపుల తళుకుల వల్ల ఆ విశాల గగనంలో మెరిసే మెరుపు కూడా దిగదుడుపుగా ఉంటుందని అభివ్యక్తీకరించడం కొత్తగా ఉంది. అదేవిధంగా చెలి ఆశలతో పందిరిని వేయాలనుకోవడం అనే కల్పన బాగుంది.

మూగభాష సైగలతో చిరునవ్వులు కురిపించిన
నెలరాజూ ఫక్కుమనగ చూపు ఝుల్లు మన్నదిలే (శ్యామల, గడ్డం, వాసంత సమీరాలు - పుట: 30)

పై షేర్ లో కవయిత్రి తొలివలపుల మధురిమలను తెలుపుతూ ప్రియునిపై గల ఇష్టాన్ని, అనురాగాన్ని ఎవరికి కనిపించకుండా మూగభాష సైగలతో నా ప్రేమను తెలుపుతూ చిరునవ్వులు కురిపిస్తే దొంగతనంగా అది గమనించిన నెలరాజు నలుగురిలో ఫక్కున నవ్వగా ఒక్కసారిగా నా మనసు, నా చూపు ఝుల్లుమన్నది సిగ్గుతో అంటున్నది కవయిత్రి. ఇక్కడ ప్రేయసి ముభావ గుణాన్ని, ప్రియుని గడుసరి చిలిపి కొంటె తనాన్ని పై షేర్ ద్వారా తెలియజేస్తున్నారు. తొలివలపులలో మూగభాషలతో కూడిన ప్రేమలు ప్రాచీన సంప్రదాయ కాలం నుంచి ఎన్నో అనుభవాలను, అనుభూతులను పంచాయి ప్రేమికులకు అని మరొక విధంగా తెలియజేస్తున్నారు.

వెన్నెల పురివిప్పుకుంది చిన్నదాని కన్నులలో
వన్నెల జడివాన కురిసె కుర్రదాని నవ్వులలో (సత్యనారాయణ, పోతగాని, స్వప్నశిల్పాలు, పుట: 133)

పై షేర్ లో కవి ప్రియురాలి సుందర దరహాసపు సౌందర్యాన్ని వర్ణిస్తూ నా చిన్నదాని కన్నులు ఎలా ఉంటాయో తెలుసా అంటూ పున్నమి నాడు వెన్నెల ఏ విధంగా అయితే నిండుదనంతో పురివిప్పుతుందో ఆ విధంగా నా ప్రేయసి కన్నులు ఉంటాయని అంటున్నాడు కవి. అదే విధంగా నా ప్రేయసి నవ్వితే ఒక్కసారిగా కురుస్తున్న వాన చినుకులు ఉద్రేకంగా పడి జడివానగా ఏ విధంగా మారుతుందో ఆ విధంగా నా చెలినవ్వులు ఉంటాయని కవి తెలియపరుస్తున్నాడు. ఇక్కడ చిన్నదాని కన్నులు వెన్నెల పురివిప్పినట్టు ఉన్నట్లుగా అదేవిధంగా కుర్రదాని నవ్వులు జడివాన కురిసినట్లుగా ఉపమానించడం చాలా బాగుంది. ప్రకృతిలోని సహజమైన వెన్నెలను, జడివానను తన ప్రేయసి కన్నులుగా నవ్వులలో సమానమైనవిగా కల్పన చేయడం బాగుంది మరొక విధంగా.

అల్లరెంత చేసేవో? అలుకలెన్ని పోదువో?
గగనమెత్తు అలకుమల్లె ఒక్కనవ్వు చాలులే (మాధవరావు, కోరుప్రోలు, మాధవ మందారాలు, పుట:8)

పై షేర్‌లో కవి ప్రేయసి చిలిపితనపు చేష్టలను గురించి తెలుపుతూ చిన్న పిల్లలాగా అల్లరి ఎంతగానో చేస్తావు అదేవిధంగా వెంటనే అలుకకు పోతావు ఎలా నీతో నేను వేగేది అంటున్నాడు కవి. సరే ప్రేమికుల మధ్య భార్యభర్తల మధ్య అలుకలు, కోపతాపాలు అన్ని సహజమే కానీ సముద్రపు కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్న అలలు లాగ ఒక్కనవ్వు ఫక్కున నవ్వమని ప్రియురాలిని కవి ప్రణయంగా వేడుకొంటున్నాడు తన షేర్ ద్వారా. ప్రేయసి నవ్వే నవ్వు ఆకాశపు అంచులను తాకేలా గగనమెత్తు ఉండాలని వ్యంగ్యంగా చమత్కరించడం బాగుంది. 'అశోక్' సినిమా లోని చంద్రబోస్ రాసిన 'ఒక చిన్ని నవ్వే నవ్వి యుద్ధాలెన్నె ఆపొచ్చు' అనే పాటను గుర్తుకు తెస్తున్నాడు కవి తన షేర్ ద్వారా

తలంపులో కదలాడే అప్పుడవే నీవగుచు
ఎదలోపలి భావాలను మెరిపిస్తూ వున్నావు (రాజేశ్వరి, ఆరాధన, పుట : 03)

పై షేర్‌లో కవయిత్రి నా ప్రతి ద్యాసలో, ప్రతి తలపులలో నిరంతరం గుర్తుకు వచ్చే ఆప్తుడివైన, స్నేహితుడివైన, ప్రియుడివైన నీవు నాకు నా గుండెల్లో, నా మనసులో, ప్రతి కుసుమంలో విరబూసిన తలపులన్నీ నీ కోసం నా ప్రతి తలపులోని భావాలను మెరిపిస్తూనే ఉన్నావు. వాటిని సాధ్యపరుస్తున్నావని నా అణువులో నీవు నిండి వున్నావని కవయిత్రి ఒకవైపు ప్రియునికి, మరోకవైపు భగవంతునికి చెబుతున్నట్లుగా ఉండి కొంతవరకు సూఫీ తత్త్వపు ఛాయలు కనిపిస్తున్నాయి. తొలివలపులలోని ప్రేయసి, ప్రియుడిల మనస్సులోని భావాలను వారి అచేతనస్థితి గతులను కవయిత్రి చాలా చక్కగా వివరించారు.

మదిని దోచు మాటలతో చిలిపి తనపు చూపులతో
మధువులనే తాగుతున్న సోగ్గాడిని చూశాను (రాజేశ్వరి, ఆరాధన, పుట: 04)

పై షేర్ లో తొలివలపు ప్రేమపక్షుల చిలిపి చేష్టలను తెలుపుతూ నా మది దోచేటటువంటి మృదుమధురమైన నీ మాటలు నన్ను ఎంతగానో మంత్ర ముగ్ధురాలిని చేశాయి. నాకై పరితపించే నీ చూపులు నన్ను అణువు అణువున గిలిగింతలు పెడుతున్నాయి అంటుంది కవయిత్రి. అదే విధంగా నీ చేష్టలతో నా సొగసును మధువును ఎంత ఇష్టంగా సేవిస్తారో నాపై అభిమానాన్ని కూడా అంతగా చూపెడుతున్నావని నా వలపులను మదిని దొంగిలించే సోగ్గాడివి నీవని కవయిత్రి తన ప్రియుడిపై గల ఇష్టాన్ని, అనురాగాన్ని వ్యక్తపరుస్తుంది. తొలివలపులో ప్రతి ప్రియుడు కూడా సోగ్గాడి లాగే కనిపిస్తాడు. అదేవిధంగా పువ్వులోని మకరంధాన్ని (ఇక్కడ మదువు అంటే తేనే లేదా తీపి) తుమ్మెద ఏ విధంగా తాగడానికి వచ్చి వాలుతుంటే నీవు కూడా నా మనస్సులోకి వచ్చావని సోగ్గాడి కొంటె తనాన్ని తెలపుతుంది కవయిత్రి.

జడము వదిలి చైతన్యం చేకొనుటే ప్రేమకదా
ప్రేమంటే సదాశివుని కొలిచినట్టు కొలిచినట్టు (శంకర్, సూరారం, సౌపర్ణిక, పుట : 88)

పై షేర్ లోని కవి గజల్ ఆసాంతం 'ఖాఫీయా'ల పునరావృత్తిగా రాయడం వలన శబ్ద సౌందర్యం చేకూరింది. ప్రేమంటే ఏమిటో? అనే ప్రశ్నకు జవాబును తన కోణంలో సమాధానాన్ని వ్యక్త పరిచినట్టుగా ప్రయత్నం చేశారు కవి. తన దృష్టిలో జఢత్వాన్ని వదిలి మనుషులు చైతన్యంలోకి రావడమే ప్రేమంటున్నాడు చిత్రంగా. అదేవిధంగా ప్రేమంటే లోకాలను ఏలే ఆ సదాశివున్ని కృపను పొందడమే అని తెలియజేస్తున్నాడు. ఇక్కడ 'కొలిచినట్టు కొలిచినట్టు' అనే పదాలు ఖాఫియాల పునరావృత్తిగా తీసుకున్నాడు. ప్రేమంటే లోకాలను ఏలేటటువంటి సర్వాంతర్యామి అయిన ఆ పరమశివుని కొలిచినట్టుగా కవి అభివ్యక్తీకరణ చేయడం బాగుంది మార్మిక, తాత్విక పరమైన కోణాలను దృష్టిలో పెట్టుకొని రాసినట్టుగా అనిపిస్తుంది మరొకవిధంగా.

ప్రేమించుకున్న జంటే పలకరించుకోకుంటే
ఆ అలుకలో దాగున్న మౌనం ఒక వ్యూహమే (కిరణ్ కుమారి, గద్వాల, గజల్ కిరణాలు, పుట:70)

పై షేర్‌లో కవయిత్రి తొలివలపు సంఘటనలను వారి మానసిక స్థితిగతులను తెలుపుతూ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు చిలుక గోరింకలు లాగా కలిసి తిరుగుతూ ప్రేమించుకుంటూ ఉండేటటువంటి ప్రేమజంట అలుక పడుతున్నారంటే ఆ అలుకలో దాగున్న ఆ మౌనంలో ఏదో ఒక వ్యూహంలాగా సమాజానికి కనపడుతుందని విచిత్రమైన భావనను తెలుపుతుంది కవయిత్రి. ఇక్కడ ప్రేమికుల మధ్య జరిగే అలుకలను పోట్లాటలను సాధారణమైనవి అయినను కవి సమయస్ఫూర్తి ప్రదర్శిస్తూ అసాధారణ విషయంగా చిత్రీకరించింది. ఇక్కడ గజల్‌లో ప్రేయసిని / ప్రేమికుడిని నిందలపాలు చేయకుండా అందులోని భావాలను నిరాశలను కాకుండా ఆశావాదంతో ప్రేమికుల మధ్య ప్రణయాన్ని తెలుపుతుంది మరొక విధంగా.

అపుడపుడైనా నీవు మెరుపులాగ మెరవాలి
ఎదపైన తలవాల్చి ఎంకిలాగ మురవాలి (కిరణ్ కుమారి, గద్వాల. గజల్ కిరణాలు, పుట:72)

పై షేర్‌లోని మత్లాలో కవయిత్రి కవి స్థానాన్ని ఆక్రమించి గజల్ రాసినట్లుగా అనిపిస్తుంది. నేను మనసా వాచ కర్మనగా నిన్ను ఎంతగానో ఆరాధించాను. కాని నీవిప్పుడు కనపడకుండా ఉంటే ఎలా మరి చెప్పు అంటూ కరిమబ్బుల వెంట వాన చినుకులు పడుతున్నప్పుడు ఒకసారి దబెళ్ళున వచ్చె మెరుపులాగా రావాలి వెలుగు పంచాలి అంటుంది. అదేవిధంగా ఈ ప్రకృతిలోని రమణీయమైన దంపతులుగా పేరొందిన 'ఎంకి నాయుడు బావల' సాక్షిగా ఎదపైన

తలవాల్చి నీవు కూడా అలా మురవాలి అంటుంది. వీరి ప్రేమతత్వాన్ని ఎంకి నాయుడు బావలతో పోల్చుకుంది కవయిత్రి. ఎంకిపాటలను నండూరి వెంకట సుబ్బారావు 1917 -18 సంవత్సరాలలో రాసి తెలుగు సాహిత్యంలో ప్రణయ భావుకతకూ, పదాల పొందికకూ క్రొత్త అందాలు సమకూర్చిన ఎంకి పాటలలాగా స్వచ్ఛంగా మన ప్రణయం ఉండాలని కవయిత్రి కోరుకుంటుంది మరొకవిధంగా.

కండకరిగెను చెమట పారెను కాలమెంతగా దోచెనో
ఎండ, వానల కోర్చి చలిలో చుట్టుకొనుటకు రాచెలీ (లక్ష్మీనారాయణ, కాసోజు, రసమంజూష, పుట: 38)

పై షేర్ లో కవి తొలివలపు చిలిపి చేష్టలను గురించి తెలుపుతున్నాడు తొలివలపులో జరిగిన మధురమైన క్షణాలను వ్యక్తపరుస్తూ నీ మీద నాకు ఎన్నో ఆశలు, కోరికలు ఉన్నాయి. నీవు నా చెంతగా లేని క్షణాలు నాకు నరకంలా అనిపిస్తున్నాయంటూ కండ కరిగిపోయింది, నా చెమట కూడా నీకే వేచి నదులై పారింది అంటున్నాడు అదేవిధంగా ఎండలో ఎండి వానలో తడిసాను నీకై కాని ఈ అల్లరి చేష్టల చల్లని పిల్లగాలుల చలిలో నేను ఇమడ లేకపోతున్నాను అప్పుడు నాకు నీ అవసరం పెద్దగా లేకుండా పోయింది. కానీ ఇప్పుడు నీ అవసరం ఉందని చెబుతూ తన ఇష్టాన్ని చలికాలంపై నెడుతూ ప్రియుడు కొంటె తనాన్ని చూపిస్తున్నాడు. ఇక్కడ చెలిపై ఉన్న ప్రేమకోసం పంచభూతాలతో నేను యుద్ధం చేస్తున్న అని మరొక విధంగా తెలుపుతున్నాడు. వాస్తవంగా గజల్ పుట్టిన కాలంలో సైనికులు వారి రాజుల కోసం యుద్ధం చూస్తూ, వ్యాపారాలు వారి కుటుంబం కోసం చేస్తూ, ప్రణయ, విరహ కార్య కలాపాలతో కూనిరాగాలు తీస్తూ, గజల్ కు ప్రాణం పోసారు అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాడు కవి.

చిలిపి కోర్కెలెన్నెన్నో పల్లకీలో మోస్తుంటా
నువ్వు ఎదురువస్తే చాలు బుద్ధుడినై పోతాను
(రాంమోహన్ రావు, తుమ్మూరి, మహెఫిల్లో కోయిల, పుట:63)

పై షేర్‌లో కవి తొలివలపులో జరిగిన మధురమైన క్షణాలను నెమరువేస్తున్నట్లుగా అనిపిస్తుంది. నీ మీద నాకు ఎన్నో ఆశలు, ఆశయాలు, కోరికలు ఉన్నాయి. నీవు లేనప్పుడు నీ తలపులను నేను ఊహాలోకపు పల్లకిలో బోయినై మోస్తూ ఉంటాను గానీ ఏంచిత్రమో నీవు ఎదురొస్తే చాలు నన్ను నేను మరిచిపోయి బుద్ధుడిలాగా మారి మౌనం వహిస్తూ ఉంటాను. బహుషా తొలివలపు సువాసనలు నన్ను నిరంతరం చుట్టుకున్నట్లూ అనిపిస్తుందని నాకు నేను అర్థం కావట్లేదని కవి వాపోతున్నాడు. ఇక్కడ తొలివలపులో ప్రేమికులు ఎదుర్కొనే సందిగ్ధంతొ కూడిన దశను చూపిస్తూ చెలి తలపులను పల్లకిలో మోస్తున్నట్లుగా చెలి ఎదురుగా వస్తే బుద్ధుడిగా మారడంగా అభివ్యక్తీకరించడం బాగుంది.

ఒయ్యారం ఒలికే నీ నడకను చూసి
నదులన్నీ గుణపాఠం నేర్చుకోనీ (శరత్ చంద్ర, తిరునగరి, చైతన్యలహరి, పుట:44)

పై షేర్‌లో ప్రేయసి ఒయ్యారపు నడకను వర్ణిస్తున్నాడు. ఒయ్యారంగా నడిచే ఆ నడకను చూసి కొండకోనలను దాటుకొని ప్రకృతిలో సుందరమైన దృశ్యాలను చూస్తూ, సెలయేళ్ళను దాటుకొని వంకర టింకరగా ప్రవహించే అమాంతం ఉబికి వచ్చే నదులు కూడ ప్రియురాలి నడకను చూసి గుణపాఠం నేర్చుకోవాలి అనడం అతిశయోక్తి అవుతుంది. తన ప్రేయసి నడకను చూసి నదులు గుణపాఠం నేర్చుకోవాలి అని అభివ్యక్తీకరించడం బాగుంది. అవును మరి తొలివలపులో తన ప్రేయసిని మించి ఈ ప్రపంచంలో అందమైన సుందరి లేదు అని అనుకోవడం ప్రతి ఒక్క ప్రేమికుడు చేసే పని కవి మరొక విధంగా తెలియపరుస్తున్నాడు.

లోకంతో పనేముంది నువ్వుంటే చాలు నాకు
మధువులొలుకు నీ పెదవుల నవ్వుంటే చాలు నాకు (వెంకటేశ్వరశర్మ, ఇరువింటి, మధువర్షిణి, పుట:10)

పై షేర్‌లో ప్రియురాలి పై తనకు ఉన్న అభిమానాన్ని, ఇష్టాన్ని తెలుపుతున్నాడు కవి. నాకు ఎవరితో నాకు ఏం పనిలేదు అంటూ లోకంతో నాకు పనేముంది చెప్పు నీవు నవ్వే నువ్వుంటే చాలు నాకు లోకాన్ని సైతం విడిచిపెడతానంటున్నాడు కవి. అదేవిధంగా మధువులను కురిపించే నీ పెదవులపై చిరునవ్వు కనిపిస్తే చాలు నాకు అంటున్నాడు విచిత్రంగా. మనిషికి ఏ స్వార్థ చింతన లేనప్పుడు ఇహ పరమైన సుఖాలు అవసరం లేదు అన్నప్పుడు ఇలాంటి భావాలు వస్తాయి. ప్రేయసి నవ్వే తన సర్వస్వంగా చెప్పడం ఇందులో విశేషం. ఇందులో ఇకవైపు ప్రేయసికి చెబుతున్నట్టు మరొకవైపు భగవంతునకు చెబుతున్నట్లు సూఫీ తత్త్వపు ఛాయలు కొంతవరకు కనిపిస్తున్నాయి. ఇక్కడ తొలివలపులో ఉన్నప్పుడు ప్రేమికుల తుంటరి, అల్లరి కొంటె తనాన్ని వారు ఊహా ప్రపంచంలో విహరించే తీరును తన షేర్ లో వ్యక్తీకరించాడు మరొకవిధంగా.

ఎంత చెబితే తెలిసేనట ఆ నడకల వయ్యారం
ఏ హంసల సొగసులైన తన అడుగుల సాటిరావు
(మాధవరావు, కోరుప్రోలు, మాధవ మందారాలు -2, పుట:135)

పై షేర్‌లో తన ప్రేయసి నడకల గొప్పతనాన్ని వివరిస్తున్నాడు కవి. ఎంత చెబితే తెలుస్తుంది చెప్పు నా ప్రేయసి నడకల ఒయ్యారపు రహస్యం అంటున్నాడు. అదేవిధంగా నడకలకు ఆదర్శప్రాయమైన హంసలు నడకలు సైతం తన అడుగులకు సాటిరావు అవి కూడా దిగదుడుపే అంటున్నాడు కవి. అతిశయోక్తి అలంకారం ఉపయోగించుకుని కవి ఆ ధ్వన్యనుకరణ చేసినట్లు తెలుస్తుంది. ఏ ప్రేమికుడైన తన ప్రేయసి గొప్పనైన అందచందాలు కలదని అనుకోవడం సహజమే. ఇక్కడ హంసలకు సైతం తను నడకలు నేర్పగల నైజం తన ప్రేయసికి కలదని చెప్పడం గొప్పగా ఉంది. మరొక విధంగా ప్రకృతిలో సహజమైన గుణాలను తలదన్నె నేర్పును తన ప్రేయసికి కలదని ఉపమానించడం బాగుంది.

చదువలేని భాష కదా ప్రేమకథా కావ్యమందు
చల్లేనొక మత్తుమందు తన సిగ్గుల కెంపులతో (మాధవరావు, కోరుప్రోలు. మాధవ మంజరి, పుట:80)

పై షేర్‌లో కవి ప్రేమ గురించి చెప్తూ ఎవరు కూడా, ఎక్కడ కూడా చదవలేనటువంటి తెలుసుకోలేనటువంటి, కనిపెట్టినటువంటి ప్రేమ కథా కావ్యమే ప్రేమ అంటున్నాడు కవి చమత్కారకంగా అదేవిధంగా అటువంటి ప్రేమలో నా ప్రేయసి తనసిగ్గుల కెంపులతో ఒక మత్తు మందు చల్లింది. అందుకే నేను తేరుకోలేక పోతున్నా అంటున్నాడు కవి. విచిత్రమేమిటంటే అసలే ప్రేమ ఎలా ఉంటుందో ఎవరికి అర్థం కాక చస్తుంటే తన వలపుతో మళ్ళీ మత్తు మందు చల్లింది అంటున్నాడు కవి. చెలి సిగ్గులకు ఎంతటి ఘనుడైనా దాసోహం కావాల్సిందే మరి.

**ఆధార గ్రంథాలు :**


1. శివరామకృష్ణ, పెన్నా, గజల్ సౌందర్య దర్శనం, ప్రవాహినీ ప్రచురణలు, హైదరాబాద్, 2011.
2. శివరామకృష్ణ,పెన్నా, తెలుగు గజళ్ళు-రుబాయీలు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2012.
3. శివరామకృష్ణ, పెన్నా, శిశిర పల్లకి, ప్రవాహినీ, ప్రచురణలు, హైదరాబాద్, 2011.
4. శివరామకృష్ణ, పెన్నా, సల్లాపం, చరిత గ్రాఫిక్స్, హైదరాబాద్, 2003.

5. శ్యామల, గడ్డం, వాసంత సమీరాలు, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2017.
6. శంకర్, సూరారం, సౌగంధిక, దీక్ష పబ్లికేషన్స్, హైదరాబాద్, 2007.
7. శంకర్, సూరారం, సౌపర్ణిక, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2018.
8. సత్యనారాయణ, పోతగాని, స్వప్న శిల్పాలు, నిర్మల ఆఫ్ సెట్ ప్రింటర్స్, 2017.
9. కిరణ్‌కుమారి, గద్వాల. గజల్‌కిరాణాలు, ఆర్.ఆర్ బొమ్మలు ముద్రణ, హైదరాబాద్, 2018.
10. మాధవరావు, కోరుప్రోలు, మాధవ మంజరి, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2020.
11. మాధవరావు, కోరుప్రోలు, మాధవ మందారాలు-2 , శ్రీ సాయి కిరణ్ గ్రాఫిక్స్, హైదరాబాద్, 2019.
12. రాజేశ్వరి, ఆరాధన, దీప్తి ప్రింటర్స్, హైదరాబాద్, 2017.
13. రామ్మోహన్ రావు, తుమ్మూరి, మహి ఫిల్లో కోయిల, పద్మ సూర్య ప్రచురణలు, హైదరాబాద్, 2018.
14. శరత్ చంద్ర, తిరునగరి, చైతన్యలహరి, అపూర్వ క్రియేషన్స్, హైదరాబాద్, 2022.
15. లక్ష్మీనారాయణ, కాసోజు, రసమంజూష, దీప్తి టెక్నికలర్ ప్రింటర్స్, హైదరాబాద్, 2018.
16. వెంకటేశ్వరశర్మ, ఇరువింటి, మధువర్షిని, తెలుగు సాహితీ వైజయంతి, మహబూబ్ నగర్, 2019.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఆంధ్ర మహాభారతం శాంతిపర్వంలోని ఆశ్రమ ధర్మాలు - ఆధునిక సమన్వయం



బి. చంద్రబాబు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
Email : chandrachandu164@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A): 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**వ్యాస సంగ్రహం**

మహాభారతంలోని శాంతిపర్వం భారతీయ సంప్రదాయాలకు మూలాధారమైన గ్రంథాలలో ఒకటి. కురుక్షేత్ర సంగ్రామం అనంతరం ధర్మరాజుకి భీష్ముడు ధర్మం, రాజనీతి, మోక్షం, నైతిక విలువలు, జీవన విధానం వంటి అనేక అంశాలను బోధించిన సందర్భంలో ఆశ్రమ ధర్మాల విశిష్టతను వివరిస్తారు. మానవ జీవితం క్రమబద్ధంగా, విలువలతో కూడినదిగా, ఆధ్యాత్మిక పరిపక్వతను సాధించే విధంగా నాలుగు ఆశ్రమాలుగా విభజించబడిందని శాంతిపర్వం వివరిస్తుంది. బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు ఆశ్రమాలు వ్యక్తి జీవితంలని విభిన్న దశలకు అనుగుణంగా ఆచరంచవలసిన ధర్మాలను నిర్దేశిస్తాయి.

ఈ పరిశోధనా వ్యాసంలో శాంతిపర్వంలో ప్రతిపాదించిన ఆశ్రమ ధర్మాల స్వరూపం, వాటి లక్షణాలు, వ్యక్తి మరియు సమాజ నిర్మాణంలో వాటి పాత్ర, అలాగే ఆధునిక సమాజంలో వాటి ప్రాసంగికతను విశ్లేషించడం ప్రధాన లక్ష్యంగా తీసుకోబడింది. బ్రహ్మచర్యాశ్రమం ద్వారా విద్య, గురుభక్తి, నియమశీలత, ఇంద్రియ నిగ్రహం వంటి విలువలు; గృహస్థాశ్రమం ద్వారా కుటుంబ బాధ్యత, దానధర్మం, అతిథి సత్కారం, సామాజిక బాధ్యత; వానప్రస్థాశ్రమం ద్వారా ఆత్మపరిశీలన, వైరాగ్యం, సత్సంగం; సన్యాసాశ్రమం ద్వారా త్యాగం, ఆత్మజ్ఞానం వంటి విలువలు ప్రతిపాదించబడిన విధానాన్ని ఈ వ్యాసం పరిశీలిస్తుంది.స

నేటి సమాజంలో కుటుంబ వ్యవస్థలో మార్పులు, నైతిక విలువల క్షీణత, మానసిక ఒత్తిళ్లు, స్వార్థపూరిత జీవన విధానాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆశ్రమ ధర్మాలు సమతుల్యమైన జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ వ్యాసం ఉద్దేశ్యం. శాంతిపర్వంలో పేర్కొన్న ఆశ్రమ ధర్మాలు కేవలం ప్రాచీన భారతీయ జీవన విధానానికే పరిమితం కాకుండా, ఆధునిక వ్యక్తిత్వ వికాసం, కుటుంబ సమన్వయం, సామాజిక బాధ్యత, ఆధ్యాత్మిక చైతన్యం వంటి అంశాలకు కూడా ఉపయుక్తమైన జీవన సూత్రాలుగా నిలుస్తాయని ఈ వ్యాసం ద్వారా తెల్సుకోవచ్చు.

**కీలక పదాలు :**

శాంతిపర్వం, మహాభారతం, ఆశ్రమధర్మాలు బ్రహ్మచర్యాశ్రమం, గృహస్థాశ్రమం, వానప్రస్థాశ్రమం, సన్యాసాశ్రమం, ధర్మం, భారతీయ సంస్కృతి, జీవన విధానం, గురుభక్తి, ఇంద్రియనిగ్రహం, కుటుంబ వ్యవస్థ, దానధర్మం, అతిథి సత్కారం, వైరాగ్యం, ఆత్మపరిశీలన, ఆధ్యాత్మికత, మానసిక ప్రశాంతత, భారతీయ జ్ఞాన సంప్రదాయం.

**ఉపోద్ఘాతం :**

మహాభారతం భారతీయ సంస్కృతి, ధర్మం, నీత, రాజనీతి, ఆధ్యాత్మికత, మానవ సంబంధాలు, సామాజిక విలువలు వంటి అనేక అంశాలను సమగ్రంగా ప్రతిబింబించిన మహాకావ్యం. ఈ ఇతిహాసంలో ప్రతి పర్వం మానవ జీవితానికి సంబంధించిన ఏదో ఒక విశిష్టమైన జీవన సూత్రాన్ని ప్రతిపాదిస్తుంది. వాటిలో శాంతిపర్వం ధర్మబోధకు, మానవ జీవన విధానానికి, నైతిక విలువల స్థాపనకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన భాగంగా నిలుస్తుంది. కురుక్షేత్ర సంగ్రామం అనంతరం అంపశయ్యపై ఉన్న భీష్ముడు ధర్మరాజు యధిష్ఠిరునికి రాజధర్మం, ఆపద్ధర్మం, మోక్షధర్మం, వర్ణాశ్రమ ధర్మాలు మొదలైన అనేక విషయాలను బోధించిన సందర్భంలో ఆశ్రమ ధర్మాలకు విశిష్ట స్థానం కల్పించబడింది.

భారతీయ జీవన విధానం వ్యక్తి జననం నుండి జీవితం చివరి దశ వరకు క్రమబద్ధమైన అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని రూపొందించబడింది. ఈ క్రమంలో మానవ జీవితాన్ని బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు ఆశ్రమాలుగా విభజించి, ప్రతి దశలో అనుసరించవలసిన ధర్మాలను నిర్దేశించారు. ఆశ్రమ వ్యవస్థ వ్యక్తిగత వికాసాన్ని మాత్రమే కాకుండా కుటుంబ, సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును కూడా సాధించే సమగ్ర జీవన విధానంగా రూపుదిద్దుకుంది. ఈ నాలుగు ఆశ్రమాలు పరస్పర సంబంధాన్ని కలిగి ఉండి వ్యక్తిని ధర్మబద్ధమైన జీవితం నుండి మోక్షమార్గం వైపు నడిపించే జీవన సోపానాలుగా భావించబడ్డాయి.

**వ్యాస విశ్లేషణ :**

మహాభారతంలోని శాంతిపర్వంలో ఆశ్రమ ధర్మాలు భారతీయ జీవన విధానానికి మూలాధారమైన సూత్రాలుగా ప్రతిపాదించబడ్డాయి. వ్యక్తి జీవితాన్ని క్రమశిక్షణతో, ధర్మబద్ధంగా, ఆధ్యాత్మిక పరిపక్వతతో నడిపించేందుకు బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు ఆశ్రమాలను నిర్దేశించారు. ఈ ఆశ్రమ వ్యవస్థ కేవలం వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా కుటుంబ స్థిరత్వానికి, సామాజిక సమతుల్యతకు, నైతిక విలువల పరిరక్షణకు, ఆధ్యాత్మిక సాధనకు కూడా పునాదిగా నిలుస్తుంది. శాంతిపర్వంలో భీష్ముడు ధర్మరాజుకు బోధించిన ఆశ్రమ ధర్మాలు నేటి సమాజంలో కూడా సమానంగా ప్రాసంగికమైనవిగా కనిపిస్తాయి.

**బ్రహ్మచర్యాశ్రమం**

ఆశ్రమ ధర్మాలలో మొదటిది బ్రహ్మచర్యాశ్రమం. ఇది మానవ జీవితానికి పునాది వంటిది. విద్యాభ్యాసం, గురుభక్తి, నియమశీలత, ఇంద్రియ నిగ్రహం, వినయం, జ్ఞానార్జన వంటి విలువలు ఈ ఆశ్రమానికి ప్రధాన లక్షణాలుఆ పేర్కొనబడ్డాయి. శాంతిపర్వంలో బ్రహ్మచారి అనుసరించవలసిన నియమాలను వివరిస్తూ ఇలా పేర్కొనబడింది.

మ. గురుశుశ్రూషయు, నాగమాధ్యయనమున్, గోష్ఠీ నిరాసంబుద
త్వరతం బొందొరయంగ దా జొరమియున్, భక్షాశనత్వంబు, ష
డ్వర కర్మంబులయందు రభరగాథద్వేషముల్ లేక, యె
వ్వరితోడం బగగాక యున్కియును భవ్య బ్రహ్మచర్యోక్తముల్

(తిక్కన సోమయాజి, 2013, ద్వితీయ ఆశ్వాసం, పు. 230)

ఇందులో గురుసేన, విద్యాభ్యాసం, అనవసర సంభాషణలకు దూరంగా ఉండటం, మితాహారం, రాగద్వేషాలకు అతీతమైన సమతాభావం వంటి బ్రహ్మచర్య ధర్మాలు వివరించబడ్డాయి. గురుశుశ్రూష విద్యకు వినయాన్ని జోడిస్తే, అధ్యయనం జ్ఞానాన్ని పెంపొందింస్తుంది. గోష్ఠీ నిరాసం సమయపాలనను, భక్షాశనత్వం ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని, రాగద్వేషరాహిత్యం సమతుల్య వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి.

ఆధునిక సమాజంలో విద్యార్థులలో పెరుగుతున్న ఒత్తిడి, సాంకేతిక వ్యసనాలు, సమయదుర్వినియోగం, నైతిక విలువల క్షీణత వంటి సమస్యల నేపథ్యంలో ఈ బ్రహ్మచర్య ధర్మాలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. జీవితాంతం నేర్చుకోవాలనే దృక్పథం, గురువుల పట్ల గౌరవం, క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం వంటి విలువలు వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తాయి.

**గృహస్థాశ్రమం**

చతురాశ్రమాలలో గృహస్థాశ్రమానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. మిగిలిన మూడు ఆశ్రమాలకు ఆధారభూతమైన ఆశ్రమంగా భారతీయ ధర్మశాస్త్రాలు గృహస్థాశ్రమాన్ని పేర్కొన్నాయి. కుటుంబ వ్యవస్థ, సామాజిక బాధ్యత, దానధర్మం, అతిథి సత్కారం, సత్యనిష్ఠ, పితృకార్య నిర్వహణ వంటి విలువలను ఆచరణలో పెట్టే జీవన విధానమే గృహస్థాశ్రమం. వ్యక్తిగత సుఖం మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని జీవించాల్సిన బాధ్యత గృహస్థునిపై ఉంటుంది.

శాంతిపర్వంలో గృహస్థాశ్రమ ధర్మాలను వర్ణిస్తూ..

మ. నిజదారైకపరత్వముం గరుణయున్ నిక్కంబునుం దాల్మియున్
సుజనా సంగము దేవ పిత్రతిథి సంశుద్ధార్చనల్ హవ్య భు
గజనంబున్ సకలాశ్రమస్థులను శక్యప్రకియం బ్రోపు బం
కజగర్భుండు గృహస్థ ధర్మములాగా గల్పించె నుర్వీశ్వరా!

(తిక్కన సోమయాజి, 2013, ద్వితీయ ఆశ్వాసం, పు. 231)

ఇందులో గృహస్థాశ్రమ ధర్మాలు అత్యంత స్పష్టంగా ప్రతిపాదించబడ్డాయి. **“నిజదారైకపరత్వము”** అనే భావం ద్వారా దాంపత్య జీవితంలో విశ్వాసం, నిబద్ధత, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో తెలియజేయబడింది. కుటుంబ స్థిరత్వానికి భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన, నిజాయితీ, సహకారం అనేవి అనివార్యమైనవి. ఇవే సమాజ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తాయి.

**“కరుణ”** మరియు **“నిక్కంబు”** అనే పదాల ద్వారా దయ, సత్యనిష్ఠ, నిజాయితీ వంటి నైతిక విలువలను గృహస్థుని ప్రధాన లక్షణాలుగా ప్రతిపాదించారు. కుటుంబ జీవితంలోనే కాకుండా సామాజిక సంబంధాలలో కూడ ఈ విలువలు వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా నిలబెడతాయి. నేటి సమాజంలో వ్యక్తిగత ప్రయోజనాలకోసం విలువలు విస్మరించబడుతున్న నేపథ్యంలో ఈ ధర్మాలు మరింత ప్రాసంగికంగా కనిపిస్తున్నాయి.

**“సుజన సంగము”** అనే భావం ద్వారా సత్సంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మంచి వ్యక్తులతో స్నేహం చేయడం ద్వారా సద్గుణాలు అలవడుతాయి. వ్యక్తి ఆలోచనా విధానం, ప్రవర్తన, నిర్ణయాలు అతను కలిసే సమాజ ప్రభావంతో రూపుదిద్దుకుంటాయి. అందువల్ల సజ్జన సాంగత్యం వ్యక్తిత్వ వికాసానికి కీలకమైన అంశంగా శాంతిపర్వం ప్రతిపాదిస్తుంది.

**“దేవ పితృ అతిథి సంశుద్ధార్చనలు”** అనే భావం భారతీయ సంస్కృతిలో కుటుంబ విలువలకు ప్రతీకగా నిలుస్తుంది. దైవభక్తి, పితృఋణ పరిహాసం, అతిథి సత్కారం వంటి అంశాలు కేవలం మతాచారాలు మాత్రమే కాకుండా కృతజ్ఞత,

గౌరవం, సేవాభావం వంటి మానవీయ విలువలను పెంపొందించే సాధనాలుగా భావించబడ్డాయి. ఈ విలువలు కుటుంబ బంధాలను బలపరచడంతోపాటు సామాజిక సమన్వయానికి దోహదపడతాయి.

చివరిపాదంలో పేర్కొన్న **"సకలాశ్రమస్థులను శక్యప్రకియం బ్రోవుట"** అనే భావం గృహస్థుని సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తుంది. బ్రహ్మచారి వానప్రస్థుడు, సన్యాసి వంటి ఇతర ఆశ్రమాల వారిని తన శక్తిని అనుగుణంగా ఆదుకోవడం గృహస్థుని ధర్మంగా పేర్కొన్నారు. దీని ద్వారా గృహస్థాశ్రమం వ్యక్తిగత జీవనానికే పరిమితం కాకుండా సమాజ సంక్షేమాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకున్నదని స్పష్టమవుతుంది.

ప్రస్తుత సమాజంలో కుటుంబ విభేదాలు, వృద్ధుల నిర్లక్ష్యం, అతిథి సత్కార సంప్రదాయం తగ్గిపోవడం, సామాజిక బాధ్యత పట్ల నిర్లిప్తత వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శాంతిపర్వంలో ప్రతిపాదించిన గృహస్థ ధర్మాలు కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు సమాజంలో పరస్పర సహకారం, మానవీయ విలువలు, బాధ్యతాయుత జీవన విధానాన్ని పునరుద్ధరించే శాశ్వత జీవన సూత్రాలుగా నిలుస్తాయి.

**వానప్రస్థాశ్రమం**

చతురాశ్రమ వ్యవస్థలో మూడవ దశ వానప్రస్థాశ్రమం. ఈ ఆశ్రమం వ్యక్తిని భోగకేంద్రిత జీవన విధానం నుండి ఆత్మకేంద్రిత జీవన మార్గం వైపు మలిచే సంధికాలంగా భావించబడింది.

శాంతిపర్వంలో వానప్రస్థాశ్రమ జీవన విధానాన్ని వర్ణిస్తూ..

శా. తానున్ భార్యయు నేగు బేరడవికిం దా నొక్కడైనం జనున్
మానాహంకృతులూడ్చు నింద్రియములన్ మర్ధించు నచ్చో జడల్
పూనుం దాపన శాస్త్రముల్ చదువు జల్పున్ గోష్ఠి తత్ జ్ఞాళితో
వానప్రస్థ విధా ప్రవిష్టుడు ప్రజా వాత్సల్య నిష్పూత్మతన్
(తిక్కన సోమయాజి, 2013, ద్వితీయ ఆశ్వాసం, పు. 23)

ఇందులో వానప్రస్థాశ్రమ జీవన లక్షణాలు అత్యంత స్పష్టంగా ప్రతిపాదించబడ్డాయి. **"తానున్ భార్యయు నేగుబేరడవికిం"** అనే భావం కుటుంబ జీవితాన్ని పూర్తిగా నిరాకరించడం కాదని, కుటుంబ బాధ్యతలను తదుపరి తరానికి అప్పగించి క్రమంగా ఆధ్యాత్మిక జీవనానికి మళ్లాలని సూచిస్తుంది. దీనివల్ల వ్యక్తి భౌతిక జీవన బాధ్యతల నుండి మానసిక ప్రశాంతత వైపు ప్రయాణిస్తాడు.

"మానాహంకృతులూడ్చు" అనే పదబంధం వానప్రస్థాశ్రమంలోని ప్రధాన లక్ష్యాన్ని తెలియజేస్తుంది. అహంకారం, మమకారం, అధికారం, సంపద వంటి బంధనాలను విడిచిపెట్టి వినయంతో జీవించడమే ఈ దశ యొక్క ప్రధాన ధర్మం. వ్యక్తి జీవితంలో ఎంత ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, చివరికి వినయం మరియు వైరాగ్యమే నిజమైన ఆధ్యాత్మిక సంపద అని ఈ భావం సూచిస్తుంది.

**"నింద్రియములన్ మర్ధించు"** అనే భావం ఇంద్రియ నిగ్రహానికి ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. కోరికలు, ఆశలు, వ్యసనాలు, భోగాసక్తి వంటి వాటిపై నియంత్రణ సాధించడం ద్వారానే మనసుకు ప్రశాంతత లభిస్తుంది. శాంతిపర్వం ఈ నియంత్రణను కేవలం తపస్సులో భాగంగగా కాకుండా, వ్యక్తిత్వ పరిపక్వతకు అవసరమైన సాధనంగా ప్రతిపాదిస్తుంది.

**"తాపన శాస్త్రముల్ చదువు"** అనే భావం జీవితాంతం జ్ఞానాన్వేషణ కొనసాగాలని సూచిస్తుంది. వానప్రస్థాశ్రమంలో వ్యక్తి ధర్మశాస్త్రాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు, వేదాంత విషయాలను అధ్యయనం చేయడం ద్వారా జీవన పరమార్థాన్ని గ్రహించే ప్రయత్నం చేయాలి. ఈ అధ్యయనం వ్యక్తిలో వివేకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది.

అదేవిధంగా **"గోష్ఠి తత్ జ్ఞాళి"** అనే పదబంధం సత్సంగం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది. జ్ఞానులు, తపస్సులు, సద్గుణాల వ్యాప్తికి, వ్యక్తిత్వ వికాసానికి సత్సంగం అత్యంత అవసరమని శాంతిపర్వం తెలియజేస్తుంది.

ఆధునిక సమాజంలో వానప్రస్థాశ్రమాన్ని అడవులకు వెళ్లడం అనే పరిమిత అర్థంలో కాకుండా, జీవితంలో ఒక దశ తరువాత ఆత్మపరిశీలన, మానసిక ప్రశాంతత, నియంత్రిత జీవన విధానం, సేవాభావం, ఆధ్యాత్మిక చింతన వైపు మళ్లే ప్రక్రియగా అర్థం చేసుకోవాలి. పదవీ విరమణ అనంతరం సమాజ సేవ, ధ్యానం, గ్రంథపఠనం, యువతకు మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు వానప్రసస్థ ధర్మాల ఆధునిక రూపాలుగా పరిగణించవచ్చు. ఈ విధంగా శాంతిపర్వంలో ప్రతిపాదించిన వానప్రస్థాశ్రమం వ్యక్తి జీవితంలో సమతుల్యతను, సమాజంలో విలువల పరిరక్షణకు, ఆధ్యాత్మిక వికాసాన్ని సాధించే జీవన దశగా నిలుస్తుంది.

**సన్యాసాశ్రమం**

చతురాశ్రమాలలో చివరిది సన్యాసాశ్రమం. ఇది మానవ జీవిత పరమావధిగా భావించబడే మోక్షసాధనకు సంబంధించిన దశ. ఈ ఆశ్రమంలో వ్యక్తి ప్రాపంచిక బంధనాలు, భోగాసక్తి, అహంకారం, మమకారం వంటి అన్ని ఆసక్తులను విడిచిపెట్టి పరబ్రహ్మ తత్వాన్ని తెలుసుకునే సాధనలో నిమగ్నమవుతారు. శాంతిపర్వంలో సన్యాసాశ్రమం కేవలం వస్త్రధారణ లేదా బాహ్య జీవన విధానానికి సంబంధించినది కాదని, అంతరంగ శుద్ధి, ఇంద్రియ నిగ్రహం, సమభావం, నిరాసక్తి, ఆత్మజ్ఞానం వంటి విలువలను ఆచరించే జీవన విధానమని వివరించబడింది.

శాంతిపర్వంలో సన్యాసాశ్రమ ధర్మాలను వర్ణిస్తూ..

శా. ఎచ్చోనైనను నిల్చు, నాకటికి నేమేనిం గొనున్, రాత్రియై
నచ్చోనెమ్మిశయించు, నగ్ని పరిచ్యం బాసి వర్తించు, దా
నిచ్చం గోర డొకండు, నింద్రియ జయం బేపారు భోగంబులన్
మెచ్చున్ మ్రొక్కును నొల్లకుండు యతిపేర్మిన్ నిర్మముండై నృపా.

(తిక్కన సోమయాజి, 2013, ద్వితీయ ఆశ్వాసం, పు. 233)

ఇందులో సన్యాసి జీవన విధానం అత్యంత సరళంగా, కానీ గంభీరంగా ప్రతిపాదించబడింది. 'ఎచ్చో నైనను నిల్చు'' అనే భావం పరిస్థితులకు అనుగుణంగా జీవించగల సమత్వాన్ని సూచిస్తుంది. స్థిర నివాసం అధిక ఆస్తులు, విలాసవంతమైన జీవనం వంటి వాటిపై ఆధారపడకుండా పరిస్థితులను సమానంగా స్వీకరించే మనోభావమే సన్యాస ధర్మానానికి పునాది.

**"నచ్చో నెమ్మి శయించు"** అనే భావం నిరాడంబర జీవనాన్ని సూచిస్తుంది. అవసరమైనంత మాత్రమే స్వీకరించి, ఆడంబరాలకు దూరంగా ఉండే జీవన విధానం వ్యక్తితో ప్రశాంతతను పెంపొందిస్తుంది. అధిక వినియోగవాదం పెరుగుతున్న ఆధునిక సమాజంలో ఈ భావన అత్యంత ప్రాసంగికంగా కనిపిస్తుంది.

**"నింద్రియ జయం బేపరు భోగంబులన్"** అనే భావం సన్యాస జీవితానికి మూలసూత్రం. ఇంద్రియాలను జయించడం ద్వారా కోరికలను, ఆశలు, వ్యసనాలు, భోగాసక్తి వంటి బంధనాల నుండి విముక్తి పొందవచ్చని శాంతిపర్వం తెలియజేస్తుంది. నిజమైన వైరాగ్యం అనేది బాహ్య ప్రపంచాన్ని విడిచిపెట్టడంలో కాకుండా మనస్సులోని ఆసక్తులను జయించడంలోనే ఉందనే భావన ఇందులో ప్రతిఫలిస్తుంది.

**"మెచ్చున్ మ్రొక్కును నొల్లకుండు"** అనే పదబంధం సన్యాసి సమభావాన్ని వివరిస్తుంది. ప్రశంసలు, విమర్శలు, గౌరవం, అవమానం వంటి ద్వంద్వాలను సమానంగా స్వీకరించడం ద్వారా మానసిక స్థైర్యం ఏర్పడుతుంది. ఈ సమత్వమే ఆధ్యాత్మిక పరిపక్వతకు సూచికగా భావించబడింది.

శాంతిపర్వంలో సన్యాసాశ్రమాన్ని కుటుంబ బాధ్యతల నుండి పారిపోవడానికి లేదా నిరాశతో స్వీకరించే జీవన విధానంగా కాకుండా, సంపూర్ణ వైరాగ్యం, ఆత్మజ్ఞాన సాధన, మానవతా దృష్టి, అహింస, సమత్వం వంటి ఉన్నత విలువలను ఆచరించే జీవితంగా ప్రతిపాదించారు. వ్యక్తి తన వల్ల ఏ ప్రాణికీ హాని కలగకుండా, ఎవరి పట్ల ద్వేషభావం లేకుండా జీవించడమే సన్యాసమని గ్రంథం స్పష్టం చేస్తుంది.

ఆధునిక సమాజంలో సన్యాసాశ్రయాన్ని కేవలం కాషాయ వస్త్రధారణతో ముడిపెట్టకుండా, స్వార్థరహిత జీవనం, సేవాభావం, మానసిక ప్రశాంతత, ఆత్మనిగ్రహం, నిరాడంబర జీవన విధానం, మానవతా దృక్పథం వంటి విలువల ఆచరణగా అర్థం చేసుకోవాలి. ఈ విలువలు వ్యక్తిలో మానసిక సమతుల్యతను పెంపొందించడమే కాకుండా సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవాన్ని కూడా స్థాపిస్తాయి. ఈ విధంగా శాంతిపర్వంలోని సన్యాసాశ్రమం వ్యక్తి ఆధ్యాత్మిక పరిపూర్ణతకు మాత్రమే కాకుండా మానవ సమాజ శ్రేయస్సుకు కూడా మార్గదర్శకమైన జీవన విధానంగా నిలుస్తుంది.

**నాలుగు ఆశ్రమాల సమన్వయం**

శాంతిపర్వ ఆశ్రమ ధర్మాలను వ్యక్తిగత జీవన దశలుగా మాత్రమే కాకుండా సమాజ సమగ్ర అభ్యున్నతికి దోహదపడే ధర్మవ్యవస్థగా ప్రతిపాదిస్తుంది. దీనిని స్పష్టం చేస్తూ ఈ పద్యం పేర్కొనబడింది.

కం. ఈ నాలుగాశ్రమములకు బూని చొరందగినవాడు భూదేవుడు రా
జైనను వీనను వైశ్యుం । డేనియు వర్తించు శుద్ధ హృదయత కల్మిన్.

(తిక్కన సోమయాజి, 2013, ద్వితీయ ఆశ్వాసం, పు. 234)

ఇందులో ద్వారా ఆశ్రమ ధర్మాలు కేవలం ఒక వర్గానికో, ఒక వర్ణానికో పరిమితం కాదని, పరిపూర్ణ హృదయంతో ధర్మాన్ని ఆచరించే ప్రతి వ్యక్తికీ వర్తిస్తాయని తెలియజేయబడింది. వ్యక్తి గొప్పతనం అతని జన్మ, పదవి, సంపదలలో కాకుండా ధర్మాచరణ, నైతిక విలువలు, శుద్ధమైన మనస్సు, సత్ప్రవర్తనలోనే ఉందని శాంతిపర్వం ప్రతిపాదిస్తుంది. అందువల్ల శాంతిపర్వంలోని చతురాశ్రమ ధర్మాలు వ్యక్తి జీవితాన్ని క్రమబద్ధంగా తీర్చిదిద్దడమే కాకుండా, కుటుంబ స్థిరత్వం, సామాజిక సమన్వయం, నైతిక విలువల పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్య వికాసం వంటి అంశాలకు శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించే భారతీయ జీవన దర్శనంగా నిలుస్తాయి.

**ముగింపు**

మహాభారతంలోని శాంతిపర్వం భారతీయ ధర్మసంప్రదాయానికి, జీవన తత్త్వానికి, నైతిక విలువలకు సమగ్ర రూపాన్ని ప్రతిపాదించిన మహోన్నత గ్రంథభాగం. ఇందులో వివరించిన ఆశ్రమ ధర్మాలు వ్యక్తి జీవితాన్ని క్రమబద్ధంగా తీర్చిదిద్దే జీవన విధానంగా మాత్రమే కాకుండా, కుటుంబ శ్రేయస్సు, సామాజిక సమతుల్యత, ఆధ్యాత్మిక వికాసం వంటి అంశాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. బ్రహ్మచర్యం ద్వారా విద్య నియమశీలత, గురుభక్తి; గృహస్థాశ్రమం ద్వారా కుటుంబ బాధ్యత, దానధర్మం, అతిథి సత్కారం; వానప్రస్థం ద్వారా వైరాగ్యం, ఆత్మపరిశీలన; సన్యాసం ద్వారా నిరాసక్తి, ఆత్మజ్ఞానం వంటి విలువలను శాంతిపర్వం అత్యంత సమగ్రంగా ప్రతిపాదించింది.

ఆశ్రమ ధర్మాలు మానవ జీవితాన్ని నాలుగు దశలుగా విభజించినప్పటికీ, వాటి అంతిమ లక్ష్యం వ్యక్తిలో ధార్మిక చైతన్యాన్ని, నైతిక విలువలను, మానిసక సమతుల్యతను పెంపొందించడం. వ్యక్తి జీవితంలోని ప్రతి దశకు అనుగుణంగా కర్తవ్యాలను నిర్దేశించడం ద్వార క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని శాంతిపర్వం ప్రతిపాదించింది. ఈ వ్యవస్థ వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు కుంటుంబ స్థిరత్వాన్ని, సామాజిక సమన్వయాన్ని, ఆధ్యాత్మిక ఉన్నతిని సమాన లక్ష్యంగా చేసుకోవడం విశేషం.

ప్రస్తుత సమాజంలో విలువల క్షీణత, కుటుంబ వ్యవస్థలో మార్పులు, మానసిక ఒత్తిడులు, స్వార్థపూరిత జీవన విధనం వంటి పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో శాంతిపర్వంలోని ఆశ్రమ ధర్మాలు మరింత ప్రాసంగకంగా కనిపిస్తున్నాయి. ఆత్మనిగ్రహం, బాధ్యత, సేవాభావం, సత్యనిష్ఠ, పరస్పర గౌరవం, సమభావం వంటి విలువలు నేటి సమాజ నిర్మాణానికి కూడా అత్యంత అవసరమైనవే. అందువల్ల ఆశ్రమ ధర్మాలను కేవలం ప్రాచీన భారతీయ సంప్రదాయంగా కాకుండా, ఆధునిక జీవన విధానానికి అనువైన శాశ్వత విలువల వ్యవస్థగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ పరిశోధన ద్వారా శాంతిపర్వంలోని ఆశ్రమ ధర్మాలు కాలానుగుణంగా మారుతున్న సామాజిక పరిస్థితుల్లో కూడా తమ ప్రాసంగికతను కోల్పోలేదని స్పష్టమవుతుంది. భారతీయ జ్ఞానసంప్రదాయంలో ఆశ్రమ వ్యవస్థ వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి, కుటుంబ సమగ్రతకు, సమాజ స్థిరత్వానికి, ఆధ్యాత్మిక పురోగతికి సమగ్ర జీవన దర్శనంగా నిలిచిందని ఈ అధ్యయనం నిర్ధారిస్తుంది. అందువల్ల శాంతిపర్వంలోని ఆశ్రమ ధర్మాలు భారతీయ సంస్కృతిలో శాశ్వత జీవన సూత్రాలుగా భావించదగినవని ఈ పత్రం ద్వారా నిరూపితమవుతుంది.

**ఉపయుక్త గ్రంథసూచి**

1. అల్లసాని పెద్దన (1951), మనుచరిత్ర; వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.
2. తిక్కన, సోమయాజి (2013), శ్రీమదాంధ్ర మహాభారతం ; తిరుమల తిరుపతి దేవస్థానములు.
3. నరసింహాచార్య ఎన్.ఎల్ (2000), మనుస్మృతి, తెలుగు తాత్పర్యంతో, శ్రీ దత్తసాయి గ్రాఫిక్స్.
4. నిర్వికల్పానందస్వామి, శ్రీ. (1949), భారతీయ తత్త్వశాస్త్రము (ప్రథమ భాగము), తెనాలి; సాధన గ్రంథ మండలి.

★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# మహిళను గెలిపించే ఆత్మకథ - ఐనా నేను ఓడిపోలేదు



ఆర్. భవాని
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం,
చరవాణి : 8801500890, Email : ramakrishnabhavani99@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

**పరిచయం**

'ఆటో బయోగ్రఫీ' అనే ఆంగ్ల పదానికి సమానంగా తెలుగులో స్వీయచరిత్ర అని వాడుతున్నాం. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులోనికి వచ్చిన వచన సాహితీ ప్రక్రియలో స్వీయ చరిత్ర ఒకటి. స్వీచ చరిత్ర అంటే ఒక వ్యక్తి తన జీవిత కథను తానే రాసుకోవడం. ఎవరైనా సరే వారి వారి జీవితాల్లో జరిగిన సంఘటనలను అనుభవాలను వివరిస్తూ వారి జ్ఞాపకాలను ముందు తరాలకు అందించడానికి చేసే ప్రయత్నం స్వీయ చరిత్ర.

**తొలి మహిళల ఆత్మకథ :**

భారతీయ భాషలో స్త్రీలు స్వీయచరిత్రలు రాయడం సుమారుగా 19వ శతాబ్దపు మధ్యభాగం నుండి మొదలైంది. 1876 సంవత్సరంలో రస్సుందర దేవి రచించిన "అమర్ జీవన్" (నా జీవితం) భారతీయ సాహిత్యంలో వచ్చిన మొట్టమొదటి ఆత్మకథ. బెంగాలీ భాషలో రచించబడిన ఈ రచన విద్యతో పాటు దైనందిన జీవితానికి సంబంధించి మహిళలు ఎదుర్కొన్న సవాళ్లపై దృష్టి సారించింది. 19వ శతాబ్దపు మహిళ చైతన్యపు పరిణామాన్ని అందిస్తుంది. తెలుగులో వచ్చిన స్త్రీల స్వీయచరిత్రలో మొట్టమొదటిది అడిదం సత్యవతి గారి "ఆత్మచరితము". ఇది 1934లో మొదటి ముద్రణ వచ్చింది. ఇదే తొలి తెలుగు మహిళా ఆత్మకథ. 1916-1946 మధ్య స్వీయ చరిత్రలు రాసి ప్రచురించినవారు ప్రధానంగా ఐదుగురే ఉన్నారు.

**మహిళలు వారి ఆత్మకథలు :**

కర్మ సిద్ధాంతానికి సంప్రదాయానికి అత్యధిక విలువ నిచ్చే భారతీయ సమాజంలో స్త్రీలు విద్యావంతులు కావడానికి చాలాకాలం పట్టింది. ప్రాచీనకాలం నుండి మహిళలు అనేక పరిమితులను, అడ్డంకులను ఎదుర్కొని తమ ధైర్యంతో, పట్టుదలతో, అన్నిరంగాల్లో ముందుకు వచ్చారు. అదేవిధంగా సాహిత్యరంగంలో కూడా తమ అనుభవాలను,

పోరాటాలను, విజయాలను, భావోద్వేగాలను స్వయంగా వారే రాసుకున్నారు. ఈ ఆత్మకథలు ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా ఆ కాలాలలోని సామాజిక పరిస్థితులను, మహిళల స్థితిగతులను ప్రతిబింబిస్తాయి. అవి సమాజంలో వారి పాత్ర, వారి పోరాటాలు, సాధికారతలను, తెలియజేస్తూ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ఆ కోవలో తెలుగులో వచ్చిన కొన్ని మహిళా ఆత్మకథలు....

నాలో నేను - భానుమతి రామకృష్ణ

నా గొంతే తుపాకీ పాట - మల్లు స్వరాజ్యం

నిర్జన వారధి - కొండపల్లి కోటేశ్వరమ్మ

ముసురు - ముదిగంటి సుజాతరెడ్డి మొదలైనవి గుర్తింపు పొందిన మహిళల స్వీయ చరిత్రలు.

మనిషి జీవితం కంటే ఆసక్తికరమైన అంశం ఇంకొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ తమ జీవితాలలో ఏదో ఒక సమస్యను ఎదుర్కొనే ఉంటారు. వాటిని ఒక్కొక్కరు ఒక్కక్క రకంగా అధిగమిస్తారు. అదే విధంగా దూదిపాల జ్యోతిరెడ్డి కూడా తనకు జరిగిన అవమానాలను ఎదుర్కొని వయోజన విద్యా కేంద్రంలో టీచర్‌స్థాయి నుండి అమెరికా వ్యాపారవేత్తగా ఎదిగిన ప్రేరణాత్మక విజయగాథను తెలియజేయడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశం.

**రచయిత్రి దూదిపాల జ్యోతిరెడ్డి :**

దూదిపాల జ్యోతిరెడ్డి వరంగల్ జిల్లాలో హనుమకొండ దగ్గరలోని నరసింహుల గూడెం గ్రామంలో వెంకటరెడ్డి, సరస్వతమ్మ దంపతులకు 1970లో జన్మించారు. జ్యోతిరెడ్డి బాల్యం ఎంతో కష్టసాధ్యంగా సాగింది. ఆమె ప్రయాణం సవాళ్లతో నిండినదిగా ఉంది. ఆమె పేద కుటుంబంలో జన్మించడం వల్ల చిన్ననాటి నుండే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. విద్య, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు కూడా ఆమెకు అందుబాటులో లేవు. చిన్నప్పటి నుంచి ఆమెకు చదువు మీద ఆసక్తి ఉన్నప్పటికీ కుటుంబ పరిస్థితులు కారణంగా చదువుకునే అవకాశం దొరకలేదు. చివరికి ఆమె పోరు పడలేక ఆమె అనాథ అని చెప్పి బాలసదన్‌లో వాళ్ళ నాన్న చేర్చాడు. అందరూ ఉన్నా అనాథ లాగా బాలసదన్‌లో చేరడం మొదట్లో కష్టంగా అనిపించింది. చదువుకోవాలనే పట్టుదల ఆమెను అక్కడే ఉండగలిగేలా చేసింది. ఈ సంఘటన ఆమెకు చదువు పట్ల ఉన్న బలమైన ఆసక్తిని తెలియజేస్తుంది. బాలసదన్‌లో పదవ తరగతి పూర్తిచేసుకుని ఇంటికి చేరిన జ్యోతిరెడ్డి ఉన్నత చదువుల కల కలలాగే మిగిలింది. ఇంట్లోనే ఉంటూ అమ్మకు సాయం చేస్తూ, పనులకు వెళ్తూ, చిన్న వయసులోనే కష్టపడాల్సి వచ్చింది. చిన్నతనంలోనే వివాహం ఆ తర్వాత పిల్లలు, కుటుంబ భారమంతా తన మీదే పడిపోయింది. అత్తగారింట్లో ఎన్నో అవమాన భారాలు మోసింది. ఒకానొక సమయంలో వీటన్నిటిని భరించే శక్తిలేక ఆత్మహత్య ప్రయత్నం చేసి, పిల్లల కోసం తన ఆలోచనను విరమించుకుంది. ఆమె జీవితం కష్టాల సముద్రంలా ఉన్నప్పటికీ, ఎంతో ఓర్పుతో, పట్టుదలతో ధైర్యంగా అవరోధాలను దాటుకుంటూ విజయ శిఖరాలను అధిరోహించారు.

**'ఐనా నేను ఓడిపోలేదు' రచన విశేషాలు :**

ఈ రచనలో ఆమె జీవితంలోని కష్టాలు, పోరాటాలు, పట్టుదల విజయ గాథలు హృదయాన్ని తాకే విధంగా ఉంటాయి. ఒక పేద గ్రామీణ మహిళగా ప్రారంభమైన ఆమె ప్రయణం అంతర్జాతీయ స్థాయి వ్యాపారవేత్తగా ఎదిగిన విధానం ఈ రచనలో కనిపిస్తుంది. ఈ రచన పేదరికం, కష్టాలను అధిగమించి పల్లెటూరి నుండి ఆమెరికాలో కోట్లు విలువ ఏసే సాఫ్ట్‌వేర్ కంపెనీ "కీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్"కి అధినేతగా ఎదిగిన ఒక ధీరురాలి స్ఫూర్తిదాయక ప్రయాణం గురించి తెలియజేస్తుంది. ఈ రచన కేవలం ఒక ఆత్మకథ కాదు, ఇది ఒక ప్రేరణాత్మక జీవన పాఠం, జ్యోతిరెడ్డి జీవితంలో కష్టాలు ఎన్ని వచ్చిన, మనం ధైర్యంగా ముందుకు సాగితే విజయం సాధించవచ్చు అని నిరూపిస్తుంది. ఆమె ప్రయాణంలో ఎదురైన కొన్ని ఘట్టాలను తెలుసుకుందాం..

**పిల్లల పాలకోసం ఖాళీ మందు సీసాలు అమ్మడం :**

ఆమె బాలింతగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం దొరకలేదట. అందువల్ల ఆమె బలహీనంగా ఉండేది. పిల్లలకు సరిపోయే అన్ని పాలు ఆమె దగ్గర ఉండేవి కావు. పిల్లలకు పాలు సరిపోవడం లేదని భర్తకు చెప్పినా అతను సరిగా పట్టించుకునేవాడు కాదు, తన నిస్సహాయతకి కన్నీళ్లు సాక్ష్యంగా నిలిచేవి. ఏం చేయాలో, పాప ఆకలి ఎలా తీర్చాలో ఆలోచిస్తూ తన పట్వారి బావగారు తాగి పారేసిన ఖాళీ మందు సీసాలు గుర్తుకు వచ్చి, వాటి అన్నింటినీ ఒక సంచిలో తీసుకుపోయి, పాత పేపర్లు, సీసాలు కొనే షాపుకావుకు అమ్మి, వచ్చిన పైసలతో తన పిల్లలకి పాలు కొంటుంది. దీన్ని కూడా తోడికోడలు తప్పు పట్టి దుర్భాషలాడటంతో భరించలేకపోతుంది. ఆత్మాభిమానం ఉన్న జ్యోతిరెడ్డి ఆ మాటలకు కృంగిపోయింది.

**దుర్భర ఆర్థిక పరిస్థితులు :**

పుట్టినప్పటి నుండి అమ్మ గారి ఇంట్లో తిండికి పడ్డ ఇబ్బందులు చాలవన్నట్టు పెళ్ళయ్యాక అత్తగారింట్లోనూ కొనసాగాయి. అత్తగారింట్లో అన్నదమ్ములు వేరుపడ్డారు. ఇంట్లో పరిస్థితులు దిగజారిపోయాయి. తను ఉదయాన్నే పొలానికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి పిల్లలను చూసుకునేవారు లేక పిల్లలు చాలా దీనస్థితిలో ఉండేవారు. పండగలు వస్తే తోడికోడలు కుటుంబం కోడి కూర వండుకునేది. పిల్లలకి కొత్త బట్టలు కొనేది. కానీ జ్యోతిరెడ్డి ఇంట్లో మాత్రం పండగ రోజు కూడా పప్పన్నం, చారు నీళ్ళు, పిల్లలకు పాత బట్టలు. ఈ స్థితిలో ఆమె మనసు రోదించేది. ఎవరినీ నిందించలేక తన మనసుతో తానే యుద్ధం చేసేది. తన తలరాతను నిందించుకునేది. ఆ ఆవేదన తనను ఊరు దాటించింది.

**మైలారం నుండి మహాప్రయాణం :**

మైలారంలో 120 రూపాయల జీతంతో వయోజన విద్యాకేంద్రం టీచర్‌గా జ్యోతిరెడ్డి ఉద్యోగ ప్రయణం మొదలయ్యింది. పిల్లల చదువు కోసం, ప్రశాంత వాతావరణం కోసం అత్తగారింటి నుండి హనుమకొండ వెళ్ళాలని నిశ్చయించుకుంది. కానీ అత్త ఒప్పుకోలేదు. భర్తకు అత్తని కాదనే ధైర్యం లేదు. తన చదువు తనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని భావించి చేతిలో ఉన్న 110 రూపాయలతో హన్మకొండ బయలుదేరింది. అక్కడ నేషనల్ సర్వీస్ వాలంటీర్‌గా 200 రూపాయలు జీతానికి చేరింది. ఆ జీతం సరిపోక అదనపు ఆదాయం కోసం రోజు రాత్రిపూట 20 - 25 స్త్రీల లోదుస్తులుగా వాడే 'పెట్టి కోట్లు' కుట్టేది. ఒక్కోదానికి ఆమెకు ఒక్క రూపాయి వచ్చేంది.

అదే సమయంలో ఒకేషనల్ కోర్సులో చేరి టైపు కూడా నేర్చుకుంది. వాలంటీర్ పోస్ట్ కాలం ముగిసిపోవడంతో జనశిక్షణా నిలయంలో 120 రూపాయల జీతంతో లైబ్రేరియన్‌గా చేరింది. పనిచేసుకుంటూ, కష్టపడి చదువుతూ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ నుండి డిగ్రీ పూర్తి చేసింది. తర్వాత ప్రభుత్వ విద్యా ఉపాధ్యాయురాలుఆ పనిచేస్తూ నెలకు 398 రూపాయల జీతం పొందింది. ఉద్యోగ స్థలానికి చేరుకోవడానికి రైలులో నాలుగు గంటల ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఆ ప్రయాణ సమయాన్ని వృథా చేయకుండా చీరలు అమ్మి కొంత అదనపు ఆదాయం పొందేది. అనంతరం 1994లో నెలకి 2700 రూపాయల జీతంతో రెగ్యులర్ టీచర్ ఉద్యోగం సాధించింది. 1997లో నెలకి 2700 రూపాయల జీతంతో రెగ్యులర్ టీచర్ ఉద్యోగం సాధించింది. 1997లో ప్రమోషన్ మీద 'మండల స్థాయి ఆడ శిశువుల అధికారి' అనే పోస్టులో 3000 రూపాయల జీతంతో చేరింది. 1998లో తన జీవిత మలుపు తిరిగింది. తమ దూరపు బంధువైన 'జయ' పరిచయంతో ఆమెకు అమెరికా వెళ్లాలనే కోరిక కలిగింది. 1999లో హైదరాబాదులో కంప్యూటర్ల ప్రాథమిక భాష నేర్చుకుంది. 2000 సంవత్సరంలో మే నెలలో అమెరికా మహాప్రయాణం మొదలయ్యింది. జ్యోతిరెడ్డి అమెరికాలో మూవీ టైమ్స్ అనే సీడీలు ఈమ్మే కంపెనీలో ఉద్యోగిగా చేరింది. పొట్టకూటి కోసం రిక్రూటర్‌గా, బేబీ సీటర్‌గా అనేక చిన్న చిన్న ఉద్యోగాలు చేసింది. దాదాపు ఏడాదిన్నర పాటు ఎన్నో కష్టాలు

ఎదుర్కొన్న తర్వాత కుటుంబాన్ని చూడటానికి స్వగ్రామానికి తిరిగి వచ్చింది. చరిత్ర మారిపోయిన రోజు సెప్టెంబర్ 11, 2001. వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద ఉగ్రవాదుల దాడి వేలాది సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మరణం. ఈ సంఘటనతో సాఫ్ట్‌వేర్ రంగం కుప్పకూలింది. జ్యోతిరెడ్డిలో ఆందోళన మొదలైంది. అమెరికా వెళితే మళ్ళీ బేబీ సీటర్‌గానో పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ అటెండర్‌గానో చేయాల్సి వస్తుందని బాధపడింది. వరంగల్‌లో ఏదో గుమస్తా ఉద్యోగం చేసుకుంటూ పిల్లలను చూసుకోవడమా లేదా పిల్లల కోసం అమెరికా వెళ్లడమా అనే సంశయంలో పడింది.

ఖాజీపేటలోని శివాలయంలో అభిషేకాలు చేయించే పూజారికి తన పరిస్థితిని తెలియజేసింది. ఆయన జ్యోతిరెడ్డి పరిస్థితిని విశ్లేషించి, 'అమ్మా! జ్యోతి, నీకు ఉద్యోగం కలిసి రాదు. వ్యాపారం చేయి' అన్నారు. ఆ మాటలతో ఒక్కసారిగా ఆమెలో కొత్త చైతన్యం చిగురించింది. సరిగ్గా విజయదశమి నాడు 2001 అక్టోబర్ 26న 'కీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఐఎన్‌సి' అనే సంస్థ ఆమె చేతుల మీదుగా ఆమెరికాలో ఆవిర్భవించింది. అగ్రరాజ్యంలో ఒక తెలుగు బిడ్డ తన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకుంది. తన సంపాదనతో స్వదేశంలో సేవా కార్యక్రమాలు చేయడం ప్రారంభించింది.

జ్యోతిరెడ్డి చిన్ననాటి జీవితం తీవ్ర పేదరికంలో గడిచింది. చిన్న వయసులోనే బాల్య వివాహం, పిల్లలు ఆమె జీవితాన్ని మరింత కఠినంగా మార్చాయి. ఆమె అత్తగారింట్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొంది. శారీరకంగా, మానసికంగా కృంగిపోయింది. అయినప్పటికీ ఆమె వెనక్కి తగ్గలేదు. ఇంత ఒత్తిడిలో కూడా ఆమ 'ఐనా నేను ఓడిపోలేదు' అంటూ నమ్మకంతో తన జీవితాన్ని, తన రాతని మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇక్కడే ఉంటే ఆర్థిక పరిస్థితులు మెరుగుపడవని తెలుసుకుని, తెలిసిన వారి సహాయంతో అమెరికా వెళ్లడం, వెళ్లిన తొలినాళ్లలో అర్హతకు తగిన పని కోసం ఎదురు చూడకుండా దొరికిన ప్రతి ఒక్క చిన్నపనిని ఇష్టంతో బాధ్యతగా చేయడం, తల్లిగా పిల్లలకు దూరంగా ఉండడం, బాధను దిగమింగుతూ పిల్లల భవిష్యత్తుకోసం గుండెను రాయి చేసుకోవడం వంటివి ఆమె జీవితంలోనే ప్రధానాంశాలు. కూలి పని నుండి మొదలైన ఆమె జీవితం అమెరికాలో సొంత కంపెనీ ప్రారంభించే స్థాయికి చేరిందంటే జ్యోతిరెడ్డి జీవితం ఎంత పట్టుదలతో కూడిందో అర్థం చేసుకోవచ్చు.

**లభించిన గౌరవాలు :**

అలుపెరుగని సేవా కార్యక్రమాలు చేస్తున్న జ్యోతిరెడ్డి గారు 'ఇంటర్నేషనల్ యూత్ ఫెలోషిప్ అంబాసిడర్'గా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్జీవోలకు 'అడ్వయిజరీ కౌన్సిల్ మెంబర్‌గా' ఉన్నారు.

'విలేజ్ స్క్వేర్' నివేదిక ప్రకారం భారతదేశాన్ని మార్చిన 9 మంది గ్రామీణ పారిశ్రామికవేత్తలలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కేంద్ర ప్రభుత్వం భారత జ్యోతి అవార్డు ఇచ్చింది. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 'ది సర్వెంట్ హ్యుమానిటీ' అవార్డు వచ్చింది. వరల్డ్ పీస్ ఆర్గనైజేషన్ నుండి 'శాంతిదూత అవార్డు' 2016లో వచ్చింది. 2015లో 'ద బెస్ట్ తెలుగు ఎన్నారై'గా సాక్షి ఎక్సలెన్స్ అవార్డును జ్యోతిరెడ్డి గారు అందుకున్నారు. ఎక్సెనల్ వుమెన్ లీడర్ అవార్డ్, అవుట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ చైర్ మరియు ఇంట్రాక్ట్ అండ్ సక్సెస్ అవార్డు వంటివి ఆర్.సి.జే.హెచ్. సాటిలైట్ క్లబ్ నుండి అందుకున్నారు.

**ముగింపు :**

'ఐనా నేను ఓడిపోలేదు' అనే ఆత్మకథ ఒక సాధారణ మహిళ అసాధారణ విజయాన్ని అందుకున్న ప్రేరణాత్మక జీవన గాథ. జ్యోతిరెడ్డి జీవితంలో ఎదురైన పేదరికం, అవమానాలు, బాధలు, కష్టాలు ఇవన్నీ ఆమెను ఓటమి ఊబిలో బంధించలేకపోయాయి. ప్రతీ కష్టం ఆమెకు ఒక పాఠంగా మారి, మరింత బలంగగా ముందుకు వెళ్లేందుకు ప్రేరణ ఇచ్చింది. ఈ రచన మహిళల సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం. మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుకు

వచ్చి, తమ ప్రతిభతో ఉన్నతస్థాయికి చేరగలరని జ్యోతిరెడ్డి జీవితం తెలియజేస్తుంది. విద్య, కృషి, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు అని ఆమె జీవితం తెలియజేస్తుంది. ఎన్ని కష్టాలు వచ్చినా, వెనక్కి తగ్గకుండా పట్టుదలతో ముందుకు సాగితే విజయం సాధ్యమని జ్యోతిరెడ్డి జీవితం నిరూపించింది. విజయం అనేది ఎన్నో ఓటముల స్ఫూర్తి అని తెలియ చెప్పారు. జీవితంలో ఎదురైన ఓటములను గెలుపుకు సోపానాలుగా మార్చుకొని అగ్రరాజ్యంలో ఒక కంపెనీకి సీఈఓగా విజయధీర జ్యోతిరెడ్డి.

**ఆధార గ్రంథాలు :**


1. జ్యోతిరెడ్డి.... ఐనా నేను ఓడిపోలేదు, ఎమెస్కో బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2013.
2. డాక్టర్ శిరీష ఈడుపుగంటి, తెలుగులో తొలి మహిళ ఆత్మకథ విహంగ సంచిక, 24, మార్చ్ 2016.
3. డా॥. ఎన్. ఈశ్వరరెడ్డి, సమాజ హితం - సాహిత్య మతం, అరసం, కడప జిల్లా, 2025.
4. https://te.wikipedia.org.wiki
5. https://www.sakshi.com/news/district/inspiring-biography-of-mrs-jyothireddy-480574.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# పాటిబండ్ల ఆనందరావు జీవితం – రచనలు



**ఓ. హేమలత**
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం,
చరవాణి : 8688373946, Email : h8258444@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

## పరిచయం

"పాటిబండ్ల ఆనందరావు అనడం కన్నా, పడమటి గాలి ఆనందరావు అంటే అందరికీ తెలుసు. తెలుగు నాటక రంగంలో పడమటి గాలి రచనతో ఒక ప్రభంజనం సృష్టించారు. ప్రజల సమస్యలను రసవత్తరంగా, ఆహ్లాదంగా, ఆలోచనాత్మకంగా నాటకరూపంలో అందించారు" (TV1-JEEVANNATAKAM-010712-PART1) ఒకనాటి సామాజిక సమస్యను అద్భుతంగా చిత్రించిన గురజాడ కన్యాశుల్కం ఎంత గుర్తింపు పొందిందో, ఈనాటి సామాజిక పరిస్థితులకు అద్దంపట్టిన పడమటి గాలి నాటకం అంతే గుర్తింపు పొందింది.

## బాల్యం, విద్యాభ్యాసం :

పాటిబండ్ల ఆనందరావు గారు ప్రకాశం జిల్లాలో మల్లవరప్పాడు గ్రామంలో అచ్చమ్మ, బొడ్డయ్య దంపతులకు 1951 సంవత్సరం మార్చి 21వ తేదీన జన్మించారు. ఈయన మొదటి పేరు 'అంకయ్య' అది వాళ్ళ తాతయ్య పేరు. 6, 7 సంవత్సరాలు వచ్చాక ఆయనకు ఆ పేరు నచ్చలేదు. ఫాస్టర్ గారు 'ఆరోన్' అని పేరు పెట్టారు. బడిలో చేరాక ఆ పేరు కూడా నచ్చకపోతే బడిలోని గురువు నువ్వు ఎప్పుడూ ఆనందంగా ఉండాలిరా అని 'ఆనందరావు' అని పేరు పెట్టారు.

సామాజిక కారణాల రీత్యా చదువుకునే అవకాశం లేక 13 సంవత్సరాలకు ఒక వీధిబడిలో విద్యాభ్యాసం ప్రారంభించారు. పశువుల కొట్టమే వీధి బడి. ఆ పశువుల కొట్టంలో దూరంగా ఒక పట్ట వేసుకొని, గుంజకానుకొని కూర్చొని చదువుకునేవారు. వారి గురువు పేరు వెలగపూడి కోదండరామయ్య. ఆయన గొప్ప నటుడు, బ్రాహ్మణుడు. పిల్లలచేత నాటకాలు వేయించేవాడు. ఆనందరావు గారికి నటించాలని ఉన్నా, ఆయన స్టేజి పైన నటిస్తే ఆ పంతులు గారి బడి మూతపడుతుందని భయపడి నటించలేదు. ఆనందరావు అంటరానితనం అనే మహమ్మారి

బారిన పడ్డ వ్యక్తి. ఆనందరావు చురుకైన విద్యార్థి. బాగా చదువుతున్నాడని ఆయనను ఒకటవ తరగతి తర్వాత ఐదవ తరగతికి మార్చారు. ఈయన ఒక సంవత్సరంలోనే 5వ తరగతి పాఠ్యాంశాలను చదివి అర్థం చేసుకొని పరీక్షలకు తయారు అయిపోయాడు. అందుకే గురువుకి ఈయన పట్ల అపారమైన ప్రేమ ఉండేది. కాని బహిరంగంగా ఆ ప్రేమను చూపేవాడు కాదు.

ఆనందరావుకి తన ఊర్లో, తన తోటి పిల్లలతో నటించలేదనే బాధ వెంటాడుతూ ఉండేది. అయితే కాలేజికి వచ్చాక ఆయన నాటకాలు ఆడుతూ, తనలోని నటించాలనే కోరికను తీర్చుకున్నారు. ఒకసారి వాళ్ల గురువు 'డెత్ బెడ్' మీద నుండి ఆనందరావును పిలిచి 'నువ్వు నాటకాలు బాగా ఆడుతున్నావంటగా, నా ముందు ఒకసారి ఆడు, నాకు చూడాలని ఉంది. ఎవరిని అడిగినా ఆడలేదు' అన్నాడు. ఆనందరావు 'దేశంకోసం' అనే నాటకాన్ని రాసి గురువు కోరిక మేరకు ఆడారు, అంటే నటించారు. అది గొప్ప విజయంగా ఆనందరావు అనుభూతి పొందారు. అంతేకాకుండా గురువు దగ్గరనుంచి ఒక అక్షరం కూడా తప్పు లేకుండా రాయడం నేర్చుకున్నారు.

**రచనలు :**

ఆనందరావు గొప్ప సృజనశీలి. ఆయన మొదటగా రేడియో నాటకాలను రాశారు. తర్వాత ఏకపాత్రలు, నాటకాలు, నాటికలు రాశారు.

**రేడియో నాటకాలు :**

1. ఆటబొమ్మ, 2. మట్టివాసన, 3. నన్ను సంకెళ్ళు తెంచుకోనివ్వండి, 4. అందరూ మహానుభావులే.

**ఏక పాత్రలు :**

1. ఫిరదౌసి, 2. బాష్ప సందేశం.

**నాటికలు :**

1. దర్పణం, 2. వేయిపడగలు, 3. అపూర్వ చింతామణి, 4. మాష్టర్ కీ.

**నాటకాలు :**

1. పడమటిగాలి, 2. సహారా, 3. నిషిద్ధాక్షరి, 4. నీతిచంద్రిక, 5. మానస సరోవరం, 6. హంసగీతం, 7. రాజగృహప్రవేశం, 8. గోపాత్రుడు, 9. ఆకాశదేవర. 10. బుద్ధుడు, 11. కాదు సుమాకల.

ఈయన రచనలలో మనం ముఖ్యంగా చెప్పుకోవాల్సిన రచన 'పడమటి గాలి' నాటకం. రచయిత ఈ పడమటి గాలి నాటకాన్ని రాయడం కోసం దాదాపు 7, 8 సంవత్సరాలు ఏ రచనా చేయకుండా, ఇతర రచయితల నాటకాలను అధ్యయనం చేశారు. వాటిలోని కాలానుగుణ మార్పులను గ్రహించాక, పడమటి గాలి నాటకాన్ని 3 సంవత్సరాల పాటు శ్రమించి రాశారు. ఈ నాటకం రాస్తున్నప్పుడు ఆయన యేడ్చి రాసిన సీన్లు చాలా ఉన్నాయని, పిచ్చోడిలాగా నవ్వుకుంటూ రాసిన సీన్లు ఉన్నాయని రచయిత చెప్పినప్పుడు ఆయన ఆ నాటకం రాస్తున్నప్పుడు ఆ నాటకంలో ఎంత లీనమైపోయాడో, సన్నివేశాలలో, పాత్రలలో, సంభాషణల రచనలో ఎంత పరకాయ ప్రవేశం చేసి ఉంటారో స్పష్టమవుతుంది.

పడమటి గాలి నాటకంలో ప్రపంచీకరణ వల్ల జరుగుతున్న మార్పులలో మానవీయ విలువలు ఎలా ఛిద్రమైపోతున్నాయో చిత్రించారు. మన సాంప్రదాయ పంటల్ని పండించకుండా, డబ్బు ఆశతో పంట పొలాల్ని నాశనం చేసుకోవడాన్ని చూపించారు. పండించిన పంటలు చేతికందక రైతులు ఎంత నష్టపోతున్నారో, కృంగిపోతున్నారో చిత్రించారు. అంతేకాకుండా, ఎక్కడో సముద్రాల అవతల ఉన్న బహుళజాత కంపెనీల ప్రయోజనాల కోసం, ఇక్కడ ఉన్న మన సంస్కృతిని, మన భాషని, మన పంటల్ని, మన అస్థిత్వాన్ని వదులుకుని పరాయీకరణ చెందుతున్న

సందర్భాన్ని కళ్ళముందుంచారు. ఇది మనకు తెలియకుండా ముంచుకొస్తున్న ప్రమాదం. దీన్ని గుర్తించి, దీనికి వెనకున్న మూలం ఏమిటి? దీనిలో దాగి ఉన్న ఆంతర్యం ఏంటి? అనే కోణంలో నాటకాన్ని మలిచారు. రైతుల బాధలను వస్తువుగా స్వీకరించి, జరుగుతున్న సామాజిక విపరిణామాలను నాటకీకరించాడు.

నాటకం అనేది చాలా విస్తృతంగా ఉంటుంది. ప్రజల సమస్యలను సంపూర్ణంగా గ్రహించి ప్రజల భాషలో, ప్రజలకు దగ్గరగా నాటకం వెళ్ళాలని రచయిత భావించారు. అలాంటి నాటకాన్ని ప్రేక్షకులు చూస్తున్నంత సేపు, పాఠకులు చదువుతున్నంత సేపు నాటకంలో లీనమైపోవాల్సిందే. ఈ నాటకం రైతుల కష్టాలను, సమాజంలోని కుళ్ళు, కుట్రలను, మనుషుల వికృత చేష్టలతో కూడిన స్వార్ధపు ఆలోచనలను సహజంగా చిత్రించింది. ఈ నాటకం నడుస్తున్న చరిత్రకు అద్దం పట్టడమే గాక శ్రామిక పక్షానికి అండగా నిలుస్తుంది.

కరువు కాటకాలతో ఏమి చేయాలో తెలియక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చైతన్య పరచడానికి ప్రభుత్వమే పడమటి గాలి నాటకాన్ని ప్రదర్శింపజేయాలని రాష్ట్ర అసెంబ్లీలోని ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ నాటకం హైదరాబాదులోని రవీంద్రభారతి ఆడిటోరియంలో ప్రదర్శించబడిందితతత. జనం టికెట్ కొని నాటకాన్ని ఆశ్వాదించారు. ఈ నాటకం మీద సెమినార్లు జరిగాయి. ఈ నాటకం రాసినందుకుగాను అజోవిభోకందాళం ట్రస్టు, తెనాలి వారు ఆనందరావు గారికి 'సరిలేరు నీకెవ్వరు' అనే బిరుదును ఇచ్చారు. ఆయన మీద అనేక వ్యాసాలు ప్రచురించారు. ఆనందరావు ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం, కళారత్న అవార్డు, జాషువా అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు.

**ముగింపు :**

పాటిబండ్ల ఆనందరావు సామాజిక, కుల వివక్షకు గురైన ప్రతిభావంతుడు. గ్రామీణ జీవితాన్ని, అందులోని సుఖదుఃఖాలను అనుభవించిన శ్రామికుడు. మారుతున్న కాలంతో పాటు సమాజంలో వస్తున్న మార్పులను, ఆ మార్పుల వెనుక ఉన్న కారణాలను విమర్శనాత్మకంగా అర్థం చేసుకున్న సృజనశీలి. భాషలోనూ, యాసలోనూ జనగళానికి ప్రాధాన్యం ఇచ్చిన వ్యవహారిక భాషాభిమాని. కష్టజీవుల వెతలను, ప్రకృతి ప్రకోపాలను, దళారీల దోపిడీని, నాయకుల కుతంత్రాలను స్పష్టంగా అక్షరీకరించిన నాటక తపస్విగా ఆనందరావును గుర్తించవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. TV1-JEEVANNATAKAM-010712-PART1, PART2, PART3, PART4, PART5, PART6.
2. పాటిబండ్ల ఆనందరావు - పడమటి గాలి, ATA-USA-1998, Spandana Theatre Publication, Ongole , 2001, A.P. State, Dept of Culture, 2018.
3. జి. బలరామయ్య - పడమటి గాలి ఒక పరిశీలన, ఎమెస్కో బుక్స్, 2019.
4. దివి కుమార్ - పడమటి గాలి నాటకంపై, జనసాహితీ ప్రచురణ, 2024.
5. నగరాన్ని కుదిపేసిన 'పడమటి గాలి', వార్త, 24 డిసెంబర్ 2000.
6. నగర వాసులు ముందు చిత్రమవుతున్న పల్లె అందాలు, ఆంధ్రభూమి, 7 డిసెంబర్ 2000.
7. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల వద్దకు పడమటి గాలి, ఆంధ్రజ్యోతి, 19 సెప్టెంబర్ 2004.
8. 'PADAMATI GALI' MAKES A CLEAN SWEEP, HINDU, 25-10-2001.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# Artificial Intelligence in the Analysis of Inter - Language and Inter - Dialect Variation



***Dr. M. Prasad Naik***
Assistant Professor, Dept of Linguistics, Dravidian University, Kuppam.
Mail : prasadnaik6@gmail.com

సమర్పణ (D.O.S) : 20-07-2026 ఎంపిక (D.O.A) : 28-07-2026 ప్రచురణ (D.O.P) : 01-08-2026

## Abstract

The rapid development of Artificial Intelligence (AI) has significantly influenced linguistic research, particularly in the areas of language acquisition and language variation. Two important concepts in modern linguistics, inter-Language and inter-dialect variation, provide valuable insights into how language learners and speech communities use language in dynamic contexts. The learner's target language during the course of a second language learning situation is called Interlanguage and idiosyncratic dialect. Interlanguage refers to the evolving linguistic system developed by second-language learners, while inter-dialect variation concerns the interaction and variation among different dialects of the same language. AI technologies, including Natural Language Processing (NLP), Machine Learning (ML), and Deep Learning, enable researchers to analyzing inter-Language and inter-dialect variation, discusses its applications, benefits, challenges, and future prospects, and highlights its contribution to linguistic research and language education. These concepts are discussed in this paper in detail.

## Introduction

In second language learning situation, the learner starts without any preconceived notions about the target language. As soon as the leaning starts, certain concepts and notions about the structure of the language in general, and about its around system, its phonological, morphological and grammatical patterns, and its semantic concepts in particular are formed in the mind of the learner.

Language is not a fixed system but a dynamic and evolving means of communication. Linguists have long been interested in understanding how individuals acquire languages and how language varies across regions and social groups. Two significant concepts in this regard are inter-Language and inter-dialect variation.

Inter-Language, introduced by *Selinker* (1969), and idiosyncratic dialect by *Pit Corder* (1971) refers to the transitional linguistic system that second-language learners construct as they progress toward mastery of a target language. This system reflects influences from the learner's first language, learning strategies, and developmental processes.

Inter-dialect variation refers to differences and interactions among dialects within the same language. Dialect variation may involve differences in pronunciation, vocabulary, grammar, and discourse patterns. As speakers interact across dialect communities, linguistic accommodation and dialect mixing often occur.

The emergence of AI has transformed the study of these linguistic phenomena. AI-based tools can process large quantities of spoken and written language data, identify patterns, and generate insights that support linguistic analysis. The integration of AI into linguistic research offers new possibilities for understanding language learning and language variation.

**Interlanguage :**

Learner of a second language forms his own linguistic habits in the TL, and at a particular stage of learning possesses a set of habits which together resemble a variety of TL, and this variety is termed by *Selinker* (1969) Interlanguage. To be more explicit, Interlanguage possesses the following characteristics.

i) It possesses the features of the TL at all levels - phonological, morphological, lexical, syntactic and semantic - whose magnitude is directly proportional to the amount of learning - less at the initial stage of learning which gradually increases as the duration of learning increases.

ii) It possesses the features of the mother tongue (MT) of the learner and also the other languages at his command at all levels whose magnitude is inversely proportional to the duration of learning- more at the initial stage of learning. This gradually decreases as the duration of learning increases.

**Understanding Interlanguage**

Inter Language is a linguistic system that exists between a learner's native language and the target language. It is systematic, dynamic, and continually evolving as learners acquire new linguistic knowledge.

For example, a learner of English may produce the sentence:

*"She go to college every day."*

This sentence demonstrates an inter-Language stage in which the learner has not yet fully acquired the grammatical rule of subject-verb-agreement.

According to Selinker (1969), inter-Language is characterized by:

- Language transfer from the first language.
- Overgeneralization of target language rules.
- Fossilization of certain errors.
- Learning and communication strategies.

Traditionally, linguists have analyzed learner language through learner corpora, interviews, and classroom observations. However, the increasing availability of digital language data has created opportunities for AI-based approaches.

AI Applications in Inter-Language Analysis

**Automated Error Detection**

One of the most important applications of AI in inter-Language research is automated error detection. NLP systems can identify grammatical, lexical, and syntactic errors in learner language. Machine learning models can classify errors according to their linguistic characteristics and provide explanations for their occurrence.

Example, AI systems can distinguish whether an error results from first-language interference or developmental learning patterns.

**Learner Corpus Analysis**

Large learner corpora contain millions of words produced by language learners. AI can analyze these corpora to identify recurring patterns, developmental stages, and common learner difficulties.

**Eg :**

- Frequent grammatical errors.
- Vocabulary development.
- Sentence complexity.
- Pragmatic competence.

Such analyses contribute to a better understanding of second-language acquisition processes.

**Language training Systems**

AI-powered educational platforms can monitor learner performance and adapt instruction accordingly. These systems provide personalized feedback based on the learner's inter-Language stage.

**Examples include :**

- Grammar correction tools.
- Pronunciation assessment systems.
- Adaptive vocabulary learning applications.
- AI-driven writing assistants.

By recognizing individual learner needs, AI enhances language learning efficiency.

**Predictive Modeling**

Machine learning algorithms can predict future language development by analyzing learner performance data. Predictive models help educators identify students who may require additional support and design targeted interventions.

**Interlanguage and Inter-dialect**

If the class of learners of the TL consists of a heterogeneous group comprising of two or more MT sub-groups, then each linguistic group, i.e., each sub-group of learners speaking the same MT will have a set of intra-group linguistic habits resembling a sort of Interlanguage with a common core, or a set of common linguistic habits between them. Each such set of linguistic habits, or idiosyncratic varieties of the target language has shared features with other such varieties in the whole class, and each such idiosyncratic variety is intelligible to the users of other such varieties

**Understanding Inter-Dialect Variation**

Dialect variation is a natural feature of language. Dialects differ in pronunciation, vocabulary, grammar, and discourse practices while remaining mutually intelligible within the same language.

**Examples :**

- British English and Indian English.
- American English and Australian English.
- Coastal and Rayalaseema varieties of Telugu.
- Urban and rural dialects of Hindi.

Inter-dialect variation emerges when speakers from different dialect communities interact and influence one another's linguistic behavior.

According to sociolinguistic research, dialect variation reflects social identity, geographic location, education, and cultural practices (Labov,1972).

AI Applications in Inter-Dialect Analysis

**Dialect Identification and Classification**

AI systems can automatically identify dialects by analyzing linguistic features in speech and text.

**Machine learning models use :**

- Phonological features.
- Lexical choices.
- Morphological patterns.
- Syntactic structures.

Such systems are increasingly used in speech recognition and linguistic research.

**Speech Recognition for Dialects**

Many speech recognition technologies struggle to understand dialectal variation because they are often trained on standard language varieties.

**AI can improve speech recognition accuracy by :**

- Training models on dialect-specific data.
- Incorporating regional pronunciation patterns.
- Adapting language models to local linguistic features.

This approach promotes linguistic inclusivity and accessibility.

**Dialect Translation and Conversion**

Natural Language Processing systems can convert speech or text from one dialect into another while preserving meaning.

**For example :**

- Translating regional Telugu dialects into standard Telugu.
- Converting regional English varieties into standard written English.

Such applications facilitate communication and education.

**Preservation of Endangered Dialects**

Many regional dialects face the risk of extinction due to globalization and language standardization. AI technologies can assist in documenting and preserving dialects by:

- Creating digital archives.
- Building dialect corpora.
- Developing speech databases.
- Producing educational resources.

These efforts contribute to linguistic diversity and cultural preservation.

Integrating Inter-Language and Inter-Dialect Research Through AI

An emerging area of research examines the interaction between inter-Language development and dialectal variation.

Language learners are often exposed to multiple dialects rather than a single standard variety. Consequently, their inter-Language systems may reflect dialectal influences.

**For example:**

- A learner of English in India may acquire features of Indian English.
- A learner of Telugu may develop linguistic patterns influenced by a regional dialect.

AI can analyze these interactions by combining learner language data with dialectal corpora. Advanced language models can identify how dialect exposure influences second-language acquisition and communication patterns.

This integrated approach contributes to both applied linguistics and sociolinguistics.

**Benefits of AI in Linguistic Analysis**

The application of AI to inter-Language and inter-dialect studies offers several advantages:

1. Efficient processing of large datasets.
2. Greater analytical accuracy.
3. Automated pattern recognition.
4. Real-time language assessment.
5. Personalized language learning support.
6. Improved speech and text technologies.
7. Enhanced preservation of linguistic diversity.

These benefits make AI a valuable tool for researchers, educators, and language technologists.

**Resource Limitations**

Low-resource languages and dialects often lack sufficient digital data for effective AI training. Addressing these challenges requires collaboration among linguists, computer scientists, educators, and policymakers.

**Future Prospects**

The future of AI in linguistic research is highly promising. Advances in deep learning, large language models, and multilingual AI systems are expected to improve the analysis of language acquisition and variation.

**Future applications may include:**

- Real-time inter-Language assessment.
- Advanced dialect-aware speech recognition.
- Personalized multilingual education.
- Automated sociolinguistic analysis.
- Digital preservation of endangered dialects.

These developments will deepen our understanding of human language and support more inclusive language technologies.

## Conclusion

Artificial Intelligence has become a powerful tool for the analysis of inter-Language and inter-dialect variation. By combining linguistic theory with computational methods, researchers can examine language learning and language variation on an unprecedented scale. AI facilitates automated error detection, learner corpus analysis, dialect classification, speech recognition, and language preservation. Although challenges related to bias, privacy, and resource availability remain, the continued integration of AI into linguistic research promises significant advancements in language education, sociolinguistics, and computational linguistics. The collaboration between linguistics and AI will continue to shape the future of language study and communication technologies.

## References


1. Corder, S.P. 1971. “Idiosyncratic Dialects and Error Analysis”. IRAL, Vol. 9, No. 2.
2. Ellis, R. (2015). *Understanding Second Language Acquisition* (2nd ed.). Oxford University Press.
3. Labov, W. (1972). *Sociolinguistic Patterns*. University of Pennsylvania Press.
4. Russell, S., & Norvig, P. (2021). *Artificial Intelligence: A Modern Approach* (4th ed.). Pearson.
5. Selinker, L. 1969. “Language Transfer”. General Linguistics, Vol. IX, No. 2, pp. 671-92.
6. Selinker, L.(1972). Inter-Language. *International Review of Applied Linguistics*, 10(3), 209–231.
7. Tagliamonte, S. A. (2012). *Variationist Sociolinguistics: Change, Observation, Interpretation*. Wiley-Blackwell.
8. Trudgill, P. (1986). *Dialects in Contact*. Blackwell.
9. Viswanatham, K. 2002. “Behaviour of Inter language during the Course of Second Language Learning”. Indian Linguistics Vol. 63, Nos. 1-4.
10. Viswanatham, K. 2005. “The concept of Inter-language, Inter-dialect and Iter-Idiolect” “. I.J.D.L. Vol. XXXIV, No. 2.


★★★

భావవీణ
August 2026

Journal of Arts, Literary, Culture & Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253
Web : www.bhavaveena.com




Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002.
Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, Web : www.bhavaveena.com,
E-mail : parisodhanatelugu@gmail.com, Printed at : GLS Enterprises,
Guntur - 522 002. Ph. 9494 660 509.